సంపుటము-VII
నం. -2

27 సెప్టెంబర్, 1996
శుక్రవారం
శక సం. 1918,
అశ్విన్ - 29

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. వాయిదా తీర్మానముల గురించి. | 89 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 90 |
| 3. | జీరో అవర్ | 111 |
| 4. | సభా కార్యక్రమము | 117 |
| 5. | ముఖ్యమంత్రి గారి ప్రకటన విశాఖపట్టణం సింహాద్రి వద్ద ఎన్.టి.పి.సి. తరపున 1000ఎం.వి. పవర్ జనరేషన్ ప్రాజెక్టు పెట్టుట గురించి | 143 |
| 6. | 1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన: (17వ రోజు)<br>1. అభ్యర్థన నెం. XL-గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలు<br>2. అభ్యర్థన నెం. XLI - పరిశ్రమలు<br>3. అభ్యర్థన నెం. XLII - గనులు, ఖనిజాలు<br>4. అభ్యర్థన నెం. XXIII -కార్మిక, ఉపాధి కల్పన శాఖ<br>(ప్రతిపాదించబడినవి) | 144 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి.వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి.శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానకర్ |
| | | శ్రీ ఎన్.సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి.కాశిరాజు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఎనిమిదవ సమావేశము - ఇరవై ఆరవ రోజు)

శుక్రవారము 27 సెప్టెంబర్, 1996

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

*శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):-* అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

వరంగల్ జిల్లాలో ఒక డాక్టరు చంపబడినాడు. చాలా మంచివారు... అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

***Mr. Speaker:-*** Let me read out first about the Adjournment Motions.

I had received notices for two Adjournment Motions. One with regard to the murder of Dr. A.Narayana on 25-9-96 in Enumamula village, in Warangal Dist., has been disallowed. The notice for the same was given by Sri P. Purushotham, Sri Y. Kista Reddy, Sri Ch. Rajeswara Rao, Sri Venkata Satyanarayana, Sri P. Nageswara Rao, Sri D.Chinna Mallaiah, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri M. Anjaneyulu, Sri V. Abbaiah, Sri B. Venkateswara Rao, Sri Ch. Raji Reddy, Sri Paturu Ramaiah, Sri Jakka Venkaiah, Sri N. Raghava Reddy, Sri M.A. Gafoor, Sri S. Venkata Veeraiah, Sri Kunja Bojji, Sri D. Raja Gopal, Sri N. Rama Mohan RAo, Smt P.Bharathi, Sri N. Narasimha Reddy, Sri J. Ranga Reddy and Sri K. Ramulu.

The Second one is with regard to Burning of Mirchi Godown on 26.9.1996, in Guntur Town. That has also been disallowed. The notice for this has been given by Sri Ch. Vittal Reddy, Sri P. Nageswara Rao, Sri D. Chinna Mallaiah, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri M. Anjaneyulu, Sri Vanka Satyanarayana, Sri M.B.Chowhan and Sri V. Abbaiah.

Questions No.3334 (241) and 2273 (242) were postponed at the request of the Members.

Now Question No. 2364.

## ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

### మాడుగుల మండలంలోని దేవాలయాలకు మరమ్మతులు

243-

*2763- శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), ఎ. సుదర్శన్ (సూర్యాపేట), బి. నర్సింహులు (షాద్‌నగర్):- దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) విశాఖపట్టణం జిల్లాలోని మాడుగుల మండల కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి, సీతారామ స్వామి, వేణుగోపాలస్వామి, జగన్నాథస్వామి, భీమలింగేశ్వర, పార్థసారథి, నూకాలమ్మ దేవాలయాలు రికార్డుల ప్రకారం 384 ఎకరాలను కలిగి ఉన్నవా;

(ఆ) ప్రతి దేవాలయం పేరుమీద వేరుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నవా;

(ఇ) పార్థసారథి దేవాలయం శిథిలావస్థలో ఉండటం వల్ల అందులోని విగ్రహాలు రెండు నెలల క్రితం దొంగిలింపబడినవా;

(ఈ) అయినచో, దేవాదాయ శాఖ ఆ భూములను గుర్తించి, ఆదాయం వచ్చేటట్లు చూసి ఈ దేవాలయాలన్నిటికీ నియతకాలిక మరమ్మతులను చేపడుతుందా?

*దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ సింహాద్రిసత్యనారాయణ)*:- (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) కాదండి.

దేవాలయం తాళాలను పగులగొట్టి, విగ్రహాలను దొంగించడం జరిగింది. దొంగిలించబడ్డ విగ్రహాలు, వెండి వస్తువులతో సహా నేరస్థులను పట్టుకోవడమయింది. పోలీసులు దాఖలు చేసిన కేసు, కోర్టు విచారణలో ఉన్నది.

(ఈ) అవునండి.

*శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల)*:- అధ్యక్షా, మాడుగుల నియోజకవర్గంలో అప్పట్లో చాలా దేవాలయాలకు మహారాజులు ఇచ్చిన భూములున్నాయి. చాలా అన్యులిచ్చారు. వాటిని పూర్తిగా పరిశీలించి ఆ దేవాలయాలను బాగు చెయ్యాలి. ధర్మం, న్యాయం నిలబెట్టాలనే ఉద్దేశంతో ఆనాడు వాళ్ళు భూములు ఇచ్చారు. న్యాయం చెయ్యాలని కోరుతున్నాను.

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ*:- తప్పకుండా సర్వే చేయించి ఏవి దేవాలయ భూములో గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్)*:- అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలో మాడుగుల మండల ప్రధాన కార్యస్థానంలో వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి, సీతారామస్వామి, వేణుగోపాలస్వామి, జగన్నాథస్వామి, భీమలింగేశ్వర, పార్థసారథి, నూకాలమ్మ దేవాలయాలకు రికార్డుల ప్రకారం 384 ఎకరాల భూమి ఉన్న విషయం వాస్తవమా అంటే అవునన్నారు. అయితే వీటి నుంచి దేవాలయాలకు వచ్చే ఆదాయం ఎంత? ఎంత మొత్తం ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టారు? పార్థసారథి దేవాలయంలో

విగ్రహాలు దొంగిలించారన్నారు. పోలీసులు పట్టుకున్నట్లు చెప్పారు. తిరిగి ఆ విగ్రహాలను ప్రతిష్ఠించారా, లేదా? పట్టుబడిన వారి మీద ఏం చర్య తీసుకున్నారు? ఇన్ని ఎకరాల భూమి ఉంటే, ఆ దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏం చర్య తీసుకుంటోంది?

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* 364 ఎకరాలు కాదు. మొత్తం 7 దేవాలయాలకు కలిపి 735,19 సెంట్లు ఉంది. ఒక రాజాగారు ఇచ్చింది. దురదృష్టవశాత్తూ ఆ రికార్డ్స్ హ్యాండోవర్ చెయ్యడం కానీ, స్వాధీనం చెయ్యడం కానీ చెయ్యలేదు. ఇతరుల ఆధీనంలో ఉంది. ఒక ఆరు ఎకరాలు దేవాలయాల స్వాధీనంలో ఉంది. అది కూడా ఆర్.టి.సి తీసుకుని రూ. 5లక్షలు ఇచ్చారు. మిగతాది నిర్ణయం చేసిన తరువాత మార్కెట్ రేటు ఇవ్వడానికి ఆర్.టి.సి సిద్ధంగా ఉంది. కోర్టు బిల్డింగ్‌కు కొంత ఇచ్చాము. రూ.40 వేలు ప్రభుత్వం ఇచ్చింది. ల్యాండ్ రికార్డు ప్రకారం వెంకటేశ్వర స్వామికి ఎకరాల 255.64 సెంట్లు, సీతారామస్వామి దేవాలయానికి 38 ఎకరాల 75 సెంట్లు, వేణుగోపాలస్వామి ఆలయానికి 48 ఎకరాల 27 సెంట్లు, జగన్నాథస్వామి ఆలయానికి 2 ఎకరాల 29 సెంట్లు, భీమలింగేశ్వరస్వామి ఆలయానికి 20 ఎకరాల 20 సెంట్లు, పార్థసారథి ఆలయానికి 349 ఎకరాల 55 సెంట్లు, నూకాలమ్మ అమ్మవారికి 11 ఎకరాల 90 సెంట్లు ఉంది. రికార్డ్స్ ప్రకారంగా ఇవి ఉన్నాయి. కానీ 6 ఎకరాలు మాత్రమే దేవాలయ స్వాధీనంలో ఉంది. కొంత ఆర్.టి.సి, కొంత కోర్టు భవనానికి తీసుకున్నారు. ఎఫ్.డి గురించి అడిగారు. వెంకటేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం బ్రాంచిలో రూ. 4 లక్షల 44 వేల 143 ఉంది. సేల్ ప్రొసెస్ ఆఫ్ గోల్డ్ క్రింద వచ్చింది. ఇండియన్ బ్యాంక్, మాడుగులలో రూ. 41 వేలు ఉంది. ఇది సర్‌ప్లస్. సీతారామస్వామి దేవాలయానికి రూ. 80 వేల, 178 ఉంది. సేల్ ప్రొసెస్ ఆఫ్ గోల్డ్ ఎమౌంట్ ఇండియన్ బ్యాంకులో ఉంది. వేణుగోపాలస్వామి ఆలయానికి ఇండియన్ బ్యాంకులో రూ. 83 వేల 600 ఉంది. జగన్నాథస్వామికి లేదు. పార్థసారథి టెంపుల్‌కి ఆంధ్రా బ్యాంకులో రూ. 6 లక్షలు, 72 వేల 400 ఉంది. ఆర్.టి.సి ఇచ్చింది. ఆంధ్రా బ్యాంకులో రూ. 56 వేలు ఉంది. సేల్ ఆఫ్ సిల్వర్. ఇక విగ్రహాల దొంగతనం గురించి అడిగారు. పోలీసు కేసు పెట్టారు. కేసు నడుస్తోంది. వస్తువులు దొరికాయి. పోలీసు కస్టడీలో ఉన్నాయి.

*శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:-* పోలీసు కస్టడీలో ఉంటే ఎట్లా?

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* విచారణ కావాలి. ఐడెంటిఫై కాగానే స్వాధీనం చేసుకుంటాము.

*శ్రీ వి. సత్యనారాయణ మూర్తి (పరవాడ):-* ఆ దేవాలయాలు శిథిలావస్థలో ఉన్నట్లు తెలుస్తోంది. డిఫరెంట్ బ్యాంక్స్‌లో గల ఫిక్స్‌డ్ డిపాజిట్స్ విషయం చెప్పారు. ఆ ఆదాయంతో దేవాలయాలను మరమ్మతు చేసే అవకాశం ట్రస్టీకి ఉందా? ఉంటే పర్మిషన్ ఇస్తారా?

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* రినొవేషన్ ప్రపోజల్స్ పంపితే తప్పకుండా పర్మిషన్ ఇస్తాము.

*శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్ నగర్):-* రాష్ట్రంలో గల ఈ దేవాలయాలకు చక్కగా మరమ్మతు చేసి, భక్తులకు సదుపాయాలు కల్పించాలి. రిప్రజంటేషన్స్ ఇస్తే తప్పకుండా చేసుకునే అవకాశం ఇస్తామన్నారు. హైదరాబాదు సిటీలో కొన్ని...

*మిస్టర్ స్పీకర్:-* ఇది మాడుగుల దేవాలయాలకు సంబంధించినది.

*శ్రీ డి. నాగేందర్:-* వారి నోటీసుకు తెస్తున్నాము. మా విజయనగర్ కాలనీలో హనుమాన్ దేవాలయం ఉంది. రిపేర్స్ చెయ్యాలి. ఇ.ఓని వేయమని చెప్పాము. తుల్జాభవన్ దేవాలయంలో కూడా అంతే. దీని గురించి ఇదివరకు కూడా చర్చించాము. దేవాదాయ శాఖకు ఉపయోగం అవుతుంది. రిపేర్స్‌కు చర్యలు తీసుకుంటారా?

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* అప్లికేషన్ పంపితే, వారి వంతు మొత్తం చెల్లిస్తే సి.జి.ఎఫ్ నుంచి శాంక్షన్ చేస్తాము.

*శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):-* అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా విషయానికి వస్తే మాడుగుల మండలంలో 384 ఎకరాల భూమి రికార్డ్ ప్రకారం ఉందన్నారు.

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* కాదు 735 ఎకరాలుంది.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అందుకే మనవి చేస్తున్నాను. దేవాలయాలకు సంబంధించిన వ్యవసాయ భూములు అర్బన్ ఏరియాలో వందలాది ఎకరాలుంది. ఉదాహరణకు చెబుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో నంది వనపర్తిలో 12 ఎకరాలు ఒక టెంపుల్‌కి ఉంటే ఈరోజున ఒక్క ఎకరం కూడా టెంపుల్ అధీనంలో లేదు. దీపం పెట్టేవారు లేరు. మన రాష్ట్రంలో గల అన్ని దేవాలయాలకు సంబంధించిన వ్యవసాయ భూములు అర్బన్ ఏరియా భూముల విషయంలో ఏదయినా ఒక నిర్ణయం తీసుకోవాలి. అర్బన్ సీలింగ్ యాక్ట్ వచ్చిన తరువాత కూడా ఈ దేవాలయ భూములు వీటి కోసం ఉపయోగించకుండా, ఇతరుల అధీనంలో ఉన్నాయి. వీటిపై స్పష్టంగా నిర్ణయం తీసుకోవాలి. తీసుకోకపోతే ఈ భూములు అన్యాక్రాంతమయి, పనికి రాకుండా పోతాయి.

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* ఇప్పటికే సర్వే చేశాము. గత రెండు సంవత్సరాల నుంచి చేయించాము. 16 వేల ఎకరాలు అన్యాక్రాంతముగా ఉన్నాయి. చర్యలు తీసుకుంటాము రెనోవేషన్ విషయంలో వారు పంపితే, వారి పర్సంటేజి భరిస్తే, మిగతాది సి.జి.ఎఫ్ నుంచి ఇస్తాము. తెలంగాణాలో అయితే 20 శాతం భరించాలి.

## పోచారం వద్ద గృహాల నిర్మాణం

244–

*2364–(ఎమ్)– *శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* గృహ నిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1982లో ఆం.ప్ర. గృహ నిర్మాణ మండలి వారు ఉప్పల్‌లో ఎం.ఐ.జి, ఎల్.ఐ.జి, ఇ.డబ్ల్యు.ఎస్‌ల కేటాయింపునకై వరుసగా రూ.1000, రూ.200/–, రూ. 100/–లు చొప్పున వసూలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఉప్పల్‌లో కాకుండా రంగారెడ్డి జిల్లాలోని పోచారం వద్ద గృహాలను నిర్మించాలని యోచిస్తున్నట్లు 1989 ఏప్రిల్‌లో ఆం.ప్ర గృహ నిర్మాణ మండలి వారు

లబ్ధిదారులకు తెలియజేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అందుకు లబ్ధిదారులు తమ సమ్మతిని తెలిపి మొత్తం ఖరీదులో 10 శాతాన్ని ఇ.ఎం.డిగా చెల్లించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) ఆ పథకాన్ని రద్దు చేసినట్లు, లబ్ధిదారుల నుండి వసూలు చేసిన మొత్తాన్ని ఇతర పథకాలలో వినియోగించినట్లు ఆం.ప్ర గృహ నిర్మాణమండలి వారు లబ్ధిదారులకు తెలియజేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఉ) అయినచో, లబ్ధిదారుల నుండి వసూలు చేసిన మొత్తము, దానిపై ఆర్జించిన వడ్డీ ఎంత; గృహాలను కేటాయించుటకు తీసుకొనదలచిన చర్య ఏమి?

*గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ కె. జయరాం)*:- (అ) అవునండి. ఉప్పల్‌లో ఇళ్ళను కేటాయించడానికి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌గా ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు మొత్తాలను వసూలు చేసిన మాట వాస్తవమే.

(ఆ) అవునండి. పోచారం వద్ద ఇళ్ళ కేటాయింపు కోసం తమ సమ్మతిని తెలియజేయవలసిందిగా లబ్ధిదారులను కోరుతూ 28.3.89 తేదీన ఈనాడులో ఒక పత్రికా ప్రకటనను జారీ చేయడమయింది.

(ఇ) అవునండి. లబ్ధిదారులు తమ సమ్మతిని తెలియజేస్తూ, ఇంటి ధరలో 10 శాతం చెల్లించిన మాట వాస్తవమే.

(ఈ) అవునండి. తగినంత భూగర్భ జలాలు లభ్యంగా లేనందున పోచారం పథకాలను నిలిపివేస్తున్నట్లు లబ్ధిదారులకు తెలియజేయడమయింది. కేటాయింపుదారుల నుండి వసూలుచేసిన మొత్తాలను ఇతర గృహ నిర్మాణ పథకాల అమలుకోసం మళ్ళించడం గానీ, ప్రత్యేకంగా పెట్టుబడి పెట్టడం గాని జరగలేదు.

(ఉ) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ నిమిత్తం రూ. 197.62 లక్షలను వసూలు చేయడమయింది. ఈ మొత్తంలో నుండి 1996 ఫిబ్రవరి ఆఖరు నాటికి రూ. 94.13 లక్షల మొత్తాలను వాపసు చేయడమయింది. బోర్డు వద్ద ఎట్టి దరఖాస్తులు పెండింగ్‌లో లేవు. 2.7.1982 తేదీన జారీచేసిన డిమాండు సర్వే నోటిఫికేషన్‌లోని రెండవ ఖండం ప్రకారం ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ మొత్తాన్ని దరఖాస్తుదారులకు తిరిగి చెల్లించడం జరుగుతుంది. ఈ మొత్తంపై ఎటువంటి వడ్డీ చెల్లించడం జరగదు.

8.40 ఉ.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి*:- అధ్యక్షా, 1982లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు ఉప్పల్‌లో ఎం.ఐ.జి, ఎల్.ఐ.జి, ఇ.డబ్ల్యు.ఎస్- వీకర్ సెక్షన్స్‌కు కట్టిస్తామని చెప్పి రూ. 1000, రూ.200, రూ. 100 చొప్పున డిపాజిట్ తీసుకున్నారు. పోచారం వద్ద ఇళ్ళు నిర్మిస్తామన్నారు. ఆ కార్యక్రమం చేపట్టలేదు. ఆ డిపాజిట్స్ ఇప్పటివరకు రిటర్న్ చెయ్యలేదు. ఇంట్రస్ట్‌తో సహా ఇస్తారా, లేక పోచారంలో స్థలం ఉంది కనుక అక్కడ ఎందుకు కట్టరు? అదే మొత్తాన్ని ఇప్పుడు రిటర్న్ చేస్తే కాదు. ఆ రోజులలో ఆ మొత్తం ఎంతో విలువయినది. పోచారంలో ఎన్ని ఎకరాలు ఉంది? ఒక చోట కడతామని చెప్పి డబ్బు తీసుకుని ప్రభుత్వమే ఇళ్లు చేస్తే ఏమనాలి? ప్రయివేటు వారు దగా చేస్తున్నారని చెప్పుకుంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఉంది, స్థలం ఉంది. ఎందుకు కట్టరు?

*శ్రీ కె. జయరాం*:- 700 ఎకరలా భూమి ఎక్వైర్ చేశాము. కాలనీ కట్టాలి

నోటిఫికేషన్ ఇచ్చాము. అప్లికేషన్స్ వచ్చాయి. కానీ అక్కడ నీరు పడలేదు. కాలనీ కట్టిన తరువాత ఎమినిటీస్ ఇవ్వడం ఉండాలి. ముఖ్యంగా మంచినీరు ఇవ్వాలి. అది సాధ్యం కాదు కనుక డ్రాప్ చేశాము. ఆ విషయం లబ్ధిదారులకు చెప్పాము. 1982లో ఇచ్చిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా అప్లయ్ చేసిన వారికి డిపాజిట్స్ వాపస్ తీసుకోమని చెప్పాము. వచ్చిన వారికి ఇవ్వడం జరిగింది. మిగతా వారు కూడా అప్లయ్ చేసుకుంటే ఇచ్చేందుకు అభ్యంతరం లేదు. వడ్డీ విషయం చెప్పారు. జనార్ధనరెడ్డిగారు హౌసింగ్ మినిస్టర్‌గా ఉన్నారు. డిపాజిట్స్‌కి వడ్డీ ఇవ్వడం జరగదు.

*శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి)*:- 1979-82 మధ్యన రెండు సంవత్సరాలలో హౌసింగ్ బోర్డు డిమాండ్ సర్వే చేసిన మాట నిజమా? ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? ఎంతమందికి ఇచ్చారు? ఎంతమంది రిటర్న్ తీసుకున్నారు? పోచారంలో తీసుకున్న ల్యాండ్ డైరెక్ట్ నెగోషియేషన్స్ ద్వారా తీసుకున్న మాట నిజమా? అక్విజిషన్ తీసుకోలేదని అన్నారు. సర్వే చేసి, వాటర్ పడుతుంది లేనిదీ ముందు చూడలేదా? మొత్తం ఏరియాకి రైట్ సైడ్ హౌసింగ్ బోర్డుకి చుట్టుప్రక్కల పోచారంలో కాలనీలు వచ్చాయి. ఇక్కడ స్కీమ్ వస్తుందని, బోర్డు వారు కడతారని చుట్టుప్రక్కల డిమాండ్ వచ్చింది. డైరెక్ట్‌గా ల్యాండ్ కొన్న దానిపై ఎంక్వయిరీ వేశారు. రిజల్ట్ ఏమిటి? 750 ఎకరాలు కొన్నారు.

*శ్రీ కె. జయరాం*:- ప్రయివేట్ నెగోషియన్స్ ద్వారా తీసుకున్న మాట వాస్తవమే. బాధ్యుల మీద చర్య తీసుకున్నాము. గ్రౌండ్ వాటర్ పడలేదు. అప్పుడు సర్వే చెయ్యలేదు. సర్వే జరిపిన తరువాత గ్రౌండ్ వాటర్ సఫిషియెంట్‌గా లేదని డ్రాప్ చేశాము.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి*:- ఆ విషయం కనుక్కొని చర్య తీసుకున్నారు. నేను కూడా అప్పుడు ఉన్నాను. సైట్‌కి వెళ్ళి చూశాము. పోచారంలోను, చుట్టుప్రక్కల గృహనిర్మాణము జరుగుతోంది. సర్వే చేశాము. మంజీరా నుంచి లైన్ తీసుకోవచ్చు. అక్కడ ఇ.సి.ఐ.ఎల్ కాలనీ వుంది. వాళ్ళు కట్టుకుని, బోర్స్ వేసుకున్నారు. అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నవారికి గాను గృహనిర్మాణ కార్యక్రమం తీసుకోవాలి. మంజీరా లైన్ తీసుకుని నిర్మాణం మొదలు పెట్టండి. దీనికి అభ్యంతరం ఏమిటి?

*శ్రీ కె. జయరాం*:- చాలా మంది డిపాజిట్స్ వాపస్ తీసుకున్నారు. నీరు కావలసినంతగా లేదు కనుక ముందుగానే చెప్పాము. ప్రయివేటు వారికి నీటి వినియోగం అంతగా ఉండదు. చాలా ఇళ్ళు కట్టాల్సి ఉంటుంది. కనుక క్వాంటిటీ ఆఫ్ వాటర్ ఎక్కువగా కావాలి. కనుకనే రద్దు చేస్తామని నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.

## ఉదకమ్మ చెరువు పునరుద్ధరణ

245-

*2691- *శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు*:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లా కథలాపూర్ మండలంలోని తక్కెడపల్లి గ్రామంలో గల ఉదకమ్మ చెరువును పునరుద్ధరించాలను ప్రతిపాదనను అనేక సంవత్సరాలుగా

పక్కనపెట్టి ఉంచిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ ప్రాజెక్టు పనిని ప్రారంభించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరపున మద్యనిషేధ శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):-

(అ) లేదండి

(ఆ) నిధుల లభ్యతపై ఆధారపడి, 1996-97 సంవత్సరంలో 4702 ప్రణాళిక క్రింద చేపట్టాలని ప్రతిపాదించిన 53 ఎఫ్ డి ఆర్ పనుల జాబితాలో ఈ పథకాన్ని చేర్చడం జరిగింది.

8.50 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, ఈ ప్రాజెక్ట్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారు అనే విషయం స్పష్టంగా చెప్పవలసిన అవసరం వున్నది. ఈ ప్రతిపాదనను అనేక సంవత్సరాల నుంచి ప్రక్కకు పెట్టిన విషయం వాస్తవం. ఇలా ఎందుకు జరిగిందనే విషయం స్పష్టంగా తెలపాలని కోరుతున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అది ఎగ్జిస్టింగ్ ట్యాంక్. 1995వ సంవత్సరం వరదలలో తెగిపోవడం జరిగింది. దీనిని పూర్తి చేయడానికి బడ్జెట్‌లో రూ. 8.52 లక్షలు ప్రతిపాదించడం జరిగింది. రేపు రాబోయే రోజులలో పని పూర్తి చేయడం జరుగుతుంది. ఇది కొత్త ప్రాజెక్టు కాదు. ఇది ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టు. బాల్‌రెడ్డి గారి దగ్గర ఆ వివరాలు లేవనుకొంటాను. ఈ సంవత్సరం ఆ తెగిపోయిన చెరువును బాగు చేస్తాము.

## తుపాను పీడిత ప్రాంతాలలో ఇళ్ళ నిర్మాణం

246-

*3276- శ్రీ చిక్కాల రామచంద్రరావు:- గృహ నిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1995లో తుపాను, భారీ వర్షాల కారణంగా 1,65,000 ఇళ్ళు కాలిపోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) 1995-96లో భారత ప్రభుత్వం వారు 40,000 ఇళ్ళు మంజూరు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, జిల్లాల వారీగా నిర్మించిన ఇళ్ళ సంఖ్య ఎంత?

శ్రీ కె. జయరాం:- (అ) అవునండి. 1995 సంవత్సరంలో వచ్చిన తుపాను, భారీ వర్షాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో 1,90,214 గృహాలు దెబ్బతిన్న విషయం వాస్తవమే. కానీ అక్కడ శాంక్షన్ అయినది 40 వేల ఇళ్ళు కాదు. 8 వేల ఇళ్ళు శాంక్షన్ అయ్యాయి.

(ఆ) మిగిలిన గృహాలను మంజూరు చేయువలసిందిగా ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. వారి సమాధానం అందవలసి ఉన్నది.

(ఇ) మంజూరైన 8,000 గృహాలలో నుండి 31.7.1996 నాటికి 2,537 గృహాలను పూర్తి చేయడం జరిగింది. మిగతా వాటి కన్‌స్ట్రక్షన్ వేరియస్ లెవల్‌లోన్నది.

8.50 ఉ. జిల్లా వారిగా పూర్తయిన గృహాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:-

| | | |
|---|---|---|
| శ్రీకాకుళం | -- | 560 గృహాలు |
| విశాఖపట్నం | -- | 306 గృహాలు |
| తూర్పుగోదావరి | -- | 1036 గృహాలు |
| వరంగల్లు | -- | 11 గృహాలు |
| కరీంనగర్ | -- | 156 గృహాలు |
| ఆదిలాబాద్ | -- | 406 గృహాలు |
| నిజామాబాద్ | -- | 55 గృహాలు |
| నల్గొండ | -- | 7 గృహాలు |
| మొత్తం | -- | 2537 గృహాలు |

*శ్రీ చిక్కాల రామచంద్రరావు:-* అధ్యక్షా, 1995వ సంవత్సరం అక్టోబర్, నవంబర్ నెలల్లో సంభవించిన తఫాను, వరదల కారణంగా ఈ రాష్ట్రంలో 1,90,214 ఇళ్ళు దెబ్బతిన్నాయని సమాధానం చెప్పారు. అందులో ఇప్పుడు కేవలం కేంద్ర ప్రభుత్వం వారు ఐ.ఎ.వై పథకం క్రింద 8,928 ఇళ్ళు మాత్రం శాంక్షన్ చేసినట్లు చెబుతున్నారు. ఈ వరదలు, తుపాను వచ్చినప్పుడు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగారు వచ్చి 40,000 ఇళ్ళు ఇస్తామని ఎనౌన్స్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు అక్కడ 1,60,000 ఇళ్ళు తెస్తున్నామని, కేంద్ర ప్రభుత్వంతో కోరడం జరిగింది. తరువాత కూడా కేంద్ర మంత్రిగారిని 40,000 ఇళ్ళు కోరడం జరిగింది. ఇస్తామని హైద్రాబాద్ వచ్చినప్పుడు ఎనౌన్స్ చేశారు, కానీ కేవలం 8,928 ఇళ్ళు మాత్రమే ఇవ్వడానికి కారణాలు ఏమిటి? కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడంలో జాప్యం ఏమయినా ఉన్నదా? లేక మీరు ఇచ్చిన రిపోర్ట్స్‌ల్లో ఏమయినా తేడాలు ఉన్నాయా? ఎందుకు ఇవ్వడం లేదు? ఎనౌన్స్ చేసి ఇవ్వకపోవడానికి కారణాలు ఏమిటి? తీర ప్రాంతాలలో తుఫాను వల్ల విపరీతంగా నష్టపోయిన ప్రజానీకాన్ని ఆదుకోడానికి కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వున్నప్పటికీ కూడా వారికి సకాలంలో అందడం లేదు. నష్టం అపారంగా వుండింది. కానీ సహాయం అందడం లేదు. ఈ విషయాలను వివరంగా తెలుసుకొని నష్టపోయిన వారిని ఆదుకోవలసిన అవసరం వున్నది.

*శ్రీ కె. జయరాం:-* అధ్యక్షా, తుఫాను వలన నష్టపోయిన ఇళ్ళు కట్టడానికి రూ.40 కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే కేవలం రూ. 10 కోట్లు మాత్రం ఇవ్వడం జరిగింది. ఆ రూ. 10 కోట్లకు గాను రాష్ట్ర ప్రభుత్వవు వంతుగా రూ. 2 1/2 కోట్లు ఇచ్చి 18,928 ఇళ్ళు శాంక్షన్ చేయడం జరిగింది. వాటిలో 2,537 ఇళ్ళు శాంక్షన్ అయి పూర్తి చేయడం జరిగింది. వాళ్ళు ఒకేసారి ఇంతకంటే ఎక్కువ ఇవ్వడానికి సాధ్యం కాదని వర్తమానాన్ని పంపారు. ఆ విషయంలో మేము పర్స్యూ చేస్తున్నాం. తరువాత రిజల్ట్ చెబుతాను.

*శ్రీ చిక్కాల రామచంద్రరావు:-* కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర

గ్రామీణాభివృద్ధి మంత్రిగా వున్న జగన్నాథ మిశ్రా గారు వచ్చి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, జిల్లాలు తిరిగి 40,000 ఇళ్ళు ఇస్తామని ఎనౌన్స్ చేశారు. కేవలం 8,000 ఇళ్ళు ఇచ్చారు. మిగతా 30,000 చిల్లర ఇళ్ళు కావాలి కాబట్టి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుంది?

*శ్రీ కె. జయరాం:-* ఆ మాట చెప్పి వెళ్ళిన తరువాత అంత మొత్తంలో ఇళ్ళు ఇవ్వలేదు. ఇచ్చిన వాస్తవాన్ని సభ ముందు పెట్టాను.

*శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):-* అధ్యక్షా, 1,90,214 ఇళ్ళ దెబ్బతిన్నాయని చెప్పారు. రూ.1,90,214 ఇళ్ళు తుపాను వలన దెబ్బతిన్నాయా? ఈ దెబ్బతిన్న ఇళ్ళను నిర్మించడానికి పథకం ఏమయినా రూపొందిస్తున్నారా? కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిని ఎప్పుడు కోరారు? దీనికి కారణాలు ఏమిటి? ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్‌మెంట్ తరపున తుఫాను వలన దెబ్బతిన్న ఇళ్ళను నిర్మించడానికి ఒక పథకాన్ని రూపొందిస్తారా? ఎప్పటిలోగా ఇళ్ళు నిర్మిస్తారు? ఈ బడ్జెట్‌లో ఏమైనా కేటాయించారా?

*శ్రీ కె. జయరాం:-* అధ్యక్షా, ఐ.ఎ.వై. అంటే మన కేటాయింపు ఏమీ వుండదు. 80 శాతం వాళ్ళు ఇస్తే, 20 శాతం మనం జోడించి కట్టే పథకం ఇది. కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో కొనసాగుతున్నాయని చెప్పాను. అక్కడి నుంచి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తరపున మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నది.

*శ్రీ డి. రాజగోపాల్:-* అధ్యక్షా, కేంద్రంలోని ప్రభుత్వం తెలుగుదేశ ప్రభుత్వం చేతిలో వున్నది. ఎర్రంనాయుడుగారు రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిగా కేంద్రంలో వున్నారు. అందుచేత మా రిక్వెస్ట్ ఏమిటంటే ప్రభుత్వం సీరియస్‌గా ఫీల్‌అయి, తుఫాను వలన దెబ్బతిన్న 1,90,214 ఇళ్ళకు కేంద్రంపైన ఒత్తిడి తీసుకువచ్చే ప్రయత్నం ఏమైనా చేస్తారా?

*శ్రీ కె. జయరాం:-* మా ప్రయత్నాలు మేము కొనసాగిస్తున్నందువల్లనే ఇప్పుడు 10 వేల ఇళ్ళు వచ్చాయి. 10 వేల ఇళ్ళు కట్టిన తర్వాత మిగతావి కన్సిడర్ చేస్తాము అన్నారు. వీటిని కట్టే ప్రయత్నంలో ముమ్మరంగా కృషి చేస్తున్నాము.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):-* అధ్యక్షా, 1,90,214 ఇళ్ళు డ్యామేజి అయ్యాయి అన్నారు. వీటిని మరల రీకన్‌స్ట్రక్ట్ చేయడానికి ఏవైనా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయా? వాటి పేరు, ఆ టర్మ్స్ ఆఫ్ కండిషన్స్ తెలుపుతారా?

*శ్రీ కె. జయరాం:-* అధ్యక్షా, ఇంతవరకు అలాంటి ప్రతిపాదనలు ఏమీ రాలేదు.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరికల్):-* 1994వ సంవత్సరం తుఫాను వల్ల దెబ్బతిన్న ఇళ్ళు అలాగే వున్నాయి. మరల నిన్న, మొన్న నష్టపోయిన ఇళ్ళతో కలిపి 8,000 ఇళ్ళ ఇచ్చామంటే ఎలా? వారికి ఆధారం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వంతోటి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆ ప్రయత్నం ఒకవేళ కాకపోతే ఈ ప్రభుత్వం ఇచ్చే ఇళ్ళ నుంచి అయినా వాళ్ళకు ఇళ్ళు ఇస్తారా?

*శ్రీ కె. జయరాం:-* అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వంతో చేసే ప్రయత్నాలు చేస్తున్నాం. ఒకవేళ కేంద్రం నుంచి రాకపోతే అవే ప్రశ్న వచ్చినప్పుడు, ప్రతి నియోజకవర్గానికి

ఇప్పుడు 1,000కి పైననే ఈ సంవత్సరం వచ్చే అవకాశాలు వున్నాయి. నార్మల్ కోర్సులలో వచ్చేవన్నీ చేసుకుందాము. మిగతావి ఏవయినా కావలసి వుంటే పరిస్థితులను బట్టి ప్రయత్నం చేస్తాము.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* డైరెక్ట్‌గా మంత్రుల కోటాలో 100 ఇళ్ళు కేటాయించండి. అలాంటి ఇళ్ళు ప్రభుత్వమే ప్రియారిటీ ఇచ్చి ఇవ్వవచ్చు కదా?

*మిస్టర్ స్పీకర్:-* పరిశీలిస్తామని చెప్పారు గదా?

9.00 ఉ. *శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):-* 1995లో వచ్చిన హైవే సైక్లోన్ - రెయిన్స్ వల్ల 1 లక్షా 90 వేల ఇళ్ళు డామేజ్ అయ్యాయి. ఇందిరా ఆవాస్ యోజన క్రింద 40 వేల ఇళ్ళు ఇస్తామని అన్నారు. చీఫ్ మినిస్టర్ గారు కూడా స్టేట్‌మెంట్ యిచ్చినట్టు నాకు జ్ఞాపకం వున్నది. ఇంతవరకు లేదు. అవి వచ్చినట్లు లేదు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకువచ్చామని చెపుతున్నారు. మంత్రిగారి సమాధానంలో దాని గురించి ప్రస్తావించలేదు. రెండవది - ఇందిరా ఆవాస్ యోజనలో లిమిటెడ్‌గా హౌసెస్‌ను యిస్తున్నాము. సైక్లోన్ హౌసెస్‌లో అన్ని కూడా ఎంఎల్‌ఏ కోటా క్రింద గానీ, ఏదైనా కానీ కేటాయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదని జ్ఞాపకం చేస్తున్నాను. మూడవది - దీనికి సంబంధించినంతవరకు ఎంఎల్‌ఏకు వెయ్యి గృహాలు యిస్తున్నామని వాగ్దానం చేసిన దాంట్లో ప్రతిపక్ష సభ్యులకు గానీ, మా పార్టీకి సంబంధించి కానీ వివక్షత చూపుతున్నారు. వారికి వెయ్యిలో 40-35 పర్సెంటు కూడా ఇవ్వడం లేదు. ప్రతిపక్షాల సహకారం కావాలంటున్నారు. మేము ఇస్తున్నాము. దీని విషయంలో వివక్షణ లేకుండా చూడవలసిన బాధ్యత వున్నది. దీని విషయంలో ప్రభుత్వం కన్‌సిడర్ చేస్తుందా? అన్ని విషయాలలో సమానంగా సహకారం కావాలి అంటారు.

*శ్రీ సుద్దాల దేవయ్య:-* ప్రభుత్వం చెప్పిన మాట అది కాదు. ఎంఎల్‌ఏకు వెయ్యి చొప్పున కాదు; కాన్‌స్టిట్యూయెన్సీకి వెయ్యి అని చెప్పడం జరిగింది. వెయ్యి గృహాలు కేటాయించడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

*శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):-* ముఖ్యమంత్రి గారు అన్ని విషయాలలో శాసనసభ్యులు అంతా కలిసి చేయాలి అంటారు. ఈ రాష్ట్ర సమస్యలను పరిష్కారం చేయాలని చెప్పారు. మంచిదే కాదనడం లేదు. మేము శాసనసభ్యులం కాదా, మేము కూడా ప్రజలచేత ఎన్నుకోబడ్డాము. కాబట్టి ఎలాంటి డిస్క్రిమినేషన్ లేకుండా మాకు కూడా యివ్వండని అడుగుతున్నాము. కాన్‌స్టిట్యూయెన్సీకి కూడా యిచ్చారు. దీంట్లో డిస్క్రిమినేషన్ వుంది. మా గవర్నమెంట్ ఏమి చేసింది అనే ప్రశ్న వచ్చింది. మా గవర్నమెంట్ వుండగా దాదాపు 20 పర్సెంటు, సి.ఎం. కోటాలో పార్టీ పరంగా యిచ్చేవారము.

(ఇంటరప్షన్)

*మిస్టర్ స్పీకర్:-* యు పుట్ సెపరేట్ క్వశ్చన్.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* సమానంగా, న్యాయప్రాతిపదిక మీద యివ్వాలని అడుగుతున్నాము. లక్షా 90 వేల ఇళ్ళు ప్రోగ్రామ్ జరుగుతుందా లేదా? 40 వేల ఇళ్ళు ఇందిరా ఆవాస్ యోజన క్రింద ఇస్తామని ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీనికి మంత్రిగారు సమాధానం చెపుతారా?

శ్రీ కె. జయరాం:- వారి జిల్లాలో ఎట్లా వుందో గాని మా జిల్లాలో ఇద్దరు ఎంఎల్ఏలు వుండేవారు. శ్రీ ఎన్.టి. రామారావు, శ్రీ నాగిరెడ్డి గారు లిస్టు తీసుకునేటప్పుడు వీరిద్దరివే కాకుండా ఎం.పి గారు ఇచ్చినవి తీసుకుని చేశారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సి.ఎం. కోటా వుంటుంది. ఇచ్చుకోండి. నాకు అభ్యంతరం లేదు. మొత్తం తీసుకుని పెట్టుకుంటామంటే ఎట్లా?

శ్రీ కె. జయరాం:- అధ్యక్షా, నేను కాన్స్టిట్యూయెన్సీకి వెయ్యి అని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సైక్లోన్ క్వశ్చన్‌కు సంబంధించి చెప్పండి? Why go beyond that? Don't create confusion.

శ్రీ కె. జయరాం:- ముందే చెప్పాను అధ్యక్షా, ఇందిరా ఆవాస్ యోజన క్రింద 40 వేల ఇళ్ళు అడిగాము. దాంట్లో 8,958 యిళ్లు ఇవ్వడం జరిగింది. మిగతా కోటా యివ్వడానికి ప్రయత్నం చేస్తామని అక్కడినుంచి సమాధానం వచ్చింది. దాని ప్రకారం ఏక్షన్ తీసుకుంటున్నాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సమాధానంలో 'లేదు' అని చెప్పారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- 1985లో రామారావు గవర్నమెంట్ వున్నప్పుడు జిల్లాకు వచ్చిన ఇళ్లు మంత్రి గారికి కూడా వచ్చే కోటా అందరికీ సమానంగా యిచ్చారు. కాంగ్రెస్ గవర్నమెంటు వచ్చిన తరువాత దానిని ఉల్లంఘించి 30 పర్సెంటు అక్కడ వున్న జిల్లా మంత్రికి ఇచ్చారు. 20 పర్సెంటు ముఖ్యమంత్రికి ఇచ్చారు. దాదాపు క్షవరం చేశారు. 50 పర్సెంటు మీరు యిచ్చారు. 50 పర్సెంటులో పంచారు. కావాలంటే, జీవో చూపిస్తాను నేను. మీరు ఆ పని చేయవద్దు. గతంలో మాదిరిగా కాంగ్రెస్ అనుసరించే విధానాలు మాకు ఆదర్శం కాదు అన్నారు. దానిని నిలబెట్టుకుని చేయాలి. అందరికీ సమానంగా యివ్వండి మాకు అభ్యంతరం లేదు. శాసనసభ్యులకు వచ్చిన ఇళ్ళు సగం పర్సెంటు తీసుకోండి. అందరికి కలిసి సమానంగా పంచుతారా లేదా దయచేసి చెప్పండి?

శ్రీ కె. జయరాం:- పరిశీలనలో వున్నది. జీవో వచ్చినప్పుడు తప్పకుండా పరిశీలన చేస్తాము.

మిస్టర్ స్పీకర్:- పార్టీకి అని వుండదు. That is a separate question.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ సమస్య వచ్చింది కాబట్టి మాట్లాడుతున్నాము. about allotiment of Houses to each MLA.

లేకుంటే మాట్లాడేది కాదు. నేను మూడు ప్రశ్నలు అడిగాను. లక్షా 90 వేలు నష్టం జరిగింది. ఇందిరా ఆవాస్ యోజన కింద మరియు తక్కినవి అన్ని కన్‌స్ట్రక్టు చేస్తారా లేదా? పాలసీ మ్యాటర్‌గా డిసైడ్ చేయండి? Top priority should be given to the houses where they are affected by cyclone. పాలసీ అడుగుతున్నాను. మంత్రిగారి కోటా కావచ్చు, ఇంకొకటి కావచ్చు, ఎం.ఎల్.ఏ కోటా కావచ్చు- ఇళ్లు కేటాయించే కార్యక్రమం చెప్పాలి. 40 వేలు ఏది అయితే చెపుతున్నారో దానిలో 10 వేలు వచ్చాయని శ్రీ కె. విద్యాధరరావు సూచిస్తున్నారు. మినిష్టరుగారు ఎందుకు చెప్పలేకపోతున్నారు? వచ్చాయి అని ఇప్పుడు అంటున్నారు. సమాధానంలో

'నో' అని చెప్పారు. యిది ఏమి పద్ధతి అండి?

శ్రీ కె. విద్యాధరరావు:- గౌరవ సభ్యులు సమాధానం చెప్పాలి అంటున్నారు. గత సంవత్సరం 1995-96లో కూడా డివాస్టేషన్ వచ్చినప్పుడు జగన్నాథ్ మిశ్రాగారు స్టేట్‌లో ఎనౌన్సు చేశారు. 40 వేల ఇళ్ళను మంజూరు చేశారని చెప్పారు. తరువాత ఆదేశాలు పంపిస్తూ 8,900లకు మాత్రమే పంపించారు. పూర్తి ఎమౌంటు పంపలేదు. స్టేట్ షేర్ కూడా కలిపి అనాడు టేకప్ చేయడం జరిగింది. నిరీక్ష. వారికి బాగా తెలుసు. వర్షమ్యా చేయడం జరిగింది. ఈ సంవత్సరం 10 వేలు హౌసెస్ లాస్టు టైమ్‌వి కలిపి పెంచి ఆ 40 వేలలో భాగంగా కన్‌స్ట్రక్టు చేయండి, త్వరగా పూర్తి చేసినట్లయితే డిసెంబరులో సేవింగ్స్ ఉంటాయి. గవర్నమెంటులో 20 వేలు గతంలో ఎలాట్ చేసిన వాటికి కేంద్ర ప్రభుత్వం హామీ యిచ్చింది. ఆ 20 వేలు మంజూరు చేయడానికి కృషి చేస్తామని చెప్పడం జరిగింది. కాని, ఈనాడు నిరాకరించడం జరిగింది. మీరు ఏమి చేశారని చెప్పడం సమంజసం కాదు. జగన్నాథ్ మిశ్రా గారు హామీ ఇచ్చారు. కోయల కుంట్ల, నంద్యాలలో ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు అడగడం జరిగింది. పేపర్లో అన్నిట్లో వచ్చాయి. 40 వేలు ఇవ్వాలని శ్రీ పి.వి. నర్సింహారావును అడిగితే స్పష్టంగా హామీ ఇచ్చారు. 80 వేలు యివ్వండంటే, 40 వేలు ఇళ్ళు వరదల్లో పూర్తిగా డామేజ్ అయిన వాటికి యిస్తామని చెప్పారు. అప్పుడు కొంతమంది ప్రముఖులు కూడా ఉన్నారు. తిరిగి కేవలం 8,900 మాత్రమే అనుమతి యిచ్చారు. అది మరచిపోకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఆ గవర్నమెంటు, యీ గవర్నమెంటు, వారు యిచ్చారు వీరు ఇచ్చారని ప్రశ్న కాదు. స్పెసిఫిక్‌గా నేను ప్రశ్న వేశాను. ఎన్ని ఇండ్లు సైక్లోన్‌లో నష్టపోయిన వారికి కట్టిస్తున్నారు? వారికి ప్రిఫరెన్సు యివ్వాలని అన్నాను. రెండవది - 40 వేలు ఇచ్చారా., 8 వేలు యిచ్చారా అన్సర్‌లో లేదు. శ్రీ విద్యాధరరావు గారు ఏది అయితే చెప్పారో యీ ప్రశ్నకు సమాధానంలో అది లేదు. అది సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ గవర్నమెంటు యీ గవర్నమెంటు అనే పాయింటుగాదని మనవి చేస్తున్నాను. ఇందిరా ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం యిచ్చిన ఇళ్ళను మంత్రిగారు ఇవ్వాలి. మూడు పాయింట్లను నేను రైజ్ చేశాను. సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉన్నది. చెప్పాలి. బి.వెంకటేశ్వరరావు గారు 50 పర్సెంటు అని చెప్పారు. ఆ కాంట్రోవర్సిలోకి వెళ్ళను. వారు అందరికీ సమానంగా యివ్వాలి అన్నారు. I don't like to enter into controversy. అది కూడా కన్‌సిడర్ చేయాలి. కె. విద్యాధరరావుగారు, పి.వి. నర్సింహారావుగారు 40 వేలు యిస్తామన్నారు. ఇంకొకాయన 20 వేలు యిస్తామని అన్నారు. యిది పాయింటు కాదు.

9.10 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- భారీ వర్షాల వలన మన ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 1,90,214 ఇళ్ళు దెబ్బతిన్న విషయం వాస్తవం అని మంత్రిగారు చెప్పడం జరిగింది. 1995-96వ సంవత్సరంలో 40,000 ఇళ్ళు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మంజూరు చేసినప్పుడు ఒక్కటేసారి ఇవ్వదు గదా. గవర్నమెంట్ అంటే కంటిన్యూయస్ ప్రాసెస్ ఫేజ్డ్ మ్యానర్‌లో 8,928లు ఇచ్చారు.

శ్రీ కె. విద్యాధరరావు:- హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* మిస్ లీడింగ్ కాదు. నన్ను చెప్పనీయండి. పేజ్డ్ మ్యానర్‌లో 8,928 ఇళ్ళు ఇవ్వడం జరిగింది. ఇక మిగతా ఇళ్ళు ఇప్పుడున్న గవర్నమెంట్ ఇవ్వవచ్చు గదా?

*మిస్టర్ స్పీకర్:-* 10 వేల ఇళ్ళు ఇచ్చాము అన్నారు గదా.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ఇప్పుడు కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ వున్నది. తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు మంత్రులుగా ఉన్నారు. రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిగా వారి పార్టీ ఎం.పి అక్కడ ఉన్నారు. తరువాత ముఖ్యమంత్రిగారు కన్వీనర్‌గా వున్నారు. మరి అక్కడికి వెళ్ళి మాట్లాడి తీసుకురండి. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఎన్నో మాటలు మాట్లాడారు. మరి ఇప్పుడు వారు ఏమి చేస్తున్నారు?

*శ్రీ కె. విద్యాధరరావు:-* వస్తున్నాయి.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* వస్తున్నాయి అంటున్నారు. ఎక్కడున్నాయి? మధ్యలో ఉన్నాయా? ఇప్పుడు 1,90,214 ఇళ్ళు దెబ్బ తింటే కేవలం 8,928 ఇళ్ళు శాంక్షన్ అయితే, అందులో 2,000 ఇళ్ళు పూర్తి అయ్యాయని చెప్పారు. అదృష్టమో, మరి దురదృష్టమో కానీ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత తుఫానులు రావడం, ప్రమాదాలు జరగడం, రోజు 20 మంది, 30 మంది చనిపోవడం జరుగుతున్నది. ఈ 1,90,214 ఇళ్ళు పేద ప్రజలవి.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* తుఫానులు కాదు, వర్షాలు బాగా పడ్డాయి.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* 1,90,214 ఇళ్ళు పేద వాళ్ళవి. అవి కూలిపోవడం జరిగింది. పేదలే నా దేవుళ్ళని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఇళ్ళు కూలిపోయి రెండు సంవత్సరాలు అయింది. ఇళ్ళులేకుండా వున్నారు. మరి ఈ ఇళ్ళు కూలిపోయిన వారి విషయంలో ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుంటుంది? డిఫరెన్స్ ఇళ్ళు ఇస్తారా, లేదా?

*శ్రీ కె. జయరాం:-* పేదలకు ఇళ్ళు కట్టించడంలో ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. గత సంవత్సరం 3 లక్షల ఇళ్ళు కట్టిన విషయం, సభ్యులకు అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజానీకానికి తెలుసు. ఈ సంవత్సరం దానికంటే ఎక్కువ ఇళ్ళు ఇవ్వాలనే ఉద్దేశంతో వున్నాము. కాబట్టి ఈ పేద వాళ్ళను ఆదుకోవడంలో మా ప్రభుత్వం చేసినంత కృషి ఏ ప్రభుత్వం చేయలేదు. ఇళ్ళు కట్టే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రప్రథమ స్థానంలో వున్నది. మేము శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నాము. ఇంత పెద్ద మొత్తంలో ఒకటేసారి తీసుకోవడం సాధ్యం కాకపోవచ్చు కాబట్టి దశల వారీగా చేస్తామని చెబుతున్నాను.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* అధ్యక్షా, 1,90,214 ఇళ్ళలో ఎన్ని ఇళ్ళు కట్టారో చెప్పమనండి.

*మిస్టర్ స్పీకర్:-* ముందు 8,000 కట్టారు. తరువాత 10,000 వచ్చాయి. ఇది కంటిన్యూయెస్ ప్రాసెస్ అని చెబుతున్నారు.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* వీటిని ఎన్ని రోజులలో పూర్తి చేస్తారో చెప్పమనండి.

*మిస్టర్ స్పీకర్:-* దయచేసి కూర్చోండి. సమాధానం చెప్పారు గదా.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల)*:- అధ్యక్షా, తుఫానులు ప్రకృతి సిద్ధంగా వస్తాయి. ఇది ఎవరికొరకు రావు, పోవు. దాదాపు 1,80,000 మందికి పైగా నిర్భాగ్యులు అయినప్పుడు వాళ్ళకు పునరావాసం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చాలా కొద్దిగా చర్య తీసుకున్నదితప్ప, ఆ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించే పద్ధతిలో ప్రధానంగా లేదు. ఈ బడ్జెట్ సంవత్సరంలో మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు చాలా వస్తున్నాయి. వాటిని ప్రత్యేకించి అక్కడ మళ్ళించి ఆ సమస్యను పరిష్కరించే పథకాన్ని ప్రభుత్వం చేపడుతుందా?

*శ్రీ కె. జయరాం*:- అధ్యక్షా, పూర్తిగా డ్యామేజ్ అయిన ఇళ్ళ సంఖ్య 40,000. దానిలో మొదటి విడతగా 8,928 ఇళ్ళు వచ్చాయి. ఇప్పుడు 10,000 ఇళ్ళు వచ్చాయని చెప్పడం జరిగింది. మిగతావి ఐ.ఎ.వై కార్యక్రమంలో ఒక భాగం. దానిలో కవర్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎం.ఎల్.ఎలకు ఇస్తున్న వాటిలో కవర్ చేసినా కానీ రిలీఫ్ ఇవ్వడానికి సాధ్యం అవుతుంది. కాబట్టి ఎం.ఎల్.ఎలు అంతా ఆ విధంగా చేస్తే బాగుంటుంది. 8,928 ఇళ్ళలో 2,537 ఇళ్ళు కట్టడం పూర్తి చేశామని చెప్పడం జరిగింది.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి*:- అధ్యక్షా, 1,90,214 ఇళ్ళలో 8,000 ఇళ్ళు ఐ.ఎ.వై క్రింద మంజూరు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. మిగతా 1,82,000 ఇళ్ళ వాళ్ళకు కూడా తలదాచుకోవడానికి ఇళ్ళు కావాలి. వాళ్ళంతా పేద ప్రజలు. మరి ఆ 1,82,000 ఇళ్ళ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? ఎన్ని రోజులలో ఆ ఇళ్ళు పూర్తి చేస్తారు?

*శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి)*:- అధ్యక్షా, ఈ తుఫాను కారణంగా దెబ్బతిన్న దాదాపు 1,90,000 ఇళ్ళకు గాను కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఎన్ని వేల ఇళ్ళు ఇస్తామని చెప్పారు. ఆనాడు ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. అందుకుగాను వాళ్ళు ఎన్ని ఇళ్ళు ఇచ్చారు? ఇప్పుడు కేంద్రంలో ప్రభుత్వం మారిన తరువాత ఎన్ని ఇళ్ళు ఇచ్చేదానికి సూత్రప్రాయంగా అంగీకరించారు? సి.ఎల్.పి నాయకుడు జనార్ధన్‌రెడ్డిగారు రోజుకు ఒక యాక్సిడెంట్ అన్నారు. మా చంద్రబాబు నాయుడిగారి ప్రభుత్వంలో రోజుకొక వర్షం పడుతున్నది. నదులు పొంగి పొరలుతున్నాయి. ఇవాళ కేంద్రంలో పరిపాలనలో వున్న నాయకులకు రోజుకు ఒకరికి బేడీలు పడుతున్నాయి. ఇవాళ మాకు మాత్రం అలా జరగడం లేదు.

*శ్రీ కె. జయరాం*:- నేను మొదటే చెప్పాను. 8,928 ఇళ్ళు శాంక్షన్ చేయడం జరిగింది. వరదలు వచ్చినప్పుడు 40,000 ఇళ్ళు ఇస్తామని చెప్పారు. ఇది మాత్రం శాంక్షన్ చేశారు. అదనంగా 10,000 ఇళ్ళు వచ్చాయి.

*మిస్టర్ స్పీకర్*:- సాధ్యమయినంత త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు.

## మల్కాజగిరి పురపాలక ప్రాంతంలోని భూములను చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొనుట

247-

*3490- సర్వశ్రీ జి. విజయరామారావు (గజ్వేల్), ఎల్.బి. దుక్కు (శృంగవరపు కోట), జి. రామమోహన్ (గన్నవరం), ఎ. సుదర్శన్:- రెవిన్యూ శాఖ

మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మల్కాజగిరి పురపాలక ప్రాంతంలో శ్మశాన వాటికల నిమిత్తం ప్రత్యేకించిన 55 ఎకరాల భూమిని భూకబ్జాదారులు చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొన్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఆ) రామకృష్ణాపురం, మౌలాలి డిఫెన్స్ కాలనీ; తాడ్బన్, ఆనంద్‌బాగ్, కె.జి కాలనీ, కాకతీయ నగర్, మల్లికార్జున నగర్, శ్రీకాలనీ, మల్కాజగిరి, భరణికాలనీలలోని శ్మశాన వాటికలు అదృశ్యమైపోగా, 80 శ్మశాన వాటికలలో ప్రస్తుతం 6 మాత్రమే మిగిలి కానరాకుండా ఉన్నవా;

(ఇ) అయినచో, అందుపై తీసుకున్న చర్య యేమి?

రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ టి.దేవేందర్‌గౌడ్ (అ) అవునండి.

(ఆ) నాలుగు శ్మశాన వాటికలను పూర్తిగా ఆక్రమించుకున్నారు. ఐదు శ్మశానవాటికలను పాక్షికంగా ఆక్రమించుకున్నారు.

(ఇ) ఆక్రమణదార్లను ఖాళీ చేయించేందుకు భూ అన్యాక్రాంత నిషేధ చట్టం క్రింద చర్యలను తీసుకోవడం ప్రారంభమయింది. ఈ శ్మశాన వాటికలను కాపాడేందుకు మల్కాజగిరి మున్సిపాలిటీ కూడా చర్యలు తీసుకొంటున్నది.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-* అధ్యక్షా, శ్మశానవాటికల కొరకు ప్రత్యేకించిన భూమిని ఆక్రమించిన విషయం మంత్రిగారు చెప్పారు. ఇది మల్కాజగిరికి పరిమితం గాకుండా వుండాలని కోరుతున్నాను. శ్మశానవాటికలను రక్షించడానికి ప్రహరీగోడల గురించి ప్రభుత్వం ఏమయినా ఆలోచన చేసిందా? రెవిన్యూ వాళ్ళు చేస్తారా, లేక అక్కడున్న మున్సిపాలిటీ చేస్తుందా? ఇలా శ్మశానవాటికల భూమిని ఆక్రమించుకున్న 4 లేదా 5 శ్మశాన వాటికలు వున్నాయి. ఆక్రమణదారులను తొలగించడానికి ఇప్పటికయినా త్వరగా నిర్ణయం తీసుకొంటారా?

9.20 ఉ.

*శ్రీ టి.దేవేందర్‌గౌడ్:-* అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినట్లుగా మొత్తం ఒక ఎకరం పది గుంటల విస్తీర్ణం గల భూమి ఆక్రమణకు గురయింది. రెండవది, మున్సిపాల్టీల్లో ఉన్న శ్మశాన వాటికలకు ఆయా మున్సిపాల్టీ వాళ్ళే ప్రహరీగోడలు కట్టి, రక్షించవలసిన బాధ్యత వారి మీద ఉంది. ఆల్‌రెడీ ఆ మున్సిపాల్టీ వాళ్ళు కొన్ని శ్మశాన వాటికలకు ప్రహరీగోడలు కట్టారు. కాకపోతే, మల్కాజగిరి మున్సిపాల్టీలో మొత్తం 81 గ్రేవ్ యార్డ్స్ ఉన్నాయి. వాటి అన్నింటికి గోడలు కట్టాలంటే మున్సిపాల్టీ దగ్గర డబ్బులు లేవు. నిధులు రాగానే కడతామని వారు చెప్పారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

*శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):-* అధ్యక్షా, మున్సిపాల్టీలు కట్టాలి కరక్టే, కాని గ్రేవ్ యార్డ్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో, ఎంత స్థలంలో విస్తరించి ఉన్నాయో డిమార్కేషన్ చేయవలసిన బాధ్యత రెవిన్యూ డిపార్టుమెంట్, సర్వే డిపార్టుమెంట్ వాళ్ళది. స్టేట్‌లో మొత్తం ఇటువంటి వాటి అన్నింటికి డిమార్కేషన్ చేసి మీరు మున్సిపాల్టీలకు అప్పజెప్పండి. వారు కాంపౌండ్ వాల్ కడతారో లేదో తరువాత విషయం. ముందు కబ్జాలు జరగకుండా ఉండేందుకు గాను డిమార్కేషన్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

*శ్రీ టి. దేవేందర్‌గౌడ్:-* అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, డిమార్కేషన్ జరగవలసిన అవసరం ఉంది. కొన్ని చేశారు. నేను కూడా మల్కాజగిరి మున్సిపాల్టీ వాళ్ళను అదే ఇన్‌ఫర్మేషన్ అడిగాను. వాళ్ళకు హాండోవర్ చేయవలసిన అవసరం వుంది. అయితే కొన్ని మాత్రమే చేశారు, కొన్ని చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీలలో ఉన్న గ్రేవ్ యార్డ్స్‌కు డిమార్కేట్ చేసి, లోకల్ బాడీస్‌కు అప్పజెప్పేటట్లు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

*శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):-* అధ్యక్షా, నాలుగు గ్రేవ్ యార్డ్స్‌లో ఆక్రమణలు జరిగాయని చెప్పారు. వాటిని ఎప్పుడు ఆక్రమించుకొన్నారు? వారి మీద రెవెన్యూ డిపార్ట్‌మెంట్ తీసుకున్న చర్యలు ఏమిటి? మల్కాజగిరి మున్సిపాల్టీలో చాలా విలువైన భూవములున్నాయి. గ్రేవ్ యార్డ్స్‌ల్లో ఇళ్ళు కట్టుకున్నారు. ఇది ఎంత ఘోరమైన విషయం అధ్యక్షా. కాబట్టి మీరు ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలు, గ్రేవ్ యార్డ్స్‌ను గుర్తించి, డిమార్కేట్ చేసి, కాంపౌండ్ వాల్స్ కట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా?

*శ్రీ టి. దేవేందర్ గౌడ్:-* అధ్యక్షా, ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్ క్రింద వారి మీద చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. అదేవిధంగా డిమార్కేట్ చేసి, మున్సిపాల్టీకి ఇవ్వడం జరుగుతుంది. లోకల్ బాడీస్‌కు ఉన్న ఫండ్స్ లభ్యతను బట్టి ప్రొటెక్షన్ కోసం కాంపౌండ్ వాల్స్ కడుతున్నారు. కాబట్టి ఈ కార్యక్రమం అంతా మున్సిపాల్టీ వాళ్ళు తీసుకోవలసిన కార్యక్రమం. మేము మాత్రం డిమార్కేట్ చేసి ఇవ్వడం జరుగుతుంది.

*శ్రీ డి. నాగేందర్:-* అధ్యక్షా, మల్కాజగిరి మున్సిపాల్టీలో గ్రేవ్ యార్డ్స్ ఆక్రమణ గురించి అడిగినప్పుడు, దానికి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు. అయితే ఈ లోపలే అనేక గ్రేవ్ యార్డ్స్ కబ్జాకు గురవుతున్నాయి. ఇటువంటివి హైదరాబాద్ సిటీలో చాలా ఉన్నాయ. ఉదాహరణకు విజయనగర్ కాలనీ దగ్గర దేవునికుంట...

*మిస్టర్ స్పీకర్:-* మల్కాజగిరి మున్సిపాల్టీ గురించి అడగండి. Don't go beyond the question. I will make him to answer.

*శ్రీ డి. నాగేందర్:-* ... అక్కడ కూడా ఫెన్సింగ్ వైర్ వేయవలసిందిగా కోరుతున్నాను.

***Mr. Speaker:-*** The Minister will re-act to that.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, మేము 80 స్మశాన వాటికలున్నాయి అంటూ ప్రశ్న వేస్తే, మంత్రిగారు తమ సమధానంలో కొన్ని పూర్తిగా ఆక్రమించుకున్నారని, కొన్నింటిని పాక్షికంగా ఆక్రమించుకున్నారని చెప్పారు. ఇది ఎట్లా ఉందంటే ''కంచే చేను మేస్తున్నట్టు'' గా ఉంది. మున్సిపాల్టీలకు ఇందులో సర్వాధికారం ఉంది. ఎక్కడైనా స్మశాన వాటికల్లో గాని, మరొక చోట గాని అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ జరిగితే, వెంటనే ఆపుదల చేయడానికి అధికారం ఉంది. నేను మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను- మల్కాజగిరి మున్సిపాలిటీ అన్నది ఈ మధ్యనే వచ్చిన మున్సిపాలిటీ. లే-అవుట్‌లో స్మశాన వాటిక ఉన్నట్లు గుర్తించారా? గుర్తిస్తే, ఆ స్మశాన వాటికలను కాపాడవలసిన బాధ్యత ఆ మున్సిపాలిటీ మీద ఉంది. ఇకపోతే, మున్సిపాల్టీకి, హుడాకు

మధ్య సమన్వయం ఉందో లేదో కాని తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, సదరు గ్రేవ్ యార్డ్స్ ఆక్రమించుకున్న వారి పేర్లు, వివరాలు, ఏ స్థాయిలో భవనాలు కట్టింది, లే-అవుట్‌లో ఎవరెవరి పేర్లు ఉన్నదీ ఆ వివరాలన్నీ బయటపెట్టాలి. లేకపోతే ప్రయోజనం ఉండదు. ఈ మధ్య జరుగుతున్న భూ ఆక్రమణల్ని చూస్తూ ఉంటే ఆఖరికి స్మశానవాటికలను కూడా కబ్జా చేయడం ఎంత సిగ్గుచేటు? స్మశాన వాటికలను కబ్జా చేస్తున్నా, మున్సిపాల్టీలు చూస్తూ కూర్చుంటే ఎట్లా అధ్యక్షా?

*శ్రీ టి. దేవేందర్‌గౌడ్:-* అధ్యక్షా, స్మశాన వాటికలను కూడా కబ్జా చేయడం నిజంగా ఆందోళన కలిగిస్తున్నది. 81 గ్రేవ్ యార్డ్స్ ఐడెంటిఫై చేశాం- ఆ మున్సిపాల్టీ మొత్తం కలుపుకుని. అయితే వాటిలో చాలా వరకు హ్యాండోవర్ చేసినా, ఇంకా కొన్ని హ్యాండోవర్ చేయవలసిన అవసరం ఉంది. మున్సిపాల్టీ, హుడా వాళ్ళు కలిసి చేయవలసిన కార్యక్రమం ఇది. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైన మున్సిపాలిటీ. 87 గ్రేవ్ యార్డ్స్ మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు మాత్రమే. అయితే పెరుగుతున్న జనాభాకు ఇది సరిపోదు. అయినా, వాటిని కూడా ఇల్లీగల్‌గా ఆక్రమించుకుంటున్నారు. ఆ ఎన్‌క్రోచ్‌మెంట్స్ అవడానికి మా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వాళ్ళకు కూడా చెప్పాను- మున్సిపాల్టీలకు హ్యాండోవర్ చేసినప్పటికీ మీరు కూడా వాచ్ చేస్తూ ఉండండి అని. అటువంటివి ఏదైనా నోటీసుకు వస్తే, వెంటనే వాటిని ఆపు చేయమని చెప్పడం జరిగింది. లోకల్ బాడీస్‌కు కొంత డబ్బు ఇచ్చి అయినా సరే ప్రొటెక్షన్ చేయవలసిన అవసరం ఉంది. గ్రేవ్ యార్డ్స్ మధ్యలో ఉన్నాయి. సైడ్‌లో ఉన్నవారు మెల్ల మెల్లగా
9.20 ఉ. ఆక్రమించుకుంటున్నారు. వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకొంటాం. ఆదేవిధంగా ఎవరెవరు ఆక్రమించుకున్నది వారి పేర్లు, వారి మీద తీసుకున్న చర్యలు, కేసులున్నట్లయితే, వాటి యొక్క స్టేజ్ వివరాలు అన్నీ తప్పనిసరిగా తమరి ద్వారా వాళ్ళకు ఫర్నిష్ చేస్తాను.

## పరుచూరు మున్నగు గ్రామాలలో త్రాగునీటి చెరువులకు మరమ్మతులు

248-

*3372- *శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):-* పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పరుచూరు, ఇంకొల్లు, మార్టూరు, అద్దంకి, ఒంగోలు నియోజక వర్గాలలోని గ్రామాలలో ఏకైక నీటి వనరులుగా ఉన్న త్రాగునీటి చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించుటకు గాను ఆ చెరువులకు ఏవైనా మరమ్మతు పనులు మెరుగువరచు పనులు చేపట్టాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ సమక్షంలో ఉన్నదా;

(ఆ) పైన పేర్కొన్న పథకం కోసం జిల్లా పంచాయతీ రాజ్ విభాగం ఏదైనా సమగ్ర పథకమును ప్రతిపాదించినదా;

(ఇ) అయినచో, ఈ విషయమై తీసుకున్న చర్య యేమి?

*పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):-*

(అ) లేదండి.

(ఆ) లేదండి.

62-865-3

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* అధ్యక్షా, మా ప్రకాశం జిల్లాలో నాలుగైదు నియోజకవర్గాల్లో బోర్లు పడవు. అందులో నీళ్ళు పడవు. గ్రౌండ్ వాటర్ తీసుకునే పరిస్థితి లేదు. మేము అంతా కేవలం రేయిన్ ఫెడ్ ట్యాంక్స్ మీదే ఆధారపడవలసి వస్తుంది. అయితే వాటికి కూడా రిపేర్స్ లేవు. అందువల్ల ఏమిటంటే, ఆ టాంక్స్ యొక్క కెపాసిటీ ఎంత ఉందో, అంత మేరకు నీరు నిలువ ఉండక, మూడు నాలుగు మాసాల వరకే అవి నీటి అవసరాలను తీరుస్తున్నాయి. కాబట్టి ఆ ట్యాంక్స్ యొక్క కెపాసిటీ పెంచవలసిన అవసరం ఉంది. కెపాసిటీ పెంచాలంటే వాటికి వెంటనే రిపేర్స్ చేయవలసిన అవసరం ఉందనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఈ విషయం గురించి ఇంతకుముందు జిల్లా పరిషత్‌లో డిస్కస్ చేయడం జరిగింది. డి.డి.ఆర్.సిల్లో కూడా డిస్కస్ చేయడం జరిగింది. ఆ మీటింగ్‌లో ఈ ట్యాంక్స్ రిపేర్స్ కొరకు ఒక కాంప్రెహెన్సివ్ స్కీమ్ చేపట్టాలని కూడా డిసైడ్ చేసి, ఆ ప్రపోజల్‌ను కలెక్టరుగారికి కూడా పంపడం జరిగింది. ఆ ప్రపోజల్‌ను యాక్సెప్ట్ చేస్తూ, దానిని ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్ క్రింద చేపడతామని కూడా చెప్పడం జరిగింది. మీరు ప్రస్తుతం ఉన్న ట్యాంక్స్ కెపాసిటీ పెంచకపోతే. మీరు ఎన్ని పి.డబ్ల్యు.ఎస్‌లు పెట్టినా, ఎన్ని నెదర్లాండ్స్ స్కీమ్స్ పెట్టినా ఉపయోగం ఉండదు. కాబట్టి కాంప్రెహెన్సివ్ స్కీమ్ అమలు చేయండి. ఆనాడు పంచాయతీరాజ్ కూడా అంగీకరించింది. అయితే ఇప్పుడు మంత్రిగారు తమ సమాధానంలో 'లేదు', 'లేదు' అంటున్నారు.

*శ్రీ కె. విద్యాధరరావు:-* అధ్యక్షా, వారు చెప్పినట్లు, కోస్తా ప్రాంతాల్లోని ప్రజలు మంచినీళ్ళ కోసం కేవలం చెరువుల మీదే ఆధారపడి ఉన్నారు. చెరువులన్నీ కలుషితమై నానా హీన పరిస్థితుల్లో ఉన్నాయి. అంతేకాకుండా చెరువుల్లో పూడిక చేరడంతో, మెరక ఎక్కువ అవుతున్నది. కొంతమంది గ్రామస్తులు గాని, ప్రజాప్రతినిధులు గానీ ముందుకు వచ్చి, మంచినీళ్ళ చెరువుల్లోని పూడిక తీయించుకొంటాం, ఇన్‌లెట్, అవుట్‌లెట్ అభివృద్ధి చేసుకుంటామని ఎవరయితే ముందుకు వచ్చారో, గ్రామ పంచాయతీ కాంట్రిబ్యూషన్‌తో మేము ఇండివిడ్యుయల్‌గా చెరువులు శాంక్షన్ చేశాం. గత సంవత్సరం మొట్టమొదటిసారిగా, కోస్తా ప్రాంతాల్లో మంచినీటి చెరువుల మరమ్మతుల కోసం 5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ప్రకాశం జిల్లాలో కూడా శాంక్షన్ చేశామని గాదె వెంకటరెడ్డి గారికి చెప్పాను. వర్క్స్ టేకప్ చేయాలని, మీరు గాని టేకప్ చేస్తే ఇండివిడ్యుయల్‌గా ఇవ్వడం కూడా జరుగుతుందని చెప్పాను. ప్రకాశం జిల్లా ఇ.ఎ.ఎస్. క్రింద కవర్ అయింది. కాబట్టి ఇ.ఎ.ఎస్ ఫండ్స్ క్రింద గాని, జె.ఆర్.వై ఫండ్స్ క్రింద గాని, లేకపోతే రేపు టెన్త్ ఫైనాన్స్ కమిషన్ నుండి పంచాయతీలకు కూడా డబ్బు రాబోతున్నది, వాటి నుండి గాని టేకప్ చేయవచ్చు. లేకపోతే ఎం.ఎల్.ఏల నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లో 1/3వ వంతు ఫండ్స్‌తో గాని ఈ చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది.

9.30 ఉ. నేను ఎందుకు 'లేదు' అని చెప్పానంటే, ఏదైనా కాంప్రెహెన్సివ్ స్కీమ్ ఉందా అని అడిగితే, అటువంటి ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏదీ లేదు కాబట్టి చెప్పాను. వారు చెప్పినట్లు జిల్లా పరిషత్తులో రెండు మీటింగ్స్‌ల్లో చర్చించుకున్నారు. 27-7-96, 12-8-96 తేదీలలో జిల్లా పరిషత్తు మీటింగ్సులో

డిస్కస్ చేశారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించవలసిందిగా నిర్ణయించడం జరిగింది. కొన్ని కాంప్రహెన్సివ్ స్కీమ్సు కింద ఇండివిడ్యువల్ ట్యాంక్సు రిపేరు చేయడానికి స్కోపు లేదని మనవి చేస్తున్నాను. ఇండివిడ్యువల్‌గా ఏ ట్యాంకుకి ఆ ట్యాంకు కంట్రిబ్యూషన్ యివ్వడానికి ముందుకు వస్తే మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఇ.ఎ.ఎస్, జె.ఆర్.వై. ఫండ్సుతో కూడా వీటిని టేకప్ చేయవచ్చును.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* అధ్యక్షా, పోయిన సంవత్సరం శాంక్షను చేశారన్నారు. లక్షో రెండు లక్షలో మూడు లక్షలతో సమస్య పరిష్కారం కాదు. ఖచ్చితంగా ట్యాంకులు బాగు చేయడానికి కనీసం రూ.10 లక్షలు అవసరం వుంది. కంట్రిబ్యూషను 1/3 పెట్టుకోవంటే 5 వేలు 10 వేలూ ఆదాయం వచ్చే పంచాయతీలకు కష్టం అవుతుంది. అది లేకుండా కామన్ మినిమం ఫండ్సుతో గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు ప్రపోజల్సు పంపించి చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం డబ్బు చాలదు. అవకాశం కూడా లేదు. పీస్ మీల్‌గా చేస్తే రూ.2 లక్షల కంటే ఎక్కువ కాదు. టెంపరరీగా లక్షో రెండు లక్షలో 4 లక్షలో యివ్వవచ్చు. ఇది ఒక ఊరి సమస్య కాదు, ఎన్నో ఊళ్ళున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు తీసుకువచ్చి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను.

*శ్రీ కె. విద్యాధరరావు:-* రాష్ట్రంలో బ్రాకిష్ వాటర్ గాని, ఫ్లోరైడ్ సమస్యగాని వున్న గ్రామాలకు కొన్ని కోట్ల రూపాయలతో వేల సంఖ్యలో మంచినీటి సరఫరా పథకాలు చేపట్టాల్సిన అవసరం వుంది. గతంలో చేపట్టకపోతే, ఈ ప్రభుత్వం వచ్చేక 26 ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వానికి కాంప్రహెన్సివ్ స్కీము కింద మంచినీటి సరఫరా కోసం ప్రతిపాదించడం జరిగింది. ప్రతీదీ కేంద్ర ప్రభుత్వం నుంచి రావాలంటే జాప్యం జరుగుతుంది. ఇమీడియెట్ నెసెసిటీ వుందని, తప్పకుండా ప్రాజక్టు రిపోర్టు లాంగ్ రేంజ్‌గా పంపడానికి సంకోచం లేదు. ప్రాజెక్టు రిపోర్టు తెప్పించుకుని పరిశీలించి, తప్పకుండా కేంద్ర ప్రభుత్వానికి పంపుతాను. గత సంవత్సరం 20 చెరువులకు రూ. 30 లక్షలు, ప్రకాశం జిల్లాకు మంజూరు చేయడం జరిగింది. అవసరమైతే యింకా చేయడానికి కూడా సిద్ధంగా వున్నాం. కాని ఎవరూ ముందుకు రాలేదు. వెంకటరెడ్డిగారు శ్రద్ధ తీసుకుని ఈ ప్రాంతంలో 1/3 కంట్రిబ్యూషన్ యిస్తే, రూ.5 లక్షలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. తాత్కాలికంగా ఇది కొంతవరకూ ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి, వెంటనే ఆ విధంగా చెరువుల రిపేరుకు కృషి చేయాల్సిందిగా కోరుతున్నాను.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* రూ. 20 లక్షలు మంజూరు చేసినందుకు సంతోషం. 1/3 కంట్రిబ్యూషను కట్టే స్థితిలో గ్రామ పంచాయతీలు లేవు.

***Sri K. Vidyadhara Rao:-*** We have got E.A.S. funds. It is not one time sanction.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* 1/3 కంట్రిబ్యూషను అవసరం లేదని, ఇఎఎస్ నుంచి యివ్వమని డైరెక్షను యివ్వండి. కంట్రిబ్యూషను లేకుండా టేకప్ చేయలేమంటున్నారు. కాని పంచాయతీలు కంట్రిబ్యూషను కట్టే పరిస్థితి లేరు.

***Sri K. Vidyadhara Rao:-*** Why I am insisting is without the one third (1/3) contribution from Village Grama Panchayats it is dif-

ficult to take-up such kind of works. గ్రామాల నుంచి కంట్రిబ్యూషను లేకపోతే ఈ చెరువులు సరిగ్గా నిర్వహించబడటం లేదు. బాధ్యత కొరకు, వారి కమిట్‌మెంటు వుంటే, వాళ్ళ పార్టిసిపేషను వుంటేనే మెయింటెనెన్సు బాగుంటుంది. ఆ చెరువులు హీన స్థితిలో ఉన్నాయని మనకు తెలుసు. కోస్తా ప్రాంతాలలో గ్రామాలలో మంచినీటి చెరువులలో బట్టలు ఉతకడం, కలుషితం చేయడం, వేస్టేజీ కలవడం చాలా చోట్ల వుంటోంది. కమిట్‌మెంటు వుండాలంటే వాళ్ళ పార్టిసిపేషను వుండి, విలేజి డెవలప్‌మెంటు కమిటీ సహాయంతో మరమ్మతులు చేసుకుంటారని 1/3 కంట్రిబ్యూషను ఏర్పాటు చేయడం జరిగింది. కాంప్రమైజా లేకుండా 10వ ఫైనాన్సు కమిషను ద్వారా గ్రామాలకు నిధులు వస్తున్నాయి. ఎ.సి.డి.ఎఫ్ వుంది. కాబట్టి 1/3 కంట్రిబ్యూషను యిప్పించడానికి వారు ప్రోత్సహించాలని కోరుతున్నాను.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* అధ్యక్షా, పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, అద్దంకి గ్రామాలకు ఒంగోలు నియోజకవర్గంలో ఒకటే చెరువు వుంది. అయితే మరమ్మతు గురించి స్కీము తయారు చేశారా? ఎంత ఖర్చవుతుంది? నాలుగైదు గ్రామాల ప్రజలు ఒక్క చెరువుపైన ఆధారపడి ఉన్నారు. ప్రపోజల్ పంపించారా? ప్రభుత్వానికి ఎంత ఖర్చవుతుంది?

*శ్రీ కె. విద్యాధరరావు:-* నేనిందాక మనవి చేశాను. There is no such project on hand at the moment as desired by the Hon'ble Member. చెరువులు యిండివిడ్యుయల్‌గా మరమ్మతు చేయడానికి గతంలో ప్రకాశం జిల్లాలో రూ. 30 లక్షలు మంజూరు చేశాను. ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదన్నారు. లాంగ్‌రన్‌లో ప్రపోజల్ పెట్టారని. కాబట్టి, I will get it examined as early as possible. ప్రకాశం జిల్లాలో నెదర్లాండు ప్రోగ్రాం ఫేజ్ 2 కింద చాలా నియోజకవర్గాలలో ఫ్లోరైడు, బ్రాకిష్ వాటర్ సమస్యలున్నచోట 59 హేబిటేషన్సు మొత్తం కవరయ్యాయి. ఇంకా కొన్ని కంప్లీషనులో వున్నాయి. భవిష్యత్తులో ప్రతిపాదన ఉంది. తప్పకుండా డి.డి.ఆర్.సి జిల్లాపరిషత్తు మీటింగులో చర్చించి కాంప్రహెన్సివ్ స్కీముగా చేయడానికి అవకాశం వుంటే ప్రపోజల్ పంపిస్తాను. ఇప్పటికి, 26 projects are pending with the Government of India and to execute and clear all these projects, it will take a very long time. In the meanwhile, let us give some sort of relief. ఒక్కొక్క చెరువుకు రూ. 4-5 లక్షలు పూడికలు తీయడానికి, మరమ్మతులు చేయడానికి అవసరం అవుతాయి. కనుక 1/3 కంట్రిబ్యూషనుకు ప్రోత్సహించండి. We are ready to take-up those works immediately.

## హఫీజ్‌పేటలో ప్రభుత్వ భూమి దురాక్రమణ

249-

*1386 - సర్వశ్రీ బి. లక్ష్మణరావు (నరసన్నపేట), గద్దె బాబూరావు (చీపురుపల్లి):- రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, శేరిలింగంపల్లి మండలంలోని హఫీజ్ పేటలో సర్వే నెం. 80లోని 484 ఎకరాల ప్రభుత్వ భూమిలో 100 ఎకరాల భూమి దురాక్రమణ చేయబడి అందులో పక్కా ఇండ్లు నిర్మించబడినవా;

(ఆ) స్థానిక అధికారులు ఆక్రమణదారులతో లాలూచిపడిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) ఆ ప్లాట్లను విక్రయించుచున్న వ్యక్తి ఇటీవల హత్య చేయబడినాడా;

ఈ) అయినచో, ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల బారినుండి కాపాడుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

*శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (రెవిన్యూశాఖామంత్రి)*:- (అ) అవునండి. ఈ సర్వే నెంబరులో 200 ఎకరాలకు పైగా విస్తరించిన ప్రభుత్వ భూమిలో 707 మంది ప్రజలు ఆక్రమించుకుని ఇళ్ళను నిర్మించుకున్నారు.

(ఆ) లేదండి.

(ఇ) అవునండి.

(ఈ) 1988లో భూ ఆక్రమణ నిషేధ చట్టం క్రింద ఒక కేసును బుక్ చేయడం జరిగింది. కోర్టు తీర్పును ప్రభుత్వానికి అనుకూలంగా ఇచ్చింది. కోర్టు తీర్పు తరువాత, 200 ఎకరాల 34 గుంటల ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. గృహాల్లో నివసిస్తున్న వారు ఖాళీ చేయడానికి నిరాకరించినందున పంచనామా జరిపి, నిర్మాణాలు జరిగిన భూమిని లాంఛనంగా స్వాధీనం చేసుకోవడం కూడా జరిగింది.

*శ్రీ గద్దె బాబూరావు*:- సార్, మినిస్టరు గారికి మనవి చేసేది, సర్వే నెం. 80లో 200 ఎకరాలకు పైగా విస్తరించిన ప్రభుత్వ భూమిలో పక్కా ఇళ్ళు నిర్మించుకున్నారని చెబుతున్నారు. ఈ శేరిలింగంపల్లి మండలంలోని సర్వే నెం. 80లో 484 ఎకరాలు వుందా? లేక 200 ఎకరాలు వుందా? మంత్రిగారు 200 ఎకరాలున్నట్లు చెబుతున్నారు. ఈ కుంభకోణం ఎన్ని సంవత్సరాల నుంచి జరుగుతోంది? దీనిలో 707 మంది ఇళ్ళు నిర్మించుకున్నారా? ఎన్ని ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు? ఈ మధ్య ఈ స్థలాలలో పెరమనెంటు కాటేజీలు కట్టడానికి ప్రయత్నం చేస్తున్నారన్నది వాస్తవమా? వంద ఎకరాల స్థలం ఆక్రమించుకుంటే అది రూ.50 కోట్ల విలువ చేస్తుంది. అక్కడ గజం వెయ్యి రూపాయలుంది. ఇది చిన్న సమస్య కాదు. దీంట్లో ప్రమేయం ఉన్న అధికారులు స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. వారి

9.40 ఉ.

మీద మీరు చర్య తీసుకున్నారా? ఈ ప్లాట్లు అమ్మిన వ్యక్తి చంపబడ్డాడు. ఆ వ్యక్తి ఎవరు? ఒక ప్రముఖ నాయకునికి అదనపు వాటా ఇవ్వలేదని ఆ వ్యక్తిని హత్య చేశారు, వారి మీద ఏ సెక్షన్ క్రింద మీరు కేసులు పెట్టారు? దీంట్లో ఒక ప్రముఖ రాజకీయ నాయకుని కుమారుడి హస్తం ఉన్నది. ఇది వాస్తవం. కోర్టు తీర్పును అనుసరించి 200 ఎకరాల 34 గుంటలు ఖాళీగా ఉన్న భూమిని స్వాధీనం చేసుకున్నాం అన్నారు. ఫెన్సింగ్ వేసి స్వాధీనం చేసుకున్నారా? లేదా? కాంపౌండు వాల్ కట్టారా లేదా? మళ్ళా ఆక్రమణ జరుగుతున్న విషయం వాస్తవమా? 707 ఇళ్ళు లాంఛనంగా స్వాధీనం చేసుకున్నామన్నారు. లాంఛనం అంటే పడగొట్టి స్వాధీనం చేసుకున్నారా? పడగొట్టకపోతే, పడగొట్టి స్వాధీనం చేసుకుంటారా?

*శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణ గుట్ట)*:- అధ్యక్షా, ఇందులో చాలా కుంభకోణాలు ఉన్నాయి. వేరే హౌస్ కమిటీ వేయండి. లేకపోతే క్వశ్చన్ పోస్టుపోను చేయండి. హత్య జరిగింది. సీరియస్ ఇష్యూ, కోట్లాది రూపాయల కుంభకోణం జరిగింది.

Mr Speaker.- At the request of the Members, I will postpone it.

## 'బసివిని' మహిళల పునరావాసం

250-

*2846- సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), కె.రామకృష్ణ (అనంతపూర్), కె. భీష్మం (బూర్గంపాడు), జి.మల్లేష్ (ఆసిఫాబాద్), ఎం.ఆంజనేయులు (పెందుర్తి):- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో 'బసివిని'లుగా గుర్తించబడిన మహిళలెందరు;

(ఆ) ఆ మహిళల పునరావాస నిమిత్తం ఏవైనా సంక్షేమ పథకాలు అమలు జరపబడుచున్నవా;

(ఇ) సదరు సాంఘిక దురాచారాన్ని అరికట్టుటకు తీసుకున్న చర్యయేమి?

*సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (కడియం శ్రీహరి)*:- (అ) రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో స్థానిక దేవతలకు, యువతులను అంకితం చేసే విధానం వాడుకలో ఉన్నది. వీరిని, వివిధ ప్రాంతాలలో, వివిధ పేర్లతో పిలుస్తుంటారు. వీరిని లైంగిక వేధింపులకు గురి చేస్తుంటారు. కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో, వారిని సామాన్యంగా ''బసివినులు'' అని పిలుస్తుంటారు. 1993లో నిర్వహించిన సర్వేను అనుసరించి పై 3 జిల్లాలలో అట్టి మహిళలు 1928 మంది ఉన్నట్లు గుర్తించడమయింది.

(ఆ) అవునండి. వీరికి ఇండ్ల స్థలాలను కేటాయించడం, గృహాల నిర్మాణాన్ని చేపట్టడం, వారి పిల్లలకు విద్యా సౌకర్యాలను సమకూర్చడం వంటి పునరావాస చర్యలతోపాటు, వృద్ధాప్య పింఛను, భూములు లేని వ్యవసాయ కూలీల పింఛను వంటి సామాజిక భద్రతా పింఛనులు మంజూరు చేయడం, వ్యవసాయ భూములను కేటాయించడం, పునరావాస సరాయిలలో ప్రవేశాన్ని కల్పించడం, వయోజన విద్యా కార్యక్రమాలు వంటి పునరావాస చర్యలను చేపట్టడమయింది. పైన తెలియజేసిన 1998 మంది మహిళలకు గాను 1763మందికి పునరావాస కార్యక్రమాలను వర్తింపజేయడమయింది. దీనికిఅదనంగా, రూ. 33.22 లక్షల మొత్తం వ్యయంతో, నైపుణ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమాలను, ఆర్థిక మద్దతు కార్యక్రమాలను చేపట్టడమయింది.

(ఇ) రాష్ట్ర ప్రభుత్వం, 1988 ఆంధ్రప్రదేశ్ దేవదాసి (అంకితం ఇవ్వడాన్ని నిషేధించడం) చట్టాన్ని అమలు చేయడం ద్వారా, ఈ ఆచారాన్ని రూపుమాపేందుకు చర్య తీసుకుంది. ఈ చట్టం యొక్క నిబంధనల క్రింద ఈ చట్టం క్రింది నేరాలను విచారించడానికి రాష్ట్రంలోని అందరు రెవిన్యూ డివిజన్ల అధికారులకు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేటు అధికారాలను ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, జోగినీలు రాష్ట్రవ్యాప్తంగా 11,569 మంది ఉన్నారు. వీరిని వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో పిలవడం జరుగుతున్నది. ప్రధానంగా కర్నాటక రాష్ట్రానికి సరిహద్దు జిల్లాలైన కర్నూలు, అనంతపూర్, చిత్తూరులలో వీరిని బసవినులుగా పిలుస్తారు. ఈ మూడు

జిల్లాల్లో దాదాపు 1928 మందిని గుర్తించడం జరిగింది. ఆ తరువాత మసాల ఈరన్నగారి అభ్యర్థన మేరకు మరల కలెక్టరుగారి ద్వారా రీసర్వే చేయించడం జరిగింది. ఇంకా ఈ 3 జిల్లాలలో 2 వేల మందిని గుర్తించడం జరిగింది. ఈ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పథకం రూపొందించడం జరిగింది. గతంలో 10 వేల రూపాయలు గ్రాంట్లు ఇస్తున్నట్లు శాసనసభలో తెలియజేశాను. వీళ్ళందరికి పక్కా ఇళ్ళు, ఇండ్ల స్థలాలను కేటాయించడం జరుగుతున్నది. వీళ్ళ అందరి పిల్లలకి- ఆడపిల్లల రక్షణ పథకాన్ని అమలు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సాంఘిక దురాచారాన్ని అరికట్టడానికి 1988లో ఒక చట్టం చేయడం జరిగింది. అది Andhra Pradesh Devadasies Prohibition and Dedication Act of 1988. రెవిన్యూ డివిజన్ అధికారులకు ఫస్ట్ క్లాస్ జుడిషియల్ మేజిస్ట్రేటు అధికారాలను ఇవ్వడం జరిగింది.

*శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):-* అధ్యక్షా, అత్యంత పురాతనమైన సామాజిక దురాచారం. ఈ మూడు జిల్లాల్లో బసవినులు 1928 మంది మాత్రమే ఉన్నారని మంత్రిగారు చెప్పారు. ఇది వాస్తవానికి దూరంగా ఉంది. 1993 లెక్కలకు అనుసరించి ఉన్నారని చెబుతున్నారు. 1928 మంది మహిళలకు గాను 1763 మందికి మాత్రమే పునరావాసం కల్పించామని చెప్పారు. మిగతా వారికి ఎప్పటిలోగా పునరావాసం కల్పిస్తారు? సామాజిక దురాచారాన్ని అరికట్టడం కోసం 1988లో ఒక చట్టం చేశామన్నారు. ఈ చట్టాన్ని అతిక్రమించిన వారిపై పురికొల్పిన వారిపైన కేసులు పెట్టి ఎంతమందిని శిక్షించారు?

*శ్రీ కడియం శ్రీహరి:-* అధ్యక్షా, బసవినులు 1928 మందిని గుర్తించామని చెప్పడం జరిగింది. 1995-96లో శ్రీ రాజు, కర్నూలు జిల్లా కలెక్టరుగా వున్నప్పుడు తిరిగి సర్వే చేయడం జరిగింది. కొత్తగా సర్వే చేసినపుడు 2 వేలమంది అదనంగా వున్నట్లు గుర్తించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వున్న మహిళలకు ఒక సమగ్ర పథకాన్ని రూపొందించాము. మొన్న అసెంబ్లీలో మాట్లాడినపుడు, వివరాలు సరిగ్గా లేవని చెప్పినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన సమాధానాన్ని తిరిగి అందజేయాలని జిల్లా కలెక్టర్లకు వ్రాశాము. ఈ సమాచారం రాగానే మహిళలు అందరికీ కూడా తగు రీతిలో న్యాయం చేయడం జరుగుతుంది. పునరావాసం కల్పించడం జరుగుతుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఎంతమందిని శిక్షించారు అని అడిగారు. ప్రస్తుతం ఆ సమాచారం నా దగ్గర లేదు. తరువాత గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

## జీరో అవర్

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* అధ్యక్షా, పశుసంవర్ధక శాఖ మంత్రి వీరారెడ్డి గారే కాకుండా ఇంకా కొంతమంది మంత్రులు...

Mr. Speaker:- If you want to raise any allegation against the Minister, you give a notice under rule. Otherwise you can refer if generally.

*శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):-* అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో బోధన్‌లో ఎఫ్.ఎస్.ఎఫ్‌లో పనిచేస్తున్న 5,500 మంది కార్మికులు నికృష్ట జీవితం

గడుపుతున్నారు. 5,500 మంది కార్మికులకు భూమి పంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్థానిక రెవిన్యూ అధికారులు అవినీతికి పాల్పడి కార్మికేతరులకు వివిధ ప్రాంతాలలో వున్నవారికి ఈ భూమిని కేటాయిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు విరుద్ధంగా అవినీతి పద్ధతులను అనుసరిస్తున్నారు. స్థానిక ఎం.ఎల్.ఏ.లతోను, ట్రేడ్ యూనియన్ నాయకులతోను ఒక సబ్ కమిటీని వేసి వీటి అన్నిటినీ పరిశీలన చేసి పంపిణీ చేసేందుకు స్పష్టంగా ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఎంతో వుంది. కాబట్టి ఇది చేయవలసిన అవసరం వుంది. స్థానిక ఎం.ఎల్.ఏ., ట్రేడ్ యూనియన్ నాయకుల సమక్షంలో పరిశీలన చేసి వాళ్లకి పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*శ్రీ టి. దేవేందర్ గౌడ్:-* అధ్యక్షా, ఆ పర్టిక్యులర్సు పంపమనండి. ముఖ్యమంత్రి గారి ఆదేశాలకు విరుద్ధంగా స్థానిక అధికారులు పనిచేసినట్లయితే వారిమీద చర్య తీసుకుంటాము. అది అమలు అయ్యేటట్టు చూస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

9.50 ఉ.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* అధ్యక్షా, ఇది హోంమినిస్టర్ గారికి సంబంధించింది. సభ్యసమాజం సిగ్గుతో తల వంచుకోవలసిన విషయం. మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపూరు మండలం, ఉల్లూరు గ్రామంలో 18-9-96వ తేదీ రాత్రి బొట్టు కృష్ణయ్య అనే వ్యక్తి చిన్న టీకొట్టు పెట్టుకున్న సబీరా బేగం అనే అమ్మాయిని బలవంతంగా ఎత్తుకుపోయి చెరచడమే కాకుండా మర్మావయాలలో జీడి పోయడం జరిగింది. ఆ మహిళ వుండ్ల పాలైంది. చాలా దీనావస్థలో ఇబ్బంది పడుతున్నది. ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినాతి కఠినమైన చర్య తీసుకోవలసి వున్నది. మహిళలకు రక్షణ లేని పరిస్థితి వున్నది. ఈ పరిస్థితిని అరికట్టవలసిన అవసరం వుంది. ఆమెకు వృద్ధులైన తల్లిదండ్రులు, చిన్నపిల్ల వున్నారు. ఆమెను భర్త ఒదిలేశాడు. ఆమెకు ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వం కాపాడవలసి వుంది. ఇదివరకు ప్రభుత్వం ఒక పాలసీ ప్రకటించింది. ఇటువంటి అత్యాచారాలకు గురైన మహిళలకు ఉద్యోగ వసతి కల్పిస్తామని ప్రకటించింది. ఆ విధంగా ఈ ఉద్యోగ వసతి కల్పించి, వారికి కనీస జీవనోపాధి ఏర్పాటు చేయాలని, ఆవిధంగా చేసి, మహిళలకు ఇటువంటి దుర్గతి పట్టకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ఒక ఇల్లు కూడా ఆమెకు ఐ.ఎ.వై. క్రింద కేటాయించాలని కోరుతున్నాను.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* గౌరవ సభ్యులు రాఘవరెడ్డి గారు విషయం చెప్పారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై ఏమి చర్య తీసుకున్నారో తెలుసుకుని, చర్య తీసుకోనట్లయితే, తప్పకుండా నిందితులపై కఠిన చర్య తీసుకుంటాము.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* ఆమెకు ఉద్యోగం, ఇల్లు కూడా కల్పించండి.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* మీరు జీరో అవర్‌లో రెయిజ్ చేశారు, ఉద్యోగం విషయం ముఖ్యమంత్రి గారితో మాట్లాడతాను. ఇల్లు విషయం అన్నారా, ఎలిజిబుల్ పర్సన్ అయితే తప్పకుండా కేటాయిస్తాము.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ఆమెను భర్త వలిదిపెట్టాడు. కనీసం ఎంప్లాయిమెంట్ విషయం గురించి చెప్పండి.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, నాకు తెలుసు ఈ సమాచారం. అక్కడి గౌరవ పార్లమెంటు సభ్యులు కూడా ఉత్తరం వ్రాశారు. పాయింటు ఏమిటంటే, గౌరవ సభ్యులు అడిగినట్లుగా ఆ అమ్మాయికి అనేక విధాలుగా సహాయం చేసి, ఆమె జీవనాన్ని బాగుపరచడానికి, రక్షణ కల్పించడానికి తగు ఏర్పాట్లు ప్రభుత్వం దగ్గర వున్నాయి. దానిని అమలుపరిచి, ఆమెకు రక్షణ కల్పించడంతోపాటు ఆ కృష్ణయ్య అనే దుర్మార్గుడిని తక్షణమే అరెస్టు చేసి బెయిలు ఇవ్వకుండా కఠినంగా శిక్షించేందుకు ప్రనత్వం పూనుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దానిమీద యాక్షన్ తీసుకుని, రేపు హౌస్‌కు రిపోర్టు చేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రేపు యాక్షన్ తీసుకుని మీకు నేను ఇన్‌ఫాం చేస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది రెవిన్యూ శాఖకు సంబంధించిన విషయం. ఈమధ్యకాలంలో రంగారెడ్డి జిల్లాలో, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసులో అక్కడ దాదాపు 2,000 కేసులు వేల్యుయేషన్ విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి, కరప్షన్ బాగా జరుగుతోంది. ఈ కేసులన్నీ మాదాపూర్, గుట్టల బేగంపేట, రాయదుర్గ, పన్‌మక్త విలేజెస్‌లో జరుగుతున్నాయి. రు.75/-, 100/- లోపలనే రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అక్కడ గవర్నమెంట్ ఫిక్స్ చేసిన ల్యాండ్ విలువ రు.400/- నుంచి 500/- వరకు వున్నది. ఆ ప్రకారం 2,000 కేసులలో రు.2,00 కోట్లు ప్రభుత్వానికి నష్టం వస్తుంది. రాయదుర్గ, పన్‌మక్తలో 525 ఎకరాల 35 కుంటల భూమి ఒక పట్టాదారుకు వుంది. ఆ పట్టాదారు ఆ భూమిని ఈమధ్యలో వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారికి అమ్మడం జరిగింది. ఆ పట్టాదారు సీలింగ్ పర్మిషన్ తీసుకోలేదు. అండర్ సీలింగ్‌లో ఉన్నప్పటికీ కూడా 130 ఎకరాల భూమిని కొనడం, 10-౸-96 నాడు డాక్యుమెంట్లను తయారుచేయడం జరిగింది. అది కూడా తక్కువ ధరలో తయారు అయ్యాయి. మొత్తం విలువ 3 1/2 లక్షలకు తయారైంది. అక్కడ అసలు వేల్యూ రు.10.00 లక్షలు వుంది. ఈవిధంగా రిజిస్ట్రార్ ఆఫీసులో, రంగారెడ్డి జిల్లాలో ఎంత కరప్షన్ జరుగుతోందో గమనించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ల్యాండ్ సీలింగ్ పర్మిషన్ లేకుండా వందలాది ఎకరాల భూమిని అమ్ముతున్నారు. దీనిమీద రెవిన్యూ శాఖమంత్రి గారు స్పందించి, అక్కడ వున్న భూములపై సీలింగ్ తీసుకురావాలని, భూములను రక్షించాలని, ఆ భూముల విలువను తక్కువ చేసి అమ్మడానికి బాధ్యులు ఎవరో, వారిపై యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- గౌరవనీయులైన బాగారెడ్డి గారు రంగారెడ్డి జిల్లాలో డి.ఆర్. ఆఫీసులో భూముల విలువను అండర్ వేల్యుయేషన్ చేస్తున్నట్లుగా చెప్పారు. ఆ ఇన్‌ఫర్మేషన్ నాకు ఇవ్వండి. వారు చెప్పిందంతా నేను కంప్లీట్‌గా నోట్ చేసుకున్నాను. ఈమధ్య గుట్టల బేగంపేట ఏరియా యొక్క వేల్యుయేషన్ కూడా పెంచాము, పెంచిన తరువాత కూడా అండర్ వేల్యుయేషన్ ఏరకంగా చేస్తున్నారో తెలుసుకుని తప్పనిసరిగా

చాలా కఠినమైన చర్యను వారిమీద తీసుకుంటాను. వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారు పట్టాదారుని నుంచి కొన్నట్టుగా చెప్పారు. ఆ ఇన్‌ఫర్మేషన్ కూడా ఇవ్వండి. దానిమీద సీలింగ్ పర్మిషన్ వుందా లేదా? లేకపోతే ఏవిధంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారో, దానిని కనుక్కొని తప్పకుండా చర్య తీసుకుంటాను.

شری محمد امین اللہ خان :- اسپیکر صاحب میں آپکے ذریعہ ہائیر ایجوکیشن منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ بورڈ آف انٹرمیڈیٹ، شہر حیدرآباد کے اندر ایک انٹرمیڈیٹ امتحان کی طالبہ حلیم عرشیہ جسکو دو علیحدہ علیحدہ ہال ٹکٹ آئے ہیں جس کے نمبر 135946 اور 135938 ہے اور ایک امیدوار جسکا نام امت الاسلام افروز ہے ہال ٹکٹ نمبر ہیں 135935 اور 135939 ہے۔ دونوں میں ٹوٹل مارکس الگ الگ ہیں۔ ایک میں پہلے سال کا 240 اور دوسرے سال کا ٹوٹل 139 ہے اسی طریقہ سے گرانڈ ٹوٹل 379 ہے۔ امت الاسلام فیروز کو جو علیحدہ علیحدہ ہال ٹکٹ آئے ہیں اسمیں نشانات پہلے سال میں 9 اور دوسرے سال میں نل (Nil) ہے اسی طریقہ سے گرانڈ ٹوٹل 9 ہے اور ایک لڑکی جسکا نام رضوانہ فاطمہ ہال ٹکٹ نمبر 135946 جسمیں دو سال کے نشانات صفر تھے۔ اسی لڑکی کو دوسرا ہال ٹکٹ آیا جسکا نمبر 135946 ہے اسمیں پہلے سال میں نشانات صفر اور دوسرے سال میں 312 گرانڈ ٹوٹل 483 نشانات درج ہیں۔ اس میمورنڈم کے اندر ٹوٹل نشانات میں فرق ہے۔ امیدوار ایک ہی ہے۔ اسکو دو میمورنڈم آف مارکس آئے ہیں۔ یہ تمام چیزیں اخبارات میں آچکی ہیں۔ ایک اور لڑکا جسکا نام کریم احمد خان باٹنی کے امتحان میں شرکت کیا تھا لیکن میمورنڈم کے اندر غیر حاضر لکھا ہوا ہے۔ اسی طریقہ سے اور ایک لڑکا جس کا نام محمد فیروز علی ریاضی کے اندر اسکو نشان زیرو ملتے ہیں۔ ایسا آج کی تاریخ میں ایسا کبھی نہیں ہوا کہ کسی بھی لڑکے کو زیرو مارکس آئے ہیں۔ زیرو مارکس جو میمورنڈم میں ہاتھ سے لکھے ہوئے ہیں کمپیوٹر سے ٹائپ کرا ہوا نہیں ہے۔ ایسی ہی ایک لمبی لسٹ میرے پاس ہے جسکو آپکے پاس بھیج رہا ہوں۔ تقریباً 50 طلباء کے ساتھ ناانصافی ہوئی ہے۔ وہ سب مسلم طلباء ہیں انکے نام اور پتے لکھے ہوئے ہیں۔ جیسے ایم اے رحیم چندرا نگر وغیرہ ایسے کئی طلباء ہیں جنھیں دو دو ہال ٹکٹ جاری کیے گئے ہیں۔ جسمیں کئی طلباء کے گرانڈ ٹوٹل الگ الگ ہیں۔ کئی میمو کے اندر مارکس ہاتھ سے لکھے ہوئے ہیں اور کئی میمو کے اندر کمپیوٹر سے ٹائپ کئے ہوئے ہیں۔ میں یہ لسٹ منسٹر صاحب کو بھیج رہا ہوں۔ انمیں کئی طلباء پاس ہونے والے طلباء کو فیل کر دیا گیا۔ انٹرمیڈیٹ کے جو آفیسرس ہیں انھیں فوری معطل کیا جائے۔

شری بشیرالدین بابو خان :- اس مسئلہ پر پوری جانچ کی جائیگی۔ یہاں پر کچھ ایرر (error) ہیں۔

Action will be taken against the officers who are responsible.

***Sri Asaduddin Owaisi (Charminar):-*** Speaker Sir, this is regarding Mecca Masjid which is 400 years old. The Mecca Mosque and Royal Masjid in Public Gardens come under the Minority wel-

fare Department. The mosque and the Masjid have historical importance and preserved as monuments. As per the order of the Government in Revenue (Wakfs) Department issued a G.O. No.405 dated 13-9-96 it has been taken awey from the Department and handed over to the Minority Welfare Department. It has been done by some people who don't knew the historic importance of Mecca Masjid and Public Gardens mosque. The employees have not been paid salaries from the past two months. They are not getting any facility. Public Gardens mosque is most beautiful mosque. There is a separate grant given by the Endowments Department for both the mosques. On some flimsy excuse it has been transferred to minority welfare deportment. I want to go on record and say that if Mecca Masjid is given under the control of Minority Welfare Department, it will lose its importance. There was an agreement that this should be always maintained by the Endowments Department. It should be preserved by Endowment Department. In Minority welfare deportment there are some vested interests and they do not want that it should be under the control of Endowments Department.

శ్రీ డి. నాగేందర్:- ఇది నా నియోజక వర్గంలోనిది. ఏండోమెంట్స్ మినిస్టర్ మాట్లాడాలి. వక్ఫ్‌బోర్డ్ మినిస్టర్ కాదు...

***Sri Asaduddin Owaisi:-*** I want to known whether the Minister for Endowments is aware that Macca Masjid was handed over to Minority Welfare Department.

***Mr. Speaker:-*** It is the Government which has to reply.

***Sri Basheeruddin Babukhan:-*** The Member has referred to a G.O by which the management of Mecca Masjid has been handed over to the Minority Welfare Department.

శ్రీ డి. నాగేందర్:- ఇది ఏండోమెంట్ మినిస్టర్ సబ్జెక్ట్. వీరిది కాదు. వక్ఫ్ బోర్డ్‌కి సంబంధించింది కాదు...

(అంతరాయం)

***Sri Basheeruddin Babukhan:-*** I known something about the subject. I wanted that the House should known about it. there has been a persistent demand from the minority community, perticularly muslims that this being a mosque, historical in character, should not be handled by endowments department. It looks after Hindu Charitable endowments. Now the Minority Welfare Department took up this matter and said it will be maintained by the Minority Wel-

fare Deportment. You have separate budget. Their Salaries are Voted along with this grant.The Archaeological Departments has total control over it as far as the historial aspect is concerned. The maintenance of the mosque, its historical character and its entire dimensions and the archaeological aspects are concerned, it will be looked after by the Archaeological Department. It will be better looked after.

*శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):-* అధ్యక్షా, ఇది రెవెన్యూ మినిస్టర్‌కు సంబంధించినది. 1970-71 సంవత్సరాలలో శ్రీమంతి ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా వున్నప్పుడు బంగ్లాదేశ్, స్వతంత్ర పాకిస్తాన్‌కి యుద్ధం జరిగినప్పుడు దానికి సంబంధించిన అల్లర్లలో బంగ్లాదేశ్ నుంచి వేలమంది శరణార్థులు మన దేశానికి వచ్చారు వారికి కేంద్ర ప్రభుత్వం పునరావాసం కల్పించింది. మన రాష్ట్రంలో దాదాపు 12,000 మంది వున్నారు. నా నియోజకవర్గంలోనూ వున్నారు. వారికి షెల్టర్స్ ఏర్పరచడం జరిగింది. అప్పటినుంచి మొన్నటివరకూ కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లో హోమ్ సెక్రటరీ ఆదేశాల మేరకు వారికి ఎస్.సి. క్యాస్ట్ సర్టిఫికెట్స్ (నవసూత్ర) ఇచ్చారు. అప్పటి గెజిట్‌లో అది లేదు. అప్పటి నుంచి వారు ఎస్.సిలుగా కంటిన్యూ అవుతున్నారు. ఆవిధంగా వారికి అవకాశాలు దొరుకుతున్నాయి. ప్రస్తుతం మన గెజిట్‌లో లేదనే ఉద్దేశ్యంతో వారికి క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు. ఈనాడు వారంతా ఆందోళన చెందుతున్నారు. 100 మంది మా ప్రాంతాల్లో వచ్చి, ముఖ్యంగా యువకులు ఈ క్యాస్ట్ సర్టిఫికెట్స్ కావాలని అంటున్నారు. తమకు ఇచ్చే సౌకర్యాలను కల్పించడం లేదు, కల్పించమని ప్రాధేయపడుతున్నారు. గత సంవత్సరం నుంచి నవసూత్ర క్యాస్ట్ సర్టిఫికెట్స్ పునరుద్ధరించవలసిందిగా, వారందరికీ క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇవ్వవలసిందిగా తమ ద్వారా రెవెన్యూ మినిస్టర్‌ని కోరుతున్నాను.

10.10 ఉ. *శ్రీ టి. దేవేందర్‌గౌడ్:-* అధ్యక్షా, ఇది గౌరవ సభ్యులు శ్రీ పురుషోత్తమరావు గారి ప్రాంతానికి సంబంధించే ఈ సమస్య వున్నట్లు కనిపిస్తోంది. అందరు కలెక్టర్లతో చెప్పాల్సిన అవసరం లేదు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని తెలియజేస్తున్నాను.

*శ్రీమతి ఎ. అన్నపూర్ణాదేవి (ఆర్మూర్):-* అధ్యక్షా, అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా రాష్ట్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేశారు. మా ఆర్మూరు ప్రాంతంలో కూడా ఒక సబ్‌స్టేషన్ మంజూరు చేశారు. దానిని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావచ్చినప్పటికీ అక్కడ పనులు జరగడం లేదు. దీనిని చాలా దురదృష్టకరంగా భావిస్తున్నాము. మా రైతాంగం ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నది. ఈ విషయాన్ని అనేక పర్యాయాలు విద్యుత్ సంస్థ ఛైర్మన్ దృష్టికి తేవడం జరిగింది. మేము ఎప్పుడు వెళ్ళినా వారు వారం రోజులలో టెండర్లను కాల్‌ఫర్ చేస్తామని చెపుతున్నారే కాని పనులు చేయడం లేదు. ఈ విషయాన్ని రెండు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరిగింది. మా ఆర్మూర్ ప్రాంతం

చాలా వెనుకబడిన ప్రాతం. అక్కడ కెనాల్స్ కాని, ప్రాజెక్టులు కాని లేకపోవడం వల్ల రైతాంగం కరెంటు మోటార్ల పైనా, బోర్‌వెల్స్ పైనా, పంపుసెట్ల పైన ఆధారపడి వున్నారు. ఈ సబ్‌స్టేషన్ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాను, ఈ సందర్భంగా మరో విషయం దృష్టికి తెస్తాను. శ్రీ మహిపాల్‌రెడ్డి, ఎం.ఎల్.ఏ.గా వున్నప్పుడు ప్లానింగ్ బోర్డులో ఒక ప్రతిపాదన చేశారు. ఆర్మూరు ప్రాంతంలో వ్యవసాయదారులు కరెంటు పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు కాబట్టి నిజామాబాద్‌కి వచ్చే ట్రాన్స్‌ఫార్మర్స్‌లో మూడవ వంతు భాగం ఆర్మూర్‌కి, అలాగే బాల్కొండ ప్రాంతానికి కేటాయించాలని చెప్పడం జరిగింది. వారు వున్నంతవరకు అలాగే జరిగింది. రైతాంగానికి న్యాయం జరిగింది. ఈరోజు ఆర్మూరు రైతాంగానికి చాలా అన్యాయం జరుగుతోంది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి ఈ సబ్‌స్టేషన్‌కు కావలసిన నిధులు మంజూరు చేసి రైతాంగానికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

*శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-* అధ్యక్షా, ఎన్నికల ముందు జరిగిన ఆదరాబాదరా సంఘటనలలో ఇది ఒకటి.

(అంతరాయం)

*మిస్టర్ స్పీకర్:-* దయచేసి కూర్చోండి. మంత్రిగారు రిప్లై ఇస్తున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: శాసనసభ ఎన్నికల ముందు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి గారు శంకుస్థాపన చేశారు. నిధులు చూసుకోకుండా, శాంక్షన్స్ చూసుకోకుండా దాని వయబిలిటీ చూసుకోకుండా చేసిన దానికి ప్రభుత్వపరంగా మేము బాధ్యత తీసుకుంటాము. ఒక సంవత్సర కాలంలో...

(అంతరాయం)

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ముఖ్యమంత్రి గారు ప్రజల వద్దకు పాలన సందర్భంగా కోట్లాది రూపాయల వాగ్దానాలు చేశారు. ఏమైనాయి?

(అంతరాయం)

*శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-* అధ్యక్షా, ఆ ప్రాంతపు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆ సబ్‌స్టేషన్ అవసరమని మేము భావిస్తే, ఇప్పుడే ఎలక్ట్రిసిటీ అధికారులతో చర్చించి వెంటనే దానికి కావలసిన చర్యలు తీసుకుని ఒక సంవత్సరం కాలంలో పూర్తిచేస్తామని తెలియ జేస్తున్నాను.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* అవసరమనుకునే శంకుస్థాపన చేయడం జరిగింది. రెండు సంవత్సరాల నుండి పనులేమీ చేయకుండా వుంటే మంచిది కాదు. గత ప్రభుత్వం చేసిన వాటిని కంటిన్యువస్ ప్రాసెస్‌గా తీసుకుని చేయాలి.

*మిస్టర్ స్పీకర్:-* మీరు వేరే ఇష్యూపై మాట్లాడుతాన్నన్నారు.

## సభా కార్యక్రమము

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, కడప జిల్లాకు చెందిన బద్వేలు నియోజకవర్గం లో బి-కోడూరు గ్రామంలో సుమారు 10లక్షల రూపాయల విలువ చేసే చెన్నవరం చెరువు పనులకు డా. విజయరామారెడ్డికి కాంట్రాక్ట్ ఇప్పించాలని మంత్రి వీరారెడ్డి

గారు అక్కడ జడ్.పి.టి.సి. మెంబర్ అయిన శ్రీ రామ్మోహన్‌రెడ్డి గార్కి ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఆయన అఫీషియల్ లెటర్ వ్రాశారు. దానిని నేను చదివి వినిపిస్తాను.

తేదీ.7.8.1996. శ్రీ బి.రామోహనరెడ్డి, జడ్.పి.టి.సి. మెంబర్, బి.కోడూరు.

మీరు 9వ తేదీన చెన్నవరం చెరువు టెండరు గురించి కడపకు వెళ్ళి మన పార్టీ వారందరికీ కూడా చెప్పి టెండరు షెడ్యూల్స్ తీసుకొని టెండరు డా. విజయరామిరెడ్డి గారికి వచ్చేట్లు చూడవలెను. ఎవరైనా వ్యతిరేకించిన ఈ ఉత్తరం చూపించి వారికి వచ్చే పనులలో సహాయం చేస్తామని చెప్పవలెను. ముఖ్యంగా నర్సాపురం శ్రీ శివారెడ్డి తమ్ముడు భాస్కరరెడ్డికి, శ్రీ చెంచురెడ్డి కుమారుడు శ్రీ రవీందర్‌రెడ్డికి, రెడ్డి కోట్టాల ఎం.పి.టి.సి. మెంబర్ రమణారెడ్డికి, శ్రీ ఇమాం హుస్సేన్ మిగతా వారికి నచ్చచెప్పి ఈపని జరిగేట్లు చూడవలసినదిగా చెప్పారు అయితే 9వ తేది అతను వెళ్ళాడు. ఈ పనులు కూడా బి. రామ్మోహనరెడ్డి గార్కి, బి.కోడూరు మండలం పనులు అలాట్ చేయడం జరిగింది. ఆ టెండర్లో 37 మంది పాల్గొంటే వారందరినీ విత్‌డ్రా చేయించి సుమారు 30 పర్సెంట్ ఏక్సెస్‌కి ఆ పనిని వారికి ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా మంత్రిగారు ఇంతకు ముందు కూడా ఆ పనులను ఇప్పించడం జరిగింది. పోరిమాముల్ల నుంచి బద్వేలు వరకు దాదాపు 20 లక్షల రూపాయల తెలుగు గంగ కాలువ నిర్మాణం పనులను నిబంధనలకు వ్యతిరేకంగా తన మనుషులకు బినామీ పేర్లతో ఇప్పించటం జరిగింది. అప్పుడు కడప జిల్లా శాసనసభ్యులు శ్రీ రవీంద్రారెడ్డి గారు, వరదరాజుల రెడ్డి గారు, వివేకానందరెడ్డి గారు మేమంతా వెళ్ళి ముఖ్యమంత్రి గారికి చెపితే ఆ పనులను క్యాన్సిల్ చేయడం జరిగింది. అంతేకాకుండా ఆర్.అండ్ బి. పనుల విషయంలో కూడా మంత్రి గారు ఇంటర్ఫియరై ఆ కాంట్రాక్టులను వారి వారికే ఇప్పించడం జరిగింది. రాయచూరు లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గంలో 14 వేల ఏకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించే కుషావతి ప్రాజెక్టు పనులను శ్రీ ఫకీర్‌రెడ్డి అనే కాంట్రాక్టర్‌కి ఇప్పించారు. ఆయన ఆ పనులు చేయుటకు దాదాపు 10 సంవత్సరాలు తీసుకొన్నారు. తిరిగి ఆయనకే రిపేర్స్ పనులు కూడా ఇవ్వాలని మంత్రి గారు రికమండ్ చేసి మేజర్ ఇరిగేషన్ మంత్రి గారితో ఇప్పించడం జరిగింది. తెలుగుగంగ పనులలో దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకొన్నట్లు.....

(అంతరాయం)

10.20 ఉ. మీద్వారా మనవి చేసేది ఏమంటే, ముఖ్యమంత్రి గారు మాటిమాటికి నీతి నిజాయితీ గల ప్రభుత్వాన్ని యిస్తాము అంటున్నారు. ఏది మీరు నీతి నిజాయితీ గల ప్రభుత్వం యిచ్చేది? మంత్రిగారు ఇంటర్ఫియర్ అయి ఇక్కడ తెలుగుగంగ పనులు కడప జిల్లాలో అప్పగించడమేకాదు, చాలా మంది మంత్రులు మద్యపానం విషయంలో కూడా యిదే విధంగా జరుగుతున్నది. ఆ విషయాల గూర్చి నేను తరువాత చెపుతాను. ఈ విషయంలో మాత్రం మంత్రిగారు స్వయానా తాను లెటర్ వ్రాశారు. తనకు కావలసిన వ్యక్తులకు ఆ కాంట్రాక్టు యిప్పించారు. నిన్న పేపర్లో వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు పిలిపించి ఏమన్నారో ఏమోగానీ, అక్కడి పనులను కాన్సిల్ చేయాలని ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. ఈ రోజు ఉదయం ఎస్.ఇ.గారు కడప నుండి వచ్చారు. ఎ.పి.ఒ.4/బి 5493,

మహేంద్రా ఫోర్డ్‌లో జనరల్ యానిమల్ హజ్బెండరీ క్రింద గుర్రంకొండలు ఎస్.ఇ.తో సైన్ చేయించి ఈ వర్క్స్ కాన్సిల్ చేయించామని చెప్పారు. నేను మనవి చేసేది ఒకటే, ఈ ప్రభుత్వం కోట్లాది రూపాయల డబ్బులు తీసుకుని, మేము బయటపెట్టిన తరువాత ఎన్నో జి.ఓలు ఈ ముఖ్యమంత్రిగారు కాన్సిల్ చేశారు. భవాని ఐల్యాండులోను, ఋషికొండ విషయంలోను మేము ఈ ప్రభుత్వం దృష్టికి తెచ్చిన తరువాత ఈ ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తున్నదని చెప్పిన తరువాత జి.ఓలు కాన్సిల్ చేశారు. దీంట్లో ఈ విషయం క్లియర్‌గా వుంది. మంత్రి వీరారెడ్డి గారు లెటర్ వ్రాశారు. వారు వ్యక్తిగతంగా వారి వ్యక్తికి టెండర్స్ యిప్పించారు. అది మాకు తెలిసిందని ఈరోజు ఈ ప్రభుత్వం దానిని క్యాన్సిల్ చేసింది. నిజానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, మంత్రిగారు వెంటనే రాజీనామా చేయాలి. మీరు చేయించాలి. లేకపోతే అని కాదు...

(అంతరాయం)

ఆ కాదు, ఊ కాదు. ఆ మంత్రిగారిని డిస్మిస్ చేయించాలి. ఎక్సైజ్ మంత్రిని హైకోర్టు తప్పుపడితే రాజీనామా చేయలేదు. ఈ విషయమే కాకుండా ఈ ప్రభుత్వానికి కొద్దిగా అయినా XXX వున్నట్లయితే వారు రాజీనామా చేయాలని మేము మీ ద్వారా మనవి చేస్తున్నాము.

(అంతరాయం)

*శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-* ఇక్కడ గౌరవ సభ్యులు, ఫ్లోర్ లీడర్స్ అందరూ వున్నారు. నేను లెటర్ ఏదైతే పేపర్లో వచ్చిందో అది చదవడం జరిగింది. వెంటనే వీరారెడ్డి గారి లెటర్ చదివాను. అలాగే వారు పంపిన లెటర్ కొరకు వాడిన లెటర్ ప్యాడ్‌ను ఉపయోగించారు. అందులో అక్కడ వున్న నలుగురం కలిసి కాంపిటీషను లేకుండా చేసుకోమని చెప్పడం జరిగింది. అది తప్పేనని తెలియజేస్తున్నాను. ఆయన ఉపయోగించిన లెటర్ ప్యాడ్ విషయం మీద ఆయనను మందలించాను. ఆ విషయం నా నోటీసుకు వచ్చిన ఒక్క నిమిషంలోనే నేను ఉదయం టెండర్స్‌ను క్యాన్సిల్ చేయమని వారికి చెప్పాను. నేనావిషయం చెప్పేలోపే వారు ఒక వారం రోజుల క్రితమే క్యాన్సిల్ చేశామని కూడా అధికారులు నాకు ఇన్ఫర్మేషను ఇచ్చారు. నేను 13 నెలలుగా ముఖ్యమంత్రిగా వున్నాను. మీరంతా ఫ్లోర్ లీడర్స్‌గా వున్నారు. ఎక్కడైన అవినీతి జరిగిందని నా దృష్టికి తెచ్చిన వెంటనే నేను వాటిని క్యాన్సిల్ చేయడం జరిగింది. క్యాన్సిల్ చేసిన సందర్భాలు, రెక్టిఫై చేసిన సందర్భాలు, యాక్షన్ తీసుకున్న సందర్భాలు వున్నాయి. అయితే పదే పదే, ఒకసారి కాదు, ఎన్నోసార్లు స్కాంలు జరిగాయని ఎవరు చెప్పినా వాటిని క్యాన్సిల్ చేశాము. అవినీతి గూర్చి ఎవరు చెప్పినా మేము వినడానికి, తగు చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వున్నాము, ఏదో రాజకీయాల కోసం, రాజకీయ నాయకులు అనుకుంటే, ఈనాడు నాయకులు అంతా అప్రతిష్టపాలై సిగ్గుతో తలదించుకునే పరిస్థితి దేశం అంతా నెలకొని వుందని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు నేను అడుగుతున్నాను, ఈ విషయాలపై ఈ హౌస్‌లో డిస్కషన్ చేయాలి. దేశమంతటా రాజకీయాలు పూర్తిగా కలుషితమైపోయి వున్నాయి. ఈనాడు ఎక్కడ చూసినా స్కాంలు, దినదినం పేపర్లలో వచ్చి

xxx - Exponged as orderd by the chair

భయంకరమైన పరిస్థితి వుంది. రాజకీయ నాయకులు ప్రజల వద్దకు ఎలా పోవాలో, వాళ్లు మనను ఏ విధంగా చూస్తారో అని సిగ్గుతో తలదించుకొనవలసిన పరిస్థితి వచ్చిందని మనవి చేస్తున్నాను. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గారి గురించి ఆలోచించండి. వినండి. ఆ విషయాలను మనం ఆలోచించాలి.

(అంతరాయం)

(కాంగ్రెస్ సభ్యులంతా తమ అభ్యంతరాన్ని తెలిపారు)

అవును వినాలి. నేను ఆవేదనతో, బాధతో చెపుతున్నాను. ఫ్లోర్ లీడర్స్‌ను, గౌరవ సభ్యులను అందరినీ రిక్వెస్టు చేస్తున్నాను, అవసరం అయితే వున్న బిజినెస్‌ను మానేసి కరప్షన్‌పైన, దేశ రాజకీయాలపైన, అవినీతి నిర్మూలనపైన అదే విధంగా రాజకీయ నాయకుల అవినీతి కార్యక్రమాలపైన క్షాళన గూర్చి డిస్కస్ చేయాలి. దానికి నేను నాంది పలుకుతానని తెలియజేస్తున్నాను. నేను ఒక బాధ్యత కలిగిన వ్యక్తిగా, పౌరుడుగా బాధపడుతున్నాను. అందుకే ఒక్కొక్కసారి ఎమోషనల్‌గా మాట్లాడతాను. ఎందుకంటే సి.పి.ఐ, సి.పి.ఎం, ఎం.ఐ.ఎం, బి.జె.పి. వారు మాట్లాడితే కొంతవరకు అయినా వినవచ్చు. దేశం అంతా కాంగ్రెస్ పార్టీ కుళ్లిపోయి వుంది. ఒకటి కాదు, కాంగ్రెస్ పార్టీ 133 కోట్ల రూపాయలలో ఒక్క కె.జి. కూడా యూరియా తెప్పించకుండా వేరే వాళ్లకు పే చేశారు.

(అధికార పార్టీలో చప్పట్లు)

కనుక ఈ విషయాలను తప్పనిసరిగా మనం యిక్కడ డిస్కస్ చేయాలి.

(అంతరాయం)

కోదండరెడ్డి గారూ మీరు కూర్చోండి. ఇది నాకూ మీకు కూడా మంచిది కాదు. కనుక దీనిని గురించి మనం డిస్కస్ చేయాలి. ఈరోజు బిజినెస్ వద్దు. దేశంలో 133 కోట్ల రూపాయల ఎరువుల కుంభకోణం, అలాగే ఛీటింగ్ కేసు, 420 కేసు పెట్టబడిన మీకు యిక్కడ మాట్లాడే హక్కు వుందా? 420 కేసు, ప్లేన్ టికెట్స్‌లో ఫోర్జరీ చేసిన మీకు యిక్కడ మాట్లాడే హక్కు వుందా? ఎరువుల స్కాం, మెడికల్ స్కాం, టెలిఫోన్స్ స్కాం, ఏరోప్లేన్ కుంభకోణం, ఎక్కడ చూసినా కుంభకోణాలలో వున్న ఈ కాంగ్రెస్‌వారికి ఈ రాష్ట్రంలో యిక్కడ మాట్లాడే హక్కు లేదని తెలియజేస్తున్నాను, కొందరు ఈ స్కాం విషయంలో జైలుకు వెళ్లారు. సుఖ్‌రాం, కల్పనాథ్ జైలుకు వెళ్లారు. నేను ఒకటే చెపుతున్నాను. ఈరోజు అసెంబ్లీలో నేను ప్లెడ్జి తీసుకుంటున్నాను. అవినీతి పైన ఎక్కడైనా, ఎప్పుడైనా సరే అవినీతి జరిగితే రాజకీయ అవినీతి పైన, అధికారులలో అవినీతి పైనా ఎప్పటికప్పుడు, ఎప్పుడైనా సరే పోరాటం చేస్తానని మీకు తెలియజేస్తున్నాను. ఈనాడు రాజకీయాలు కలుషితం అయ్యాయి, కుళ్లిపోయాయి. వీటిని ప్రక్షాళన చేసేందుకు నిరంతరం పోరాటం జరిపి, వీలైతే ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే పోరాటం జరుపుతానని తెలియజేస్తున్నాను. మనకు మూడు రోజుల టైము వుంది. ఈ మూడు రోజులు ఈ విషయంలో డిస్కస్ చేద్దాము. మీరు సూచనలు యివ్వండి. సజెషన్స్ యివ్వండి. దేశ రాజకీయాల క్షాళన, రాష్ట్ర రాజకీయాల క్షాళన చేయాలని, ఊరికే మాటలు కాకుండా చేతలతో చెప్పాలని మనవి చేస్తున్నాను. నేను ఎంతో బాధపడుతూ చెపుతున్నాను. ఎవరు ఎక్కడ ఏ పని గూర్చి చెప్పినా నేను వాటిని కరెక్టు చేసుకుంటూ పోతున్నాను. మీ అందరికీ

జనార్ధనరెడ్డి కథ తెలుసు. ప్రతిరోజూ వారు వచ్చి మీ ప్రభుత్వంలో అవినీతి, మీకు XXX అని అనడం, వాటిని మేము వినడానికి సిద్ధంగా లేము. మర్యాదకోసం వూరుకున్నాము. పదేపదే ఈవిధంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు. నేను మీకు తెలియజేసుకునేదేమంటే, శాసనసభ్యులకు, ఫ్లోర్ లీడర్స్‌కు మనవి చేసుకునేదేమంటే, అందరూ మాతో కోపరేట్ చేయండి. మనలను మనం ప్యూరిఫై చేసుకోవలసిన అవసరం వచ్చింది. మనలను మనం ప్యూరిఫై చేసుకోవాలి. ప్రజలలో ఈ వ్యవస్థపై పూర్తిగా నమ్మకం పోయింది. ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ వల్ల దేశంలో రాజకీయ పార్టీల వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయింది. దానిని క్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. మీ అందరూ అందుకు ముందుకు రావలసిందిగా కోరుతున్నాను.

10.30 ఉ. (At this stage, the Hon'ble Members from Congress-I were on their legs.)

***Mr. Speaker:-*** Please take your seats. Let him give his explanation. Please take your seats.

*శ్రీ బి. వీరారెడ్డి:-* దయచేసి 5 నిముషాలు సమయం ఇవ్వాలని మనవి. నేను జడ్.పి.పి. మెంబరుకు లేఖ రాసింది వాస్తవం. 9.8.1996 చిన్నవరం టెండర్స్ విషయంలో ఒకరితో ఒకరు కాంగ్రెస్, తెలుగుదేశం వారు పోటీ పడతారనే ఉద్దేశ్యంతో మన వారికి నచ్చచెప్పాలని, తెలుగుదేశంకు చెందిన వ్యక్తులు అనెంప్లాయిడ్ ఇంజనీర్లు, చిన్నవరం గ్రామంలో వున్న శ్రీనివాసులురెడ్డి, సన్ ఆఫ్ జయరాంరెడ్డి కొడుకు విషయంలో లేఖ రాసింది వాస్తవం. మా తెలుగుదేశం సభ్యులకు మనస్పర్ధలు రావద్దనే ఉద్దేశ్యంతో చేశాను తప్ప నేను అధికార దుర్వినియోగం చేయలేదు. టెండర్స్ విషయంలో కావాలని దురుద్దేశ్యంతో చెబుతున్నారు. ఆ మెంబర్స్ పేర్లు చెబుతాను, 5 నిమిషాలు టైం ఇవ్వండి. మొత్తం 32 మంది వున్నారు. అందులో 5 మంది రాష్ట్ర కాంగ్రెస్ మహిళాధ్యక్షురాలి కుమారుడు నాగార్జునరెడ్డి, అల్లుడు మల్లీశ్వరరెడ్డి టెండరు వేశారు.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుడు శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

వరదరాజులురెడ్డి గారి దగ్గర వున్న సత్తా మరి నా ధగ్గర లేదు. సత్తా విషయానికి నేను పోవడం లేదు. 32 మంది టెండరు దాఖలుచేశారు.

(అంతరాయం)

***Mr. Speaker:-*** Please take your seats. He is entitled to give explanation.

*శ్రీ బి. వీరారెడ్డి:-* అధ్యక్షా, 32 మంది షెడ్యూల్స్ కొన్నారు.

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుడు శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి లేచి మరల మాట్లాడుటకు ప్రయత్నించారు)

దయచేసి గౌరవ సభ్యులు వరదరాజులు రెడ్డి గారికి అన్ని విషయాలు తెలుసు

---

xxx - Exponged as orderd by the chair

ఈ 32 మంది షెడ్యూలు కొన్నవారిలో తెలుగుదేశం వారు రవీంద్రారెడ్డి, బి.టెక్, పోరుమామిళ్ల, అనెంష్లాయి. శ్రీనివాసుల్‌రెడ్డి, డాక్టర్ జయరాంరెడ్డి గారి కొడుకు. మిగిలిన వారు తెలుగుదేశం, కాంగ్రెస్‌కు చెందినవారు పులివెందుల, కడపకు చెందినవారు వున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలి కుమారుడు నాగార్జునరెడ్డి, అల్లుడు మల్లీశ్వరరెడ్డి కూడా వున్నారు. ఇంతకూ టెండరు వేయలేదు. దీని గురించి నేనేమీ అధికార దుర్వినియోగం చేయలేదు. ఏ అధికారికి లేఖ రాయలేదు. మా డెప్యూటీలకు ఫోన్‌చేసి చెప్పలేదు. నా చిత్తశుద్ధి గురించి కాంగ్రెస్ సభ్యులు జనార్ధనరెడ్డి గారు అడిగారు. నా నియోజకవర్గం బద్వేలు నుండి 1967, 1972లలో కాంగ్రెస్ శాసనసభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యాను. ఆ రోజులలో హైదరాబాద్‌లో ఇండ్ల స్థలాలు ఇచ్చారు. ఎం.ఎల్.ఏలకు ఇచ్చినపుడు నేను అవసరం లేదని రెఫ్యూజ్ చేయడం జరిగింది. ఎం.ఎల్.ఏగా 5 సార్లు గెలిచినా ఇండ్ల స్థలం తీసుకోలేదు. కడపలో గానీ, బద్వేలులో గానీ నా పేరు మీద, నా బంధువుల పేరు మీద ఎటువంటి ఆస్తులు లేవు. 1983లో ఇండిపెండెంట్‌గా తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా వచ్చాను. 1982లో జూన్‌లో రాజశేఖరెడ్డి మంత్రిగా వున్నపుడు కడప జిల్లా సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా 32 ఓట్లతో గెలవడం జరిగింది. నా చిత్తశుద్ధి అందరికీ తెలుసు. నేను అధికార దుర్వినియోగం చేశాను అనేది సత్యదూరం. నూటికి నూరుపాళ్లు నీతి నిజాయితీగా వుండేవారిలో నేను ఒకడిని. కడప జిల్లాలో కాంగ్రెస్‌కు నేను అడ్డుగా వున్నాను. వారి మిత్రుడు రాజశేఖరరెడ్డి ఒకసారి నాలుగు లక్షల వోట్లతో గెలిచారు. మొన్న నాలుగు వేలతో చావుతప్పి కన్ను లొట్టపోయిన పరిస్థితిగా గెలిచారు. నాకు తుపాకులు చూపించి బెదిరించి టెండర్లు తీసుకునే అలవాటు లేదు. కాంగ్రెస్ నాయకులకు అడ్డుగా వున్నానని నా మీద బురద జల్లి నా గౌరవానికి భంగం కలిగించాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నారు తప్ప నేను ఎన్నడూ అవినీతి కార్యకలాపాలలో పాల్గొనలేదు.

(చప్పట్లు)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, చక్కని అవకాశం వచ్చింది. ఈ అవినీతి, ఆశ్రితపక్షపాతం విషయాలు శాసనసభలోకి రాకముందే ముఖ్యమంత్రి గారి దృష్టికి పత్రికలలో రావడం, ముఖ్యమంత్రి గారు తక్షణమే స్పందించి సంబంధిత మంత్రి గారిని పిలిచి మాట్లాడి సరిచేసి టెండర్స్‌ను రద్దు చేశామని చెప్పారు. పత్రికలలో చూశాను. సంతోషం. ముఖ్యమంత్రి గారు అన్నారు. లంచగొండితనం కాకుండా తమ పార్టీలో అవసరమయిన నిరుద్యోగులకు సహాయం చేసే సదుద్దేశ్యంతో చేశానని మంత్రి గారు చెబుతున్నారు. ఆశ్రిత పక్షపాతం అనేది నేరం. అవినీతి క్రిందకు వస్తుంది. సకాలంలో దీనిని సర్దుబాటు చేయడం చక్కని అనుభవం. మన శాసనసభలో ముఖ్యమంత్రి గారు నెలకొల్పిన దీనిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ పక్షం మిత్రులు కూడా ఇది లేవదీయడం పట్ల అభ్యంతరం చెప్పడం లేదు. అయితే అది ప్రతిపక్షంగా మా విద్యుక్త ధర్మం. ముఖ్యమంత్రి గారు సరిచేసుకున్నా, మీ మంత్రివర్గంలో పొరపాటును ప్రశ్నించడం, ఎత్తిచూపడం మీకు మాకు ప్రజాస్వామ్యానికి అవసరం. మిత్రులు జనార్ధనరెడ్డి గారు విమర్శించడంలో, ఆందళనతో, రాజీనామా పెట్టాలని తీవ్రపదజాలం ఉపయోగించినందుకు

ముఖ్యమంత్రి గారు ఆవేశంతో సమాధానం చెప్పారు. ఏమయినా ఆవేశంతో వారు చెప్పింది నూటికి నూరుపాళ్లు సత్యం. నిన్ననే ఒకచోట దుర్మార్గం జరిగినప్పుడు ఆవేశంతో మాట్లాడక నాకూ తప్పలేదు. దీనిని మనం సమసింపజేయవలసి వుంది. దీనిపై రాజకీయ పక్షాల వాదనలు కానీ, ఒకరిపై ఒకరు బురద చల్లుకునే పద్ధతిలో పోతే ప్రజలు క్షమించరు. ముందు అనుభవాలతో మనం గుణపాఠం నేర్చుకుని ఇంతటితో దీనిని ముగిద్దామని తెలియ జేస్తున్నాను.

(అంతరాయం)

*శ్రీ కె. విద్యాధరరావు:-* అధ్యక్షా, ఆ మాటలను అనే పద్ధతి గురించి...

***Mr. Speaker:-*** What I can do is that I will declare that they are unparliamentary words.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అవినీతి గురించి మాట్లాడడం, ఖండించడం, ఆయనను చూస్తే జాలివేస్తోంది అధ్యక్షా.

(అంతరాయం)

వినండి చెబుతాను. అధ్యక్షా, వినండి. రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, హైకోర్టు ప్రైమాఫేసీ కేసు వుందని అవినీతిపరుడు, బంధుప్రీతి, లంచగొండితనం అని హైకోర్టులో కేసు నడిచింది. ప్రైమాఫేసీ వుందని చెప్పడం జరిగింది. ఆరోజు ముఖ్యమంత్రి రాజీనామా చేయకుండా సుప్రీంకోర్టుకు వెళ్ళడం జరిగింది.

(అంతరాయం)

ఆ ముఖ్యమంత్రి రామారావు గారే చెప్పడం జరిగింది. నా అల్లుడికి రెండు వేల కోట్ల రూపాయల ఆస్థి ఏవిధంగా వచ్చిందని రామారావు గారు అన్నారు. ఆ డబ్బు చంద్రబాబునాయుడు ఏవిధంగా సంపాదించారు? రాజకీయాలలోకి రాకముందు చంద్రబాబునాయుడి ఆస్థి ఎంత? వచ్చిన తరువాత సంపాదించిన ఆస్థి ఎంత? అవినీతితో సంపాదించారు, లంచగొండితనంతో సంపాదించారని మీ దృష్టికి తెస్తున్నాను.

(అంతరాయం)

మైక్ ఇవ్వండి సార్, నేను మీద్వారా మనవి చేస్తున్నాను. ఈ ముఖ్యమంత్రి వద్ద అడుగడుగునా అవినీతి, రాష్ట్ర ప్రభుత్వంలో అవినీతి వుంది.

(అంతరాయం)

(అధికారపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

సర్, నాకు మైక్ ఇవ్వండి.. నేను మీ ద్వారా మనవి చేసేది ఈ ముఖ్యమంత్రికి అడుగడుగునా అవినీతి వుంది.

(ఈ సందర్భంలో మైక్ కనెక్షన్ తీసివేయబడింది)

10.40 ఉ. *శ్రీ ఆర్.దామోదరరెడ్డి (తుంగతుర్తి):-* హౌస్‌ను కంట్రోల్‌లో పెట్టండి...

**(At this stage, most of Hon'ble Members belonging to the Ruling Party and Congress-I were on their legs.)**

Mr. Speaker:- Please take your seats. Please take your seats.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:*- మాకు అవకాశం ఇవ్వండి...

*శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (కాళహస్తి):*- మాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా...

***Mr. Speaker:***- Your are all supposed to speak. But, now, please take your seats. Please take your seats. He (Sri P. Janardhana Reddy) is speaking. Please take your seats. Janardhana Reddy garu, please colse it.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:*- వారు పి.వి. నరసింహారావు గారి గురించి మాట్లాడడం జరిగింది. ఒకసారి ఎన్.టి. రామారావు గారే చెప్పారు, 2 వేల కోట్ల రూపాయల ఆస్తి చంద్రబాబునాయుడు ఏవిధంగా సంపాదించారన్నారు.

(At this stage, most of the Hon'ble Members of TDP were on their legs.)

*శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:*- గౌరవ సభ్యులు రాజేశ్వరరావు గారు చెప్పారు... దానికి నేను ఒప్పుకుంటున్నాను.

(తీవ్ర అంతరాయం)

***Mr. Speaker:***- Please take your seats. The Leader of the House wants to speak. Please take your seats. I will permit you later.

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి:*- పెద్దలు రాజేశ్వరరావు గారు ఇదే అసెంబ్లీలో ఉరితీయమన్నారు, మరిచిపోయారా?...

*శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:*- యస్, తీస్తారు, తీస్తారు, సర్, ఒక్క విషయం. వారు కరప్షన్ పైన మాట్లాడారు, నాకు అభ్యంతరం లేదు, ఈ సమస్యపై మాట్లాడదాం. పెద్దలు రాజేశ్వరరావు గారు ఒక మాట చెప్పారు. ఈరోజు ఇదంతా చూసి అందరం సిగ్గుపడుతున్నాం. నేను సిన్సియర్‌గా పనిచేస్తోంటే వారు కావాలని లేనిపోని ఆరోపణలు చేసినప్పుడు ఏ వ్యక్తికైనా ఎంత బాధ వుంటుందో మీరు ఆలోచించాలి. మేము కంట్రోల్ చేసుకోలేకపోతున్నాం, చాలా బాధగా వుంది. ఈరోజు పేపర్లో చూస్తే ఢిల్లీలో ఎన్ని కేసులు, ఢిల్లీయే కాదు, దేశమంతా మారుమ్రోగిపోతోంది. దామోదరరెడ్డి గారు మాట్లాడుతున్నారు. మేమేదో ఆరోపణలు చేశామంటున్నారు. ఆరోపణలు కావు, కోర్టు ద్వారా డైరెక్షన్ వచ్చి ప్రాసిక్యూట్ చేసి జైలుకు పోయే కేసులు వుంటే ఇంకా మీరు ఆరోపణలు అంటున్నారు. భారతదేశంలో ఎప్పుడు కూడా ఇంత హీనాతిహీనంగా పనిష్మెంట్ ఇచ్చిన రోజులు లేవు. రాజకీయ నాయకులందరికీ సమన్స్ వచ్చాయి...

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:*- మాకు అవకాశం ఇవ్వండి...

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి:*- ముఖ్యమంత్రి గారు చెప్పేవాటికీ, ఇప్పటి సమస్యకూ సంబంధం లేదు, అసలు రాజకీయ నాయకులను ప్రక్షాళన చేయవలసిన అవసరం వుంది...

**Mr. Speaker:-** I am not allowing you. Please take your seat.

*శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-* నేను మిమ్మల్లను కోరేది ఇంతకన్నా ప్రాముఖ్యమైన విషయం ఇంకోటి లేదు. మనందరినీ మనమే ప్రక్షాళన చేసుకోవాలి. ప్రక్షాళన చేసుకోకపోతే మొత్తం ప్రజలలో చులకన కావడమే కాదు, బయటకు పోతే వీడు రాజకీయ నాయకుడంటే సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వుంది. కాబట్టి మనల్ని మనం మార్చుకోవలసిన అవసరం వుంది. అందువల్ల నేనుఏమంటున్నానంటే ఈరోజా అయినా ఆ అవకాశం ఇవ్వండి, లేకపోతే రేపైనా ఇవ్వండి, హాఫ్ డే డిస్కస్ చేద్దాం, మార్గాలు చూసుకుందాం, అందరం మాట్లాడి, ప్రజలకు కూడా అన్నీ చెప్పి మనం ఏం చేయాలో చర్యలు తీసుకుందామని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈరోజైనా, రేపైనా లేక ఎల్లుండి అయినా సరే ఒకరోజంతా షార్ట్ డిస్కషన్ పెట్టండి, చర్చిద్దామని మీకు తెలియజేసుకుంటున్నాను.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* సర్, ఎన్.టి. రామారావు గారు వున్నప్పుడు చెప్పడం జరిగింది, వారి అల్లుడు చంద్రబాబునాయుడు రాజకీయాలలోకి రాకముందు ఏవిధంగా వుండె, రాజకీయాలలోకి వచ్చాక రెండు వేల కోట్ల రూపాయల ఆస్థి నేను ముఖ్యమంత్రిగా వుండగా అవినీతిపరంగా సంపాదించడం జరిగిందని చెప్పడం జరిగింది. వీరు ఈరోజు పి.వి. నరసింహారావు గారి గురించి మాట్లాడుతున్నారు... దేశంలో ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లేదు...

(అంతరాయం)

**Mr. Speaker:-** I will give you. Please take your seats. Janardhana Reddy garu, one minute. (Looking at the Treasury Benches) I will permit everybody. Please take your seats.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ఈరోజున దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదు, నేను మీ ద్వారా మనవి చేసేది మా పార్టీ నాయకులపైన అనవసరమైన కేసులు పెట్టడం జరిగింది.

(అంతరాయం)

కోర్టులో కేసు నడుస్తున్నది. అది తేలనివ్వండి, చట్టం తన పని తాను చేసుకుపోతుందని మనవి చేస్తున్నాను. అవి ఢిల్లీ విషయాలు, మేము అవినీతిపరులం అంటున్నారు, రోజుకో స్కాం వస్తుందంటున్నారు. ఈ తెలుగుదేశం వారు మా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గవర్నమెంట్‌లో వుండడానికి సిగ్గులేదా? వీరిని రాజీనామా పెట్టమనండి, ఆ గవర్నమెంట్‌లో ఎందుకు వుంటున్నారు?...

**Mr. Speaker:-** Please, It is over.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* నాకు పూర్తి అవకాశం ఇవ్వండి, ముఖ్యమంత్రి గారు గంటసేపు మాట్లాడితే అవకాశం ఇచ్చారు, నాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? ఢిల్లీలో కేసులు జరుగుతున్నాయి, అది వేరే సంగతి. కాని ఈరోజు ఈ రాష్ట్రంలో మంత్రికి గాని, ముఖ్యమంత్రికి గానిసంబంధం వున్న వ్యక్తులకు ఇస్తున్నారు. భవాని ఐలెండ్ గాని, ఋషికొండ ఫైల్స్‌ను గాని బయటపెట్టండి, ముఖ్యమంత్రి గారి సంతకం వుంది, కొన్ని కోట్ల రూపాయలు తీసుకుని ఆ జి.ఓను తీసి, మేము ప్రతిపక్షంలో వుండి

బయటపెడుతున్నామనే ఉద్దేశంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం కేన్సిల్ చేస్తోంది. ఈరోజున పేపర్లో రాకుండా వుండి వుంటే కేన్సిల్ చేసి వుండేవారా? కాదు, ఇచ్చివేసి వుండేవారు...

(ఈ సందర్భంలో మైక్ కనెక్షన్ తీసివేయబడింది)

***Mr. Speaker:-*** Please take your seats. Janardhan Reddy, please complete. (Looking at the Treasury Benches) I will give yto ou. Please.

(At this stage, Hon'ble Members of Congress-I were on their legs)

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* మైక్ ఇవ్వండి...

(అంతరాయం)

***Mr. Speaker:-*** (Looking at the Treasury Benches) Let him complete. Janardhana Reddy garu, please complete.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ఆయన నోటికి వచ్చినట్లు మాట్లాడుతుంటే మైక్ ఇచ్చారు, మాకు మైక్ ఇవ్వరా? ఏం న్యాయమిది?

***Mr. Speaker:-*** Please conclude.

(At this stage, some Hon'ble Members of TDP were on their legs)

***Mr. Speaker:-*** I will give permission to you. Please take your seats. Let him complete. I will give permission to you, Please take your seats.

(At this juncture, the House witnessed strong protests from the Hon'ble Members belonging to the TDP)

(Interruptions)

10.50 ఉ. ***Mr. Speaker:-*** I will permit everbody, please take your seats. You can say whenever you get a chance.... No clarifications during Zero Hour..

***Sri Gade Venkat Reddy:-*** Before he concludes I would like to speak about one thing.. I am not speaking about these things.

***Sri P. Ashok Gajapathi Raju:-*** Speaker Sir, through you I want to make a submission. while talking on Zero Hour, certain words were used by Sri P.Janardhana Reddy. I request you to please verify them and if they are found to be unparliamentary, please examine them, because I do not want them to be withdrawn. I want the posterity to known about the pluses and minuses of the Assembly and the students of parlimentary practice should know them.

***Mr. Speaker:-*** I can only declare them as unparliamentary.

***Sri P. Ashok Gajapathi Raju:-*** Sir, supposing I am the big-

gest land-grabber...hypothetilly...and I say so honestly that land should never be grabbed, I am sure, people will look through it. Similarly, I do not mean to say that land-grabbing should be encouraged or dishonesty should be encouraged. Dishonesty should be condemned at whatever levels it is irrespective of whether it is a forgery, fraud on bank, or any scam. Sir, the question is, if we are going to debate on corruption... fine. My hon'ble friend here has talked something about what Sri N.T.Rama Rao Garu said. It is also a fact that Congress men have said that one Chief Minister was changed.. గోర్రెలు తిన్నారట. బర్రెలు తిన్నారట. ఇంకొకరు ఏనుగులు తిన్నారట. ఇవన్నీ మనం విన్నాము. దీనికొక అంతం పెడదాము. If we are going into the discussion on curruption, let us go into that. Then everybody knows what we are discussing. Right now the House does not Know what we are discussing. This is the practial problem, Sir. If we are discussing dishonesty, let us give five minutes or ten minutes to each member and let us be strict. Let every member say whatever he wants to say within the time and we will go into that. Let us follow some method, Sir.

***Mr. Speaker:-*** Let me ask the Floor Leaders as to what they want to say. Yes, Gade Venkat Reddy Garu..

(Interruptions)

If I allow discussion I will give to every member...Please take your seats ....He is speaking not on the issue..

***Sri Gade Venkat Reddy:-*** Speaker Sir, this kind of debate is coming not only this time, but is coming up very frequently in this House.

(Interruptions from Sri Mal Reddy, Ranga Reddy)

***Mr. Speaker:-***Please... I can decide at the appropriate time... Please take your seat...I am taking his suggestion.

(బెల్)

***శ్రీ గాదె వెంకటరెడ్డి:-*** ముఖ్యమంత్రి గారు చాలా ఆవేశంతో మాట్లాడారు. అధికారంలో వున్నప్పుడు వారు కొంచెం తగ్గి మాట్లాడాలి.

(అధికార పార్టీ నుంచి తీవ్ర అంతరాయం)

వినండి. అందువల్ల మనవి చేసేది ఏమంటే ముఖ్యమంత్రి గారు వారి ఇష్టం వచ్చినట్టు వారు మాట్లాడతారు. మాట్లాడడానికి ఎవరికయినా హక్కుంది. మాకు అభ్యంతరం లేదు. కానీ ఒక్క మాట. వారు చెప్పిన దాని మీద మాకు కూడా సమాధానం చెప్పే పరిస్థితి లేకపోతే ఈ శాసనసభలో చాలా కష్టం అవుతుంది.

(అధికార పార్టీ నుంచి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్, ప్లీజ్.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ప్రతిసారి ఇక్కడ పి.వి. నరసింహారావు గారి పేరు ప్రస్తావనకు తెస్తున్నారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. చెప్పనివ్వండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ముఖ్యమంత్రి గారు మాట్లాడగానే చప్పట్లు కొట్టడం, గోల చెయ్యడం మంచి సంప్రదాయం కాదు. వారికి ఎటువంటి హక్కు వుందో మాకు హక్కుందనే విషయం మరచిపోతే చాలా కష్టమైన వ్యవహారంగా వుంటుంది. ఒకసారి ముఖ్యమంత్రి గారు పి.వి. నరసింహారావు గారిని గురించి కానీ, మరొకరి గురించి కానీ, సభలో లేనివారి గురించి మాట్లాడేటప్పుడు మాకు కూడా దానికి సమాధానం చెప్పే హక్కు లేదని అంటే కాదు. అవినీతి గురించి ప్రతిసారీ ముఖ్యమంత్రి గారు చెబుతూ వుంటారు. ఎవరు అవినీతిపరులో, ఎవరు కాదో దేశానికి బాగా తెలుసు.

(ఇంటరప్షన్)

అందువల్ల నేను అంటున్నాను. ముఖ్యమంత్రి గారు అంటున్నారు. చర్చ పెడతాము అన్నారు. మంచిదే. రైట్. కూర్చుని ప్రూవ్ చేసుకోవాలి. డిస్కషన్ పెట్టండి. ఎవరు కరప్టెడ్ ఎవరు కాదు, ఎవరి పాత చరిత్ర ఏమిటి, కొత్త చరిత్ర ఏమిటి ఆలోచిద్దాము. దాని గురించి వెనుకాడే ప్రశ్నే లేదు. కరప్షన్ గురించి మాట్లాడడానికి కాంగ్రెస్ పార్టీ ముందు వుంటుందని నేను మనవి చేస్తున్నాను. ఎవరు అవినీతిపరులో, ఎవరు ఎన్ని సంవత్సరాలుగా వున్నారో, ఎట్లా చేశారు తెలిసిన విషయమే. చర్చించే అవసరం లేదు. ఈ సభలో లేనివారి గురించి మాట మాటకూ మాట్లాడడం మంచి సంప్రదాయం కాదు. దీనిపై తమరు రూలింగ్ ఇవ్వాలి. ఇదివరకు రూలింగ్స్ వున్నాయి. పి.వి. నరసింహారావు గారి గురించి చెబుతున్నారు. అశోక్ గజపతిరాజు గారు మాట్లాడుతూ 'ల్యాండ్ గ్రాబర్' అని చెబుతున్నారు. దీనిమీద మీరు ఎంక్వయిరీ చెయ్యవచ్చును. పరిష్కారం చెయ్యవచ్చును. అట్లా కాకుండా మాటమాటకూ మాటలు అనడం మంచిది కాదు. ముఖ్యమంత్రి గారి మీద కూడా కొన్ని ఆరోపణలు వున్నాయి. అవి నిజమో, కాదో ఆయనే ప్రూవ్ చేసుకోవాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మీరిచ్చిన సమయాన్ని దుర్వినియోగం చెయ్యకుండా, పరిమితుల్లోనే మాట్లాడతాను. రాజేశ్వరరావు గారు చెప్పినట్లు ఎక్కడయినా ఒక పేపర్ కానీ, విడిగా కానీ వార్త వస్తే, ప్రతిపక్షాల వారు వివరణ తెలుసుకోవడం, ప్రస్తావించడం సహజం. ఎవరయినా చేసే పని అదే. అవతలిపక్షం కూడా వినాలి. విని, ఆన్సర్ చెయ్యక తప్పదు. విమర్శించే హక్కు నాకు ఒక్కడికే వుంది, మరొకరికి లేదు అనే వైఖరి తీసుకోవడం చాలా తప్పు. మాట్లాడి, సబ్జెక్ట్‌ని రాబట్టడంకోసం ప్రశ్నించారు. సమాధానం వచ్చింది. అంతటితో ఆగకుండా రెచ్చగొట్టే వైఖరి ఏరకంగా సబబు అని అడుగుతున్నాను. ప్రభుత్వ పక్షానికి కూడా చెప్పదలచుకున్నాను. చెప్పే విషయాన్ని వినాలి. సామెత చెప్పినట్లు 'అన్నీ ఉన్న విస్తరి అణిగి వుంటుంది'. వారూ చెప్పుకోవచ్చు. పత్రికలలో వచ్చింది. ఆ వార్తను బట్టి

స్పందించి ముఖ్యమంత్రి గారు రద్దు చేశారని తెలిసింది. ఉత్తరం ఏదో దొరికింది అంటే ఉత్తరం రాశానని గౌరవ సభ్యులు ఒప్పుకున్నారు. ''నేను అధికారులకు రాయలేదు, తగాదా పడకండి అని మా పార్టీ వారికే చెప్పాను'' అని చెప్పారు. నేను మనవి చేసేది ఏమంటే బాగా చర్చిస్తే అన్ని విషయాలు చెప్పవచ్చును. ముఖ్యమంత్రి గారు కూడా చక్కటి సూచనలు చేశారు. అవినీతి గురించి రెండు, మూడు రోజులు చర్చించాలి. మంచిదే. వెంటనే ఆ సూచనను స్వీకరించాలి. నా అభిప్రాయం ఏమంటే, ఈ సెషన్ కాగానే ఒకటి, రెండు రోజులు కేటాయించి, చర్చించాలి. ఇది చాలా

11.00 ఉ.

అవసరం. అది మాత్రం ముఖ్యమంత్రి గారు అనుమతించండి. అదేవిధంగా వాస్తవాలు బాగా కఠినంగా ఉంటాయి. విషం లాగా వుంటాయి. వినడానికి కూడా ప్రధాన ప్రతిపక్షం అనుకుంటున్న ప్రతిపక్షం సిద్ధంగా వుండాలి. విమర్శించే హక్కు వుంది కాని విమర్శ తీసుకునే అవసరం లేదనుకుంటే ఆ వైఖరి సరయినది కాదు.

(అంతరాయం)

నేను మనవి చేస్తున్నాను. పేర్ల విషయంలో వెంకటరెడ్డి గారు చెప్పిన దానితో నేను అంగీకరిస్తున్నాను. తమరూ వున్నారు. అనేకసార్లు అన్నాము, గత 12 సంవత్సరాలుగా శాసనసభ్యునిగా వున్నాను. చచ్చిపోయిన వారి పేర్లు ఎందుకు? చనిపోయిన రామారావు గారి పేరు ఎందుకు? దానిమీద మీరు అనడంలోతప్పనిసరిగా అవతలిపక్షం వస్తుంది. సహనం వుంచాలి. వెంకటరెడ్డి గారూ మీరు కూడా వున్నారు. కోట్ల విజయభాస్కరరెడ్డి గారి గవర్నమెంటు వున్న సందర్భంలో ఇక్కడ హైదరాబాదు నడిబొడ్డున టెండర్లను రానివ్వకుండా తుపాకులతో బెదరగొట్టిన వైఖరి – కర్నూలు జిల్లాలో టెండర్లు వేయడానికి వెళుతుంటే ముగ్గురి తలకాయలు బంతుల లాగా ఎగిరిపోయాయి. అందుకని పాత చరిత్ర మనం ఎవరమూ మరచిపోకూడదు. ముఖ్యమంత్రి గారు చెప్పిన సూచనను సమర్థిస్తూ దీనికోసం సమయం కేటాయించాలని ఈ చర్చను ఇంతటితో ముగించాలని మీరలా రూలింగ్ ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి:*- అధ్యక్షా, ఈ ప్రజాస్వామ్య పద్ధతిలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ వుంటుంది. మొత్తంపైన రాష్ట్రాభివృద్ధి కావాలి, దేశాభివృద్ధి కావాలి. అది ప్రజల సొత్తు. అటువంటప్పుడు మంచిచెడుల విషయంలో అసెంబ్లీకి పంపిన ప్రజా ప్రతినిధులుగా, పార్టీపరంగా ఏ పార్టీ తప్పు చేస్తున్నా, ఏ ప్రభుత్వం తప్పు చేస్తున్నా, ఏ అధికారులు తప్పు చేస్తున్నారన్న విషయం బాధ్యతగా, కర్తవ్యంగా భావించి మీ అనుమతితో మాట్లాడతాము. అది కొంతమందికి, అధికారంలో వున్నవారికి కోపం రావచ్చు. ప్రతిపక్షం వారు విమర్శించవచ్చు. కాని అధికారంలోవున్నవారు వివరణ ఇచ్చి – ప్రతిపక్షంలో వున్న ఓపిక మీకు కూడా వుండాలి. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు పదేపదే చెబుతున్నారు. ఈ అవినీతి మీద చర్చ అంటే మా పార్టీ తరఫున కోరుతున్నాను. రెండు, మూడు రోజులు చర్చ చేయండి. ఈ అవినీతి గూర్చిన చర్చను మేము సమ్మతిస్తున్నాము. ఈ చర్చ ఈ అసెంబ్లీ తరువాత రెండు, మూడు రోజులు పెట్టండి. శాసనసభ్యుల ఆస్తుల వివరాలు కూడా ఈ అసెంబ్లీలో ప్రకటించాలని కోరుతున్నాను.

شری محمد امان اللہ خان :- کانگریس کے پارٹی لیڈر مسٹر پی۔ جناردھن ریڈی صاحب نے جو مسئلہ اٹھایا ہے یہ چیزیں تمام اخبارات میں آئی ہیں۔ انھوں نے یہ مسئلہ اٹھایا ہے کہ ٹنڈر کیلئے منسٹر صاحب نے ایک لیٹر لکھے ہیں ... اس چیز کو منسٹر صاحب نے بھی قبول کرتے ہوئے کہا کہ یہ لیٹر میں نے ہی لکھا تھا۔ اسمیں میرا کوئی غلط ارادہ نہیں تھا۔ اس تعلق سے گورنمنٹ کو سوچنا چاہیئے کہ لیٹر لکھنا صحیح ہے یا غلط ہے۔ چیف منسٹر صاحب نے ابھی کہا کہ رشوت ستانی کے تعلق سے اس اسمبلی میں بحث کیجئے۔ ان کے اس بیان کو قبول کرنیکی ضرورت ہے۔ میں بھی اسپیکر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ رشوت پر بحث کیلئے اسی سیشن وقت ایک یا دو دن کا دیں تاکہ سارے رشوت ستانی پر مکمل بحث ہوسکے۔ پی۔ جناردھن ریڈی صاحب نے این ٹی راما راؤ صاحب کے زمانے کی بات کر رہے ہیں اور چیف منسٹر صاحب کانگریس کے تعلق سے کہہ رہے ہیں۔ سارا دیش جانتا ہے کہ پی وی نرسمہا راؤ صاحب سکھ رام کے کیس میں ہیں، سکھ رام کانگریس حکومت کا منسٹر تھا۔ شنکر آنند کا کیس چل رہا ہے۔ جتنے بھی اسکنڈل ہو رہے ہیں وہ سارے دیش کے عوام کو معلوم ہے۔ ریاستی سطح پر جو رشوت ستانی چل رہی ہے اس تعلق سے بحث کیلئے اسی سیشن میں کم از کم ایک دن کا وقت مقرر کرنا ضروری ہے۔ اسپیکر صاحب سے گذارش ہے کہ اس بحث کیلئے ایک دن کا وقت مقرر کریں۔

***Mr. Speaker:-*** This simple point is whether you are for the discussion or not..

***Sri Asaduddin Owaisi:-*** Speaker Sir, I totally agree with what the Hon'ble Chief Minister has said. Let us have a discussion on corruption which is the ban to the society.

Lastly Sir, people should not claim to be clean when the whole world knows what is truth. One Central Minister arrived at Delhi from London and gave a statement that he saved Rs.2000 crores to the country. Why is he after Rs.1.68 crores? Is this a joke or not, Sir? Does the Minister mean to say that because he saved Rs.2000 crores, he can have Rs.1.68 crores? Sir, every single pie belongs to the nation.

Sir, let us have a discussion on corruption and let the truth come out. Let us also see who grabbed the land and what dealings have happened.

(Interruptions)

***Mr. Speaker:-*** Whether you are for discussion or not, that is the point... I will take the opinionof all the Floor Leaders.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి:- అధ్యక్షా, ఈ అవినీతి పైన ప్రత్యేకంగా రాజకీయ నాయకులు, గౌరవ సభ్యులు, ప్రతిపక్ష నాయకులు, సభానాయకులు దీనిపైన చర్చ పెట్టాలనుకుంటున్నారు. మా పి.డి.ఎఫ్. తరవున మూడు రోజాల చర్చ పెట్టమని కోరుతున్నాను. అసెంబ్లీ సమావేశాల తరువాత దీనిని కులంకషంగా చర్చించి దీనిని

రాజకీయ నాయకుల అవినీతి ఇంతటితో అంతం చేసేటందుకు ప్రయత్నం చేయాలని ఈ సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:-* ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి నా సూచన తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

*శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల):-* ఒక పాయింటాఫ్ ఆర్డర్ సర్. జీరో అవర్ దాటిపోతోంది.

*మిస్టర్ స్పీకర్:-* జీరో అవర్ ఆల్‌రెడీ అయిపోయింది. జీరో అవర్‌లో పాయింటాఫ్ ఆర్డర్ వుండదు. కూర్చోండి.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:-* అధ్యక్షా, ఈ అవినీతి అన్న సమస్య పైన శాసనసభ రెండు రోజులయినా, మూడు రోజులయినా చర్చించాలి. ఈ చర్చ ఫలితంగా ముఖ్యమంత్రి గారు చెప్పడం, సోదర సభ్యులు అనుకూలంగా స్పందించడం పట్ల నాకు అభ్యంతరం లేదు. నేను కూడా అనుకూలంగా వున్నాను. అవినీతి పైన చర్చలు మహా సముద్రం లాగా వున్నాయి. సుప్రీంకోర్టు, హైకోర్టు అనేక పద్ధతులలో చర్చిస్తున్నారు. మన శాసనసభలో అవినీతికి సంబంధించి అయినప్పటికీ మనకు ఉపయోగపడే పద్ధతిలో శాసనసభ్యులకు, మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేక నిబంధనావళిని ఒకటి డ్రాఫ్ట్ చేసుకుందాము. ఆ డ్రాఫ్ట్ ఆధారంగా చేసుకుని చర్చించి, మనమే ఆమోదించుకుంటే మన ప్రవర్తన బాగుపడుతుంది. దేశానికి మార్గదర్శకంగా వుంటుంది. కాంక్రీట్‌గాచర్చ జరగాలి.

***Mr. Speaker:-*** Whether you are for discussion or not? That is the question.

11.10 ఉ. *శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, ఫ్లోర్ ఆఫ్‌ది హౌస్‌లో సభా నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ రాష్ట్రానికే కాదు, ఈ దేశానికి ఒక ఛాలెంజ్ విసిరారు. అధ్యక్షా, వారి ప్రస్తావనలో ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ వారిని ఉద్దేశించి ఛాలెంజ్ చేస్తూ ఒక మాట అన్నారు. 'నేను నాంది పలుకుతాను. ప్రక్షాళన చేస్తాను' అనే రెండు పదాలు చాలా ఆవేశంగా, చాలా ఉద్వేగంగా చెప్పడం జరిగింది. ఇది, ఈయొక్క ప్రస్తావన శాసనసభకు సంబంధించిన రాజకీయ పార్టీలకు, ప్రజా ప్రతినిధులకు సంబంధించింది అధ్యక్షా. కాంగ్రెస్ పార్టీ ఈ ఛాలెంజ్‌ను వెల్‌కం చేస్తోంది, ఆహ్వానిస్తోంది. ఇక్కడ వ్యక్తులు ముఖ్యం కాదు. అన్ని రాజకీయ పార్టీలు, రాజకీయ వ్యవస్థ, చట్టసభలు వీటన్నింటిని గురించి మనం గొప్పగా చెప్పుకుంటూ వుంటాము. అందువల్ల చర్చకు మేము ఆమోదిస్తున్నాము, సహకరిస్తాము. అధ్యక్షా, మా పార్టీ పక్షాన ఒక మాట మనవి చేస్తాను. 'నాంది' 'ప్రక్షాళన' ఎప్పటినుంచి చేస్తారు? నేను తగాదాకోసం, వివాదాల కోసం ఈ ప్రస్తావన తీసుకురావడం లేదు. చాలా ఫేర్లు ప్రస్తావనకు వచ్చాయి. ఇప్పుడు మీరు అధికారంలో వున్నారు. ఈమధ్య తెలుగుదేశం పార్టీ బ్రేక్ అయింది. మీరు ముఖ్యమంత్రిగా వచ్చారు. 1983 నుంచి తీసుకుంటారా? ఈమధ్యకాలంలో చాలా ఛాలెంజెస్ మీకూ వచ్చాయి, మాకూ వచ్చాయి. మేము కూడా అవసరమైనప్పుడు, న్యాయస్థానాలు తప్పు పట్టినప్పుడు, దానికి అనుగుణంగా మలుచుకున్నాము. మేము వెల్‌కం చేస్తున్నాము.

***Mr. Speaker:-*** That was already demanded. Let us save the time of the House.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, ఒక్కమాట. విమర్శలు చేసుకోవడం మొదలుపెడితే చాలా వున్నాయి. పెద్దలు బి. వెంకేశ్వరరావు గారు ఒక మాట అన్నారు. చనిపోయినటువంటి ఎన్.టి. రామారావు గారి ప్రస్తావన ఎందుకు అని వారన్నారు. ఆనాడు హైకోర్టు తప్పుపట్టింది. తెలుగుదేశం పార్టీ చీలిపోయినప్పుడు, యన్.టి. రామారావు గారు చనిపోయిన తరువాత, ఆస్తి తగాదాలు రావడం, తాళాలు వేయడం జరిగింది.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:-* నేను అన్నది కోదండరెడ్డి గారు అపార్ధం చేసుకున్నారు. మీరు ముందుగా తడిమారు కాబట్టి, వారు ఆ ప్రస్తావన తెచ్చారని అన్నాను.

*మిస్టర్ స్పీకర్:-* దయచేసి అందరూ కూర్చోండి. Let us go to the subject.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, నేను వారు చెప్పిన దానికి వెల్‌కం చేస్తున్నాను. నాంది ఎప్పటినుంచి? ప్రక్షాళన ఏరకంగా? ఈరోజు గౌరవనీయులు, పెద్దలు వీరారెడ్డి గారి ప్రస్తావన వచ్చింది. వారంటే మాకు అమిత గౌరవం. నేను మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. 'ఈ సమస్య నా దృష్టికి వచ్చింది. దాని విషయంలో నేను క్యాన్సిల్ చేయమని అన్నాను' అని వారన్నారు. కొందరు పెద్దలు సమర్ధించారు. ఏది ఏమయినప్పటికీ తప్పు చేసినట్లుగా అక్కడ తేలిపోయింది. వారు వ్రాసిన లెటర్ మా దగ్గర వుంది. దాని గురించి ఏమి చర్య తీసుకుంటారు? ఏమి ప్రక్షాళనో చెప్పమనండి.

***Mr. Speaker:-*** I told that was already demanded. Please take your seat.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, మేము ముఖ్యంగా ఈ మంత్రులు చేసిన అవినీతి పనులను ప్రభుత్వ దృష్టికి, మీ దృష్టికి తీసుకువస్తున్నాము. అలాంటి సందర్భాలలో ముఖ్యమంత్రి గారు ఈవిధంగా రియాక్ట్ అవుతున్నారు. వీరారెడ్డి గారు ఈరకంగా లెటర్ వ్రాశారు. ఈ లెటర్ వల్ల సంబంధిత వ్యక్తికి టెండర్ దొరికింది. దీనికి సంబంధించి ఏమి చర్య తీసుకుంటారు అని మేము అడిగాము. ఇంతకుముందు యన్. జనార్ధనరెడ్డి గారిని హైకోర్టు తప్పుపట్టినప్పుడు, వారిని రిజైన్ చేయమని అడిగాము. మన ముఖ్యమంత్రి గారు పి.వి. నరసింహారావు గారి పేరును యిన్‌వాల్వ్ చేసి, తమ మంత్రులను రక్షించుకోవాలను కుంటున్నారే తప్ప మరొకటి కాదు. అధ్యక్షా, తమ ద్వారా మనవి చేసేది ఏమంటే...

(ఇంటరప్షన్)

*డాక్టర్ డి. శివరాం (కందుకూరు):-* దేశస్థాయి నాయకులే భ్రష్టుపట్టిపోయారు. కాంగ్రెస్ భ్రష్టుపట్టింది.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ''మీ ముఖ్యమంత్రి కూడా కాంగ్రెస్ నుండి వచ్చిన వారే.

30 శాతం కాంగ్రెస్ రక్తం వుందని వారు చెప్పిన మాటలు మరచిపోయారా?''
(ఇంటరప్షన్)

**Mr. Speaker:-** Whether you are for discussion or not, that is the question.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* వినండి సర్. నేను చెప్పేది వినండి. ల్యాండ్ గ్రాబింగ్ విషయంలో అశోకగజపతిరాజు గారు ఒక విషయం చెప్పారు. వీళ్ళు ప్రభుత్వమే వుంది. ఈ గవర్నమెంట్‌ను ఎంక్వయిరీ చేయించమనండి. లేకపోతే రిజైన్ చేయమనండి. ఎవరూ కాదనడం లేదు. (మైక్ డిస్‌కనెక్ట్ చేయబడింది)

దయచేసి మైక్ ఇవ్వండి. నేను చెప్పేది వినండి.

(ఇంటరప్షన్)

*శ్రీ కడియం శ్రీహరి:-* కాంగ్రెస్ పార్టీలో చాలా తక్కువమంది వున్నా వారికి ఎక్కువగా అవకాశం యిస్తున్నారు.

*మిస్టర్ స్పీకర్:-* దయచేసి అందరూ కూర్చోండి.

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* అధ్యక్షా, తమరు ఒకటే ప్రశ్న అడుగుతున్నారు. ఈ అవినీతి గురించి చర్చ వుండాలా, వద్దా అని అడుగుతున్నారు.

(ఇంటరప్షన్)

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, మా జీరో అవర్ యింకా కంప్లీట్ కాలేదు.

**Mr. Speaker:-** The Zero Hour is over. I have to put a straight question to House. Whether the House is for a discussion on Corruption or not? Tell me yes or no.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, నన్ను కంక్లూడ్ చేయనీయండి.

**Mr. Speaker:-** In Zero Hour a new issue has arisen to have a discussion on corruption. Let me take a decision. You say whether yes or no.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* మేము 'యస్' అని చెప్పాము. మాకు మైక్ ఇవ్వండి.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:-* అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* అధ్యక్షా, ఈ అవినీతి వల్ల మన రాష్ట్రంలోను, మన దేశంలోను పేదలకు ప్రత్యేకంగా తీవ్రమైనటువంటి అన్యాయం జరుగుతోంది. Sir, we are for it. We have also a suggestion to make. On 30th we can take it up.

**Mr. Speaker:-** That I will decide. Please take your seat.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:-* అధ్యక్షా, నేను ప్రస్తావించిన ఎమెండ్‌మెంట్ గురించి ఫాలో అయితే బాగుంటుంది.

*మిస్టర్ స్పీకర్:-* నేను మీ ఎమెండ్‌మెంట్ విన్నాను.

*శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-* అధ్యక్షా, చాలామంది సభ్యులు అవినీతిపై చర్చ జరగాలని అన్నారు. అవిధంగా చర్చ జరగకుండా కొన్ని మార్గదర్శకాలను

పెట్టుకుని కొంత ఫ్రేమ్ చేసుకుని, మనమందరం డిసిప్లిన్ ప్రకారం, అవినీతికి తావులేకుండా వుండేవిధంగా చేయమని పెద్దలు రాజేశ్వరరావు గారు సజెషన్ ఇచ్చారు. నేను అందుకే చూస్తున్నాను. ఎప్పటినుండో వుండే వ్యవస్థలో మార్పు తేవడానికి ముందుకు వచ్చాను. ఇదే ఆసెంబ్లీలో చూశాము. అర్బన్ ఏరియాలో ఫ్లోటింగ్ స్పేస్ యిండెక్స్ ఏదయితే వుందో దాన్ని డిస్కస్‌చేసి గవర్నమెంట్‌కు ఎగ్జమ్షన్ లేకుండా చేయడానికి ముందుకు వచ్చాము. ఒకప్పుడు యిష్టప్రకారం అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఎగ్జమ్షన్ ఎన్ని యిచ్చారో మనందరికీ తెలుసు. కొన్ని వందల కోట్ల విలువ చేసే ప్రాపర్టీస్‌ను ప్రైవేటు వారికి అప్పజెప్పారు. నేను ముఖ్యమంత్రిని అయిన తరువాత ఒక సెంట్ భూమికి కూడా ఇంతవరకు ఎగ్జమ్షన్ యివ్వలేదని తెలియజేస్తున్నాను. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో కూడా లొసుగులు పెట్టి ఎస్టిమేట్స్ రివైజ్ చేయడం, లీడ్స్ యివ్వడం యివన్నీ చేయడం జరిగింది. నేను ఏమన్నానంటే, ఇంతవరకూ ఎవరూ తీసుకోని డెసిషన్ చెబుతున్నాను.

11.20 ఉ. మీకు ఎప్పుడు అయితే టైమ్ వుంటుందో అప్పుడు, రేపుగాని, ఎల్లుండి గాని, మీ ఛాయిస్. 30వ తేదీన పెడతాము. ఇంకా గవర్నమెంట్‌లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో దానికి సిద్ధంగా వున్నాం. సూచనలు ఇవ్వండి. దేశంలో ఏమి జరిగిందో మనం కూడా చర్చించుకుని యీనాడు రిపీట్ కాకుండా ప్రజలకు బాధ్యత వహించాలి కాబట్టి, థరో డిబేట్ అవసరం. దాచుకున్నా దాగేది కాదు. ఎవ్రీడే హెడ్ లైన్స్‌లో వస్తున్నాయి. మనం కూడా కన్‌సరన్డ్ కాబట్టి, చర్చ అవసరం.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- శ్రీ వీరారెడ్డి గారి విషయంలో ఏమి ఏక్షన్ తీసుకుంటున్నారు? వారు రిజైన్ చేయబోతున్నారా లేదా? తప్పు చేశారు సార్... తప్పు చేశారని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు దానికి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఏమి సమాధానం సార్. తప్పులు చేస్తూ పోతే రక్షిస్తారా?

మిస్టర్ స్పీకర్:- టెండర్సును క్యాన్సిల్ చేశారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మంత్రిగారు రిజైన్ చేయాలి.

శ్రీ ఎం. శేషగిరిరావు:- ప్రధానంగా మనం ఆలోచించవలసింది హౌస్ ఒక్క రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం నడవాలి. ప్రతి ఒక్కరు జీరోఅవర్‌లో రైజ్ చేస్తున్నారు. జీరో అవర్‌లో స్పెసిఫిక్ పాయింటు మీద గవర్నమెంటు స్పందిస్తుందా లేదా అని తెలియజేయాలి గాని, దానిని డిబేట్‌గా మలచకూడదు. ఇది ప్రతిరోజూ జరుగుతూ వున్నది. పి. జనార్ధనరెడ్డి గారు ఫ్లోర్ లీడర్ అయిన నుంచి ఇలాగే జరుగుతోంది.

(ఇంటరప్షన్)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ స్థానాలలో లేచి నిలబడ్డారు)

శ్రీ డి. నాగేందర్:- మీరు ఏమి మాట్లాడుతున్నారం, పెద్ద మనిషి మీరు. సీనియరు.

(ఇంటరప్షన్)

***Sri M. Seshagiri Rao:-*** Sir, what right he has got to question me like that? He does not have any right.

***Sri D. Nagender:-*** Sir, what is this? It is too much.

***Mr. Speaker:-*** Mr. Nagender, will you hear me please?please take your seat.

*శ్రీ ఎం. శేషగిరిరావు:-* హౌస్ టైమ్ వేస్టు కాకూడదు. స్పష్టంగా చెబుతున్నాను. హౌస్ పీస్‌ఫుల్‌గా వుండాలని. ప్రొవొకేషన్ కాకూడదు. హౌసు నడవాలా లేదా? మొదటి ప్రశ్న. రెండవది - స్పెసిఫిక్‌గా జీరో అవర్‌లో హౌసు పీస్‌ఫుల్‌గా నడవాలి అంటే, ఏ మెంబరు కూడా ప్రొవోక్ చేయకూడదు. అనవసరమైన సబ్జెక్టును తీసుకురాకూడదు. జీరో అవర్‌లో వచ్చిన సబ్జెక్టును జనరల్ డిబేట్‌గా మార్చకూడదు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను వయలెట్ చేయకూడదు. హౌస్ టైము వేస్టు చేయకూడదు. అసహ్యంగా వుంటుంది. అలా హౌస్‌ను దిగజార్చడం మంచిది కాదు.

(ఇంటరప్షన్)

*డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* అధ్యక్షా...

***Sri P. Ashok Gajapathi Raju:-*** Sir, I have a submission to make. Sir, generally what happens is, whenever there is a dispute or difference, the floor laders generally give their opinion, which was already done. Sir, there seem to be no end to this discussion. You have to take a decision. That is what we feel from the Treasury Benches.

***Mr. Speaker:-*** I am not allowing anything on the subject.

*డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* పార్లమెంటరీ సంప్రదాయాల ప్రకారం నడవాలని చెప్పారు శేషగిరిరావు గారు. కాని మా మీద కామెంట్ చేయవచ్చా? మా సిఎల్‌పి. లీడర్‌పై కామెంట్ చేయడం తప్పు. స్పెసిఫిక్‌గా ముఖ్యమంత్రి గారు చెప్పారు. రికార్డ్సులో వుంది. మంత్రి గారిని మందలించాను అని చెప్పారు. మంత్రి గారు రాజీనామా చేస్తారా? మందలించిన ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయిస్తారా? మంత్రిగారు మందలింపులకు గురి అయ్యారు. ముఖ్యమంత్రి స్పందించి మందలించిన మంత్రిగారిని తప్పిస్తారా?

***Mr. Speaker:-*** That was already answered.

***Sri P. Ashok Gajapathi Raju:-*** Sir, there is no end to this discussion. I request you to kindly come to some decision on this. Otherwise, they are simply wasting the time of the House.

***Mr. Speaker:-*** Let them answer me first. (turning to Sri D.L.Ravindra Reddy) With regard to Zero Hour, you have demanded something from the Government, and the Government on their part replied. Now, the subject is over.

(Interruptions)

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ముఖ్యమంత్రి గారు సపోర్టు చేస్తున్నారా? వారి మీద చర్య తీసుకుంటారా లేదా చెప్పండి మొదట.

***Mr. Speaker:-*** You can not go on demanding like that. That is left to the Government. It was replied to a certain extent by the Government. You have to get satisfied. If you want to discuss, you come in another form. Please take your seat. With regard to discussion to be held on Corruption, I have postponed the same to 30-9-1996.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* సార్, ముఖ్యమంత్రి గారికి చెప్పమనండి. వారిని రక్షిస్తున్నారా లేదా? అసలు డిస్కషన్ దానిమీదనే వచ్చింది?

(ఇంటరప్షన్)

నామినేషన్ మీద లక్షల రూపాయల వర్క్సు యిస్తుంటే, మీ దృష్టికి వచ్చింది. ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చింది. మంత్రులు చేసిన తప్పును వదిలి పి.వి. నరసింహారావు గారి పేరు తీస్తున్నారు.

11.30 ఉ. *శ్రీ కె. రామకృష్ణ:-* అధ్యక్షా, దాదాపు వెయ్యిమంది పాలిటెక్నిక్ అసోసియేటెడ్ లెక్చరర్స్‌కి సంబంధించి పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ వారు ఇచ్చిన పిటిషన్ ఇది. అఖిల భారత సాంకేతిక విద్యామండలి వారి నిబంధనల ప్రకారం వేతన స్కేల్స్ ఇవ్వాలని, అదేవిధంగా డిప్యుటేషన్ మీద వెళ్ళిన వారికి ప్రయాణభత్యం మరియు దినసరి భత్యం చెల్లించాలని, ఉన్నత విద్యార్హతలు వున్న ఫార్మసీ ఉపన్యాసకులకు యింక్రిమెంట్స్ యివ్వాలని, బదిలీల విషయంలో క్రమపద్ధతిని అవలంభించాలని, యింకా యితర డిమాండ్స్‌కు సంబంధించి 95 ఏప్రిల్ నుంచి వివిధరూపాల్లో ఆందోళన చేస్తున్నారు. ఈ విషయాన్ని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా యింతవరకు పరిష్కారం లేదు. తమరు ఈ పిటిషన్‌ను పిటిషన్ కమిటీకిపంపించి సమస్యల పరిష్కారం చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

*శ్రీ పి. పురుషోత్తమరావు:-* అధ్యక్షా, అన్ ఎంప్లాయ్డ్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ యిచ్చిన పిటిషన్ యిది. మనం ఇంజనీరింగ్ చదువుకున్న వారికి ఉద్యోగాలు యివ్వలేకపోతున్నాము. వారికి జీవనోపాధి లేకుండా వుంది. వీరికి కాంట్రాక్టులు యిచ్చే విషయంలో యియ్యండి ఎగ్జమ్షన్, అదేవిధం రు.5 లక్షల వరకు వుండే పనులు వీరికి నామినేషన్ బేసిస్ మీద యివ్వడం, మొదలైన డిమాండ్స్‌తో వారు ఇచ్చిన పిటిషన్ తమకు పంపుతున్నాను. పిటిషన్స్ కమిటీ ద్వారా న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):-* అధ్యక్షా, హుస్నాబాద్ పంచాయత్‌లో హుస్నాబాద్ మేజర్ పంచాయతీ గ్రామంలో 1.7.83న 22 మంది పారిశుధ్య పనివారిని రు.300 చొప్పున జీతంతో నియమించారు. వారంతా దళితులు, వారు గత 13 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. 5 సంవత్సరాలు పనిచేయగానే వారిని పర్మినెంట్ చేయవలసి వుండగా చేయలేదు. వారికి పర్మినెంట్ ఎంప్లాయిస్‌కు రావలసిన జీతాలు

కూడా రావడంలేదు. వారు సమ్మెకు పోతున్నారు. పిటిషన్ కమిటీకి పంపి వారికి న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాము.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి*:- అధ్యక్షా, సెప్టెంబర్ 12వ తేదీ నాడు మధ్యరాత్రిలో సోమాజిగూడాలోని ఒక క్యాంటీనులో పనిచేసే వేణుగోపాల్ అనే వ్యక్తిపై హత్యాప్రయత్నం జరిగింది. అదే ప్రెమిసెస్‌లో యం.యస్. సత్యనారాయణ అనే వ్యక్తి కూడా వున్నాడు. పీస్ కమిటీ, గోల్కొండ, ప్రెసిడెంట్ అతను. వేణుగోపాల్ హాస్పిటల్‌లో సీరియస్ కండిషన్‌లో వున్నారు. అతని మెడ, చెయ్యి నరికారు. ఆ విషయంలో పోలీసులు విచారించకుండానే సత్యనారాయణను రిమాండ్‌కు పంపారు. ఈ విషయంలో పంజగుట్ట పోలీసులు చేసిన ఎంక్వయిరీ పట్ల నాకు అనుమానం కలుగుతోంది. సిబిసిఐడి ఎంక్వయిరీ కూడా జరిపించండి. ఆగంతకుడు ఎందుకు హత్యాప్రయత్నం చేస్తున్నాడనే వివరాలు యింతవరకు తెలియదు. రోజురోజుకూ సిటీలో హత్యలు పెరుగుతున్నాయి. ఈ కేసును సిబిసిడికి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ యం. శిఖామణి (కోడుమూరు)*:- అధ్యక్షా, రూల్స్ ప్రకారం చేయకుండా, అనుభవం అర్హత లేని వారిని యిన్‌ఛార్జిగా వేసి, రూల్స్‌కు వ్యతిరేకంగా సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ అవినీతికి పాల్పడుతున్నారు. ఆయన్పై తగు చర్యలుతీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

*శ్రీ యం. మల్లేశం (మేడారం)*:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో అంతర్గాం స్పిన్నింగ్ మిల్ వుంది. ఈ మిల్లు గత పది సంవత్సరాలుగా పని చేయడం లేదు. కేంద్రం రు.10 కోట్లు యిచ్చింది. రు.7 కోట్లు గుంతకల్లులోని మిల్లుకు, రూ.3 కోట్లు అంతర్గాంలోని మిల్లుకు చ్చారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క మిల్లుకు రు.20 కోట్లో, రు.30 కోట్లో ఇవ్వవలసి వుండగా కేవలం కంటితుడుపుగా రు.10 కోట్లు మాత్రం ఇవ్వడం జరుగింది. కేవలం రు.10 కోట్లతో పరిసితులను చక్కదిద్దుకోమంటున్నారు. గుంతకల్లు మిల్లులో ఒక్కొక్కరికి రు.1000, రు.2000, ఆవిధంగా ప్రావిడెంట్ ఫండ్ యిచ్చారు. అంతర్గాంలో ఆకలి చావులు జరిగాయి. 20మంది ఆవిధంగా చనిపోయారు. వీరికి కూడా రు.1000, రు.2000 ఆవిధంగా ఇస్తే బాగుంటుంది. స్పిన్నింగ్ మిల్ వారు గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిశారు. వారికి ఏదైనా సహాయం చేస్తే ప్రాణాలు పోకుండా నిలువుకుంటారు. వారి పిల్లల చదువులకు కూడా డబ్బు లేకుండా వుంది. ఈ పిటిషన్ తమకు అందజేస్తున్నాను.

*శ్రీ డి. ప్రణయభాస్కర్ (హనుమకొండ)*:- అధ్యక్షా, ఈనెల 24వ తేదీ, ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో నా నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజలకు ఉచితంగా వైద్యం చేస్తూ, సుమారు 20 గ్రామాల ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న ప్రజా వైద్యుడు డాక్టర్ అందె నారాయణ గారిని నా నియోజకవర్గంలోని ఎనుబాముల గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసిన విషయంలో ప్రజా సంఘాలవారు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరినమేరకు ముఖ్యమంత్రి గారు సిబిసిఐడి ఎంక్వయిరీకి ఆదేశాలు యిచ్చి, ప్రజాస్వామ్యానికి పెద్దపీట వేసినందుకు కృతజ్ఞతలు. పది సంవత్సరాలుగా వైద్యం చేస్తున్నా ఏమాత్రం ఆస్థిపాస్తులు సంపాదించని వ్యక్తి ఆయన. ఆయన మరణం వల్ల ఆధారం కోల్పోయిన కుటుంబానికి రు.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా

చెల్లించాలని తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నా నియోజకవర్గంలో యిది మొట్టమొదటి హత్య కాదు. గతంలో యిటువంటివి రెండు హత్యలు జరిగాయి. గత ఆరు నెలల కాలంలో యిది మూడవ హత్య. దీన్ని తీవ్ర సమస్యగా పరిగణించవలసిన అవసరం వుంది. ఇవి పోలీసులు చేసిన హత్యలుగా ఈ ప్రాంతం వారు అనుకుంటున్నారు. అందువల్ల ఈ హత్యల విషయంలో సిబిసిఐడి ఎంక్వయిరీ చేయించవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

*శ్రీ యస్. మధుసూదనాచారి (శ్యాంపేట)*:- అధ్యక్షా, గౌరవ సభ్యులు యిప్పుడే ఈ విషయం ప్రస్తావించారు. హత్య చేయబడిన డాక్టర్ నారాయణరావు గారు నా నియోజకవర్గంలోని మొగిలిచర్లలో గత 15 సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తున్నారు. గౌరవ సభ్యులు ఆల్‌రెడీ కొంత వివరణ ఇచ్చారు. ఈ సంఘటన జరగడానికి మూడు, నాలుగు రోజుల క్రితం పోలీసులు ఆయనను తమ కస్టడీలోకి తీసుకుని వారం రోజుల్లో నీ అంతు చూస్తాము అని త్రెట్ యిచ్చారు. ఎవరు హత్య చేశారనేది ఇప్పటికీ ఐడెంటిఫై కాలేదు. హత్యానంతరం జరిగిన సంఘటనలను బట్టి చూస్తే స్పష్టంగా ఈ హత్యలు పోలీసులే చేసినట్లు ప్రజలు అనుకుంటున్నారు. ఆయన హత్యానంతరం సుమారు 20 వేలమంది ప్రజలు ఆ ప్రాంతానికి వస్తే, ఆడ, మగ వివక్షణ లేకుండా పోలీసులు లాఠీఛార్జి చేశారు. మా నియోజకవర్గాలలోని 30, 40 గ్రామాలలో ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితి వుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి సిబిసిఐడి ఎంక్వయిరీ వేసినందుకు ధన్యవాదాలు. సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నాను, అక్కడున్న ఉద్రిక్త పరిస్థితిని అర్థం చేసుకోవలసిన పరిస్థితి వుంది. ఆయనకోసం 20, 30 వేలమంది ప్రజలు రావడం జరిగిందనేది అర్థం చేసుకోవాలి.

11.40 ఉ. *శ్రీ జి. బాబూరావు*:- అధ్యక్షా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించినది ఈ విషయం. ఈ జిల్లాల్లో కొన్ని స్థలాలను పారిశ్రామిక స్థలాలుగా గుర్తించి పరిశ్రమలు నెలకొల్పేందుకు పర్మిషన్ ఇవ్వడం జరుగుతున్నది. అయితే ఇందులో ముఖ్యంగా ఎలక్ట్రికల్ కండక్టర్ ఇండస్ట్రీస్ గాని, ఆగ్రిలరీ ఇండస్ట్రీస్ కాని కేవలం సబ్సిడీలు పొందేందుకు మాత్రమే నెలకొల్పి, సంవత్సరం అయిన తరువాత వాటిని తీసేస్తున్నారు. వందలాది వర్కర్స్‌ను ఎందుకు పనికిరాకుండా వదిలేసి వెళ్ళిపోతున్నారు, తిరిగి అదే ఇండస్ట్రీని ఇతర ప్రాంతాల్లో మళ్లీ సబ్సిడీ పొందేందుకు నెలకొల్పుతున్నారు. కాబట్టి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో జరిగే ఇటువంటి చర్యలను అరికట్టేందుకు విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయమని కోరుతున్నాను.

*శ్రీ పి. పురుషోత్తమరావు*:- అధ్యక్షా, వరంగల్‌లో జరిగిన డాక్టర్ నారాయణ హత్య గురించి మీకు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. అయితే మీరు స్పెషల్ మెన్షన్ క్రింద అవకాశం ఇస్తామన్నారు. ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధం గల డాక్టర్ నారాయణను పోలీసులే చంపారన్న అనుమానం చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల్లో అనుమానం వుంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి సిబిసిఐడి ఎంక్వయిరీ వేశారు. కాని వారితో న్యాయం జరగదు. ఎందుకంటే పోలీసు వాళ్లే ఉద్దేశ్యపూర్వకంగా చేసిన హత్య కాబట్టి న్యాయం జరగదు. కాబట్టి ఒక సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా కోరుతున్నాను. అప్పుడే వాస్తవాలు

బయటకు వస్తాయి.

*శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ)*:- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా లింగంపాలెం మండలం మఠంగూడెం పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో హరిజన తాడి గ్రామ సభ జరిగింది. అయితే కొంతమంది భూస్వాములు కూడా ఆ మీటింగ్‌లో పాల్గొన్నారు. వారంతా సర్పంచ్ అయిన హరిజన స్త్రీని అవమానపరిచారు. దాని తరువాత నిన్న సాయంకాలం నాలుగు గంటలకు వేలంపాట పెట్టారు. అప్పుడు మందలపు సత్యనారాయణ నాయకత్వంలో కొంతమంది భూస్వాములు దాడులు చేశారు. కొంతమందికి గాయాలయ్యాయి. వాళ్ళంతా హెడ్‌క్వార్టర్స్‌లో హాస్పిటల్‌లో వున్నారు. పంచాయతీ బోర్డు మెంబర్స్‌గా హరిజనులుంటే, వారి మీద దాడి చేయడం ఎంత సిగ్గుచేటు. ఆమె బట్టలు కూడా విప్పడం జరిగింది. దీనిమీద అర్జంట్‌గా పోలీసు మంత్రిగారు స్పందించి, యాక్షన్ తీసుకోవలసిందిగా మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

*శ్రీ పి. పురుషోత్తమరావు*:- అధ్యక్షా, డాక్టర్ హత్యమీద స్పెషల్ మెన్షన్ క్రింద మాట్లాడడానికి అవకాశం ఇస్తామన్నారు.

*శ్రీ ఎ. మాధవరెడ్డి*:- అధ్యక్షా, వరంగల్‌లో జరిగిన సంఘటన గురించి గౌరవ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చారు. ప్రజల్లో అనుమానాలు వచ్చాయనే దృష్టితోనే ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి సిబిసిఐడి ఎంక్వయిరీ వేయడం జరిగింది. వారితో విచారణ జరిపిస్తాం.

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి*:- పోలీసు వాళ్ల మీదే అనుమానం వున్నది. వారితో ఎట్లా చేయిస్తారు? జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయండి.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు*:- అధ్యక్షా, డాక్టర్ నారాయణ హత్య గురించి మా పార్టీ తరఫున అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం, తమరు తరువాత అవకాశం ఇస్తామన్నారు. మంచిదే. అధ్యక్షా... ముఖ్యమంత్రి గారు, హోమ్ మినిస్టర్ గారు వినాలండీ... దయచేసి మా రెస్క్యూకి రావాలి. మీరు దయచేసి వినాలి ఇది చాలా ఆందోళనకరమైన విషయం.

అధ్యక్షా, ఈనెల 25వ తేదీన డాక్టర్ అందె నారాయణ వరంగల్ దగ్గర మొగిలిచర్ల గ్రామం వద్ద ఉదయం 7 గం. 30 ని.లకు స్కూటర్‌పై వెళ్లుతూ వుంటే ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు స్కూటర్‌పై వచ్చి, తమకు వైద్యం చేయాలని చెప్పి ఆ డాక్టర్‌ను అటకాయించారు. అయితే ఈ విషయంలో రెండు, మూడవ వర్షన్స్ వున్నాయి. డాక్టర్ కణితి మీద పిస్టోల్ పెట్టి కాల్చి చంపారు. అతను అక్కడికక్కడే చనిపోయాడు. ఈ వార్త తెలిసిన వెంటనే చుట్టుప్రక్కల అయిదారు గ్రామాల నుంచి ప్రజలు వేలాదిమంది వచ్చారు. ఆ సందర్భంలో అక్కడ వున్న పోలీసులు వాళ్ళనెవర్ని దగ్గరకు రానీయలేదు. పోలీసులే చంపి వుంటారని జనానికి అనుమానంగా వుంది. ఎందుకంటే ఆ డాక్టర్ నక్సలైట్స్‌కు వైద్యం చేస్తున్నాడనే కారణంతో పోలీసులే హత్య చేశారనే వార్త దావానంలా వ్యాపించింది. ఆ సందర్భంలో ప్రజలు న్యాయమైన కోరికే కోరారు. ఏమిటంటే, కలెక్టరు వచ్చేదాక శవాన్ని కదలనీయమని ప్రజలు పోలీసులతో చెప్పారు. దానితో పోలీసులు ప్రజల మీద విచక్షణారహితంగా లాఠీఛార్జి చేసి, కాల్పుల వరకు తీసుకుని వెళ్లారు. నేను ఇక్కడ తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, మొన్న

కల్దారి సంఘటన అప్పుడు ముఖ్యమంత్రి గారు, హోమ్ మినిస్టర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు, ముందుగా ఎటువంటి హెచ్చరికలు లేకుండా ఏరకంగా కాల్పులు చేయవద్దని. ఈ ముఖ్యమంత్రి గారు కూడా కాల్దారి సంఘటనప్పుడు చాలా సత్సంసంప్రదాయాన్ని సృష్టించారు. కాల్దారి సంఘటన పట్ల ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పారు. ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి ఆవిధంగా ముందుకు వెళ్ళలేదు. కాబట్టి ఈ విషయంలో కూడా ముఖ్యమంత్రి గారు ముందుకు రావాలి. సిబిసిడి ఎంక్వయిరీ వేశారు. కాని వారితో కాకుండా జ్యూడీషియల్ ఎంక్వయిరీ వేయండి. ఎందుకంటే మీరు ప్రకటించిన విధానానికి భిన్నంగా జరిగింది. సంఘటన దగ్గర గుమికూడిన ప్రజల మీద లాఠీఛార్జి చేశారు. అందుకని ఈ డాక్టర్‌ని చంపిన దానిమీద అదేవిధంగా పోలీసులు ప్రజలపై చేసిన లాఠీఛార్జి విషయంలో అనుమానాలున్నాయి కాబట్టి ఒక జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:-* అధ్యక్షా, 25-9-1996వ తేదీ ఉదయం 7 గం. 30 ని.లకు వరంగల్ దగ్గర డాక్టర్ నారాయణ స్కూటర్ మీద పోతుండగా, అతనిని గుర్తు తెలియని వ్యక్తులు ఆపి, కాల్చి చంపారు. అంతకుపూర్వమే పోలీసులు అతన్ని హెచ్చరించారు.. ఎందుకంటే ఈ డాక్టర్ నక్సలైట్స్‌కు వైద్యం చేస్తున్నాడని. నక్సలైట్స్‌కు వైద్యం చేస్తున్నావు, జాగ్రత్తగా వుండమని ఈ హత్యకు ముందు రెండు రోజుల క్రితమే పోలీసులు అతన్ని హెచ్చరించారు. దానివల్ల ఇప్పుడు అనుమానం వస్తున్నది. ఊర్లలో కూడా అదే అనుమానం కల్గుతున్నది. అయితే ప్రజలను కూడా పోలీసులు లాఠీఛార్జి చేశారు. శవం దగ్గరకు కూడా ప్రజల్ని రానీయలేదు. మృతుడి యొక్క చుట్టాల్ని, కుటుంబ సభ్యుల్ని కూడా శవం దగ్గరకు రానీయలేదు. ఇది చాలా ఘోరమైన విషయం. కాబట్టి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను – వారు సిబిసిడి ఎంక్వయిరీకి ఆదేశాలిచ్చారు. కాని దానితో సరిపోదు. న్యాయ విచారణ కొరకు ఆదేశాలిచ్చినట్లయితే ప్రభుత్వం యొక్క ప్రతిష్ఠ, గౌరవం పెరుగుతుంది. దానివల్ల ప్రభుత్వంపైన వచ్చే నిందలు కాని, స్థానిక ప్రజల్లో వున్న అనుమానాలు కాని తొలగిపోతాయి. కాబట్టి జ్యూడిషియల్ ఎంక్వయిరీకి ముఖ్యమంత్రి గారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

*శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-* అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు డాక్టర్ నారాయణ హత్య గురించి చెప్పారు. 25వ తేదీ ఉదయం 7 గంటలకు ఆయన ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్, వరంగల్ బ్రాంచ్‌కు జాయింట్ సెక్రటరీ పదవికి ఎన్నికల్లో పోటీ చేయడంకోసం నామినేషన్ వేసి తిరిగి వెళ్లుతూ వుంటే ఈ సంఘటన జరిగింది. నేను నిన్న పేపర్స్‌లో చూసిన వెంటనే పోలీసు అధికారులను పిలిపించి మాట్లాడడం జరిగింది. దానిపైన సిబిసిఐడి ఎంక్వయిరీకి ఆదేశాలిచ్చాను. వారు యాక్షన్ కూడా మొదలుపెట్టారు. మీ అందరికీ తెలుసు, ఇప్పుడే కాదు, ఎప్పుడు పోలీసులు తప్పు చేసినా, ఎవరు తప్పు చేసినా, అటువంటి తప్పులను నేను క్షమించడం లేదు. ఆవిధంగా యాక్షన్ తీసుకుంటున్నాను. కాల్దారి విషయంలో మీరు చూసినట్లయితే, సి.ఐ. పైన యాక్షన్ తీసుకోవడం జరిగింది. దానిపైన జ్యూడీషియల్ ఎంక్వయిరీ కూడా వేయడం జరిగింది. ఆదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో

జరిగిన మరో సంఘటనలో కూడా సి.ఐ., ఎస్.ఐ.లను సస్పెండ్ చేసి, యాక్షన్ తీసుకోవడం జరిగింది. నిందితుడి దగ్గర బంధువులు కంప్లయింట్ ఇచ్చారు. అక్కడ పోలీసుల మీద తప్పు అని గాని, ఎవరు చేశారని గాని చెప్పలేదు. ఏది ఏమయినప్పటికీ అనుమానాలు వచ్చాయి. క్లియర్ చేసుకోవాల్సిన బాధ్యత వుంది. మీ అందరి కోరికపైన జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తున్నానని తెలియజేసుకుంటున్నాను.

11.50 ఉ. *శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి)*:- అధ్యక్షా, 24వ తేదీన గుంటూరులో కోల్డు స్టోరేజిలో షార్ట్ సర్క్యూట్ జరిగి 80 వేల బస్తాల మిర్చి తగలబడిపోయింది. ఇందులో మాకు నమ్మకం లేదు. ఇది నీళ్లలో నిప్పు పడి పెట్రోలుగా మండినట్లు వుంది. ఉద్దేశ్యపూర్వకంగా కోల్డును ఆపుచేసి, సరుకును దాటవేసి, గోడౌనుకు నిప్పుపెట్టి, రైతులను మోసం చేశారని వదంతులు వున్నాయి. ఈ కోల్డు స్టోరేజి జయలక్ష్మి సంస్థ వారిది. గుంటూరు పార్లమెంటు సభ్యులుగా వున్న రాయపాటి సాంబశివరావు గారికి సంబంధించిన సంస్థ యిది. గతంలో దూది మిల్లులో సరుకు దాటవేసి, నిప్పుపెట్టి దానికి సంబంధించిన సొమ్ము వసూలు చేసుకున్నారు. రైతులను సం చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా బంగారం లాంటి పొగాకును పండిస్తే, మంచి పొగాకులో రాళ్లుపెట్టి బేళ్లు పంపిస్తే చైనాలో అనేకమంది ఉరితీయడానికి కారణమయింది. అటువంటి చరిత్ర వారికి వుంది. వేలాదిమంది రైతులు కేవలం గుంటూరు జిల్లాకే కాక, నల్గొండ, కృష్ణా జిల్లాలకు చెందినవారు మిర్చిని భద్రపరచుకుంటే, దానిని దాటవేశారని చెప్పుకుంటున్నారు. మంటలను ఆర్పడానికి ఏవిధమైన చర్యలు తీసుకోకుండా, మార్కెట్ యార్డు ఫైల్సు జీపులో వేసుకుని అధికారులు పరారయ్యారని రైతులు చెబుతున్నారు. సరైన దర్యాప్తు చేయించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. వేలాదిమంది రైతులు అల్లాడిపోతున్నారు. సుమారు రు.10 కోట్ల ఆస్తులు ధ్వంసం అయినాయి. జిల్లా అధికారులను ఘెరావ్ చేశారు. అయినా జిల్లా అధికారులు స్పందించలేదు. ఆందోళన చెందుతున్న రైతులకు సరైన జవాబు ముఖ్యమంత్రి గారు చెబుతారని ఆశిస్తున్నాను.

*శ్రీ వి. వెంకటేశ్వరరావు*:- అధ్యక్షా, మార్కెట్ యార్డులో సరుకుకు సంబంధించి నంతవరకు ఇన్సూరు చేయబడుతుంది. నా బాధ్యత లేదని యాజమాన్యం చెప్పే ప్రయత్నం చేస్తోంది. రు.3 కోట్లకు మాత్రమే యిన్సూరెన్సు చేశారు. నేను మనవి చేసేది, మార్కెట్ యార్డులో గోడౌను వుంది. రు.3 కోట్లకు మాత్రమే కోల్డు స్టోరేజికి సంబంధించినంతవరకూ మాత్రమే యిన్సూరు చేశారు. అనుమానాలున్నాయి. రైతులు నష్టపోయారు. సమగ్ర విచారణ జరిపించి, రైతులకు కూడా యిన్సూరెన్సు వర్తింపజేయాలి.

*శ్రీ జి.ఎం.ఎన్.వి. ప్రసాద్ (తాడికొండ)*:- కోట్లాది రూపాయల మిర్చి పోగొట్టు కున్నారు. కొందరు యిన్సూరు చేసుకున్నారు. ఇన్సూరు చేసుకోని పేద రైతులు చాలామంది వున్నారు. ఆవిధంగా పేద రైతులు నష్టపోతున్నారు. సమగ్రమైన విచారణ జరిపించి, పేద రైతులకు సహాయం చేయాలి.

*శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు*:- అధ్యక్షా, ఈరోజు ఉదయం ఆ సంఘటన గురించి నాకు తెలిసింది. ఇమీడియెట్‌గా ఫైరింజన్స్ పంపించి యాక్షన్ తీసుకున్నాం.

జరిగిన సంఘటన దురదృష్టకరమైనది. రైతులు ఆస్తులు పూర్తిగా నష్టపోయారు. మినిస్టరు కోడెల శివప్రసాదరావు గారు యిప్పుడు చెప్పారు. ఓనర్సు కోల్డు స్టోరేజికి మాత్రమే యిన్సూరు చేశారని, మిర్చికి చేయలేదని చెబుతున్నారు. ఇప్పుడు బోడేపూడి గారు చెప్పారు. కాబట్టి అన్నీ సమగ్రంగా ఎంక్వయిరీ చేయించి, ఇన్సూరెన్స్ ఎవరు ఎందుకు చేయలేదో, ఎవరు ఫెయిల్ అయ్యారో, ఆ విషయాలన్నీ మాట్లాడి యాక్షన్ తీసుకుంటాను.

*శ్రీ డి. నాగేందర్:-* అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు హౌస్‌లో వున్నారు. ఇది సబ్ ఇన్‌స్పెక్టర్స్ ప్రమోషన్స్ గురించి. 1983 నుంచి డైరెక్ట్ సబ్ ఇన్‌స్పెక్టర్స్‌కు వ్యత్యాసం పెట్టారు. ప్రమోటీస్‌కు యిబ్బంది వుంది. సుప్రీంకోర్టు ఆర్డర్స్ యివ్వడం జరిగింది. కాబట్టి ముఖ్యమంత్రి గారిని, హోం మినిస్టరు గారిని కోరేదేమిటంటే, ఈ డిస్‌పారిటీ తొలగించి సబ్ ఇన్స్‌పెక్టర్స్‌కు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఎన్నో కుటుంబాలు యిందులో వున్నాయి.

(వినతిపత్రం గౌ. అధ్యక్షులకు పంపించారు)

*శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):-* అధ్యక్షా, ఇది మామిడిపండ్ల ఎగుమతికి సంబంధించినది. నా నియోజకవర్గంలో కొంతమంది రైతులు మామిడి తోటలు వేసుకుని, ఒక ప్రైవేటు లిమిటెడ్‌గా కూడా ఏర్పాటయ్యారు. మార్కెటింగ్ శాఖ వారి ప్రోత్సాహంతో పండ్ల ఎగుమతికి ముందుకు వచ్చారు. 8 టన్నుల పండ్లను వారు మార్కెటింగ్ శాఖ సహాయంతో సింగపూర్‌కు ఎగుమతి చేశారు. 3-4 నెలలు కావస్తున్నా, వారికి రావలసిన కొన్ని లక్షల రూపాయలు రాలేదు. రైతులు చాలా బాధపడుతున్నారు. ప్రభుత్వం పరపతి ఉపయోగించి వారికి రావలసిన డబ్బు వచ్చేలా చూడాలని కోరుతున్నాను.

*శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:-* ఇది స్పెషల్ మెన్షనండి. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు 3వ తేదీన ఎష్యూరెన్సు ఇచ్చారు. జె.పి. మూర్తిగారి రిపోర్టు వారం రోజుల్లో హౌస్‌లో పెడతామన్నారు. 20 రోజులైంది. సి.ఎస్. గారు కూడా రికమెండ్ చేశారు. అక్కడి నుంచి షిప్టు చేయడానికి ప్రభుత్వం ఎందుకు డిలే చేస్తున్నది? ఇంకా రెండు రోజులు హౌస్ వున్నది. సోషల్ వెల్ఫేర్ మినిస్టరు గారు ఎప్పుడు ఈ రిపోర్టు పెడతారు?

*శ్రీ కె. శ్రీహరి:-* అధ్యక్షా, ఈ విషయానికి సంబంధించి సమాచారం సభాధ్యక్షుల వద్ద పెట్టడం జరిగింది.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-* అధ్యక్షా, భాగ్యనగర గణేశోత్సవ నిమజ్జన కార్యక్రమం నిన్న సాయంత్రం 6 గంటల నుంచి ఈరోజు ఉదయం 6 గంటల వరకు వగద్బందీగా జరిగింది. ముఖ్యమంత్రి గారు, సి.ఎస్. గారు, కమీషనరు గారు ప్రభుత్వపరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, పోలీసుల సహకారంతో శాంతిభద్రతలు

12.00 మ.

కాపాడి, కార్యక్రమం నిర్విఘ్నంగా జరిపించినందుకు, రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషాన్ని ప్రకటించడం జరిగింది. మరి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన దానికి, ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి, అధికారులకు పార్టీ ప్రమేయం లేకుండా అందరు రాజకీయ నాయకులు కుల మత భేదాభిప్రాయాలు లేకుండా 33 కోట్ల దేవతలు ఆరాధించే అధిదేవత వినాయకుడు కాబట్టి

వినాయకచవితి మొదలుకుని అనంత చతుర్దశి వరకు శాంతియుతంగా కొనసాగినందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మరీమరీ అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాల్‌రెడ్డి గారికి ధన్యవాదాలు. ప్రభుత్వం తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఏమీ చేయకుండా శాంతియుతంగా నడిపించారు.

**Sri Mohd. Amanullah Khan:-** I fully agree with the Chief Minister.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వంత సౌవంరస్యానికి వారిని అభినందిస్తున్నాను, దీనికి అందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మేము కూడా హైదరాబాద్ ఎం.ఎల్.ఏ.లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## ముఖ్యమంత్రి గారి ప్రకటన: విశాఖపట్టణం సింహాద్రి వద్ద ఎన్.టి.పి.సి. తరపున 1000 ఎం.వి. పవర్ జనరేషన్ ప్రాజెక్టు పెట్టుట గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈరోజు ఒక స్టేట్‌మెంట్ చేస్తున్నాను. ఇది ఎన్.టి.పి.సి. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ తరపున విశాఖపట్టణం, సింహాద్రి వద్ద 1000 ఎం.వి. పవర్ జనరేషన్ పెట్టాలని రిక్వెస్టు చేశాము. మన వద్ద జనరేట్ చేస్తూ, సౌత్ ఇండియాలోని నాలుగు రాష్ట్రాలకు డెడికేట్ చేశారు. ఆ విధంగా కాకుండా మనవద్ద ఎ.పి.ఎస్.ఇ.బి.కి కోల్ లింకేజ్ ఇస్తూ, ఆంధ్రప్రదేశ్ డెడికేటెడ్ పవర్ స్టేషన్‌గా చేయాలని రిక్వెస్టు చేశాము. దానికి వారు ముందుకు వచ్చారు. ఒ.ఇ.సి.ఎఫ్. వారు డబ్బులు ఇవ్వడానికి ఒప్పుకున్నారని తెలియజేస్తున్నాను.

The implementation of 2x500 MW Simhadri Coal based Thermal Power Station near Visakhapatnam was entrusted to National Thermal Power Corporation (NTPC). All the clearances for the Project, including the Techno-economic clearance are received.

The Project was posed for O.E.C.F., Japan assistance. After detailed discussions with NTPC, APSEB, State Government and Government of India, OECF has cleared this Project for funding from the aid allocated in the year 1996-97.

This Project is estimated to cost around Rs.3650 crores.

Loan from OECF during 1996-97 and 1997-98 would be around Rs.670 crores.

ఇది 1000 ఎం.వి. సింహాద్రికి వచ్చే అవకాశం ఉంది. నిన్ననే రెఫ్యూజ్ చేసి దీనిపై హామీ ఇవ్వడం జరిగింది. నవంబరు డిసెంబరులలోనే క్లియర్ అయింది కాబట్టి, దీనిపై సెంట్రల్ ఎగ్రిమెంట్ వస్తే క్లియర్ అవుతుంది. దీనిని మూడున్నర, 4 సంవత్సరాల గడువులో పూర్తిచేయాలనీ, నవంబర్, డిసెంబరులలో ఫౌండేషన్ వేయడానికి

అవకాశం ఉందని తెలియజేస్తున్నాను.

***Mr. Speaker:-*** Upto 1-30 PM I will take up discussion on 304 matters. Afternoon, Demands will be taken up. I request the Members to complete discussion by 1.30 PM. Now, the House is adjourned for Tea break for 15 minutes.

(The House then adjourned at 12.04 PM to meet again after tea-break)

(తిరిగి సభ మధ్యాహ్నం 12.24 గం.కు సమావేశమైనది)

(శ్రీ జి. అప్పలసూర్యనారాయణ అధ్యక్ష స్థానంలో వున్నారు)

*శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు):-* అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్మిషన్...

## 1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

***Sri P. Ashoka Gajapathi Raju:-*** Speaker Sir, on behalf of the Chief Minister, I bet to move:

"That the Government be granted a sum not exceeding Rs.97,49,49,000/- under Demand No.XL - Village and Small Industries".

"That the Government be granted a sum not exceeding Rs.73,98,52,000/- under Demand No.XLI - Industries."

"That the Government be granted a sum not exceeding Rs.5,40,91,000/- under Demand No.XLII - Mines and Minerals".

Speaker, Sir, on behalf of the Minister for Labour and Employment, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.22,51,08,000/- under Demand No.XXIII - Labour and Employment".

Chairman:- Demands moved. All the Cut Motions are deemed to have been moved.

### DEMAND NO. XXIII - LABOUR AND EMPLOYMENT Rs.22,51,08,000/-

***Sri D. Rajagopal:-*** I beg to move:

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

(శ్రీ సిహెచ్. రామకృష్ణ కాకినాడ ప్రభుత్వ ఐ.టి.ఐ.లో పనిచేయుచూ అధికారులను మోసం చేసి ఆర్ అండ్ టి.వి. ట్రేడులో సి.టి.ఐ. పరీక్ష పాసవ్వకుండా

మొన్నటిదాకా సీనియర్ ఇన్‌స్ట్రక్టర్‌గా ప్రమోషన్ తీసుకుని వేలాది రూపాయలు ప్రభుత్వం నుండి జీతాలుగా తీసుకుని, అంతేకాక ఎస్.ఎస్.సి. పాసవ్వకుండా పనిచేయుచున్న సిహెచ్. రామకృష్ణపై కఠిన చర్యలు తీసుకొనుమని కోరినను ఇంతవరకు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22;51,08,000/- for Labour and Employment by Rs.100/-

పాలకొల్లు సహకార చక్కెర కర్మాగారము సంవత్సరాల తరబడి మూతబడి కార్మికులు ఆకలి చావులకు బలి అవుతున్నప్పటికీ అనేకసార్లు ప్రస్తావించి చర్యలు తీసుకుని వెంటనే ఫ్యాక్టరీని తెరిపించాలని కోరినను యింతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

వ్యవసాయ కార్మికులు కనీస వేతనాల జి. ఓ. వున్నప్పటికి రాష్ట్రంలోను, పశ్చిమ గోదావరి జిల్లాలోను లేబర్ ఆఫీసర్లు అమలుజరపని సందర్భములో గ్రామాలలో అమలు జరపమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

***Sri K. Ramulu:-*** I beg to move:

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములో నివసించుచున్న వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లాలో బీడి కార్మికులకు కనీస వేతనాలు అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములో మండలాల వారీగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లను వేయునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములో వున్న తాపీ మేస్త్రీలు, పారపనులు చేస్తున్న వారికి కనీస వేతనాలు అమలుపర్చనందుకు నిరసనగా.

***Sri Kanna Laxminarayana:-*** I beg to move:

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

For failure on the part of the Government to provide employ-

ment to all the un-employed in the State.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

For inactive and Misadministration of Employment Exchanges in the State.

***Sri K. Ramulu:-*** I beg to move:

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లాలో వున్న బీడీ కార్మికులకు గృహవసతి కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టము అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, ధన్నారము గ్రామంలో వ్యవసాయ కార్మిక కనీస వేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టము అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, తక్కెళ్ళపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, రాచులూర్ గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టం అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం, బచ్చుపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టం అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, నేదునూరు గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టం అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలంలో, దాసర్లపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా.

***Sri N. Narasimha Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

నల్లగొండ జిల్లా లేబర్ డిపార్ట్‌మెంట్ వారు వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టమును అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

నల్లగొండ జిల్లా ఒ.సి.టి.ఎల్. ఫ్యాక్టరీలోని కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఎ.సి.ఎల్. నల్గొండ గారికి దరఖాస్తు పెట్టుకుని చాలాకాలమయినా నేటికి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

నల్లగొండ జిల్లా ఒ.సి.టి.ఎల్. ఫ్యాక్టరీలోని 23 మంది కార్మికులను యాజమాన్యం ఫ్యాక్టరీలలోనికి రానీయకుండా అక్రమంగా తొలగించ ప్రయత్నించగా డి.సి.ఎల్. రంగారెడ్డి గారికి దరఖాస్తు చేసుకుని చాలాకాలమయినా పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

నల్లగొండ జిల్లా చండూరు గ్రామంలోని షాపు గుమాస్తాలకు ఇతర కార్మికులకు ఎస్. ఫారమ్ మరియు కనీస వేతనాలు అమలుచేయకుండా నిర్లక్ష్యంగా వున్నదానికి నిరసనగా.

***Sri M.A. Gafoor:-*** I beg to move:

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

కర్నూలు నగరంలోని లారీ కార్మికులందరినీ లేబర్ వెల్ఫేర్ ఫండ్ సభ్యులుగా ఎన్‌రోల్ చేయడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

కర్నూలులో గల బీడీ కార్మికులకు కనీస వేతనాలు ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా.

***Sri S.Venkata Veeraiah:-*** I beg to move:

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

ఖమ్మం జిల్లా పాలేరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలోని ఎస్.ఎమ్.ఆర్. కార్మికులను పర్మినెంట్ చేయాలనే ప్రతిపాదన వున్నా పర్మినెంట్ చేయనందుకు నిరసనగా.

***Sri D. China Mallaiah:-*** I beg to move,

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

గుమస్తాలు, చేనేత, బీడీ, హమాలీ, వ్యవసాయ కూలీ, అనార్గనైజ్డ్ కార్మికులందరికీ, చేతి వృత్తుల వారికి, చట్టపరమైన హక్కులు కల్పించబడుట లేనందుకు నిరసనగా

***Sri N. Raghava Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.22,51,08,000/- for Labour and Employment by Rs.100/-

అసంఘటిత రంగ కార్మికులందరికి వి.డి.ఏ. అమలు చేయించకుండా గాఢనిద్రలో వున్న లేబర్ శాఖ వైఖరికి నిరసనగా.

## DEMAND NO.XL - VILLAGE AND SMALL INDUSTRIES Rs.97,49,49,000/-

***Sri Kanna Laxminarayana:-*** I beg to move:

To reduce the allotment of Rs.97,49,49,000/- for Village and Small Industries by Rs.100/-

For total failure on the part of Government to take prompt and adequate steps to develop and improve village and Small scale units particularly those that are agro based units in the State.

***Sri K. Ramulu:-*** I beg to move:

To reduce the allotment of Rs.97,49,49,000/- for Village and Small Industries by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గంలోని నిరుద్యోగులకు చిన్న పరిశ్రమల స్థాపన కల్పించనందుకు నిరసనగా.

***Sri N. Narasimha Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.97,49,49,000/- for Village and Small Industries by Rs.100/-

నల్లగొండ జిల్లాలో చిన్నతరహా పరిశ్రమలకు సబ్సిడీ మంజూరి అయినా నేటికి సబ్సిడీ విడుదల చేయనందుకు నిరసనగా.

## DEMAND NO.XLI - INDUSTRIES Rs.73,98,52,000/-

***Sri M. Kodanda Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.73,98,52,000/- for Industries by Rs.100/

For inaction and failure to improve and develop the Industries base for eradication of twin evils of poverty and un-employment in the State particularly in semi-Urban Areas.

***Sri M.A. Gafoor:-*** I beg to move:

To reduce the allotment of Rs.73,98,52,000/- for Industries by Rs.100/-

నంద్యాల పట్టణములోని (కర్నూలు జిల్లా) సహకార చక్కెర కర్మాగారానికి అవసరమైన ఆర్థిక తోడ్పాటు నందించడంలో జరిగిన వైఫల్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs.73,98,52,000/- for Industries by Rs.100/-

కర్నూలు జిల్లా నంద్యాల సమీపంలోని సహకార నూలు మిల్లును లాభసాటిగా నడిపించడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs.73,98,52,000/- for Industries by Rs.100/-

కర్నూలు పట్టణ సమీపమున వున్న ఎ.పి. కార్బైడ్స్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి అవసరమైన రాయితీలను ప్రభుత్వం ఇవ్వనందుకు నిరసనగా

***Sri N. Raghava Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.73,98,52,000/- for Industries by Rs.100/-

మూతబడిన పరిశ్రమలను తెరిపించడానికి చర్యలు తీసుకోనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.73,98,52,000/- for Industries by Rs.100/-

పరిశ్రమల పొల్యూషన్‌ను అరికట్టకుండా ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తున్న దానికి నిరసనగా.

***Sri D. China Mallaiah:-*** I beg to move:

To reduce the allotment of Rs.73,98,52,000/- for Industries by Rs.100/-

ఇందుర్తి నియోజకవర్గంలో కరవు ప్రాంతమైనా ఎలాంటి ఇండస్ట్రీస్ మంజూరు చేయబడుట లేనందుకు నిరసనగా

***Sri N. Narsimha Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.73,98,52,000/- for Industries by Rs.100/-

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో యున్న కె.ఎమ్.పి.ఎల్ ఫ్యాక్టరి కాలుష్యాన్ని అరికట్టనందుకు నిరసనగా.

## DEMAND NO.XLII - Mines and Minera's Rs.5,40,91,000/-

***Sri P. Janardhana Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.5,40,91,000/- for Mines and Minerals by Rs.100/-

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో రంగురాళ్ల అక్రమ త్రవ్వకాలపై ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

***Sri J.C. Diwakar Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.5,40,91,000/- for Mines and Minerals by Rs.100/-

For failure to check Large Scale fraud in Lime Stone in Rayalaseema.

***Sri N. Raghava Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.5,40,91,000/- for Mines and Minerals by Rs.100/-

గెలాక్సీ గ్రానైటు, బెరైటీ, రంగురాళ్లు దొంగతనంగా తరలించబడుతున్న దానిని అరికట్టి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5,40,91,000/- for Mines and Minerals by Rs.100/-

భూగర్భ జలం యింకి నీటిమట్టాలు తగ్గుతున్నా రైతాంగం గోల వినకుండా వాగులలోని ఇసుకను వేలం వేస్తున్నదానికి నిరసనగా.

***Sri N. Narsimha Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.5,40,91,000/- for Mines and Minerals by Rs.100/-

నల్లగొండ జిల్లా, కనగల్లు వాగు ఇసుకను అక్కడే వున్న నల్లగొండ తాలూకా మైనింగ్ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘమునకు లీజుపై ఇవ్వాలని దరఖాస్తు పెట్టినా దానిని నేటికి ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5,40,91;000/- for Mines and Minerals by Rs.100/-

నల్లగొండ జిల్లా, ఇసుకతట్టు ప్రాంతాలలో ఇసుకను తరలించేటప్పుడు నిబంధనలను పాటింపు చేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నందుకు నిరసనగా.

***Sri D. China Mallaiah:-*** I beg to move:

To reduce the allotment of Rs.5,40,91,000/- for Mines and Minerals by Rs.100/-

బొగ్గు గనులలో పనిచేయు కార్మికులకు ఇండ్ల వసతులు, మంచినీరు, కరెంటు, రోడ్స్ వసతులు అన్ని ప్రాంతాలలో కల్గించుటలో యాజమాన్యం వైఫల్యం చెందినందుకు నిరసనగా.

***Sri S. Venkata Veeraiah:-*** I beg to move:

To reduce the allotment of Rs.5,40,91,000/- for Mines and Minerals by Rs.100/-

ఖమ్మం జిల్లాలోని గ్రానైట్ క్వారీలలో వెలికితీస్తున్న రాయిల విషయంలో సక్రమంగా జిల్లా అధికారులు వ్యవహరించడం లేదు. ఎన్ని ఫీట్ల గ్రానైట్, మార్బుల్‌లు వెలికి తీస్తున్నారో వివరాలు సేకరించమని కోరినను సేకరించనందుకు నిరసనగా.

**DEMAND NO.II - GOVERNOR AND COUNCIL OF MINISTERS Rs. 4,58,70,000/-**

***Sri B. Venkateswara Rao:-*** I beg to move:

To reduce the allotment of Rs. 4,58,70,000/- for Governor and Council of Ministers by Rs.100/-

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్ని విజ్ఞప్తులు ప్రభుత్వానికి ఇచ్చినా, పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,58,70,000/- for Governor and Council of Ministers by Rs.100/-

లిడ్‌కాప్ ఛైర్మన్‌పై ఎన్ని అవినీతి ఆరోపణలు బహిరంగంగా వచ్చినప్పటికీ ఆయనపై ఏ పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోనందుకు మరియు లిడ్‌కాప్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఏ చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

***Sri N. Raghava Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs. 4,58,70,000/- for Governor and Council of Ministers by Rs.100/-

శాసనసభాకమిటీల సిఫారసుల అమలు సక్రమంగా చేయనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4,58,70,000/- for Governor and Council of Ministers by Rs.100/-

మంత్రుల కిచ్చిన అభ్యర్థనలకు జవాబు వ్రాయకపోవుచున్న దానికి మరియు కన్సల్‌టేటివ్ కమిటీలు వేయకుండా నడుపుతున్న దానికి నిరసనగా.

***Sri D. China Mallaiah:-*** I beg to move:

To reduce the allotment of Rs. 4,58,70,000/- for Governor and Council of Ministers by Rs.100/-

మినిస్టర్స్‌ను సమస్యల అవసరము దృష్ట్యా ప్రారంభోత్సవాలకు శాసనసభ్యులు ఆహ్వానిస్తే జిల్లా మంత్రిగారు చెప్పనిదే లేదా వారినడుగనిదే రాము అని జవాబు లిస్తున్నందువలన శాసనసభ్యులను అవమానపరుస్తున్నందుకు నిరసనగా.

## DEMAND NO.XI - SECRETARIAT AND OTHER MISCELLANEOUS ADMINISTRATIVE SERVICES Rs.82,54,37,000/-

***Sri P. Janardhana Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs.100/-

Due to increasing of unemployment in the State, the Government should strictly prevent to Re-employment to appoint to any Retired Government Official, in the state in any of the Department.

***Sri S. Venkateshwara Rao:-*** I beg to move:

To reduce the allotment of Rs.82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs.100/-

గతంలో మాదిరిగా రూల్ 10 (ఎ)(1) క్రింద తాత్కాలికంగా నియమించిన వారిని ముఖ్యంగా ఎ.పి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఒపి 5730/95 తేది 19-2-96 ద్వారా తాత్కాలికంగా నియమించిన వారిని రెగ్యులరైజ్ చేయాలని అభిప్రాయం వెలిబుచ్చినా, అట్టివారిని శాశ్వత ఉద్యోగులుగా మార్చేందుకు ఉత్తర్వులను ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా.

***Sri D.S. Redyanaik:-*** I beg to move:

To reduce the allotment of Rs.82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs.100/-

For neglicence and slow pace of correspondence and failure of giving replies to applicants in all Departments of the Government.

To reduce the allotment of Rs.82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs.100/-

For failure of Government to fill-up vacancies in various Government Departments.

To reduce the allotment of Rs.82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs.100/-

For failure of the Government to maintain discipline and honesty in the Administration of services.

***Sri D. China Mallaiah:-*** I beg to move:

To reduce the allotment of Rs.82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs.100/-

సెక్రటేరియట్‌లో గౌరవ మంత్రులకిచ్చిన, గౌరవ ముఖ్యమంత్రి గారికి శాసనసభ్యులు ఇచ్చిన అప్లికేషన్‌లు ముట్టినట్లు వాటిని కన్సర్న్డ్ కార్యదర్శులకు

పంపినాము త్వరగా ఫలితం మీకు తెలియజేయడమౌతుందని లెటర్స్ వచ్చి అనేక మాసాలు గడిచినప్పటికీ ఫలితము రాకపోవడం తెలుపకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs.100/-

శాసనసభ్యుల కోటా నియోజకవర్గ అభివృద్ధి పనులలో మంత్రుల పేర్లతో, రాజ్యాంగేతర శక్తుల జోక్యంతో రాజకీయాలు చేస్తూ శాసనసభ్యులను అవమానపరిచే విధానాన్ని అరికట్టలేనందుకు నిరసనగా.

***Sri N. Raghava Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by Rs.100/-

ముఖ్యమంత్రి, మంత్రుల ఆదేశాలను కూడా సెక్షన్‌లలో డబ్బులిస్తే తప్ప ఆర్డర్‌లు ఇవ్వనిదాన్ని అరికట్టనందుకు నిరసనగా.

**DEMAND NO. XXII - INFORMATION AND PUBLICITY Rs.24,29,37,000/-**

***Sri S. Venkateshwara Rao:-*** I beg to move:

To reduce the allotment of Rs.24,29,37,000/- for Information and Publicity by Rs 100/-

విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక సిబ్బందికి ఎన్ని విజ్ఞప్తులు, ఎన్ని వాగ్దానాలు ఎన్నో సందర్భాలలో చేసినా, ఇంతవరకు వారి ఇండ్ల స్థలాలకై ప్రత్యేక లాండు కేటాయింపు చేయనందుకు నిరసనగా.

**DEMAND NO. XLVII - TOURISM Rs.3,58,49,000/-**

***Sri P. Janardhan Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

For failure to develop Tourism in the State.

***Sri K. Ramulu:-*** I beg to move:

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ చెర్వు కట్ట వద్ద టూరిజం శాఖ భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

***Sri S. Venkata Veeraiah:-*** I beg to move:

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

ఖమ్మంలోని లకారం చెర్వును బోట్ షికార్, పర్యాటక కేంద్రంగా వుంచేందుకు ట్యాంక్‌బండ్ నిర్మించాలనే ప్రతిపాదన వున్నా ఇంతవరకు పనులు ప్రారంభించనందుకు

నిరసనగా.

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వద్ద బౌద్ధ విగ్రహాలు దొరికిన ప్రాంతం మ్యూజియంగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన వున్నా అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ వద్ద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన వున్నా ఇంతవరకు అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

***Sri N. Narsimha Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

టూరిజమ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా పానగల్లు దేవాలయం వద్ద గెస్ట్‌హౌస్ నిర్మించాలని కోరినా నేటికి అమలు చేయనందుకు నిరసనగా.

***Sri N. Raghava Reddy:-*** I beg to move:

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చుటకు అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా.

***Sri D. China Mallaiah:-*** I beg to move:

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

మన రాష్ట్రంలో టూరిజం డెవలప్‌మెంట్ సక్రమంగా చేయబడుట లేనందుకు నిరసనగా

## సభా కార్యక్రమము

*శ్రీ జక్కా వెంకయ్య:* అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్మిషన్. ఈరోజు నాన్ అఫీషియల్ డే లాస్ట్ రోజు. గత రెండు వారాలు ల్యాండ్ రిఫామ్స్ మీద చర్చించాము. ఇది ఆఖరి శుక్రవారం. ఈరోజు నాన్ అఫీషియల్ డే మీద ముగింపు చేసి, మన గౌరవ రెవిన్యూ మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఏదో ఒకటి ఎమర్జ్ కావాలి. ఈ రెండు వారాల డిస్కషన్ పర్యవసానంగా. అందుకు సమయం కేటాయించి, ఆ చర్చను ముగింపజేసి, భూసంస్కరణల పట్ల ప్రభుత్వం యొక్క వైఖరి తెలియజేసి ఆంధ్ర దేశంలో అశేష ప్రజానీకానికి భూమి లభ్యం అయ్యేటట్లు చేయవలసిన అవసరం వుంది. అందుకని, నాన్ అఫీషియల్ డేకు కేటాయించిన ఈ గంటను ఆ రిజల్యూషన్ మీద తీసుకోమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. లేనట్లయితే, నాన్ అఫీషియల్ డేకు, ఇప్పుడు

2 వారాలు చర్చించి వృథా అయిపోతుంది. మరి మీరు ఏమి చెబుతారో మీ ఇష్టం. రెండు వారాలు చర్చించిన దానికి ఒక కన్‌క్లూజన్ ఉండదు, ఇది న్యాయమేనా? నేను క్వశ్చన్ చేస్తున్నాను. రెండు వారాలు చర్చ జరిపాము...

(అంతరాయం)

***Sri P. Ashok Gajapathi Raju:-*** Speaker Sir, regarding the suggestion of the Member, the Government has no problem. But, at the same time, we have to think about the time of the Agenda before we go to Non-official business.

(Interruptions)

***Chairman:-*** The Minister is on his legs. Let him complete.

***Sri P. Ashok Gajapathi Raju:-*** Speaker Sir, on behalf of the Goverment, if the Members want to either way, we have no objection.

***Chairman:-*** The Government's stand is clear.

*శ్రీ జక్కా వెంకయ్య:-* 2 వారాలు చర్చ జరిగి, కన్‌క్లూజన్ లేకుండా పోతే వృథా అవుతుంది కదా?

*ఛైర్మన్:-* గవర్నమెంటు స్టాండు వారు చెప్పారు కదా?

*శ్రీ వంకా సత్యనారాయణ:-* ఇప్పుడు 304 అయిపోయిన తరువాత నెక్స్ట్ నాన్ అఫిషియల్ బిల్ తీసుకుందాము. Through that way let us deal this.

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* అధ్యక్షా, టైమ్ లేదు, పెద్దలు సజెస్ట్ చేశారు. టైమ్ చాలదు కనుక... రూల్స్‌లో పర్మిషన్ నాన్ అఫిషియల్ రెజల్యూషన్స్‌కు రావలసి వుంది. That is already in our rules. రూల్స్ మనం పాటించాలంటే, 304 మనం చెయ్యలేము. ఇది ఉన్న పరిస్థితి. అందుకోసం...

(అంతరాయం)

ప్రభుత్వం తరఫున మనకు ఎలాంటి అభ్యంతరమూ లేదు. మీరు ఒక నిర్ణయానికి రండి, అమలు చేయండి.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:-* అధ్యక్షా, తమకు తెలును, శాసనసభా వ్యవహారాల మంత్రి గారికి క్షుణ్ణంగా తెలుసు. అపోజిషన్ వారికి మిగిలింది నాన్ అఫిషియల్ డే ఒక్కరోజా – శుక్రవారం. ఆ హక్కును హరించడం న్యాయమూ కాదు, సబబూ కాదు. దానిని దయచేసి తీసుకోండి. తరువాత 304 తీసుకోండి. మేము ముగించేస్తాము. వైండ్ అప్ చేస్తాము. మాకు వున్న ఆ అవకాశాన్ని ఇవ్వండి. మేము వైండ్ అప్ చేస్తాము, తరువాత 304 ఇవ్వండి, అది పద్ధతి.

*ఛైర్మన్:-* ప్రభుత్వం వారు అది కూడా చెప్పారు. ఇప్పుడు లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్ గారు చెప్పారు... కమాన్, నాన్ అఫిషియల్ బిజినెస్ తీసుకుందాం.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* సర్, స్పీకరు గారు ఇక్కడున్నపుడు 1.30 వరకు 304, 1.30 తరువాత నాన్ అఫిషియల్ బిల్ తీసుకుంటామని చెప్పి వెళ్లారు.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు :-* ఇది పద్ధతా చెప్పండి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 1.30 వరకు 304 తీసుకోమని స్పీకరు గారు చెప్పి వెళ్ళారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ప్రజాస్వామ్య పద్ధతులకోసం, ప్రధాన ప్రతిపక్షమే ఆరకంగా చెబుతుంటే, ఇది ఏరకమైన న్యాయం?

***Chairman:-*** Let us take the Non-official business. అది అయిన వెంటనే నేను 304 టేకప్ చేస్తాను.

(అంతరాయం)

12.30 మ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చారు. 1.30 వరకు తీసుకుంటామని అన్నారు, కాబట్టి ఇప్పుడు 304 టేకప్ చేయండి. తరువాత అది తీసుకోండి.

(కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులందరూ తమ తమ స్థానాల వద్ద నిలబడ్డారు)

(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి గారు పోడియం వద్దకు చేరుకున్నారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- టీ బ్రేక్ అనౌన్స్ చేసే ముందు చెప్పారు. నాన్ ఆఫీషియల్ రెజల్యూషన్ వద్దని అనడం లేదు. ముందుగా 304ని తీసుకోమంటున్నాము.

ఛైర్మన్:- ఏది టేకప్ చేయమంటే అది తీసుకుంటాను.

***Sri P. Ashok Gajapathi Raju:-*** In respect of 304 Members are justify agitated that it should come up in the House. It is a question of time.

(అంతరాయం)

ఛైర్మన్:- కూర్చోండి, కూర్చోండి...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్‌గారూ ఇంతకుముందే రూలింగ్ యిచ్చారు.

ఛైర్మన్:- నాన్ ఆఫీషియల్ రెజల్యూషన్ ఒక గంట లోపల ముగించండి. తరువాత 304 తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లేదు లేదు, ఒక్కొక్క 304కి 15 నిమిషాలు అవుతుంది. కాబట్టి ముందుగా 304 తీసుకోండి. 304ని అవాయిడ్ చేయాలని వుందా? ఎందుకు అలా చేయడం లేదు?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ప్రభుత్వానికి ఏది అవాయిడ్ చేయడానికి లేదు. గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డి గారు నింద వేశారు. Government does not want to hide anything. There is nothing to hide. Let us give precedence. You maintain the time, Sir, or whichever way you like you may follow.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈరోజు బిల్లు మీద డిస్కషన్ వుంది. స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చారు. 1.30 వరకు 304 తీసుకోవాలని అన్నారు. నాలుగు 304లు వున్నాయి. గంటలో పూర్తిచేయమని అన్నారు. ఇంకా గంటసేపు వుంది. కాబట్టి వెంటనే 304కి అవకాశం కల్పించండి. లేకపోతే ఇంతకుముందు మాదిరిగా డిస్కషన్

అవుతుంది. 1.30 తరువాత నాన్ అఫీషియల్ రెజల్యూషన్ తీసుకోండి. రాత్రి 11, 12 గంటల వరకూ కూర్చుని డిస్కస్ చేయాలి. 304 దయచేసి అలా చేయండి. నాన్ అఫీషియల్ రెజల్యూషన్ తరువాత తీసుకోండి.

*శ్రీ వంకా సత్యనారాయణ:-* ఇప్పుడు నాన్ అఫీషియల్ రెజల్యూషన్ ప్రారంభించ వచ్చు, తరువాత 304 తీసుకోండి. కాబట్టి మాకు ఇవ్వండి.

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* మనం డిమాండ్స్ మీద చర్చ చేయడానికి కూర్చుంటున్నాము. దానికి పర్మిషన్ ఇవ్వకపోతే మనం ప్రజలకు తీవ్రమయిన అన్యాయం చేసినవారమవుతాము. ప్రజాధనం ఎక్కడ ఖర్చు అవుతున్నది ఏమి అనేది చెప్పకుండా విడిచిపెడితే ప్రజా ప్రతినిధులుగా మనం న్యాయం చేసినవారం కాము. ప్రభుత్వ సమయాన్ని వృథా చేయకుండా ఎలా అడ్జస్ట్ చేస్తారో అలా చేయండి.

(అంతరాయం)

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:-* మాది 11 గంటలకు తప్పనిసరిగా టేకప్ చేయాలి. సమయం అంటున్నారు. సమయాన్ని గుర్తించాలి. కాని ఇలా చేయడం సబబు కాదు. సాయంత్రం కూర్చుని డిమాండ్స్ చర్చించాలి. మీరు చెప్పిన తరువాత మేము కూర్చున్నాము. ఈపాటికి మాది వైండింగ్ అప్ అయ్యేది...

*ఛైర్మన్:-* మీరు అష్యూరెన్స్ ఇచ్చి 10 నిమిషాల్లో పూర్తి చేయండి.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:-* అసలు 304 అరగంటలో కావాలి. దానికి కూడా వారు గ్యారంటీ ఇస్తారా? అది సరయినది కాదు. మేము పూర్తి చేస్తాము. ఇలా అనడం ఏరకమయిన పద్ధతి?

(అంతరాయము)

12.40 మ.

*శ్రీ ఎం. కోదండరెడ్డి :-* అధ్యక్షా, ఈనాన్ అఫీషియల్ డే అన్నది వారానికి ఒకసారే వస్తుంది. ఈనాన్ అఫీషియల్ రిజల్యూషన్ చర్చించవద్దని మేము చెప్పడం లేదు. తప్పకుండా చర్చించాలి. మొన్న ఈ నాన్ అఫీషియల్ బిజినెస్‌లో శ్రీ గాదె వెంకటరెడ్డి గారు చర్చించారు. మేము కూడా ఈ చర్చలో భాగం పంచుకొంటాము. ఈరోజు స్పీకర్‌గారు ముందుగా 304 నిబంధన క్రింద అంశాలను తీసుకోమన్నారు. మీరు ముందుగా 304 తీసుకోండి. కొన్ని కొన్ని సందర్భాలలో లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ కోరితే భోజనం కూడా చేయకుండా రాత్రి 11 గంటల వరకు కూడా కూర్చొని బిల్లుల విషయమై సహకరించాము. ఒక ప్రధానమైన అంశం గురించి 304 నిబంధన క్రింద మాట్లాడతామంటే ఇలా వారు అభ్యంతరం చెప్పడం మంచిది కాదు. మేమందరం సహకరిస్తాము. ఈ 304 క్రింద బైరైటీస్ చర్చను తీసుకోండి.

*శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:-* అధ్యక్షా, ఏ అంశం తీసుకోవాలి, ఏ అంశం తీసుకోవద్దు అన్నదానికి 10 నిమిషాల పైన సమయం వృథా అయిపోయింది. మీరు ఒక రూలింగ్ ఇవ్వండి. అందర్నీ కూర్చోపెట్టండి. మీరు ఏదైనా డెసిషన్ తీసుకుని దాని ప్రకారం ఎజెండా తీసుకోండి.

(అంతరాయం)

*శ్రీ ఐద్దం బాల్‌రెడ్డి:-* అధ్యక్షా, టీ బ్రేక్‌కి ముందు స్పీకర్ గారు చెపుతూ 304

నిబంధనపై చర్చించుదామని రూలింగ్ ఇచ్చారు. బోడేపూడి వెంకటేశ్వరరావు చెప్పినట్లు నాన్ అఫీషియల్ బిజినెస్‌పై చర్చ చేయడానికి మాకు అభ్యంతరం లేదు. మేము వద్దనడం లేదు. దీనికి ఎంతో ప్రాముఖ్యత వుంది. మొదట 304 పైన డిస్కస్ చేసి తరువాత నాన్ అఫీషియల్ బిజినెస్ తీసుకోండని మనవి చేస్తున్నాను.

*శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:-* అధ్యక్షా, ఈరోజు నాన్ అఫీషియల్ డే. 304 నిబంధన క్రింద రెండు, మూడు అంశాలు వున్నాయి. అవి ఒకగంట సమయంలో పరిష్కారమయ్యేటు వంటివి కావు. మొదటగా నాన్ అఫీషియల్ బిజినెస్‌ని తీసుకోండి. అనంతరం 304 తీసుకుంటే బాగుంటుంది.

*ఛైర్మన్:-* సరే. నాన్ అఫీషియల్ రిజల్యూషన్ తీసుకుందాము.

(అంతరాయం)

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి:-* అధ్యక్షా, ఇంతకుముందు సభాపతి గారు అధ్యక్ష స్థానంలో వున్నప్పుడు టీ బ్రేక్ అనంతరం 304 నిబంధన క్రింద వున్న అంశాలను తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అందులో రెండు అంశాలు నేనిచ్చినవి వున్నాయి. నాన్ అఫీషియల్ బిజినెస్ కూడా తప్పకుండా చర్చించాలి. మొదట 304 నిబంధన క్రింద వున్న అంశాలను తీసుకుని తరువాత నాన్ అఫీషియల్ బిజినెస్ తీసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ పోడియం వద్దకు వెళ్లారు)

(అంతరాయం)

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* అధ్యక్షా, నేను ఇంతకుముందే మనవి చేశాను. ఏమంటే రూల్స్ ప్రకారం నాన్ అఫీషియల్ బిజినెస్‌కే ప్రాముఖ్యత వస్తుంది. రూల్ 27ని వారు పరిశీలిస్తే వారికే అర్థమౌతుంది. అవన్నీ నేను ఇక్కడ కోట్ చేస్తే అనవసరంగా Taking coals to New Castle.... ఔతుంది. కాబట్టి నేను కోట్ చేయడం లేదు. అయితే 304 నిబంధనకీ ఒక ప్రాముఖ్యత వుంది. కాబట్టే వారు ఆందోళన చెందుతున్నారు. అయితే ఇట్ ఈజ్ ఎ క్వశ్చన్ ఆఫ్ టైం. రూల్స్ ప్రకారం ప్రాముఖ్యత నాన్ అఫీషియల్ బిజినెస్‌కే వస్తుంది. కాబట్టి దీనిని మొదట తీసుకుని తరువాత 304 నిబంధన తీసుకుంటే బాగుంటుంది. మీరు కూడా ఇందాక ఇదే చెప్పారు. అది విన్నాక కూడా వారు పోడియం వద్దకు వెళ్లడం అన్నది మంచిది కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దయచేసి సహకరించాలి. హౌజ్‌ని నడిచేవిధంగా వారు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

*శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:-* ఈరోజు సాయంత్రం కూడా సభా కార్యక్రమాలు వున్నాయి. దయచేసి 3.0 గంటల వరకు సభను నడిపించండి. నాన్ అఫీషియల్ బిజినెస్ మొదట తీసుకోండి.

(అంతరాయం)

12.50 మ. (నాన్ అఫీషియల్ రెజల్యూషన్‌కు అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ గౌరవ సభ్యులు శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్,

(శ్రీ డి. నాగేందర్, శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి మరియు

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి గారు పోడియం వద్దకు వెళ్ళడం జరిగింది)

**డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:-** మీరు ఎజెండా ప్రకారం పొండి.

**శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:-** స్పీకర్ గారు 1.30 వరకు అని చెప్పారు.

**శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు):-** స్పీకరు గారు మాకు చెప్పి వెళ్లారు.

**డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:-** స్పీకరు గారు చెప్పి వెళ్లారు. మీరు ఎందుకు ఛేంజ్ చేస్తున్నారు?

**ఛైర్మన్:-** నేను అన్నీ టేకప్ చేస్తాను. అన్నీ కంప్లీట్ చేస్తాను. మీరు వెళ్ళి కూర్చోండి. మీకు తప్పకుండా అవకాశం యిస్తాను. ప్లీజ్ కోపరేట్ చేయండి.

(అంతరాయం)

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** అధ్యక్షా, ఇంతకుముందు స్పీకరు గారు వున్నప్పుడు వారు చెప్పుకుంటూ వెళ్లారు. నాన్ అఫీషియల్ బిల్ విషయంలో మాకు శ్రద్ధ వుంది. మా పార్టీ తరఫున మాట్లాడాలి. ప్రతి శుక్రవారం మాత్రమే దీనికి అవకాశం వుంటుంది. కనుక దీనిని వినియోగించుకోవాలి. 1.30 వరకు దీనిని యిచ్చి, తరువాత 304 తీసుకోండి. ఒక విషయానికి 15 నిమిషాల చొప్పున చర్చ జరుగుతుంది కనుక స్పీకరు గారు చెప్పారు. కనుక మాకు అవకాశం యివ్వమని అడిగాము. మీ మాటను నేను గౌరవిస్తాను. మీ మాటను మీరు నిలుపుకోండి. నేను కోరేదేమంటే 15 నిమిషాలు పూర్తిచేసిన తరువాత 304 ఎలవ్ చేసి మాట్లాడుతూ, మాట్లాడుతూ వుండగా అడ్జర్న్ చేస్తున్నామంటూ వెళ్లిపోకండి.

**శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-** కాంప్రమైజేషన్ బాగుంది. అయినా తమరొపైన అలా త్రెటెనింగ్ చేయడం బాగాలేదు.

## అనధికార తీర్మానం:

**''ఇప్పుడున్న భూగరిష్ట పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి, ఫలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారులగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది''.**

**శ్రీ జక్కా వెంకయ్య:-** నాన్ అఫీషియల్ రెజల్యూషన్‌ను సమాప్తం చేయడానికి అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలియజేసుకుంటున్నాను. అందరికీ, అన్ని పార్టీల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక వారం మొదలుపెట్టి, రెండవ వారం

*అనధికార తీర్మానం: "ఇప్పుడున్న భూగరిష్ట పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి, ఫలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారు లగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది."*

చర్చ జరిపి, మూడవ వారం సమాప్తం చేయడానికి అవకాశం లేకుండా చేయడం బాధాకరం అయిన విషయం కనుక మిమ్మలను అడగడం జరిగింది. మీరు అంగీకరించారు. ధన్యవాదాలు.

ఈ భూసంస్కరణలు అత్యంత ప్రాధాన్యత వహించిన విషయాలు. దీని గూర్చి, గౌరవ సభ్యులు శ్రీ డి. చినమల్లయ్య గారు, శ్రీ రాజేశ్వరరావు గారు, శ్రీ ఎన్. రాఘవరెడ్డి గారు, శ్రీ గాదె వెంకటరెడ్డి గారు, శ్రీ విద్యాసాగరరావు గారు, ఇంకా ఇతరులు, అధికార పక్షంలోని ఒకరిద్దరు మాట్లాడారు. ఇది అత్యంత ప్రాముఖ్యత గలిగినది. ముగిసే అధ్యాయం కాదు. అయితే యిందుకు నేను కొన్ని సూచనలు ఇస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటే అనేక అవకాశాలు మనకు వున్నాయి. 3, 4 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వానికి వస్తుంది. సుప్రీంకోర్టు జడ్జిమెంటు ప్రకారం సవరణలు చేయాలి. 1985లో కోర్టు తీర్పునకు అనుగుణంగా సవరణలు చేయవలసి వుంది. ఇందుకుగాను ఖచ్చితమైన సారాంశం వారు చెప్పారు. అమ్మినవాడు ఓనర్ టెనెంట్ వాడకందారుడు అమ్మితే కొన్నవాడు ఎవరి దగ్గరకూ వెళ్లలేక ఏమి చేయాలన్నదే వివాదం. దీనిని స్పష్టంగా ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ రిఫార్మ్స్ యాక్టులో చెప్పడం జరగలేదు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ఈనాటికీ మనకు అవకాశం వుంది. అందువల్ల దానికోసం సవరణలు తీసుకురావాల్సి వుంది. రెండవ పాయింట్ ఈ విషయం గూర్చి చర్చిస్తున్నప్పుడు మాధవరెడ్డి గారు దీనిని సీరుగార్చే విధంగా మాట్లాడారు. ఆనాటి హైకోర్టు జడ్జిమెంటు ప్రకారం డ్రైల్యాండు అన్నారు. ఇది చాలా అన్యాయం. కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టాలలో ఆయకట్టు భూములను రికార్డు చేయడం, నిర్ధారించడం జరిగింది. ఆయకట్టు నిర్ధారించారు. దాని తరువాత వేలాది ఎకరాలు సాగులోకి వచ్చాయి. 2 పంటలు పండుతాయి. వేలాది టి.జె. భూములకు పర్మిషన్ లేకుండా నీళ్లు పెట్టుకుపోతున్నారు. మాగాణీ క్రింద శిస్తు వసూలు చేస్తున్నారు. టి.జె. ల్యాండ్స్ రెండు సార్లు వరి డెల్టా నుండి పారుదల అయ్యే దానికి, డ్రై క్రిందకు రాదని సవరణ తేవలసి వస్తుంది. ఇక రెండవది సెక్షన్ 4 (ఎ) క్రింద కుమార్తెను ఇచ్చి, ఇల్లరికం వచ్చిన వారికి భాగం కల్పించారు. ఈ జడ్జిమెంటు మాధవరెడ్డి గారు ఇవ్వడం జరిగింది. కూతురిని ఇచ్చి భాగం ఇచ్చే విషయం. ఇది 1972-73 మధ్యకాలంలో వచ్చిన నోటిఫికేషన్, ఇది మేజర్ అయిన వారికి భూమి ఇచ్చేదానికి అవకాశం కల్పించనందున చాలా భూములు కాకుండా పోయాయి. ఇది సవరిస్తారా? లేదా? ఇక ఫ్యామిలీ డెయిటీస్ పేరుతో, ఈ కుటుంబ దేవుళ్ల పేరుతో చాలా భూములు రాశారు. ఈ విధంగా రాయడానికి లేదని సవరణ తెస్తారా లేదా? కుటుంబ దేవుళ్ల పేరుతో వందలాది ఎకరాలు రాయడం జరిగింది. దీనికి చట్టంలో సవరణ తెస్తారా లేదా అని అడుగుతున్నాను, తరువాత ఇంకొక ముఖ్యమయిన విషయం. ఈ 1971 మే నెలలో భూ సంస్కరణల చట్టానికి గెజిట్ ద్వారా అమ్మకాన్ని నిషేధించే ఆర్డినెన్స్ తెచ్చారు. 1975 ఫిబ్రవరిలో - ఈ మధ్య కాలంలో జరిగిన

*అనధికార తీర్మానం: ''ఇప్పుడున్న భూగరిష్ట పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి, ఫలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారు లగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది.''*

రిజిస్ట్రేషన్ చెల్లదని నోటిఫికేషన్ ఇచ్చారు. ఈమధ్య కాలంలో ఎన్ని ఎకరాల భూమి పరాధీనం అయింది అనేది రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు లెక్కలు సేకరించి ఆ వివరాలు సభ ముందు పెడతారా అని అడుగుతున్నాను, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మన రాజ్యాంగంలోని ఈ చట్టం 9వ షెడ్యూలు ప్రకారం వీటికి సంబంధించిన కోర్టు కేసులకు సంబంధించి, ఒక స్పెషల్ కోర్టుకు దాఖలు పరచాలని అధికారం ఇచ్చారు. అది ఇచ్చి కూడా దాదాపు 4 సంవత్సరాలు అయింది. దాని ప్రకారం ఎందుకు స్పెషల్ కోర్టు పెట్టరు? వెంటనే స్పెషల్ కోర్టును ప్రభుత్వం డిక్లేర్ చేస్తారా చేయరా? తరువాత అంశం ప్రజా సంఘాలు వున్నాయి. వాలంటరీ సంస్థలు వున్నాయి. వ్యవసాయ కార్మికుల తరఫున కృషిచేసే శ్రేయోభిలాషులు వున్నారు. భూస్వామి హైకోర్టుకు వెళ్లి గవర్నమెంట్ మీద స్టే తెచ్చుకుంటారు. గవర్నమెంట్ సకాలంలో జోక్యం చేసుకుని రద్దు చేయదు. మూడవ పార్టీగా ఎంటర్ అయ్యేందుకు స్వచ్ఛంద సంస్థలకు అవకాశం ఇస్తూ సవరణ చట్టం తెస్తారా? అట్లా అవకాశం ఇస్తే ఎవరికి అవసరం అయితే వారి తరఫున ఆ పార్టీ కేసులు తీర్చడానికి అవకాశం కలుగుతుంది కాబట్టి అది తెస్తారా లేదా? ఇంకొక పాయింట్ ఈరోజు ల్యాండ్ రిఫార్మ్స్ కావాలని కోరినవాళ్లు ఆ ఆఫీసుకు వెళ్లి అడిగితే వివరాలు ఇవ్వడం లేదు. వీటిని 'పే డాక్యుమెంట్స్' క్రింద పెట్టి స్టాంపులు తీసుకుని పబ్లిక్ డాక్యుమెంట్స్ క్రింద అమ్ముతారా? ఆ మాదిరిగా చట్టంలో సవరణ తెస్తారా లేదా అనేది ఒక అంశం. ఒకసారి భూమి పేదవారికి వెళ్లిన తరువాత మళ్లీ కొత్తగా రైయ్యల సాగుకి ఇచ్చిన ఎగ్జంప్షన్ ఆధారం చేసుకుని భూములు వెనక్కు తీసుకుంటున్నారు. దానిని ఆపుచేయడానికి ఈ చట్టంలో సవరణ తెస్తారా, లేరా? తరువాత అంశం ఈ రోజు భూమి పంచిన తరువాత వెనక్కు తీసుకుంటున్నారు. భూమి పంచిన తరువాత ఎటువంటి పరిస్థితిలోను వెనక్కు తీసుకోవడానికి వీలులేదు. కావాలంటే కాంపెన్సేషన్ కట్టండి. ఈ అంశాలకు వెంటనే ఈ విధంగా న్యాయం చేయాలి. తరువాత స్యుమోటోలకు సంబంధించి ఎంక్వయిరీ చేయాలి. కలెక్టర్లకు మేము పిటీషన్ పెట్టినా కూడా కదలడం లేదు. కోర్టులో వున్న భూముల విషయమై మేము పిటీషన్ పెట్టిన తరువాత మూడు నెలలలోగా పంపకానికి రావాలి. మా జిల్లాల్లో పంపకానికి వచ్చి పంచబోయే సమయంలో స్లింజీ గ్రౌండ్స్‌లో హైకోర్టు స్టే ప్రకటించిన సంఘటన ఉంది. వీటిని మొన్న ఇచ్చాను. ఈరోజు కూడా పంపుతాను ఈ అంశాల మీద సుప్రీంకోర్టు ఇచ్చిన అంశాల మీద ఏమేమి అంశాలపై సవరణ తెస్తే బాగుంటుందో మీద్వారా ఆ వివరాలు మంత్రి గారికి పంపుతున్నాను. ఈ అంశాలపై చర్య తీసుకుని పేద ప్రజానీకానికి భూములు వచ్చేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలని కోరుకుంటూ ఇచ్చిన అవకాశానికి అభినందనలు తెలియజేస్తూ, మీద్వారా రెవిన్యూ మంత్రి గారికి ఈ వివరాలు పంపుతున్నాను.

(వివరాలు అధ్యక్షుల వారికి అందజేయడం జరిగింది)

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, పెద్దలు మాట్లాడుతూ 9, 10 అంశాలు

*అనధికార తీర్మానం: ''ఇప్పుడున్న భూగరిష్ఠ పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి, వ్యవసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారు లగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది.''*

ఇచ్చారు. అందులో రెవిన్యూ మినిస్టర్‌గారు ఒకటి గమనించాలి. ఎసైన్ ల్యాండ్స్ ఇచ్చిన తరువాత ట్యాంక్స్ కట్టినా, ప్రాజెక్టులు కట్టినా సబ్‌మెర్జి అయినపుడు ఎసైన్డ్ ల్యాండ్ కాబట్టి వేరే భూమి ఇవ్వాలి లేకపోతే కాంపెన్సేషన్ ఇవ్వాలి. ఇవి సబ్‌మెర్జి అయినప్పుడు ఆల్టర్నేట్ ల్యాండ్ ఇవ్వాలి లేకపోతే కాంపెన్సేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

*శ్రీ టి. దేవేందర్ గౌడ్:-* అధ్యక్షా, గౌరవ సభ్యులు ల్యాండ్ రెవిన్యూ మీద నాన్ అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ చేస్తూ కొన్ని సూచనలు చేశారు. మరి ఈనాడు రాష్ట్రంలో విప్లవాత్మకమయిన మార్పులు తెచ్చే ముందు ఒక విషయం చెప్పాలి. పేద ప్రజానీకం ఇతోధిక జీవనాభివృద్ధికి రాష్ట్రంలో భూసంస్కరణలు అమలు చేయబడతాయి. వాటిమూలంగా పేదవారికి న్యాయబద్ధంగా చట్టబద్ధంగా తప్పనిసరిగా భూమి పంచవలసి వుందని ఈ చట్టం రూపొందించబడింది. మరి 25 సంవత్సరాలు అయిన తరువాత కూడా 1973లో ఈ చట్టం వచ్చిన తరువాత ముఖ్యంగా 1976లో అన్నపుద్దీన్ కేసులో హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంటు ఆధారంగా కొన్ని ప్రత్యేకమయిన సమస్యలు రావడం, ఆ తరువాత ఆ కేసే సుప్రీంకోర్టుకు పోతే 1973లో ఏదయితే ఆదేశాలు ఇచ్చిందో దాని ఆదేశాలు అమలుచేసి మిగిలిన రికార్డుల ప్రకారం, 83 వేల 473 ఎకరాలకు 3333 ఎకరాల డిక్లరేషన్స్‌లో తప్పుడు విధానాన్ని అవలంభించడంతో హైకోర్టు జడ్జిమెంటును ఆధారం చేసుకుని ఈ భూ సంస్కరణల నుండి బయట పడ్డారని మాకు వచ్చిన రిపోర్టును గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

1.10 మ.

ఆనాడు నేను బి.కాం స్టూడెంట్‌ను, ఆనాడు మా లెక్చరర్స్ చెప్పేవారు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో భూసంస్కరణల చట్టం తెచ్చారు, శాసనసభలో బిల్ పాసైంది, ఈ చట్టం మూలంగా ఈ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు జరగ బోతున్నాయి. పేద ప్రజలకు భూమి దొరుకుతుంది, నిరుద్యోగం పోతుంది అని చెప్పేవారు. ఈవిధంగా ఆనాడు విద్యార్థులుగా మేము భూసంస్కరణల చట్టంపై చాలా నమ్మకంతో వుండేవాళ్లం. కాని దురదృష్టవశాత్తూ ఇంత చేసినా జరిగిందేమిటంటే 5,71,244 ఎకరాల భూమిని మాత్రమే మనం పంచగలిగాము. ఆమేరకు మాత్రమే పంపకం జరిగిందని మన రికార్డ్స్ చెపుతున్నాయి. అందులోనూ వ్యవసాయయోగ్యంగా ఎన్ని భూములున్నాయని చూస్తే చాలామటుకు కొండలు, గుట్టలే తప్ప వ్యవసాయ యోగ్యంగా లేని భూములే వున్నాయని మనవి చేస్తున్నాను. అది వాస్తవం, దాచితే దాగేది కాదు. భూసంస్కరణలు వచ్చిన ఇన్ని సంవత్సరాల తరువాత ఇప్పటికీ 1,75,198 ఎకరాల భూమి కోర్టు లిటిగేషన్‌లో వుంది. ప్రపంచంలో ఏ దేశంలో లేనివిధంగా మన దేశంలో పేదవారికి భూముల్ని పంచడానికి ఎన్నో రకాలైన చట్టాల్ని తెచ్చామని చెప్పుకొంటున్నా ఇంకా 1,75,198 ఎకరాల భూమి కోర్టు లిటిగేషన్‌లోనే వుందని చెప్పడానికి నాకు ఎంతో బాధగా వుంది. కాబట్టి దీనిని మార్చడానికి మనం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అందుకు 1989లో ఒక ప్రయత్నం జరిగింది. ఇదే శాసనసభలో బిల్లు పాస్ చేసి గవర్నర్‌కు

పంపడం, గవర్నరు గారు కొన్ని కామెంట్స్‌తో బిల్లును రిటర్న్ చేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఆనాడు చేసిన బిల్లులో కొన్ని అంశాలు లేవు, తరువాత కొన్ని మార్పులు చేయాల్సనుకుంటే ఆ సందర్భంలో 28.2.94న అప్పటి ఎ.జి. గారి ఒపీనియన్ అడిగితే "అసలు మీకు కొత్తగా బిల్లు ఏమీ అవసరం లేదు, వున్న చట్టమే సరిపోతుంది, ఈ చట్టం ద్వారా సంస్కరణలు చక్కగా చేయవచ్చు" అని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అందువల్ల నేను మనవి చేసేది పేద ప్రజలకు మిగులు భూముల్ని ఇప్పించాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన అని స్పష్టంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. భూ సంస్కరణల అమలుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం ఇది. అయితే ఈ చట్టంలో వున్న కొన్ని లొసుగులను ఆధారం చేసుకుని భూస్వాములు ఏవిధంగా బెనిఫిట్ పొందారు, ఏవిధంగా భూములు చేతులు మారాయనేది కూడా జాగ్రత్తగా ఆలోచన చేయాలి. కాబట్టి దీని గురించి సమగ్రంగా ఆలోచించడానికి ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాం, ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు కూడా తెలుసుకుంటాము. ముఖ్యమంత్రి గ్గారు కూడా అదే చెప్పారు. మేమందరం సిన్సియర్‌గా చేస్తున్నాం కాబట్టి తొందరపడి నిర్ణయాలు తీసుకుంటే బాగుండదు, ఇప్పటికే ఈ సంస్కణలు నవ్వులపాలు అయ్యాయి. అసలు 1973 నుంచి 1996 వరకు ఈ భూసంస్కరణల చట్టాన్ని అమలుచేయడానికి మనం ఎంతమంది అధికారులను వినియోగించాం, వారిపై అయిన ఖర్చు ఎంత? ఆ అధికారులపై ఖర్చుపెట్టిన డబ్బుతో పేదవారికి 5 లక్షల ఎకరాలు కొని ఇచ్చేవారమేమో అని నాకు అనిపిస్తుంది. ఈరకంగా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినప్పటికీ ఆ భూమిని మాత్రం పేదవారికి ఇవ్వలేకపోయాం. అందువల్ల మనం తొందరపడకుండా చట్టంలో మార్పులు తేదలచుకుంటే చక్కగా చర్చలు జరిపి మార్పులు అవసరమైతే తేవడానికి మేము సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను. తొందరలోనే మీటింగ్‌ను ఏర్పాటుచేసి ఒక కంక్లూజన్‌కు వద్దాం. ఈ విషయంలో మీ అభిప్రాయాలు, మా అభిప్రాయాలు ఒకటే. మనందరం చర్చించిన తరువాత దీనికి ఒక సొల్యూషన్‌ను కనుక్కొందామని మనవిచేస్తూ దీనిని ఉపసంహరించుకోవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు తొందరపడవద్దు అన్నారు. 1982లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అంటే ఇప్పటికే 14 సంవత్సరాలు గడిచిపోయింది. ఉన్నకొద్దీ భూములు చేతులు మారిపోతున్నాయి. ఇప్పుడు కొత్తరకం భూస్వాములు వస్తున్నారు. ఇండస్ట్రీస్ పేరిట వందలు, వందల ఎకరాలు కొని పడావు పెడుతున్నారు, అదే విధంగా మాగాణి భూమి వున్నచోట్ల సీలింగ్ నుంచి తప్పించుకుంటున్నారు. ఈ విధంగా చట్టంలో లొసుగులు వున్న మాట నిజమే. సుప్రీంకోర్టు కేటగారికల్‌గా బినామీ ట్రాన్సాక్షన్స్‌ను కొట్టివేసింది, అది వాస్తవం. అందువల్ల చట్టానికి సవరణలు తెచ్చి భూముల్ని పంచమన్నాం. అయినప్పటికీ ఆనాడు వున్న ప్రభుత్వం ఇదే మాట చెపుతూ వచ్చింది, రామారావు గారు వున్నప్పుడు కూడా

*అనధికార తీర్మానం: "ఇప్పుడున్న భూగరిష్ఠ పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి, ఫలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారు లగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది."*

ఆలోచిస్తామని చెప్పారు. అట్లాగే విజయభాస్కరరెడ్డి గారు వున్నప్పుడు మూడుసార్లు ఇదే చెప్పారు. అందువల్ల మేము హడావుడిగా చేస్తున్నాం అని అంటే మేము అంగీకరించము. దీనికి టైం లిమిట్ ఎంతవరకు అని అడుగుతున్నాను. సవరణ ఎన్ని రోజులకు తెస్తారు? ఇప్పటికే 14 సంవత్సరాలు అయిపోయింది, తీర్పు వచ్చి కూడా ఇన్ని సంవత్సరాలైపోతే ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోకపోతే కాలదోషం పట్టే ప్రమాదాన్ని కూడా మీరు గుర్తించండి. ప్రతిసారీ మేము ఇలా తీర్మానాన్ని తేవలసి వస్తోంది. అందువల్ల ఇప్పటికైనా ఈ సంవత్సరం దీనికి సవరణ చేస్తామని నిర్దిష్టంగా మంత్రిగారు హామీ ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

*శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:-* అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్టు ఇది క్లిష్టమైన సమస్య. కాని భూస్వాములు ప్రభుత్వాలను చేతిలో పెట్టుకుని ఈ భూసంస్కరణల చట్టాన్ని నీరుగార్చారు. అది అయిపోయింది. 1985లో ఎన్.టి. రామారావు గారు వున్నప్పుడు చాలాసార్లు మేము అనధికార తీర్మానాలను ప్రవేశపెట్టాం, నాకు చాలా కోపం వచ్చింది, ఏదో జరిగింది, చర్చించాం. ఇప్పుడు మంత్రిగారు ఏమంటున్నారంటే చట్టం వాపస్ వచ్చిందంటున్నారు. భూస్వాములు సీలింగ్ చట్టానికి వ్యతిరేకంగా అమ్ముకున్న భూముల్ని రెగ్యులరైజ్ చేయడానికి ప్రవేశపెట్టిన చట్టం అది. ఈవిధంగా రెగ్యులరైజ్ చేస్తూ పోతే మీరు అనుకున్నట్టు 5 లక్షల ఎకరాలు గాని, 4 లక్షల ఎకరాలు గాని భూమి రాదు, 3 లక్షల ఎకరాలు కూడా రావు. ఇది భూసంస్కరణల చట్టం కాదు, భూభక్షకుల చట్టం అని మేము ఆనాడే విమర్శించాం. ఆ కారణంగానో, ఏ కారణంగానో మొత్తానికి అది అయిపోయింది. ఏదేమయినా ప్రభుత్వం చాలా

1.20 మ. సిన్సియర్‌గా ప్రజల ఆందోళన గుర్తిస్తోంది. కాదన్నా, అవునన్నా, అర ఎకరం అయినా, నీటి సౌకర్యం వుంటే బ్రతుకుతాము అనుకునే పేదలను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని గవర్నమెంట్ అమెండ్‌మెంట్ చెయ్యాలి. భూదానం అంతా, ఇంతా విలువైంది కాదు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చి పది, పదిహేను సంవత్సరాలయింది. అందరం కూర్చుని, ఏం మార్పు తేవాలి అనేది నిదానంగా ఆలోచించాలి అంటున్నారు. ఆలోచించి, ఏం నిర్ణయం చేస్తాము? ఎట్లా జరిగింది, అమ్మేసుకున్నారు, చట్టవ్యతిరేకంగా కొనుక్కున్నారు, మన వారే, మన పేదలే. 10, 15 సంవత్సరాలు అయింది. ఏం చెయ్యాలి అనుకునే గత్యంతరం లేని ఇబ్బందికర పరిస్థితి వస్తుంది. సీలింగ్ చట్టాన్ని వదిలివేసే వరకూ దాని పరిణామం రావచ్చు. ఇందుకుగాను ఒక సలహాను చెబుతున్నాను. ప్రభుత్వం ధైర్యంతో, శక్తితో పనిచెయ్యాలి. చట్టం సవరణ చెయ్యండి. త్వరగా చెయ్యండి. కానీ చెయ్యకుండా కూడా మీకు అధికారం ఉంది. మంత్రిగారు దీనిని గమనించాలి. సుప్రీంకోర్టు తీర్పు వెలుతురులో సవరణ చెయ్యకుండానే చర్య తీసుకోవచ్చు. సవరణ చెయ్యండి, కాదనం, త్వరగా చెయ్యండి, ఇంకా గట్టిగా చెయ్యడి. అవసరమే. ఏ కోర్టూ అడ్డం పడకుండా చెయ్యాలి. కానీ సుప్రీంకోర్టు కేటగారికల్‌గా చెప్పింది. మన రాష్ట్రంలో హైకోర్టు ఏ

*చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిన సమస్యల్ని, ఫలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారు లగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది."*

తీర్పు ఇచ్చినప్పటికీ, ఈ భూమికి సంబంధించి, బినామీ అమ్మకాలు చెల్లవు, భూస్వాముల ఒరిజినల్ డిక్లరేషన్‌లోనే వున్న భూములన్నీ అట్లాగే వుంటాయి. వాటిని పట్టుకోండి అని కలెక్టర్లకు ఆదేశాలివ్వండి. పేదలకు ఇచ్చినవి వుంటే వారిని కొట్టవద్దు, తిట్టవద్దు, వాటిని లాక్కోవద్దు, చట్టం వచ్చినపుడు చూసుకోవచ్చు. కాని ఇప్పటివరకు పెట్టుకున్న భూస్వాముల మీద డైరెక్ట్‌గా ప్రభుత్వం చెయ్యి చేసుకోవచ్చు. కనుక గవర్నమెంట్ ఖచ్చితంగా కలెక్టర్స్ మీటింగ్, దీని విషయంలో పెట్టి, తీర్మానం చేసి, మూడు నెలల్లోనో, ఆరు నెలల్లోనో యింకా ఎన్ని భూములు వున్నాయో లెక్కించండి, వారికి నోటీసులివ్వండి. అప్పుడు కానీ విషయం కదలదు. ఈలోగా చట్టం తీసుకురండి. ఇది ఉపయోగిస్తుంది. సన్నకారు రైతులకు, గిరిజనులు, హరిజనులు ఏ రెండు, మూడు ఎకరాలో తీసుకుని, బేదాఖలు చేసి స్వాధీనం చేసుకుంటే అన్యాయమని, తొలగించమని చెప్పడానికి మేము మాత్రం మనుషులం కాదా? వారు సీలింగ్ బాపతు భూమి కొనుక్కుంటే, కొనిపిస్తే, న్యాయమా, కాదా అనేది చూద్దాము. చట్టాన్ని ధిక్కరించి, ఈనాటికి ఏ భూస్వాములు కార్యక్రమాలను చేస్తున్నారో వారిపై చెయ్యి వేసే అధికారం గవర్నమెంట్‌కు వుంది. చట్టం ఉంది. దానికి వ్యతిరేకంగా చేశారు. కనుక వెంటనే ఈ కార్యక్రమం చేపట్టండి. వచ్చే సెషన్‌లో తప్పకుండా చట్టం తెండి. ఇంకా గట్టిగా చేద్దాము. ఏం మినహాయింపులు కావాలో అవసరమయితే పెడదాము. సీలింగ్ చట్టాన్ని అమలుచేయడానికి కలెక్టర్లకు ఆర్డర్ వెయ్యండి. ఒక ఊపు ఇచ్చే పద్ధతిలో పూనుకుంటే సంతోషిస్తాము. ప్రభుత్వం తమకు సహాయం చేస్తోందని ప్రజలకు సంతోషం ఉంటుంది. మంచి ప్రభుత్వం అంటారు.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* అధ్యక్షా, ఇప్పుడున్న చట్టం ప్రకారమే కొన్ని భూములను తెలుసుకోవడానికి వీలుందనే విషయం గుర్తించాలి. మంత్రి సమాధానంలోనే తెలుస్తోంది. ఒక వ్యక్తి 400 ఎకరాలు, 500 ఎకరాలు కలిగి వుండి, ప్లాట్స్ వేసుకుని అమ్ముతున్నారని అన్నారు. ఏ రూల్ క్రింద వారికి యాజమాన్యపు హక్కుంది? ప్రశ్నించారా? కొందరు భూస్వాములు ఎ, బి, సి అని బినామీ పేర్లు పెట్టి, తమ ఆధీనంలో వుంచుకున్నారు. ఈ విషయం కలెక్టర్లకు తెలుసు. అధికారులకు తెలుసు. అవి బయటకు తియ్యండి. ఎవరి సాగులో ఎంత వుందనేది పరిగణనకు తీసుకుంటే బయటపడుతుంది. అటువంటి వాటికి చట్టం మార్చే అవసరం లేదు. ఆల్‌రెడీ ఇప్పుడున్న చట్టప్రకారమే చెయ్యవచ్చును. సాగర్ ఏరియా వుంది. ఆనాడు దాన్ని మెట్టగా పరిగణించారు. 60 ఎకరాలు వుండాలి. ఇప్పుడు మాగాణి అయింది. ఇప్పుడున్న చట్టప్రకారమే నిర్వచించినా, లక్షలాది, వేలాది ఎకరాలు బయట పడే అవకాశం ఉంది. దానిద్వారా ఒక ఎకరం భూమి ఒకడికి ఇచ్చినా ఒక కుటుంబం బ్రతుకుతుంది. ముందు వున్న చట్టాన్ని అమలుచెయ్యండి. ఆ తరువాత కోర్టు కేసులకు పోదాము. అప్పుడు మనం పెట్టిన ప్లీడర్లు ఎట్లా వున్నారో మనకు తెలుసు, వారెట్లా పరిష్కారం చెయ్యాలో అప్పుడు ఆలోచిద్దాము. దానికి మనం సమావేశం కావచ్చును.

*అనధికార తీర్మానం: ''ఇప్పుడున్న భూగరిష్ట పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి, వలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారు లగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది.''*

ఇప్పుడు ఈ పని చెయ్యడానికి అడ్డం ఏమిటి? ఇదివరకు నిర్వచించిన సీలింగ్ ప్రకారమే వున్న భూమిని తీసుకుని, పంచుతారా? అక్రమంగా కొందరు సమీకరిస్తున్నారు. వందలాది ఎకరాలు ఎట్లా మారుస్తారు?

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి:–* అధ్యక్షా, ప్రభుత్వం సీలింగ్ భూముల విషయంల వస్తే ఇప్పటికి కూడా పెద్దపెద్ద భూస్వాములున్నారు. గ్రామాలలో వందలాది ఎకరాల భూమి వుంది. బినామీ పేర్లతో అక్కడున్న భూమిని వారు తమ స్వాధీనంలోవుంచుకున్న విషయం ప్రభుత్వం కలెక్టర్ల ద్వారా కానీ అక్కడుండే రెవిన్యూ అధికారుల ద్వారా కానీ వివరాలు సేకరించడం చాలా అవసరం. మంత్రి గారు స్పష్టంగా చెబుతున్నారు. మన రాష్ట్రం మొత్తంలో 4 కోట్ల ఎకరాల భూమి పంచవలసిన అవసరం వుందన్నారు. కానీ 4 లక్షల ఎకరాల భూమిని కూడా పంచినట్లు దాఖలాలు లేవు.

(ఇంటరప్షన్)

భూసంస్కరణల చట్టం క్రింద 4 కోట్ల ఎకరాల భూమి అంటున్నాను. మొత్తం పంచాలని కాదు, ఆ మొత్తం భూమిలో సీలింగ్ క్రింద ఎంత అనేది ప్రభుత్వం వద్ద లెక్కలు లేవు. ఉన్నవి కూడా స్పష్టంగా లేవు. కానీ అప్పుడప్పుడు మన ముఖ్యమంత్రి గారు అంటారు. కోటి ఎకరాల భూమి పంచుతామని అంటారు. ఏ ఏ జిల్లాలలో ఎన్ని వందల ఎకరాల భూమి సేకరించారు? ఆ వివరాలు కలెక్టర్ల ద్వారా తెప్పించుకోవడం చాలా అవసరం. సేద్యం చేసే చిన్నకారు, సన్నకారు, బడుగువర్గాల వారికి, దున్నేవారికే భూమి ఇవ్వాలి. అటువంటి వారున్నారు. ఇటువంటి సందర్భాలలో బేదాఖలు చెయ్యవచ్చును. ఆ వివరాలు తీసుకోండి. నిరుద్యోగ సమస్య వుంది. కనుక అటువంటి వారు ఎవరు అనేది ప్రభుత్వానికి స్పష్టంగా సమాచారం ఉందా? సీలింగ్ నిబంధనల మేరకు చర్య తీసుకోవలసిన అవసరం వుంది. కనుక అన్ని పార్టీల వారిని పిలిచి, సమగ్రంగా చర్చ జరపాలి. గత 20 సంవత్సరాల నుంచి భూసంస్కరణల విషయంలో పదేపదే అసెంబ్లీలో మాట్లాడుతున్నాము. కానీ ఈనాడు అనధికార తీర్మానంలో వస్తే, మళ్లీ చర్చిస్తామంటున్నారు. మాకు అభ్యంతరం లేదు. మంత్రిగారు త్వరగా అన్ని పార్టీల వారిని పిలిచి, చర్చించవలసిన అవసరం వుంది. దానికంటే ముందు జిల్లాలవారీగా భూస్వాముల భూముల వివరాలను సేకరించవలసిన అవసరం వుంది. మీ ద్వారా కోరుతున్నాను. ఈ సమావేశం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

1.30 మ. *శ్రీ ఎం. కోదండరెడ్డి:–* అధ్యక్షా, ఇక్కడ నాకు తెలిసినంతవరకూ మేము అధికారంలో వున్నప్పుడు, ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నా కాని రాఘవరెడ్డి గారు, వెంకటేశ్వరరావు గారు, పెద్దలు రాజేశ్వరరావు గారు ఇప్పుడున్న గవర్నరు గారు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు రంగారెడ్డి జిల్లాలో వున్న భూమిని ఒక లెక్క తీసుకుని మిగులు భూములు ఎన్ని వున్నాయి, కోర్టు తగాదాలో ఎన్ని వున్నాయి, ఎన్ని పంచాలన్న లెక్కలు తీశారు.

అనధికార తీర్మానం. ''ఇప్పుడున్న భూగరిష్ఠ పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి, ఫలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారు లగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది.''

ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనను. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఒక పుస్తకం ప్రింట్ చేశాయి. గవర్నరు గారితో సహా యాచారం మండలంలో కొన్ని భూములు పేదలకు పంచిపెట్టడం జరిగింది. చట్టాలు వాటి స్థానంలో అవి వున్నాయి. కోర్టులలో తగాదాలు వున్నాయి. మళ్ళీ ఈరోజు చర్చ చేసుకుంటున్నాము. కమ్యూనిస్టు పార్టీలకు ఒక అభిప్రాయం వుంది. చాలా గట్టిగా భూపోరాటం చేస్తున్నారు. ఈరోజే కాదు, కాంగ్రెస్ పార్టీ కూడా ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా వున్నప్పుడు వీటిని అమలుచేయాలని ఒక చట్టం తెచ్చింది. అందుకని ఏ గ్రామానికి ఆ గ్రామంలో అక్కడ చెట్టుకింద కూర్చుని అక్కడికక్కడ తేల్చి చెపితే అవుతుంది. జక్కా వెంకయ్యగారు, సత్యనారాయణ గారు, రాజేశ్వరరావు గారు వయసు మళ్లిన పెద్దలు ఆవేదనతో మాట్లాడుతుంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అనను రెవిన్యూ మంత్రి గారిని ఆపాదన చేయడం లేదు. ఈ చట్టాలు పెట్టుకుని ఎంతకాలం చర్చించుకుంటాము? ఏ మండలానికి ఆ మండలం, ఏ గ్రామానికి ఆ గ్రామం ఎందుకంటే ఆ గ్రామ రైతుల చేతిలో వుంది. ఒక నిర్ణయం తీసుకుని చేయాలి. లెక్కలు తీయించాలి. పేదలు చూస్తున్నారు. మన ప్రభుత్వం ఎనౌన్స్‌మెంట్ చేస్తున్నది. పేదవారు రేపు మాపు అని ఎదురు చూస్తున్నారు. చట్టం స్థానంలో చట్టం ఉంది. ప్రతి శుక్రవారం దీనిమీద చర్చ జరుగుతున్నది. నిర్ణయాలు మాత్రం తీసుకోవడం లేదు. చట్టపరంగా నిర్ణయం తీసుకోండి. లొసుగులున్నాయి. సుప్రీంకోర్టు వరకు కేసులు పెండింగ్ వున్నాయి. ఆ రకంగా కాకుండా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఒక గ్రామంలోనో, మండలంలోనో కూర్చుంటే లెక్కలు తేల్చి తీసి చెపితే న్యాయం జరుగుతుంది. ఉపాధి కూడా పెరుగుతుంది. వారికి తృప్తి కలుగుతుంది. నీతులు వల్లిస్తున్నాము, సిద్ధాంతాలు వల్లిస్తున్నాము. దీనివల్ల సమస్యలు పరిష్కారం కావు. సమస్యలు పరిష్కారం కావాలంటే ఏ గ్రామానికి ఆ గ్రామం వెళ్లి చేయాలి.

శ్రీ వి. వెంకటేశ్వరరావు:- టైం బౌండ్ ప్రోగ్రాం కావాలి.

శ్రీ వంకా సత్యనారాయణ:- అదృష్టమో, అదృష్టమో, దురదృష్టమో తెలియదు కాని ఈ బిల్లు ప్రవేశపెట్టి, పాస్ చేసినప్పుడు నేను ఎం.ఎల్.ఏగా వున్నాను. పి.వి. గారు ముఖ్యమంత్రిగా వున్నారు. బిల్లు గురించి చర్చిస్తుండగానే – పశ్చిమ గోదావరి జిల్లాలో అన్ని విషయాలలో చాలా మేధావులు, పెద్ద భూస్వాములు చాలామంది కోర్టుకు వెళ్లి భార్యకు విడాకులు యిచ్చారు. వేరే ఫ్యామిలీ క్రింద వస్తారని విడాకులు తీసుకున్నారు. నేను అసెంబ్లీలో మూవ్ చేస్తే ఫలానా తేదీ ముందు ఇస్తే ఫర్వాలేదు కాని చట్టం ప్రకటించిన తరువాత విడాకులు తీసుకుంటే చెల్లవని వ్రాశారు. అలా చేసినప్పటికీ కూడా వెస్ట్ గోదావరిలో పెద్దపెద్ద భూస్వాములు వున్నారు కాని భూమి పంపకానికి రాలేదు. భూమి రాకుండా వుండడమే కాదు మా జిల్లాలోనే రామచంద్రరాజు గారని జడ్జిగారు ఆయన ఇచ్చిన జడ్జిమెంటు వల్ల దాని దుష్ఫలితంగా తెల్లకాగితాల మీద తీసుకున్న ట్రాన్సాక్షన్స్ అన్ని చెల్లుతాయని ఆ మహానుభావుడు ఆంధ్రప్రదేశ్

హైకోర్టులో జడ్జిమెంట్ ఇచ్చారు. ఆరకంగా కాపాడి మనకు చిక్కులు తెచ్చిపెట్టారు. భూమి అక్కడ బినామీగా వుంది. టైం బౌండ్ పెడితే బాగుంటుంది. పేదవాడు కొనుక్కున్న దానిని మనం ఏమీ అనం. కాని ఇది ఇంకా వాని చేతిలోనే వుంది. భూమి స్వరూపం మారింది. మెట్ట భూములు పల్లం అయ్యాయి. అవన్నీ క్రోడీకరించి చట్టంలో ప్రవేశ పెట్టాలి. కనుక ఒక టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టి చేయాలి. ఆ రకంగా చేస్తే ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది లేకపోతే ఇలాగే వుంటుంది.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, రాజేశ్వరరావుగారు చెప్పినట్లు చట్టం మార్చకుండానే ఇప్పుడు కలెక్టర్లు ఆదేశాలు ఇవ్వగలిగే అవకాశం వుంది. దీనిని వెంటనే అమలు చేయాలి. 1 లక్షా 78 వేల పైచిలుకు 20 సంవత్సరాలుగా కోర్టులలో పెండింగ్ వుందని గౌరవ మంత్రిగారే చెప్పారు. ఎప్పటికప్పుడు అంటున్నారు. ఆ పెండెన్సీ తీసివేయడానికి వెంటనే దానికి సంబంధించి ఒక జడ్జిని వేసి 20 సంవత్సరాల నుంచి పెండింగ్ వున్నదానిని క్లియర్ చెయ్యండి. ఎన్నో మార్పులు వస్తున్నాయి. దానికి అనేక ఆస్కారాలుంటాయి. స్పెషల్ కోర్టులు నియామకం చేసి త్వరగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తారా? త్వరగా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుందా? మరొక విషయం ఈ సందర్భంగా మనవి చేయాలనుకుంటున్నాను. ఈనాడున్న పరిస్థితులలో వర్గీకరణ చేయకపోతే భూములు అనేక రకాలుగా మారాయి. పేదవాడికి ఉపయోగించే పరిస్థితి చేయండి. ఈ గవర్నమెంట్ తప్ప మరొక గవర్నమెంట్ చేయదు. మార్పులు చేయడానికి, చట్టం అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇంకా ఒక సూచన చేయాలని అనుకుంటున్నాను. ప్రతిపక్ష పార్టీలు కాకుండా ఇంకా అనేక ప్రజా సంస్థలు వున్నాయి. వ్యవసాయ కార్మిక సంఘాలున్నాయి. భూపోరాటాలు చేసిన నాయకులున్నారు. భూములు తెచ్చుకుంటున్నారు. దానిని ఆవిధంగా పరిష్కారం చేయవలసిన అవసరం వుంది. భూపోరాటాలు చేసి భూమి తెచ్చుకున్న నాయకుల అనుభవాలు తీసుకోండి. అందరితో 15 రోజులలో సమావేశం ఏర్పాటుచేసి నెక్స్ట్ శాసనసభ నాటికి బిల్లు తీసుకువచ్చి అమలు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, పెద్దలు ఎంతో అనుభవంతో ముఖ్యంగా వారికి తెలుసు. గతంలో కూడా నానఫిషియల్ రిజల్యూషన్స్ పెట్టారు. మేము చూశాము. ఇది మూడవ రోజు. దీనికి ఎలాబరేటెడ్‌గా డిస్కషన్స్ జరుగుతోంది. ఏమయినా సరే తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. వారు టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టమని పెద్దలు కోరుతున్నారు. నేను ఒక్కటే చెబుతున్నాను. బై ఎలక్షన్స్ కాగానే నేను ముఖ్యమంత్రి గారితో టైం తీసుకుని మీటింగ్ ఏర్పాటు చేసుకుంటాము, ఆఫీషియల్స్‌ను మీరు అన్నట్లు స్పెషల్‌గా జాయింట్ కలెక్టర్లను దీనికోసం ఏర్పాటు చేస్తాము. కలెక్టర్లు కాని, జాయింట్ కలెక్టర్లు కాని ఎవరయినా జిల్లాల వారీగా ప్రత్యేకంగా మీటింగ్ ఏర్పాటుచేయడానికి సిద్ధంగా వున్నాము. డిస్కస్ చేశాక మీరు

అన్నట్లు భూమిని పేదలకు చెందేట్లుగా తప్పనిసరిగా అన్ని చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను, మరొకసారి విన్నవించుకుంటున్నాను. స్పెషల్ కోర్టు కూడా డిస్కషన్‌లో పెడతాము. ఆల్‌రెడీ ఒకసారి హైకోర్టుకు వ్రాశారు, ఈ అంశం అమలు చేయాలని. ఆల్ పార్టీస్ మీటింగ్ పెట్టి చర్చించి అతి త్వరలో చేస్తాము. ఈ తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:-* తీర్మానం ఉపసంహరించుకోవలసిన అవసరం ఏముంది? యధావిధిగా అలాగే ఉంచండి. అలా ఉపసంహరించుకుంటే దాని ఒక్క లక్ష్యం సిద్ధాంతం దెబ్బతింటుంది.

*శ్రీ జక్కా వెంకయ్య:-* యధావిధిగా తీర్మానం పాస్ చేయండి.

***Chariman:-*** Not pressing? O.K.

1.40 మ. *శ్రీ వంకా సత్యనారాయణ:-* మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. యునానిమస్‌గా పాస్ చేస్తే బాగుంటుంది.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:-* సమగ్రంగా తేవడానికి ఒప్పుకున్నారు. వ్యతిరేకించలేదు. ఆ రకంగా డిక్లేర్ చేయవలసిందిగా కోరుతున్నాము.

*శ్రీ టి. దేవేందర్ గౌడ్:-* నేను చాలా స్పష్టంగా చెప్పాను. మేము సిన్సియర్‌గా దీనికోసం ప్రయత్నంలో వున్నాము. ఇందులో కొన్ని యిబ్బందులు వున్నాయి. ఆ యిబ్బందుల విషయంలో ఆలోచన చేయవలసి వున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అది కూడా పెండింగ్ పెట్టదలచుకోలేదు. బై ఎలక్షన్స్ జరిగిన వెంటనే మీటింగ్ ఏర్పాటుచేసి చర్చించిన తరువాత, ఏవిధంగా అమలుచేయాలనే విషయంలో వారి సూచనలు కూడా తీసుకున్న తరువాత చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులను ప్రెస్ చేయవద్దని కోరుతున్నాను.

***Chairman:-*** I shall now put the resolution to vote. The question is:

"That this House recommends to the Government to introduce legislation to plug the loopholes in the existing Land Ceiling Act and to distribute the Government waste lands and provide capital to all poor to enable them to own the trees on the basis of sharing the produce."

(Pause)

The motion was negatived and the resolution was lost.

## రూల్-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు... విషయములు:

### 1. కడప జిల్లా మంగంపేట వద్ద గల ప్రపంచ ప్రఖ్యాతమైన మ...గ్గలాగా ఎగుమతికై టెండర్లను పిలవని విషయాన్ని గూర్చి.

***Dr. D.L. Ravindra Reddy:-*** Sir, we are discussing 304 against the backdrop of corruption by highly placed people. Sinco its inception, Andhra Pradesh Mineral Development Corporation used to call for tenders for sale of export grade barytes.

అధ్యక్షా, సెప్టెంబర్ 1993లో టెండర్లను పిలిచిన తరువాత 17.1.94లో the A P.M.D.C. signed two year contract with Indian Barytes and Chemicals fro supply of A grade variety of barytes for export. అధ్యక్షా, ఇందులో ఎగ్రిమెంట్ అయినప్పుడు కండిషన్స్ ఏమంటే 3 లక్షల టన్నులు పర్ యియర్ అనేది ఒక కండిషన్. కాంట్రాక్ట్ పీరియడ్ రెండు సంవత్సరాలనేది మరొక కండిషన్. మొదటి సంవత్సరం ప్రైస్ రు.421.30 పర్ మెట్రిక్ టన్. సెకండ్ యియర్ కండిషన్ ఏమంటే (1) పది శాతానికి తగ్గకుండా రేటు పెంచడం (2) రూపీ డీవేల్యుయేట్ అయితే రెండు సంవత్సరాలకు కలిపి సేల్ ప్రైస్ విషయంలో ఒక నిర్ణయానికి రావడం అనేది. But unfortunately the A.P.M.D.C. did not bother to stick to these two conditions. అధ్యక్షా, తరువాత మూడు నెలలకు అంటే రఫ్లీ ఎరౌండ్ ఏప్రిల్, ఆ ప్రాంతంలో ఎపియండిసి ఏ గ్రేడ్ వైరైటీ కంటే యిన్‌ఫీరియర్ వెరైటీ 4.22 స్పెసిఫిక్ గ్రావిటీ వున్న బెరైటీస్‌కు 10 వేల టన్స్ కొరకు టెండర్స్ పిలిచింది. The highest offer that was received by APMDC was Rs.481/- per ton. అధ్యక్షా, దీనిలో మీరు ఒక విషయం అర్థం చేసుకోవచ్చు. మూడు నెలలకు ముందు రు.421కి ఎగ్రిమెంట్ అయింది. మూడు నెలల తరువాత టెండర్ ఏ గ్రేడు కంటే తక్కువ క్వాలిటీకి పిలిస్తే రు.481 పెర్ టన్ వచ్చింది. అది కూడా with a condition that the export will be made in the name of A.P.M.D.C. If the export is not made in the name of, APMDC they would give offer of around Rs.496/-. ఇది యిట్లా జరుగుతూ వుంటే for the reasons best know to A.P.M.D.C. and the hierarchy it was awarded to Mineral & Metal Trading Corporation at the rate of Rs.406/-. దీనివల్ల ఎపియండిసి చాలా నష్టపోయింది. జూన్ 94లో జింపెక్స్ అనే మద్రాసు బేస్డ్ కంపెనీ ఏ గ్రేడ్ బెరైటీస్ 3 వేల టన్నులు తమకు కావాలని రు.496 రేట్‌కు అడిగింది. ఆ రేటుకు అడిగితే A.P.M.D.C. was kind enough to give order for 3000 tons. సబ్సీక్వెంట్‌గా 1994 జూన్‌కి యింటర్‌నేషనల్ మార్కెట్‌లో కానివ్వండి, ఇక్కడ కానివ్వండి ఏ గ్రేడ్ బెరైటీస్ రేటు రు. 496గా ఎస్టాబ్లిష్ అయింది. దీన్నిబట్టి సబ్సీక్వెంట్ సెకండ్ యియర్‌లో ఏపియండిసి, ఐబిసితో ఎగ్రిమెంట్‌లో రేట్ ఛేంజ్ కొరకు ఎంటర్ అయింది. కానీ దురదృష్టవశాత్తు రేట్ ఛేంజ్ కాలేదు. అధ్యక్షా, మీ అందరికీ తెలుసు రూపీ డీవాల్యుయేట్ అయిన విషయం. దాని ద్వారా దాదాపు ఎపియండిసికి టోటల్

వాల్యూ ఆఫ్ ది కాంట్రాక్ట్ 12 శాతం రావాలి. మరలా జింపెక్స్ కంపెనీ 5.4.96 నాడు తాము టన్నుకు రు.550 యిస్తామని ఆఫర్ చేశారు. They filed a writ petition in the High Court also. అది 31.7.96 వరకు జరిగింది అధ్యక్షా. తరువాత ఫర్ అబ్వియస్ రీజన్స్, ఎపియండిసి రెండవ సంవత్సరం కాంట్రాక్ట్ జరిగేటప్పుడు ఇండియన్ బైరైటీస్ అండ్ కెమికల్స్‌తో రు.468కి రేటును ఫిక్స్ చేసుకుంది. అధ్యక్షా, కాంట్రాక్టులో ఒక క్లాజు వుంది. ఎప్పుడైనా ఈ ఫర్మ్ సరిగా బైరైటీస్ లిఫ్ట్ చేయకపోతే వాళ్ల ఇ.యం.డి. రద్దు చేస్తూ టెండర్ రద్దు చేసే విధంగా క్లాజు వుంది. The A.P.M.D.C. never bothered to look into this agreement and never bothered to terminate the contract for violation of these conditions. ఈ టెండర్ 17.1.96కి అయిపోయింది. అంటే ఈ కాంట్రాక్ట్ అయిపోయింది. దీన్ని సుమోటో ఎపియండిసి 29.2.96 వరకు ఎక్స్‌టెండ్ చేసింది. తరువాత మరలా ఏపియండిసి ఈ కాంట్రాక్ట్‌ను 31.7.96 వరకు ఎక్స్‌టెండ్ చేసింది. మంత్రిగారు తమ ఆన్సర్‌లో చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకు ఎక్స్‌టెండ్ చేసినట్టుగా వారు చెప్పారు. కోర్టు ఏమి చెప్పిందంటే ఈ రెండు కంపెనీలు ఐబిసి, ట్రయిమెక్స్‌ల విషయంలో ఎపియండిసిని మీరుకోర్టుకు వెళ్లండి అని చెప్పింది. కోర్టుకు వెలితే, కోర్టువారు 8.6.96 లోపల ఏదోఒక నిర్ణయం తీసుకుని ఫైనలైజ్ చేయమని చెప్పింది. కాని వీరికి కాంట్రాక్ట్ పీరియడ్ ఎక్స్‌టెండ్ చేయండి అని చెప్పలేదు. దయచేసి నోట్ చేసుకోవాలి. ఈ రెండు సంవత్సరాల కాంట్రాక్ట్ పీరియడ్‌లో 6 లక్షల టన్నులు ఐబిసికి మరియు ఇండియన్ బైరైటీస్ అండ్ కెమికల్స్ వారికి యిచ్చారు, out of which, I do not know the reasons, I.B.C. was given one lakh tons. 27.1.95 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం మారిపోయి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అందువల్ల ఎగ్రిమెంట్ ఎంటర్ అయి 6 లక్షల టన్నులలో ట్రయిమెక్స్ యిండస్ట్రీస్‌కు ఒక లక్ష టన్నులు యిచ్చారు. They say it is an outside Court settlement, which is not correct. అధ్యక్షా, దీని తరువాత కూడా ఎపియండిసి went on giving award contracts. On 21.4.1995 without calling for tenders A.P.M.D.C. has given one lakh tons to Trimex Industries Limited at the rate of Rs.468/- per ton. అధ్యక్షా, ఈమధ్య కాలంలో చాలా కంపెనీలు ఎపియండిసికి అప్లయ్ చేశాయి. అయ్యా, మేము ఎక్కువ రేటు ఇస్తాము అని, యింటర్ నేషనల్ మార్కెట్‌లో రు.2000 వుందని (టన్నుకు), అంతకంటే ఎక్కువ యిస్తామని చాలా కంపెనీలు ఆఫర్ చేస్తే ఎపియండిసి నుండి రెస్పాన్స్ లేదు. అధ్యక్షా, వీటన్నింటినీ మనం పరిగణనలోకి తీసుకుంటే, అంటే 17.1.94 నుండి 16.1.95 వరకు రు.421.30 పర్ మెట్రిక్ టన్ వుంది. 94లో ఎపియండిసి, జింపెక్స్‌కు రు.496 పర్ టన్ యిచ్చింది. 17.1.96 నుండి అంటే సెకండ్ యియర్ వస్తుంది. 17.1.96 నుండి 16.1.96 వరకు ఎపియండిసి రేటు రు.468. 17.1.95 నుండి సెప్టెంబర్ 95 వరకు fair market price for a balance period of the second year was Rs.558/- per ton. అక్టోబరు 1995 నుండి జనవరి 1996 వరకు యీ ఫేర్

1.50 మ. మార్కెట్ ప్రైస్ రు.2 వేలు పూర్తికాకుండా, బ్యాలెన్స్ ఇయర్‌కు లెక్క వేసుకున్నా కూడా 550 పర్‌టన్ 31.7.96 వరకు రు.650 చేసి లెక్కవేస్తే టోటల్ లాసు మూడు కోట్ల 95 లక్షల 92 వేల 400 వున్నది. ఏపియండిసి నష్టాల్లో వున్న కార్పొరేషన్. అటువంటి కార్పొరేషన్‌కు అక్కడ వున్న అధికారుల వివాదం వద్ద కాని, ప్రభుత్వంలో హయ్యర్ అప్స్ వత్తిడి వల్ల కాని మొత్తం 4 కోట్ల రూపాయలు నష్టం వస్తున్నది. ఇది యిలావుండగా, ఫర్ అబ్వియస్ రీజన్స్, ముందే చెప్పాను; మంత్రి గారి నోటులో చెప్పారు. But, Sir, the reasons best known to the Government or the APMDC or MMTC concerned... వీరు ఏమన్నారంటే, ఎంఎంటిసి ద్వారా ఎక్స్‌పోర్టు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సి.ఎం. లెవెల్‌లో... I do not know whether the orders came from the Chief Minister or it is a decision taken by Sri Govindarajan, Principal Secretary to Industries or Special Chief Secretary, whatever he is, అధ్యక్షా, ముందు చెప్పేటప్పుడే చెప్పాను. రెండు ఆఫర్స్ - 496 మరియు 481 వస్తే యివి రెండు కాదని ఆ ఎంఎంటిసి 420కి యిచ్చింది గతంలో. Sir, we have to remember one thing. Mr. Govindarajan, is known for his dishonesty.... వెస్టు గోదావరి కలెక్టరుగా వున్నప్పుడు ఈయనను బంగారు విగ్రహాల గోవిందరాజన్ అని విన్నాము. When he was in Commercial Taxes, he has sue-moto taken a decision incurring loss of nearly Rs.1.00 crore to the Government. ఫ్లోర్ లీడర్స్ అందరు చీఫ్ మినిస్టర్ గారిని కలిశారు. నేను కూడా కలవడం జరిగింది. ఆ సమావేశంలో ఫ్లోర్ లీడర్స్‌కు షోకాజ నోటీసు యిస్తున్నామని చెప్పారు. But, he has given to MMTC, requesting them to take the export. 1972 నుంచి 1982 వరకు పార్టీస్‌ను ఫైనలైజ్ చేశారు. ప్రైవేటు ఎక్స్‌పోర్ట్ ఎవరూ చేయకూడదని ఎంఎంటిసి ద్వారానే చేయాలని, కేంద్ర ప్రభుత్వం సర్క్యులర్ ఇష్యూ చేసింది. దాని ప్రకారం ఎంఎంటిస, మనకు ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన మంగంపేట, కడప బైరైటీస్ ఎక్స్‌పోర్ట్ చేయలేకపోతున్నది. ఆఫర్స్ పోయాయి. ఇంటర్‌నేషనల్ మార్కెట్‌లో ఘోరమైన పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తోంది. The track record of MMTC with regard to export is very bad. పేపర్లు అన్ని పంపిస్తాను -. ప్రభుత్వానికి కూడా పంపిస్తాను: Moreover, MMTC is not exporting to any other firm excepting the same Trimex International and the sister concern of IBC situated in Dubai. దాని డాక్యుమెంట్సు కూడా మీకు పంపిస్తాను.

(ఇంటరప్షన్)

*శ్రీ ఆర్. దామోదర రెడ్డి:-* ప్రభుత్వం దగ్గర కూడా ఇన్‌ఫర్‌మేషన్ వుండకపోవచ్చు.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* నా దగ్గర డాక్యుమెంట్స్ లేకుండా అవినీతి ఆరోపణలు చేయను. వాట్ అయాం ట్రయింగ్ టు సే - అధ్యక్షా, ఎంఎంటిసి టార్గెట్

రికార్డు చూసి దుబాయిలో వున్న కంపెనీస్, సిస్టర్ కన్‌సరన్స్, ఐబిసి, మెస్సర్స్ ట్రిమాక్స్ ఇంటర్‌నేషనల్ వీరికి సంబంధించిన కంపెని అని తెలిసే ఇస్తున్నారు. ఎందుకు ఇస్తున్నారు అంటే, జింపెక్స్ 650 యిచ్చింది. పబ్లిక్ ఆక్షన్‌లో గ్లోబల్ టెండర్సులో జింపెక్స్ కంపెనీ పార్టిసిపేట్ చేసి చేసుకుపోతుందని అనే ఉద్దేశ్యంతో చేశారు. యిది మొదటిది. రెండవది. I am the last person to make any allegation against anybody. Now, I am constrained to make some allegations because Mr. Bhadraiah may feel otherwise guilty.

(Interruptions)

Sir, You should make a point that the present Chief Minister when he was Revenue Minister and Dr. Govindarajan, when he was the Development Commissioner, both of them were guests of Trimex International, in Dubai and they enjoyed all the courtesies of Trimex International. They enjoyed all the benefits and facilities extended by Trimex International. Now, they wanted to favour the Trimex International. My main allegation against Dr. S.K. Govindarajan, whosename I had mentioned just now and I think there is no need to mention his name again and again, was in USA as a guest of Trimex International for two months.

Sir, the unholy nexus between the Chief Minister and the Principal Secretary, Industries and the A.P.M.D.C., has resulted in a net loss of Rs. 4 crores till today, and with their decision not to call for tenders and the decision to supply barytes through M.M.T.C. at a cheaper rate will result in a loss of Rs.12.00 crores in the next year to come. ఇప్పుడు ఇంతవరకు మాట్లాడాము. రాజకీయల్లో అవినీతి, దాని గురించి ముఖ్యమంత్రి గారు ఆవేశంతో, ఆవేదనతో, చాలా బాధగా మాట్లాడారు. I am trying to put a straight question to him, through you. If you really got any sincerity, why do not you float global tenders and why do not you go for public auction. You do not have that sincerity. You are supporting your Govindarajan... corrupt Govindarajan and you ar supporting the decisions taken by A.P.M.D.C. to favour Trimex and I.B.C. These are all the evidences I am placing before you. ట్రయిమాక్సు ఇంటర్‌నేషనల్ - ఆన్సర్‌లో మంత్రిగారు చెప్పింది ఏమిటంటే, ఇన్‌కంటాక్సు రు.70 లక్షలు నష్టం వస్తుందని అన్నారు ఎపిఎండిసికి. Really I am unable to understand whether I should laugh at it. Really it is astonishing. Regarding income-tax, part of it goes to State Government and part of it to Central Government.

[illegible]

[illegible] estimate [illegible] FERA violations [illegible] they are selling barytes at the rate [illegible] metric tonne అధ్యక్షా, ఇంటర్నేషనల్ [illegible] డాలర్స్ పర్ మెట్రిక్ [illegible]

[illegible] - [illegible] ఒక సభ్యునిపై డిస్కషన్ వచ్చినప్పుడు సభలో లేని వ[illegible] గురించి [illegible]కూడదని పురుషోత్తమరావు గారు అన్నారు [illegible] రూలింగ్ యిచ్చారు

[illegible] - అధ్యక్షా, అంటే జింపెక్స్ వారిని గురించి [illegible]కూడదు. ప్రభుత్వ ధనం [illegible] దుర్వినియోగం అవుతోంది అధ్యక్షా, ఇప్పుడు 32 డాలర్ల నుంచి 34 డాలర్ల వరకు 'ఏ' గ్రేడ్ బెరైటీస్‌కు యిస్తున్నారు Unfortunately these two companies Inmex International and IBC have opened their offices at Dubai and booking the consignment at the rate of 24 dollars అంటే అఫీషియల్ రేట్ 32 డాలర్లు వుంటే 24 డాలర్లని చెబుతున్నారు అంటే 8 డాలర్లు సైఫన్ అఫ్ అయి సెకండ్ ఎకంవుంట్‌కు పోతున్నది. మెట్రిక్ టన్నుకు 8 డాలర్ల చొప్పున మొత్తం వన్ మిలియన్ డాలర్స్ ఈ రాష్ట్రానికి రావలసింది రాకుండా పోతున్నది. అధ్యక్షా these two companies are violating FERA దీనికి డాక్యుమెంటరీ ఎవిడెన్స్ వుంది నేను తమ ద్వారా ప్రభుత్వానికి పంపుతాను. చివరగా ఒక్క మాట వీటు యంయుంటిసికి యిచ్చిన అఫర్ యుయస్ డాలర్స్ 28 అధ్యక్షా పెర్ టన్ యట్ యఫ్‌వోబి. This comes to Indian Rupees 994/- ఇందులో యంయంటిసికి అనవసరంగా మనం ఆరు శాతం కమిషన్ యివ్వాలి. That goes around 60 rupees రు 60 మనం యంయంటిసికి కమిషన్ ఇవ్వాలి అంటే నెట్ ఎఫ్‌వోబి టు ఎపియండిసి రు 994 వస్తుంది. ఇందులో మైనింగ్ టు ఎఫ్‌వోబి కాస్ట్ రు.360 అంటే మైన్ రియలైజేషన్‌లో, మైనింగ్ దగ్గర ఎక్స్ రియలైజేషన్ టు ఎపియండిసి రు.574. ఈ యొక్క యింటరెస్ట్ కాస్ట్ పేమెంట్ చేసేటప్పటికి రు 34 పోతుంది. టోటల్‌గా ఎపియండిసికి వచ్చేది రు.540. ఇది ఎట్లా సమర్థనీయమో అర్థం కాదు. When a company offered Rs.650/-, this Government, and this APMDC, wanted to give at the rate of Rs.540/

So, the total loss comes to Rs.4.00 crores. దయచేసి నోట్ చేసుకోవాలి. టోటల్‌గా ఎపియండిసికి యిప్పటివరకు వచ్చిన లాస్ రు.4 కోట్లు అవుతే నెక్స్ట్ వన్ యియర్‌లో రు.2.2 క్రోర్స్. ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ వల్ల జరగబోయే నష్టం దాదాపు రు.3.5 కోట్లు వన్ మిలియన్ డాలర్స్ (యుయస్ డాలర్స్) రావలసింది రాకపోగా దాదాపు

[illegible]

of Trimex International, a Direct [illegible] [illegible]
వుండి అన్సర్ చెప్పాలసిన పింగు [illegible] ఉదా [illegible]
వూగిపోయా, అపనీతి [illegible] [illegible] చెప్పుకుప్పము [illegible]
లైఫ్‌లో అపనీతి పురుషుడు అని చెప్పిన వ్యక్తి. He is the supporting I am not able to understand when we are losing Rs.1200 crores to the A.P.M.D.C. and in turn to the Government. అధ్యక్షా యింకా దీనిలో [illegible] యిమిడి వున్నాయి.

ఛైర్మన్:- త్వరగా కంక్లూడ్ చేయండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ట్రయిమెక్స్ ఇంటర్నేషనల్ వారి ఏసెట్ మీకు పంపుతున్నాను. యం.యం.టి.సి. ద్వారా మేము యిస్తున్నాము అని ప్రభుత్వం సగర్వంగా చెప్పుకుంటున్నది. ట్రయిమెక్స్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ అగర్వాల్ గారు ఫార్మర్ ఛైర్మన్ ఆఫ్ ఎం.ఎం.టి.సి. You can understand the nexus between M M.T.C. and Trimex International.

యం.యం.టి.సి. ద్వారా మీరు యివ్వబోయే మెటీరియల్ మళ్లీ మీ ఎర్లియర్ కక్షిదార్లు అయిన ఐ.బి.సి, ట్రయిమెక్స్ ఇంటర్నేషనల్ వారే, వారికే యిస్తున్నారు. రెండు – మీరు యిన్‌కంట్యాక్సు సేవ్ చేయాలనే ఆర్గ్యుమెంట్ చేస్తున్నారు. అది మీ స్వార్థం కోసమే తప్ప ప్రభుత్వం కోసం కాదని నేను తప్పకుండా చెప్పగలను. మూడు – we will be losing One million dollars for one year. 31.3.96 వరకు వన్ మిలియన్ యు.యస్. డాలర్స్ ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ ఈ రాష్ట్రానికి వచ్చేది. వుయ్ ఆర్ లూజింగ్. నాలుగు, యం.యం.టి.సి. ట్రాక్ రికార్డ్ తెలిసిన తరువాత, యం.యం.టి.సి.కి ఇవ్వడంలో ముఖ్యమంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇండస్ట్రీస్, గోవిందరాజన్, ఎ.పి.యం.డి.సి. అధికారులు, వీరందరికీ స్వార్థ ప్రయోజనాలున్నాయి. వారి స్వార్థ ప్రయోజనాలకోసం ఎ.పి.యం.డి.సి.కి తాకట్టు పెడుతున్నారని తప్పకుండా చెప్పగలను. దీన్ని కాపాడాలంటే ఈ రాష్ట్రానికి ఎక్కువ ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ రావాలంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు రావాలంటే వారు ఓపెన్ బిడ్డింగ్ కొరకు ఎందుకు పోకూడదు? My demand is, let the APMDC go for public auction. That is my demand number One. My second demand is... గతంలో జరిగిన యిర్రెగ్యులారిటీస్‌కు, నష్టానికి ఎపియండిసికి రు.4

కోట్లు నష్టం వచ్చింది. ఈ విషయంలో సభాసంఘం వేయవలసిందిగా కోరుతున్నాను. I am sending all relevant documents with all the necessary details proving that A.P.M.D.C. is favouring M.M.T.C. మరొక విషయం అశోక గజపతిరాజు గారు ఆర్థికమంత్రి అయిన తరువాత 10.9.96న క్యాబినెట్ మీటింగ్ పెట్టారు. ఆ సందర్భంగా ఒక విషయం చెప్పారు.

A.P.M.D.C. Managing Director Sri P.V. Chowdhary had said that the Corporation had proposed to increase its production capacity of Barytes from the existing six lakh tonnes to one million tonnes. యింత ప్రొడక్షన్ పెంచేటప్పుడు ఎందుకు why do not they call for global tenders or public auction? క్యాబినెట్ మీటింగ్ తరువాత అశోక గజపతిరాజు ఒక మాట చెప్పారు. గవర్నమెంట్ పాలసీని ఖచ్చితంగా చెప్పారు. Why they are going back on that. The Division Bench of A.P. High Court commented against the Principal Secretary and went on to say ""that the Corporation had acted under the instructions of Principal Secretary to Government, who apparently had no authority to interfere in the discharge of contractual obligations of the Corporation. The letter by him to withhold the supply of barytes to the petitioners appelants is undue interference and the Corporation had acted obviously by mistake which has resulted in vitiating its conduct by malice in law". Sir, this itself is enough to dismiss Sri Govindarajan. The Corporation has acted upon the same, obviously by mistake which has resulted in avading its conduct by malic in law. This itself is enough to dismiss Mr. Govindarajan from service. అంతేకాకుండా అధ్యక్షా, ఈ ప్రభుత్వం క్యాబినెట్‌లో డిస్కస్ చేసిన తరువాత, ముఖ్యమంత్రి తరఫున అశోక్ గజపతిరాజు గారు ప్రెస్ వారికి బ్రీఫ్ చేస్తూ, ఆయన క్యాటగిరికల్‌గా చెప్పారు. The role of A.P.M.D.C. will be limited to that of mining operations and funds will be invested for the mineral development in the state. I do not think that participation has come in to this sector, particularly, for the development of barytes, bauxite and diamonds. అని ముఖ్యమంత్రి గారు వాళ్ల యొక్క ఇండస్ట్రియల్ పాలసీ డాక్యుమెంట్‌లో చెప్పారు. Now, the Government is going out of the way to favour Indian Barytes Company as far as barytes and also with regard to bauxite are concerned. దీనిని కూడా మీరు దయచేసి నోట్ చేసుకోవాలి. బాక్సైట్‌కు సంబంధించి - This Government through A.P.M.D.C. wanted to allot this to Indian Barytes Company which is owned by a T.D. party functionary who also contested as a party

candidate of the party in the last elections. అందుకని దయచేసి మీరు గ్లోబల్ టెండర్స్ పిలవండి. మీకు ధైర్యం వుంటే, మీకు XXX వుంటే, మీకు చిత్తశుద్ధి వుంటే హౌస్ కమిటీవేయండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

*చైర్మన్*:- ఆ పదం అన్ పార్లమెంటరీ అండి. నేను రికార్డుల నుండి తొలగిస్తున్నాను.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి*:- సభా సంఘాన్ని వేయండి. మేము ప్రూవ్ చేస్తాం.

*శ్రీ టి. భద్రయ్య (పాలకొండ)*:- మీరు చేసిన 420 కేసులన్నీ రోజా పేపర్లో చూస్తూనే వున్నాం. రోజా కనపడుతూనే వుంది...

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు, శ్రీ టి. భద్రయ్యల మధ్య వాగ్వివాదం జరిగింది)

*శ్రీ ఎం. కోదండరెడ్డి*:- అధ్యక్షా, భద్రయ్య గారు ఆవేశపడవలసిన అవసరం లేదు. గౌరవ శాసనసభ్యులతో నేను మనవి చేస్తున్నాను. శాసనసభలో ఏదైనా ప్రస్తావన వచ్చినపుడు, మనం ఏదైనా నిజానిజాలు మాట్లాడుకోవడానికి మీరు అవకాశం ఇస్తారు. ఆ విధంగా మీరు మాకు ఇప్పుడు అవకాశం ఇచ్చారు. నేను ఒక సెకండ్‌లోనే ముగిస్తాను. ఈ విషయంలో రవీంద్రారెడ్డి గారు చాలా వివరంగా తేదీలతోబాటు, అంకెలతోబాటు చాలా వివరంగా మీ దృష్టికి తీసుకుని వచ్చారు. పైపెచ్చు వారు అన్నారు – నా దగ్గర డాక్యుమెంట్స్‌తో సహా ఎవిడెన్స్ వుందని, వాటిని మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను అని. 1996 జనవరి తరువాత ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి కల్గిన మంగంపేట బెరైట్స్ విషయంలో అలస్యం జరిగినందువల్ల, గతంలో కూడా తొందరపాటు నిర్ణయాల వల్ల ఇప్పటికే చాలా నష్టం జరిగింది. రాబోయే రోజులలో అంటే మార్చి, 1997 నాటికి కార్పొరేషన్ ఎం.డి. లేకపోతే కార్పొరేషన్ తీసుకునే నిర్ణయాల వల్ల విదేశీ మారక ద్రవ్యంతోబాటు, మనకు వచ్చే ఇన్‌కమ్‌లో దాదాపు 15 కోట్ల రూపాయల నష్టం ఈ ప్రభుత్వానికి రాబోతున్నదని, కాబట్టి ఇందులో మేనేజింగ్ డైరెక్టర్ గోవిందరాజన్ హస్తం వుందని, అతనిని కాపాడుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పాటుపడుతున్నాడు అనే మాట వుంది. పొద్దునే ముఖ్యమంత్రి గారు ఈ సభలో చాలా స్పష్టంగా ఆవేదనతో అవినీతి విషయం గురించి చెప్పడం జరిగింది. అవినీతిని పారద్రోలడానికి అవసరమయితే టెండర్స్, అగ్రిమెంట్స్ క్యాన్సిల్ చేసిన సంఘటనలున్నాయని వారు స్పష్టంగా చెప్పారు. నేను మనవి చేస్తున్నాను – ముఖ్యమంత్రి గారు శాసనసభలో ప్రకటన చేసినదానికి అనుగుణంగానే, దానికి లోబడే మేము డిమాండ్ చేస్తున్నాం. గతంలో జరిగిన 5 కోట్ల రూపాయల నష్టానికి మా దగ్గర డాక్యుమెంటరీ ఎవిడెన్స్ వున్నది. మేము ప్రూవ్ చేస్తాం. దానికి హౌస్ కమిటీ వేయండి. మీరు వెంటనే గ్లోబల్ టెండర్స్ పిలవండి. ప్రపంచవ్యాప్తంగా కొనుగోలు

xxx - Expunged as orderd by the chair

62-865-12

చేసేవారిని పిలవండి.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సంతకంతో ఒక ప్రకటన [illegible] ఇచ్చారు. ఈ స్టేట్‌మెంట్‌లో ఏమన్నారంటే విషయం హైకోర్టులో పెండింగ్‌లో వుందన్నారు. మరొక మాట ఏమన్నారంటే ప్రాజెక్టు వద్ద వున్న గనులు నీటిలో మునిగిపోయినందున, కార్మికులు స్ట్రైక్‌లో వుండడం వల్ల ఫిబ్రవరి 1998 వరకు పొడిగించడం జరిగిందని చెప్పారు. కానీ కారణాలు వేరే వున్నాయి. రవీంద్రారెడ్డి గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. గతంలో ఇటువంటి వివాదాస్పదమైన విషయాల్లో, రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వచ్చిన సందర్భాల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి హౌస్ కమిటీలు వేసిన సందర్భాలున్నాయి. కాబట్టి ఈ విషయంలో కూడా హౌస్ కమిటీ వేయండి. రాబోయే రోజుల్లో జరిగే నష్టాన్ని, ఈ రాష్ట్రానికే కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఆ నష్టం ప్రభావం చూపుతుంది కాబట్టి వెంటనే మీరు ఈ విషయంలో ఏమి చర్య తీసుకుంటారో మంత్రిగారు జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ కె. రామకృష్ణ:-* అధ్యక్షా, ఇది అత్యంత ప్రధానమైన అంశం. దురదృష్టవశాత్తు సమస్యను సమస్యగా చెప్పకుండా, దీనిని రాజకీయం చేయడం సమంజసం కాదు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ మిత్రులకు కూడా నేను మనవి చేస్తున్నాను – ఏమిటంటే ఈ విషయాన్ని సమగ్రంగా, లోతుగా పరిశీలించవలసిన అవసరం వుంది. ఎందుకంటే వేలాదిమంది కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా దీనిపైన ఆధారపడి జీవిస్తున్నారు. రెండవది, ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే అంశం. కాబట్టి దీనిపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. కాబట్టి కాంగ్రెస్ వారు దీనిని రాజకీయం చేస్తూ తెలుగుదేశం పార్టీ వారిని నిందించడం సమంజసం కాదు. ఇది 1994లో జరిగింది. కాంగ్రెస్ వాళ్ళు ఏదో పాపం 420 కేసుల్లో ఇరుక్కుని వున్నారు. దాని గురించి తెలుగుదేశం పార్టీ వారు కూడా పదేపదే ఇక్కడ మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను. ఇక్కడ 74 లక్షల మెట్రిక్ టన్నుల బెరైటీస్ డిపాజిట్స్ వున్నాయని జి.ఎస్.ఐ. వారు చెప్పారు 1995 నుండి ఇప్పటివరకు 15 లక్షల మెట్రిక్ టన్నులను బయటకు తీయగా, ఇంకా 59 లక్షల టన్నుల బెరైటీస్.అక్కడ వుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. కాబట్టి ఇది అత్యంత ప్రధానమైన విషయం. గవర్నమెంట్‌లో ఏ పార్టీ వున్నా, ఇది ప్రభుత్వానికి సంబంధించిన విషయం. ఈ టెండర్ల విషయంలో సక్రమంగా జరగలేదని ఆన్ ది ఫేస్ అర్థం అవుతున్నది. 1993 సెప్టెంబర్ చివరలో టెండర్స్ కాల్‌ఫర్ చేశారు. 1994 జనవరి 17వ తేదీన ఇండియన్ బెరైటీస్ అండ్ కెమికల్స్‌తో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ అగ్రిమెంట్ చేసుకున్న మూడు నెలల్లోనే ట్రయమెక్స్ కంపెనీ వారికిచ్చారు. ఒక టన్నుకి 421 రూ.ల చొప్పున అగ్రిమెంట్ చేసుకుంటే, మూడు నెలలు తిరగకుండానే రెండవ కంపెనీ వారు దాదాపు 496 రూ.లకు సేమ్ బెరైటీస్ కొనుగోలు చేశారు. దానికన్నా ఇన్‌ఫీరియర్ క్వాలిటీ అని చెప్పారు. దానివల్ల 3 కోట్ల 95 లక్షల రూపాయలు ప్రభుత్వం నష్టపోయింది. ఈ విషయం అందరూ చెబుతున్నారు. ఇది ఏదో టి.డి.పి, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు చెబుతున్నది కాదు. అక్కడి ట్రేడ్

యూనియన్ నాయకులు, వర్కర్స్ చెబుతున్నారు. ఇంతో అంతో ఈ వ్యాపారంతో సంబంధం వున్న వారందరు కూడా ఇదే మాట చెబుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతున్నది? ఇది ఫలానా వ్యక్తుల వల్ల జరిగిందా? లేక అడ్మినిస్ట్రేషన్ పొరపాటు వల్ల జరిగిందా అనే విషయాన్ని మాత్రం కూలంకషంగా ఆలోచించాలి. దానితోబాటు ఈవేళ అగ్రిమెంట్ అయిపోయింది. అయితే అగ్రిమెంట్ అయిన తరువాత మాకు రావలసిన డబ్బులు రాలేదని చెప్పి మళ్లీ అగ్రిమెంట్ పీరియడ్ పొడిగించడం, లేకపోతే విషయం కోర్టుకు పోయింది కాబట్టి ఏమి చేయాలనే పద్ధతిలో గవర్నమెంటు చెబుతున్నది. ప్రతివాళ్లు తమకు ఆదాయం వచ్చేందుకు కోర్టుకు పోతున్నారు. వారు వారి పద్ధతుల్లో కోర్టుకు వెళ్లి, కోట్ల రూపాయలు సంపాదించుకునే అవకాశం కల్గుతున్నది. అందువల్ల నేను మనవి చేసేది, వర్కర్సు కోరేదేమిటంటే,
2.20 ప. మద్రాసుకు మంచిరాయి పంపించినప్పటికీ బి-గ్రేడు, సి-గ్రేడు అని చెప్పిన సందర్భాలున్నాయి కనుక, ఎక్స్ మైన్స్ సేల్ అనగా గని దగ్గరనే అమ్మేలా చూడాలని వర్కర్సు కోరుతున్నారు. ఆవిధంగా చేయాలని మైన్సు మీద ఆధారపడి జీవిస్తున్నవారు చెబుతున్నారు. గతంలో కాని, యిప్పుడు గాని ప్రభుత్వం జాయింట్ వెంచర్కు అప్పజెప్పడానికి ప్రయత్నం చేశారు. నష్టాలలో వున్నపుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం అంటే సరేకానీ, యిప్పటికి 20 కోట్ల టర్నోవరు వుందని, రు.10 కోట్లు ఆదాయం వస్తున్నదని చెబుతున్నారు. జాయింట్ వెంచర్కు అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తే, వారు 42 రోజుల సమ్మె చేశారు. ప్రభుత్వం వెనక్కి పోయింది. రు. 3 కోట్ల 95 లక్షల దాకా ప్రభుత్వ ఆదాయం నష్టం వచ్చింది. వివాదాలకు, అనుమానాలకు అతీతంగా కన్సెన్సు చేయడానికి సభాసంఘం వేయాలి. ప్రభుత్వం కూడా క్లెన్సీనెస్సును తెలుసుకోవడానికి అవకాశం వుంటుంది. వర్కర్సు కోరుతున్నట్లు ఎక్స్ మైన్సు సేల్ను ప్రారంభించాలి. జాయింట్ వెంచర్కు అప్పగించకూడదు. మంగంపేట బైరైట్స్కు ఎంతో ప్రాధాన్యత వుంది. కాంగ్రెస్ గవర్నమెంటు వున్నా, ఏ గవర్నమెంటు వున్నప్పటికి రాజకీయాలను అతలాకుతలం చేసే శక్తి బైరైట్స్కు వుంది. రాయలసీమలో యితర ప్రాంతాలలో బైరైట్స్ వున్నప్పటికీ, వాటికి మంగంపేట కున్న ప్రాధాన్యత లేదు. దీనిని దృష్టిలో వుంచుకుని రాజకీయ లోతుపాతులను పరిశీలన చేయడమే కాకుండా, ప్రధానంగా దీనిపైన జీవిస్తున్న కార్మికులను కాపాడడానికి ప్రభుత్వ ఆదాయం సక్రమంగా అందడానికి సభాసంఘం వేయాలని, నిందితులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను, మరొకసారి మనవి చేసేది, ఎక్స్ మైన్సు సేల్సు ప్రారంభించాలని, యిది కార్మికులు కోరుతున్నారు కనుక ప్రాధాన్యత నివ్వాలని కోరుతున్నాను.

*శ్రీ ఆర్. దామోదర్రెడ్డి:-* అధ్యక్షా, గౌరవ సభ్యులు రవీంద్రారెడ్డి గారు, రామకృష్ణ గారు పూర్తి వివరాలు చెప్పారు. రవీంద్రారెడ్డి గారి అంకెలు, తేదీలతో సహా చెప్పి డాక్యుమెంట్సు కూడా మీద్వారా ప్రభుత్వానికి పంపించారు. ఇదివరలో రు.3 కోట్ల 95 లక్షలు ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్కు నష్టం వచ్చింది. ఇంకముందు ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోబోతోందో దానివల్ల దాదాపు రు.12

కోట్లు నష్టం వస్తుందని వారు చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రి గారు 2 గంటల క్రితం జీరో అవర్‌లో చర్చకు వచ్చినప్పుడు మంచి నిర్ణయం చేశారు. ఒకరోజు పూర్తిగా అవినీతిని గురించి, రాజకీయ నాయకుల గురించి మాట్లాడటానికి చర్చ చేద్దామన్నారు. మేము అభినందించాము. ప్రతిపక్షాలు కూడా అభినందించాయి. ఎక్కడ చూసినప్పటికీ ముఖ్యమంత్రి గారు చక్కగా చెబుతున్నారు. నీతివంతమైన పాలన యిస్తామంటున్నారు. స్వచ్ఛమైన పాలన అని. సంతోషకరమైన విషయం. మీ ద్వారా కోరేది, అన్ని డిటెయిల్స్ యిచ్చేక గతంలో జరిగిన దానికి అధికారులైతేనేమి, అధికారులను ప్రోత్సహించిన నాయకులైతేనేమి, వారి అవినీతి బట్టబయలు కావాలంటే హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను, మంగంపేట బెరైట్స్ విలువైనవి. ప్రపంచంలోనే ప్రఖ్యాతి పొందినవి. ఎన్నోసార్లు ఈ సభలో దీనిని గురించి చర్చించి, నిర్ణయాలు తీసుకున్నాం. ఒకవిధంగా దీనిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనమీద వున్నది. వచ్చే టెండర్సును గ్లోబల్ టెండర్సును పిలవాలని, లేకపోతే ప్రభుత్వం ఆక్షను ద్వారా పిలవాలని కోరుతున్నాను. సభాసంఘం వేయండి. గ్లోబల్ టెండర్సును పిలవండి. ముఖ్యమంత్రి గారు నేను సూచించిన అంశాలపై చర్య తీసుకుంటారని నాకు నమ్మకం వుంది.

*శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట)*:- అధ్యక్షా, ఈ మంగంపేట కడప జిల్లాలో, మా రెవెన్యూ డివిజన్‌లో వున్న విషయం మీకు తెలుసు. రవీంద్రారెడ్డి గారు ప్రభుత్వానికి కార్పొరేషనుకు నష్టం వచ్చినట్లు చెప్పారు. నేను కూడా ఒక మైన్ ఓనరుగా అనుభవంతో వాస్తవాలు మీ ద్వారా సభకు తెలియజేయాలని చెబుతున్నాను. మంగంపేటలో వున్న బెరైటీసుకు యితర దేశాలలో డిమాండు వున్న మాట వాస్తవం. 1994-96లో ఇండియన్ బెరైటీస్ అండ్ కెమికల్స్‌కు కాంట్రాక్టు ఇవ్వడం తెలిసిన విషయమే. 1994 అంటే ఎప్పుడో గౌరవ సభ్యులకు తెలుసు. గౌరవ సభ్యులు చెప్పినట్లు రు.421 టన్ను రేటుతో ఎఫ్.ఓ.ఆర్. మైన్స్ వుంటే, దాదాపు రు.468, రూ.481, తర్వాత ఎం.ఎం.టి.సి. రు.558 ఆఫర్ చేసిన రేటు. ప్రతి సంవత్సరం రేటు పెరగడం 5 నుంచి 21 శాతంగా పెరుగుతోంది. ఇది వాస్తవం. కార్పొరేషన్‌కు 3-4 సంవత్సరాలలో కొన్ని కోట్ల రూపాయలు కాంట్రాక్టు వల్ల నష్టం వచ్చినట్లు చెప్పారు. మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను, 1994 నుంచే కాకుండా 1995-96 నుంచి మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు స్వర్ణయుగమని తెలియజేస్తున్నాను. 1994లో రు.4 కోట్లు, 1995లో దాదాపు రు.5 కోట్లు, 1996లో రు.4 కోట్లు లాభాలు వున్న విషయం సభ్యులకు తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ. సభ్యుల నుంచి అభ్యంతరాలు)

*ఛైర్మన్*:- ఫ్యాక్ట్స్ తెలిస్తే చెప్పండి.

*శ్రీ పి. బ్రహ్మయ్య*:- ఏ వ్యక్తి మీద, ఏ కంపెనీ మీద అభియోగం చేస్తున్నారో ఆ వ్యక్తి కాంగ్రెస్ నుంచి తెలుగుదేశంలోకి వచ్చారని, ఉక్రోషంతో ఈ అభియోగం చేయడం ఆరోపణలు చేయడం సరికాదు. కార్పొరేషన్‌కు నష్టాలు లేవు. ఎం.ఎం.టి.సి.తో ప్రభుత్వం కరస్పాండ్ చేస్తూ, తక్కువ రేటు యిస్తే కార్పొరేషన్‌కు

నష్టం వస్తుందని, యిప్పుడు యిచ్చే రేటు విషయంలో నెగోషియేట్ చేస్తోంది.

2.30 మ. ఎన్.ఎం.టి.సి. ప్రభుత్వ సంస్థ. కొన్ని కోట్ల టన్నులు రాగి, ఇతర ఖనిజాలు దిగుమతికి వస్తుంది. మనం ఇచ్చే కమిషన్ ఎన్.ఎం.టి.సి. కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చింది. ఇందులో ఐ.బి.సి. కంపెనీకి సంబంధం లేదని తెలియజేస్తూ, కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో ప్రభుత్వం మీద అభాండాలు వేస్తున్నారని,తెలియజేస్తున్నాను.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* స్పీకర్ సర్, ఇక్కడ మా అభ్యంతరం ఏమిటంటే, గౌరవ మంత్రి గారు దయచేసి వినాలి. మేము 304కు నోటీసు ఇచ్చాము. వారు ఎక్కా మాట్లాడుతున్నారు. అంటే మంత్రిగారు జవాబు ఇచ్చినట్లు ప్రజలకు తెలియాలి. ఇదేమి స్పీచ్. ఏదయినా ప్రభుత్వం చేసిన నిర్ణయాలు సమర్థించాలంటే మంత్రి గారు వున్నారు. ముఖ్యమంత్రి గారు వున్నారు. మేము ఇచ్చిన నోటీసును కావాలని నీరుకార్చడానికి మాట్లాడే పద్ధతి మంచిది కాదు. మీ నీతి, నిజాయితీ ఏమిటో తెలియంది కాదు. ప్రభుత్వానికి ట్యాక్స్ కూడా కట్టని మీరు ఏమి మాట్లాడుతున్నారు?

*శ్రీ పి. బ్రహ్మయ్య:-* సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు నేను కట్టిన డబ్బు కూడా తిరిగి ఇవ్వాలని వుంటే రిఫండ్‌కు అప్లయ్ చేశాము. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దానికి కూడా ఈవిధంగా మాట్లాడడం మంచిది కాదు. కేవలం రాజకీయంగా ఆరోపణలు చేస్తున్నారు.

*శ్రీ కోడెల శివప్రసాదరావు:-* మంగంపేట బైరైట్స్‌కు సంబంధించి వారికి తెలుసు కాబట్టి మాట్లాడారు. దీనిమీద ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా మాట్లాడారు. భిన్నంగా కూడా చెప్పారు. మెరిట్స్, డీమెరిట్స్ వాళ్లు చెబుతున్నారు. కోదండరెడ్డి గారు, రవీంద్రరెడ్డి గారు కూడా గనుల గురించి తెలిసినవారే. చెప్పనివ్వండి.

*శ్రీ జక్కా వెంకయ్య:-* అధ్యక్షా, ఈ 304 నిబంధనలో మా పార్టీ తరపున మేము కూడా ఇచ్చి వున్నాము. మా అభిప్రాయం ఏమిటంటే 1993 నుంచి చరిత్రలో ఇప్పటివరకు నడుస్తోంది. డీవాల్యూయేషన్ ఇన్‌ఫ్లేషన్ కారణంగా ఇంటర్నేషనల్ మార్కెట్ రాదు. జరిగిన మాట వాస్తవం. ఎగ్రిమెంట్ ఇవ్వడంలో ఏమయినా లాలూచీ వుందనే విషయం అంటున్నారు. కొనసాగించడంలో కూడా లాలూచీ వుందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంకొక ప్రైవేటు కంపెనీతో కలిపి జాయింట్ వెంచర్ చేయాలని ఆలోచన కలిగింది. లాభాలతో సాగుతుండవచ్చు. ఎ.పి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎక్స్‌పోర్ట్ చేయగలిగిన శక్తిసామర్థ్యం వుంది. డెవలప్ చేసుకోవచ్చు. ఇంకా ఇతర ప్రైవేటు కంపెనీలతో కలిసి జాయింట్ సెక్టార్ డెవలప్ చేయాలనే ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇది విరమించాలని కోరుతున్నాను. కేంద్రం మినరల్ ఎక్స్‌పోర్ట్ కార్పొరేషన్ ద్వారా ఎక్స్‌పోర్ట్ చేస్తే ఇన్‌కంట్యాక్స్ రాయితీ వస్తుంది. కమీషన్ వస్తుంది. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో జిమ్మిక్స్ కంపెనీ హైకోర్టు నుంచి స్టే తెచ్చారు. దానిని గురించి ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి జాయింట్ సెక్టారు పనిచేసేది విరమించి మినరల్ డెవలప్‌మెంట్

[illegible] రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు. (1) కడప జిల్లా మంగంపేట వద్దగల ప్రపంచ ప్రఖ్యాతమైన [illegible] విషయమై [illegible].

కార్పొరేషన్ ఇంటర్నేషనల్ మార్కెట్ కొరకు కేంద్రం యొక్క మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఎక్స్‌పోర్ట్ ఎగ్రిమెంట్ కుదుర్చుకుని ఎక్స్‌పోర్ట్ చేయడం [illegible] చేస్తున్నాము. జరిగిన దాంట్లో సీరియస్ అవకతవకలు జరిగాయని సభ్యులు చెబుతున్నారు. కాబట్టి అనుమానం కలిగించడానికి అవకాశం వుంది కాబట్టి సభాసంఘం వేయాలని మా పార్టీ తరఫున కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో అక్కడ వున్న ఖనిజ సంస్థలో ఇష్టం వచ్చినట్లు అధికార దుర్వినియోగం చేసి ఖనిజాలు బయటకు తరలించడం వుంది. కార్పొరేషన్ నష్టాలతో నడుస్తోంది. ఈ మంగంపేట బెరైట్స్‌కు ప్రపంచం మొత్తంమీద మంచి గిరాకీ వుంది. దీనిపైన ఏకపక్ష నిర్ణయం ఎంతవరకు సమంజసం. 33 డాలర్లకు అమ్మేదీనిని 28 డాలర్లకు కొనుగోలు చేసుకునే పరిస్థితి వారు అవినీతి పాల్పడిన విషయంలో అనుమానం వస్తోంది. దీనికి గ్లోబల్ టెండర్స్ పద్ధతిలో టెండర్స్ పిలిస్తే న్యాయం జరుగుతుంది. ఈ మంగంపేట బెరైట్స్ విషయంలో ఎవరయితే నష్టానికి పాల్పడుతున్నారో, దీనిని ఇతర సంస్థలకు అప్పగించడం జరగబోతోందని సభ్యులు పదేపదే సభలో చర్చించడం జరిగింది. నష్టాలకు ఎం.డి. బాధ్యుడని తెలిసినా అతనిని శిక్షించడానికి ప్రభుత్వం ఏమాత్రం ముందుకు రాకపోవడం శోచనీయం. చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టి బినామీ పేర్లతో రికార్డు లేకుండా లారీలతో తీసుకునివెళ్లి అమ్ముకునే పరిస్థితికి అక్కడ వున్న అధికారులు దిగజారుతున్నారు. హౌస్ కమిటీ కావాలని మా పార్టీ తరఫున కూడా డిమాండ్ చేస్తున్నాము. కార్పొరేషన్ నష్టపోవడానికి, అవినీతిపరులయిన అధికారులను వుంచడానికి సింగిల్ విండో ద్వారా ఇవ్వడానికి వీలులేదు. దీనికి లాభం వచ్చేందుకు గ్లోబల్ టెండర్ పిలవాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, ఈ మంగంపేట బెరైట్స్ గురించి మా గౌరవ సభ్యులు రవీంద్రారెడ్డి గారు చెప్పడం జరిగింది. ఈ మంగంపేట బెరైట్స్ చాలా ఖరీదు గలవి. ముందు కూడా దీనికి ఎందుకు ఓపెన్ ఆక్షన్‌లో పెట్టడం జరిగిందో తెలియడంలేదు. 17.1.94న అప్పుడు వున్న ప్రభుత్వం టెండర్స్ పిలిచి ఎగ్రిమెంట్ చేయడం జరిగింది. ఇండియన్ బెరైట్స్ అండ్ కంపెనీతో రు.421 టన్ను రేటుగా కుదుర్చుకున్నారు, ఇందులో వచ్చే సంవత్సరం 10 శాతం రేటు పెంచాలనే కండిషన్ కూడా ఇందులో వుంది. మరి ఈ పదివేల టన్నులు జింపెక్స్ రు.496

2.40 మ. రూపాయలు టన్ను లెక్కన తీసుకుంటామని చెప్పినా అంతకన్నా తక్కువ రేటుకు ఇవ్వడం జరిగింది. అయితే 3,000 టన్నుల సేమ్ క్వాలిటీ జింపెక్స్ వారు రు.496/- లకు ఎ.పి.ఎం.డి.సి. నుంచి తీసుకోవడం జరిగింది. ఇది జూన్ 1994లో తీసుకోవడం జరిగింది. ఎప్పుడైతే వన్ ఇయర్ అయిపోయిన తరువాత సెకండ్ ఇయర్‌లోకి ఎగ్రిమెంట్‌కు ఎంటర్ అయ్యేటప్పుడు, కండిషన్స్‌లో రేటు పెంచేటప్పుడు ఆ గ్రేడు కన్నా తక్కువ రు.481/- లకు వచ్చేటప్పుడు ఎందుకు వారిది యాక్సెప్ట్ చేయకుండా వదిలేశారు? వారిపట్ల సానుభూతి అభిప్రాయం కాని లేకపోతే, వారికి కావలసిన వారు అనుకునే ఉద్దేశ్యంతో కాని, వారికి తక్కువ ధరకు ఇవ్వడం

నెల్లూరు జిల్లా (?) ... జిల్లా ... వద్దగల ప్రపంచ ప్రఖ్యాతి ... టెండర్లను పిలవని విషయం గూర్చి.

జరిగింది. దీని వెనుక ... బ్యాక్‌గ్రౌండ్ వుండడం జరిగింది. రవీంద్రారెడ్డి గారు ... చెప్పడం జరిగింది. అగ్రిమెంటు 11.1.1996లో ... అయిపోయిన తరువాత దాని ధర పెరిగిందని తెలుసుండీ కూడా, ఈ కంపెనీ వారు రు.550/-, 600/-, 660/- లకు ఇచ్చినా కూడా ట్రయిమెక్స్ కంపెనీ వారితో ఎగ్రిమెంట్ ఎట్లా జరిగింది? ట్రయిమెక్స్ కంపెనీ వారు ఆర్.టి.సి. బస్ అడ్వర్‌టైజ్‌మెంట్ గురించి రావడం జరిగింది.

కృష్ణప్రసాద్ అనే ఆయన ముఖ్యమంత్రి గారికి బాగా సన్నిహితులు. వారితో వీరికి అగ్రిమెంట్ ఎట్లా జరిగింది? వారు కోర్టుకు వెళితే, జింపెక్స్ వారితో అగ్రిమెంట్ జరిగి, ట్రయిమెక్స్ వారితో పార్ట్‌నర్‌షిప్ కలవడం జరిగింది. ట్రయిమెక్స్ వారు కోర్టుకు వెళితే, ట్రయిమెక్స్ వారిని, ఐ.బి.సి. వారిని రాజీ చేసి కలిపి, 2 నెలల టైమ్ ఎక్కువ పెంచడం జరిగింది. ప్రభుత్వానికి ఆదాయం లేదని అంటున్నారు. ఆదాయం లేనపుడు, ఆదాయం వచ్చే పద్ధతులను మానుకుని కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండికొట్టబడినా, దానిని పట్టించుకోలేదు. ఎందుకు పట్టించుకోలేదంటే వారితో సంబంధం వుండడం వల్లనే మీరు పట్టించుకోవడం లేదు. 11.1.96 నుంచి ఫిబ్రవరి 1996కు ఒప్పందం పొడిగించారు. అంతేకాకుండా జులై 1996 వరకు కూడా ఈ 2 కంపెనీలకు సుమారు రు.550/- ఒక టన్నుకు నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. దానివల్ల రు.5.00 కోట్లు నష్టం రావడం జరిగింది. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 31 వరకు దీని మార్కెట్ కాస్ట్ రు.650/- వుండగా, దానిని తక్కువ ధరకు ఇవ్వడం జరిగింది. ఈవిధంగా సుమారు రూ.15 కోట్లు ఎ.పి.ఎం.డి.సి. వారికి నష్టం రావడం జరిగింది.

ఎ.పి.ఎం.డి.సి.కి నష్టాలు వస్తున్నాయని, ఫ్యాక్టరీని మూసివేయడం జరుగుతోందని ఒక ప్రక్కన చెబుతున్నారు. నేను అడిగేది, జులై 1996లో టెండర్లు పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన తరువాత, ఇప్పుడు వున్న గోవిందరాజన్ గారు, అందులో 1.12 కోట్ల రూపాయలు సేల్స్ టాక్స్ కట్టాలని విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ వారు ఇన్‌స్పెక్షన్ చేసిన తరువాత అడిషనల్ కమీషనర్ సుమారు 3 టైమ్స్ ఫైన్ వేస్తే, దానిని నెల్లూరు సి.టి.ఓకు రిటర్న్ పంపించి, పెండింగులో వుంచడం జరిగింది. ఆవిధంగా అధికారులు వారికి సహాయం చేయడం జరుగుతోంది. ఇది గోవిందరాజన్ గారు స్వయంగా చేస్తున్నారా, లేక ముఖ్యమంత్రి గారు చెప్పి చేయిస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. గోవిందరాజన్ మీద చర్య తీసుకోవాలని మా పార్టీ తరపున మాట్లాడినపుడు మేము అడగడం జరిగింది. చర్య తీసుకోవడం లేదంటే, రాజకీయ ప్రెజర్ వల్లనే తీసుకోవడం లేదేమో. అందుకనే ఆయనను రక్షిస్తున్నారు. అందుకనే, ఆయన మీరు చెప్పినట్లు చేస్తున్నారు.

జులై 1996లో టెండర్లు పిలవాలని గవర్నమెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినా, 1997 వరకూ కూడా టెండర్లు పిలవకూడదని అక్కడి ఛైర్మన్ గోవిందరాజన్ గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. గవర్నమెంట్ ఇచ్చిన ఆర్డర్‌ను ఏరకంగా ఉల్లంఘిస్తారు? ఎం.ఎం.టి.సి. వారు ఇక్కడ తీసుకుని, దుబాయ్‌లో ట్రయిమెక్స్ వారితో కొల్యూడ్

అయి, 28 డాలర్ల చొప్పున అమ్ముడుపోయేది, ట్రయిమెక్స్ వారికి 32 డాలర్ల చొప్పున అమ్మడం జరుగుతోంది. రవీంద్రారెడ్డి గారు పేపర్ పంపించడం జరిగింది. ఎం.ఎం.టి.సి.ను మధ్యలో పెట్టుకుని, ట్రయిమెక్స్ వారితో చేతులు కలిపి, ట్రయిమెక్స్ వారికి అప్పగించడం జరుగుతోంది. ఈ ట్రయిమెక్స్‌కు, ముఖ్యమంత్రి గారికి సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పడం జరిగింది.

ముఖ్యమంత్రి గారు ఇంతకుముందు అవినీతి గురించి మాట్లాడడం జరిగింది. అవినీతి విషయంలో ఎన్నో చర్చిస్తామని చెప్పడం జరిగింది. ఇదంతా అవినీతి కాదా అని అడుగుతున్నాను. కోట్లాది రూపాయలు ఈవిధంగా ప్రైవేటు వారికి లాభం కలుగుతూ వుంటే, వారికి డైరెక్టుగా సంబంధాలున్నాయి. ఫారిన్‌లో ఎక్కడెక్కడ, ఏ హోటల్‌లో వున్నారు అనే విషయాలన్నీ కూడా బయటపెట్టగలం. నేను మనవి చేసేది ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వస్తున్నది. ఇప్పటికి రు.15 కోట్ల నష్టం వచ్చింది. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే, మీరు హౌజ్ కమిటీ వేయండి, మేము తప్పకుండా నిరూపిస్తామని చెబుతున్నాను. నేను డిమాండ్ చేసేది ఒక్కటే, హౌజ్ కమిటీ వేయండి. మీకుకావలసిన వారికి లాభం కలుగచేయడానికే మీరు ఇదంతా చేస్తున్నారు. లేదంటే, గ్లోబల్ టెండర్లు పిలవండి, ఎవరు ఆక్షన్‌లో పాల్గొంటే, వారికే వెళుతుంది.

*శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ)*:- అధ్యక్షా, 304లో క్లారిఫికేషన్స్ అన్నారు, చర్చ జరిగింది. కాబట్టి ఇక్కడ చర్చకు వచ్చిన విషయాల మీద మా అభిప్రాయాలు తెలియ జేయవలసిన పరిస్థితి ఏర్పడింది కాబట్టి మాకు సమయం కేటాయించాలి.

రవీంద్రారెడ్డి గారి మీద మాకు చాలా గౌరవం. ఆయన ఏమి మాట్లాడినా చాలా రీజనబుల్‌గా మాట్లాడతారని నాకు అభిప్రాయం వుంది. వారు మొదలుపెడుతూనే ఒక మాట అన్నారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో దీనిని ప్రారంభిస్తున్నానని అన్నారు. నేను చాలా సంతోషించాను. ఇది కడప రాజకీయాల నేపథ్యంలో ప్రారంభిస్తున్నారేమో అనుకుంటే, కాదు, అవినీతి గురించని చెప్పారు. అయితే ఆ అవినీతి గురించి కొద్ది మటుకు ప్రస్తావించారా లేక పూర్తిగా ప్రస్తావించారా అనేది సందిగ్ధంలో వుంది. ఎందుకంటే, ఇదే సభలో, గతంలో మంగంపేట బైరైటీస్ మీద పెద్ద గలభా జరిగింది. సభా సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. సభా సంఘం నివేదిక ఏమైంది? అది సభ ముందుకు రాలేదు. అది సభ ముందు వుంచవలసిన అవసరం వుంది.

ఎందుకంటే, అవినీతి గురించి మాట్లాడుతున్నారు. మంగంపేట బైరైటీస్ అవినీతి కాబట్టి దాని విషయం నేను తీసుకువస్తున్నాను. ఇక్కడ సబ్జెక్ట్ ఇవ్వబడుతున్న టెండర్ల గురించా లేక గతంలో ఇచ్చిన టెండర్ల గురించిన అవినీతా అనేది స్పష్టంగా మాట్లాడలేదు. గతంలో ఇచ్చిన టెండర్ల విషయంలో అవినీతి వుందో లేదో అనేది వారు క్లియర్‌గా చెప్పలేదు. ఎందుకంటే అది ఇచ్చింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వారు. 1994 జనవరి నాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో టెండర్లు ఇవ్వడం జరిగింది.

ఆరోజున ప్రతిపక్షాల వారు అభ్యంతరం తెలియజేస్తే, గౌరవ సభ్యులు, కోదండరెడ్డి గారు అంతా సక్రమంగా జరిగిందని వివరణ ఇవ్వడం జరిగింది. ఆరోజున అవినీతి లేదని అనుకున్నప్పుడు ఈరోజున అవినీతి జరగడానికి ఆస్కారం లేదు. ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం గురించి సభ్యులు అభ్యంతరాలు చెప్పడం జరిగింది. ఏ పరిస్థితులలో ఎక్స్‌టెన్షన్ ఇచ్చారనేది పరిశీలించాలి. జనవరిలో ఐ.బి.సి. కంపెనీకి కాంట్రాక్టు ఇస్తే, 5, 6 సంవత్సరాల పాటు హైకోర్టు, సుప్రీంకోర్టులలో వాయిదాలు జరుగుతూ వచ్చి వారి పని ప్రారంభించలేని పరిస్థితి వచ్చింది. దాని తరువాత మంగంపేటలో నీటి ముంపుకు గురైన పరిస్థితులలో పని చేపట్టలేకపోయారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మేము ఎక్స్‌పోర్ట్ కమిట్‌మెంట్ ఇచ్చాము. అది పోతుంది కాబట్టి సమయాన్ని ఇవ్వండని ప్రభుత్వానికి అర్జీ పెట్టుకుంటే – ఈరోజు అంతర్జాతీయ మార్కెట్‌లో భారత వ్యాపారస్తుల మీద ఏవిధమైన గౌరవమూ లేదు. ఎందుకంటే, వారు ఎక్స్‌పోర్ట్ అబ్లిగేషన్స్‌ను మీట్ చేయడంలో ఒక టైమ్ చెబుతారు, ఆ టైమ్ ప్రకారం చెయ్యరు, ఒక రేటు ప్రకారం చెయ్యరని చెప్పే పరిస్థితి వుంది. మన ఇమేజ్ ఇంప్రూవ్ చేసుకోవాలి, పరిశ్రమలు ముందుకు వచ్చేటట్లు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో చట్ట ప్రకారం వారికి 2 నెలలు ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది. దాని తరువాత మాకు ఇంకా సమయం కావాలని కోరితే, ప్రభుత్వం రిజెక్ట్ చేసింది.

తరువాత వారు కోర్టుకు వెళ్ళి, ఇవి వాస్తవాలు, మా ఎక్స్‌పోర్ట్ అబ్లిగేషన్ ఫుల్‌ఫిల్ చేసుకునేంత వరకు మాకు సమయం ఇవ్వాలని, ఆమేరకు అరోజు ఎంటర్ అయిన కాంట్రాక్టులోని క్లాజు ప్రకారం మాకు ఇవ్వాలని వారు కోరగా, ప్రభుత్వానికి ఒక ఆదేశం తీసుకురావడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఇవ్వడం జరిగింది. ఇందులో అవినీతి ఎక్కడుందో, మాకు కనిపించడం లేదు. అధికారులు అంటున్నారు, ఇక్కడ జరిగింది చట్ట ప్రకారమే జరిగింది, న్యాయ సమ్మతంగా జరిగింది, అవినీతి లేదని. ఇక టెండర్ల గురించి మాట్లాడుతున్నారు. ఇది గ్లోబల్ టెండర్లు ఇవ్వాలి, ఎం.ఎం.టి.సికి ఇవ్వకూడదని. అసలు ఎం.ఎం.టి.సి. ఏమిటి? భారత ప్రభుత్వ సంస్థ. ఈరోజు బైరైటీస్ అనేది కొందరు వ్యక్తుల గుత్తాధిపత్యం క్రింద ఏర్పడుతోంది. మా మిత్రులైన మిత్రపక్షాలు చెప్పడం, మధ్య దళారీలను, ముఖ్యంగా కొందరి వ్యక్తుల గుత్తాధిపత్యాన్ని తొలగించి, ఈ రాష్ట్రానికి రావలసిన ఆదాయాన్ని కంటిన్యువస్‌గా వచ్చేటట్లు చేసుకోవాలంటే, ఈ కాంట్రాక్ట్ సిస్టమ్, టెండర్ సిస్టమ్‌ను మానివేయాలి.

2.50 మ.

మనమే పరిశ్రమలు పెట్టుకుని వాల్యూ అడిషన్ పెట్టుకుని అది చేర్చుకుని ఈనాడు డాలర్స్ గురించి మాట్లాడుతున్నాము. దానికి అంతర్జాతీయంగా వాల్యూ అడిషన్‌తో కొద్దిపాటి పరిశ్రమలు స్థాపించి చిన్నమొత్తాలతో కోట్లాది రూపాయలు ఇంటర్‌నేషనల్‌గా భారీఎత్తున తీసుకుంటున్నారు. అది బయటివారికి పోకూడదు. అది మనమే చేయాలనే ఉద్దేశ్యంతో ఈరోజు ఏ.పి.ఎఫ్.డి.సి. సంస్థని జాయింట్ వెంచర్‌గా చేయడం జరుగుతోంది. దీనిద్వారా రాష్ట్రానికి లబ్ధి, మన కార్మికులకు ఉపాధి లభిస్తుంది తప్ప దీనివల్ల ఏవిధమయిన నష్టం లేదు. యం.యం.టి.సికి ప్రస్తుతం ఇవ్వవలసిన అవసరం ఎందుకు? ఈ పరిస్థితుల్లో టెండర్స్

ఇస్తే, రెండు, మూడు సంవత్సరాలు దానికి బద్ధులై వుండాలి. ఏ పరిశ్రమనూ ఏ విధంగా చేపట్టలేము కాబట్టి ప్రస్తుతం అది భారత సంస్థ, అయినా మన ఎం.ఎం.టి.సికి ఇచ్చారు. ఎప్పుడయితే సంసిద్ధంగా ఒక ఫ్యాక్టరీ నెలకొల్పుతామో, ఆరోజు ఇదే కాంట్రాక్ట్‌ని రద్దు చేసుకుని స్వయంగా ప్రభుత్వం చేపడుతుంది. దీనికి టెండర్స్ పిలవకూడదు. యం.యం.టి.సికి ఇవ్వాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- అధ్యక్షా, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మంగంపేట బైరైటీస్ ద్వారా ప్రభుత్వానికి గ్లోబల్ టెండర్స్, పబ్లిక్ టెండర్స్ ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం వుందని అందరు సభ్యులు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఒప్పుకుంటోంది. ఈ పరిస్థితులలో ట్రయిమెక్స్ వారికి ఎక్స్‌టెన్షన్ ఇచ్చుకుంటూ వుండడం వారు టైమ్ తీసుకోవడం ఇదంతా ఏమిటి? యం.యం.టి.సి. భారత సంస్థ అంటున్నారు. దానికి సంబంధించిన మంత్రి బోళ్ళ బుల్లిరామయ్య, వారు తెలుగుదేశం పార్టీ వారు. ఈ పరిస్థితిలో యం.యం.టి.సికి అప్లయి చేసిన చాలా దరఖాస్తులు మూలకు పడిపోయాయి. రెండు మాత్రమే యం.యం.టి.సి. సంస్థ వారు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో వుంది. ఈ పరిస్థితిలో బైరైటీస్ నుండి మధ్య దళారులు విడిపోయే పరిస్థితి వుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోంది. అది ఆలోచించాలి. మన సొమ్ము మనకు వున్నప్పుడు మనకు కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే పరిస్థితి మనకు వుంటే, మన డబ్బు ఎవరికో పోతుంటే అది ఏమిటి? ఈనాడు సభ్యులందరూ మాట్లాడారు. హౌజ్ కమిటీ వేయమన్నారు. సెక్రటరీ గోవిందరాజన్ వీరికి ఇంతకుముందు విగ్రహాల విషయంలో ఆరోపణలు వచ్చాయి. ఈ ట్రయిమాక్స్‌కు సంబంధించి దుబాయ్‌కి వెళ్లి వారి అతిధిగా వున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఇంతకుముందే ముఖ్యమంత్రి హౌజ్‌లో తామంతా క్లియర్‌గా వున్నామని చెప్పారు. అవినీతికి ఈ ప్రభుత్వం తావు ఇవ్వదని అన్నారు. సంవత్సర కాలంలో ఎక్కడా లేదని అన్నారు. ఆ మాట చెప్పవలసినది ఆయన కాదు. ప్రజలు చెప్పాలి. ముఖ్యమంత్రి ఎటువంటి వారు అనేది ప్రజలందరికీ బాగా తెలుసు. మేము డైరెక్ట్‌గా ముఖ్యమంత్రి మీద, సెక్రటరీ గోవిందరాజన్ మీద ఆరోపణలు చేస్తున్నాము. వీటిని కాదని రుజావు చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కాబట్టి హౌజ్ కమిటీని వేయమని అంటున్నాను. మా వద్ద రికార్డెడ్‌గా ఎవిడెన్స్ వుంది. కాబట్టి హౌజ్ కమిటీని వేయమని అడుగుతున్నాము.

శ్రీ పి. రామసుబ్బారెడ్డి (జమ్మలమడుగు):- అధ్యక్షా, ఈనాడు మంగంపేట బైరైటీస్ చర్చ రావడం, కార్పొరేషన్‌కి నష్టం వాటిల్లడం దీని గురించి మాట్లాడుకుంటున్నాము. కడప జిల్లా రాజకీయాలు చాలా కలుషితమయినాయి. ఈనాడు కాంగ్రెస్ వారు లెక్కలు కట్టి రూపాయి రూపాయి లెక్కవేసి నష్టం వచ్చిందని చెబుతున్నారు... మంగంపేట బైరైటీస్ వల్ల కార్పొరేషన్‌కే కాకుండా కడప జిల్లా రాజకీయాలలో చాలా కలుషితమయినాయి. కాంగ్రెస్ పార్టీ వారు అక్కడ సబ్ లీజుకి ఇచ్చి అక్రమంగా ఈ త్రవ్వకాలు త్రవ్వి అక్కడ వున్న మాన్యుమెంట్స్‌ని చూడకుండా

అక్రమ ఆర్జనలు చేశారు. ఏదయినా వాస్తవం చెప్పాలి. రు.3 కోట్లు నష్టం వచ్చిందని వారు అన్నారు. టెండర్స్ కాంగ్రెస్ హయాంలో ఇచ్చారు. ఆనాడు అప్పుడు తెలుగుదేశం పార్టీ అపోజిషన్‌లో వుంది. చంద్రబాబునాయుడు గారు చెప్పడం జరిగింది. ఆనాడు టెండర్స్ అక్రమంగా వుందని అంటే సమర్థించారు. కార్పొరేషన్‌కి నష్టాలు రాకుండా అక్రమాలు జరగకుండా సక్రమమయిన పద్ధతిలో నడిపించాలి. కక్షలు, ముఠా కక్షలు ఏర్పడుతున్నాయి. అక్రమంగా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ, రాజకీయాల ద్వారా అక్కడ వాతావరణం కలుషితమయిపోతున్న సంగతి ప్రతి పౌరుడికి తెలుసు. ఇప్పుడు ఇచ్చిన టెండర్ కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు జరిగింది. రాజకీయ దురుద్దేశ్యం తప్ప ఏమీ లేదు. ముఖ్యమంత్రి గారి మీద ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎంతో కృషి చేసి ఈ మంగంపేట విషయంలో అక్రమాలను సరిదిద్ది సక్రమమయిన మార్గంలో నడపాలనే ఉద్దేశ్యంతో వున్నారు. వారి మీద నేరారోపణలు చేస్తున్నారు. అసలు కాంగ్రెస్ వారి హయాంలో నష్టం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరగలేదు.

(అంతరాయం)

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* ఈరోజు 304 నిబంధన క్రింద మంగంపేట బైరైటీస్ గురించి గౌరవ శాసనసభ్యులు 11 మంది సవివరంగా చర్చ జరిపారు. నాకు చిన్నప్పటి విషయం బాగా గుర్తు. రైలు పట్టాలకి స్లీపర్స్‌కి బెరైటీస్ పనికి రాదని అనేవారు. ఇప్పుడు నావరాళ్ళు పరుస్తున్నారు. అప్పుడు బెరైటీస్ గుర్తింపు లేదు. అంటే 20,25 సంవత్సరాల క్రితం అంత లేదు. ఈనాడు దీని వినియోగం పెరిగడం, ముఖ్యంగా మంగంపేట వద్ద వున్నది అత్యంత క్వాలిటీ వున్నది. 74 మిలియన్ టన్నులు నిక్షిప్తంగా వున్న ఈ గనులలో ఇప్పటివరకు కేవలం 15,000 మిలియన్ టన్నులు మాత్రమే తీసుకోవడం జరిగింది. దీనిని ఆయిల్ డ్రిల్లింగ్‌లో, కెమికల్ ఇండస్ట్రీలో, ఫార్మాసిటికల్స్ ఇండస్ట్రీలో ఎంతో వినియోగిస్తున్నారు. రోజు రోజుకు దీని ఖరీదు పెరుగుతోంది. 1993 వరకు వివాదం లేదు, అప్పుడు టెండర్స్ పిలవడం జరిగిందని అన్నారు. 3,000 టన్నులు రెండు సంవత్సరాలకు కాంట్రాక్ట్. సంవత్సరానికి 10 శాతం ఎస్కలేషన్ రేటు. మొదటి సంవత్సరం రు.421/-, రెండవ సంవత్సరం రు.460/- రేటుగా నిర్ణయించి ఇచ్చారు. మొదటి సంవత్సరం, రెండవ

3.00 మ.

సంవత్సరం అయిపోయిన తరువాత జనవరి, 1995కి పూర్తి కావాల్సి వున్నప్పుడు, అధిక వర్షాల వల్ల ఆ మైన్స్ నీళ్లతో నిండిపోయాయి. క్వారీ చేయానికి అవకాశం లేకుండా పోయింది. కార్మికుల సమ్మె వల్ల కూడా కొంత ప్రయోజనం పోయింది. కాబట్టి రెండు నెలల కాలం మాకు ఇచ్చినట్లయితే మేము తీసుకువెడతామని అభ్యర్థించారు. ఆ అభ్యర్థనను పరిగణించి ఒక నెల మాత్రమే టైం పెంచడం జరిగింది. ఇప్పటికీ వారు పూర్తిగా తీసుకెళ్లలేకపోయారు. దీని విషయమై వారు కోర్టుకు వెళ్లారు. కోర్టు వారు ఏప్రియల్ వరకు పరిగణించమని ఎ.పి.ఎం.డి.సికి చెప్పారు. ఆ రేటుకి కాకుండా 550 రూపాయలు మెట్రిక్ టన్నుకు ఇవ్వడం జరిగింది. ట్రయిమెక్స్, ఐ.బి.సి. సంస్థలు ఏవైతే తీసుకుని వెళ్లడానికి వున్నాయో అందులో

ఐ.బి.సి. పూర్తిగా తీసుకువెళ్ళింది. ట్రయిమెక్స్ పూర్తిగా తీసుకువెళ్లలేదు. దాదాపు 25 వేల టన్నులు అక్కడ వున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ కాంట్రాక్టులు ఎప్పుడైతే పూర్తి అవుతాయో ఆ తరువాత విధానాన్ని మార్చుకుని బైరైటీల ద్వారా లాభాలను ఆర్జించుకోవాలని, ఎ.పి.ఎం.డి.సి.కి మరింత లాభాలు వచ్చేవిధంగా 1996 ఫిబ్రవరిలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో నిర్ణయించుకుని ఎం.ఎం.టి.సి. వారితో చర్చలు చేయాలని నిర్ణయించారు. ఈ ఎం.ఎం.టి.సి. అన్నది భారత ప్రభుత్వ సంస్థ. ఇది వేలాది కోట్ల రూపాయల టర్నోవర్‌తో అన్నిరకాల ఖనిజాలను ఎక్స్‌పోర్ట్ చేస్తున్నది. వీరిని అప్రోచ్ అయినప్పుడు మొదట్లో అంత శ్రద్ధ చూపించలేదు. కొద్ది మాసముల తరువాత ఇది చేస్తామని అన్నారు. వీరు దీనికిగాను 6 పర్సెంట్ ఇవ్వమని కోరడం జరిగింది. కనీస ధర 28, 30, 33 డాలర్స్ అంటున్నారు. ఎంత అవకాశం వస్తే అంత తీసుకుందామని అనుకున్నాము, అంతేకాని 28 డాలర్లకే నిర్ణయం జరుగలేదని మనవి చేస్తున్నాను. జింపెక్స్ సంస్థకి అవకాశం ఇవ్వలేదని గౌరవ సభ్యులు చెప్పారు. ఈ బైరైటీస్‌కి టెండర్స్ పిలిచినపుడు ఈ సంస్థవారు రేటు అతి తక్కువ కోట్ చేయడం కానీ, లేకపోతే ఇ.ఎం.డి.లు పే చేయకుండా టెండర్లు కావాలనీ, డీఫాల్టర్స్‌గా మిగిలిపోయారు. కానీ రెగ్యులర్ బిడ్డర్‌గా ఎక్కడా మిగలలేదు, రెగ్యులర్ బిడ్డర్‌గా వున్న రోజులలో అతి తక్కువ అమౌంటు ఆఫర్ చేస్తున్నారు. కాబట్టి వారికి ఆ అవకాశం లేదు. కావాలంటే ఆ వివరాలు గౌరవ సభ్యులకు తెలియజేస్తాను. కాంట్రాక్టులో ఎప్పుడైనా ఎక్కువ బిడ్ చేసిన వారికి కన్ఫరం చేసిన తరువాత వీరు వచ్చి వారు ఇచ్చేదానికంటే ఎక్కువ ఇస్తామని అంటారు. చూసే వారికి ఎట్లా వుంటుందంటే వీరు ఎక్కువ అమౌంట్ ఇస్తామన్నా వీరిని యాక్సెప్ట్ చేయడం లేదన్న విధంగా వుంది. ముఖ్యమంత్రి గారు కూడా ట్రాన్స్‌పరెంట్‌గా వున్నారు. జులై, అగస్టు, సెప్టెంబర్ నెలలలో కాంట్రాక్టు మొదలుపెట్టాలి. జింపెక్స్ వారు కోర్టుకు వెళ్లడం వల్ల కోర్టులో ఫైనలైజ్ అయ్యేవరకు మీరు ఎం.ఎం.టి.సి.కి వెళ్లడానికి వీలు లేదని, థర్డ్ పార్టీతో మాట్లాడడానికి వీలు లేదని, మాకు చెప్పకుండా మీరు ఏ యాక్టివిటీ చేయడానికి వీలు లేదని ఎ.పి.ఎం.డి.సి. పైన వున్న అంశల వల్లనే చేయలేకపోయాము. ఏమాత్రం అవినీతికి ఆస్కారం లేకుండా ఈ కార్యక్రమాన్ని కోర్టు జడ్జిమెంట్ రాగానే విధాన నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డాలర్ డీ వాల్యుయేషన్ గురించి చెప్పారు. ఈ కార్యక్రమం మొదలైనాక 1994 జనవరి వరకు డాలర్ డీవాల్యుయేషన్ జరుగలేదు. డాలర్ రూపీ డీ వాల్యుయేషన్‌లో ఎ.పి.ఎం.డి.సి.కి నష్టం రాలేదని కూడా తెలియజేస్తున్నాను. ఎ.పి.ఎం.డి.సి. గత నాలుగైదు సంవత్సరాలుగా చేసిన యాక్టివిటీల వల్ల లాభాల బాటలోనే నడుస్తోంది. ట్రయిమెక్స్ కానీయండి, ఐ.బి.సి. కానీయండి, రాజకీయాలు మాట్లాడుతున్నారు. రాజకీయాలలోకి నేను వెళ్లడం లేదు. రాజకీయాలలోకి వెళ్లాలంటే ఇప్పుడే కాదు. 1978వ సంవత్సరం వరకు ఇది జేబులో సంస్థగా నడుపుకున్నారు. అది ఎవరో నేను చెప్పాల్సిన అవసరం లేదు. లీజ్, సబ్ లీజు అని లేకుండా అందరూ జేబు సంస్థగా

వాడుకున్నారు అనేది మీకందరకు తెలుసు. 1975 నుంచి ఎ.పి.ఎం.డి.సి. స్థానంలోకి వచ్చి ఈ లీజింగ్, సబ్ లీజింగ్ తీసుకున్నప్పుడు, 1989వ సంవత్సరం వరకు కూడా ఎ.పి.ఎం.డి.సి.ని 'తొక్కి'పెట్టి ప్రయోజనాలు పొందింది ఎవరో కూడా మీకు చెప్పక్కరలేదు. 1989 నుంచి 1993 వరకు సీల్డ్ టెండర్స్ ద్వారా బైరైటీస్ ఆక్షన్ జరుగుతోంది. 1993లో జరిగిందే ఆఖరి టెండర్. ఓపెన్ సీల్ టెండర్‌లో ఆక్షన్ నిర్వహించమని శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు చెప్పారు. ఈ ఇష్యూ సులభంగా పరిష్కారమౌతుందని చెపుతున్నాను. ఎం.ఎం.టి.సికి ఇప్పటికీ ఏది కన్‌ఫరం ఏమి చేయలేదు. ఈ బెరైటీస్‌కు వున్న డిమాండ్ దృష్ట్యా మూడు లక్షల టన్నులు సంవత్సరానికి ఎక్స్‌పోర్ట్ చేస్తే మనకు వున్న ఆదాయం పెంచుకోవడానికి అవకాశం వుంది. మూడు లక్షల టన్నుల నుంచి 10 లక్షల టన్నుల వరకు పెంచుకోవచ్చు. దీనివల్ల లాభం పెంచుకోవచ్చు. ఉత్పత్తిని పెంచుకోవాలి, ఎం.ఎం.టి.సి. వారికి కన్‌ఫరం కాకపోయినా సిక్స్ పర్సెంట్ కమీషన్‌తో వివిధ ఏజన్సీలు ఎక్స్‌పోర్ట్‌కి అవకాశం వున్నప్పుడు ఎవరు రేటు ఎక్కువ ఇస్తే వారికి ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నాము. మన ఇష్టమైన వారికి, ఆశ్రితులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకోలేదని ఇటువంటిది జరుబోదని కూడా తెలియజేస్తున్నాను. ఈ బైరైటీస్ ఎక్స్‌పోర్ట్ చేయడంకోసం ఎం.ఎం.టి.సి.కి ప్రపోజల్స్ ఇచ్చాము. మీ ద్వారా ఏదైనా మంచి రేట్లు వచ్చినట్లయితే దాని ద్వారా తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. జింపెక్స్, ట్రయిమెక్స్, ఐ.బి.సి. ఎవరైనా సీల్డ్ టెండర్లు ఇవ్వండి. కోర్టులో కేసు పరిష్కారమైన తరువాత సీల్డ్ టెండర్లు ఇస్తే సీల్డ్ టెండర్స్ ద్వారా ఆక్షన్ రేటు వస్తుందా? ఎం.ఎం.టి.సి. ద్వారా రేటు వస్తుందా? అన్నది ఆలోచించి మినరల్స్ అమ్ముతాము. వ్యక్తిగత ప్రయోజనాలతో, వ్యక్తిగత ఆసక్తితో ఎవరికీ ఇచ్చేది లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజు దుబాయికి వెళ్లారని చెబుతున్నారు. అంతకుముందు గౌరవ ముఖ్యమంత్రులు ఎంతోమంది అమెరికాకు వెళ్లారు. అక్కడ సన్మానాలు, విందులు అన్నీ చేసిన సందర్భాలు వున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెట్టే ఏ వ్యక్తికీ ఈ లాభాలు చేకూర్చి పెట్టే ప్రశ్న లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

3.10 మ.

*ఛైర్మన్:-* వారు చెప్పవలసిందంతా చెప్పారు.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* ఈ మినరల్‌ను ఎక్స్‌ప్లోర్ చేయడానికి, మినరల్‌ను అమ్ముకోవడానికి, ఎం.ఎం.టి.సి. కాదు. కేవలం సీల్డ్ టెండర్స్‌కోసం కాకుండా మూడవ ప్రత్యామ్నాయం కోసం కూడా మేము ఆలోచిస్తున్నాము. ఎందుకంటే ఈ విలువైన ఖనిజం 75 మిలియన్లు అయిపోయిన తరువాత దొరకదు. కాబట్టి ఏదో మినరల్‌ను అమ్ముకుంటే వచ్చే డబ్బుకన్నా, దీనిని మోడ్రనైజ్ చేసే పద్ధతిలో ఇండస్ట్రియల్‌గా మనం చేసే ఫినిష్ గూడ్స్ వల్ల వచ్చే డబ్బు, ప్రయోజనాలు మనకు ఎక్కువ. దానిమూలంగా వచ్చే ఎంప్లాయిమెంట్ ప్రొటెక్షన్ ఎక్కువ. కాబట్టి ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు అప్రోచ్ క్రింద వాల్యూ ఎడిషన్ గానీ, డిప్రెసియేషన్ గానీ చూడాలి. వాటిని చూసినప్పుడు ఈ ఖనిజం నుండి కేవలం లాభం

పొందడానికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ టాక్స్, ఉపాధి వంటి ఎన్నో ఉపయోగాలు వుంటాయి. కాబట్టి దానికి ప్రత్యామ్నాయాలు తప్పకుండా చూడాలి. ఎట్టి పరిస్థితులలోనూ రాజీపడే ప్రసక్తి లేదు. గతంలో హౌస్ కమిటీని వేయడం జరిగింది. రెండుసార్లు వేశారు. ఒకసారి శ్రీ బి. శేషశయనారెడ్డి ఛైర్మన్‌గానూ, రెండవసారి శ్రీ కె. విద్యాధరరావు గారు ఛైర్మన్‌గా పనిచేశారు. దానివల్ల అదనపు ప్రయోజనాలు ఏమీ ఏర్పడలేదు. కనుక హౌస్ కమిటీ అవశ్యకత లేదు. ప్రతి చిన్న విషయానికి హౌస్ కమిటీ వేయడం వల్ల గౌరవ సభ్యుల హుందాతనానికి భంగం కలిగించలేము. అవసరం అయితే అవినీతి గురించి ఏమైనా వుంటే చెప్పండి. దుర్వినియోగం గురించి చెప్పండి. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

(అంతరాయం)

(హౌస్ కమిటీని డిమాండ్ చేస్తూ గౌరవ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు పోడియం వద్దకు వెళ్లారు)

*ఛైర్మన్:-* సీనియర్ లెజిస్లేటర్స్, మీ అందరికీ ప్రొసీజరు బాగా తెలుసు. ప్లీజ్... ప్లీజ్...

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* గౌరవ సభ్యులు అడిగిన ప్రతి విషయానికి నేను సమాధానం చెప్పాను. ఇంకా ఏదైనా సమస్య వుంటే అడగండి సమాధానం చెవుతాను. అంతేతప్ప అనవసరంగా హౌస్ కమిటీ వద్దు.

(అంతరాయం)

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* మీరిచ్చిన సమాధానం మాకు సంతృప్తికరంగా లేదు.

*శ్రీ కె. విద్యాధరరావు:-* వారిని సూచనలు చేయమనండి. హౌస్ కమిటీ ఎందుకు? ఇదివరకే రెండుసార్లు వేశారు. దానివల్ల ప్రయోజనం కలుగలేదు.

*శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* అధ్యక్షా, నేను మంత్రి గారికి స్పెసిఫిక్‌గా చెప్పాను. 17.1.1994 నుంచి 31.7.1996 వరకు మూడు కోట్ల 95 లక్షల 92 వేల 400 రూపాయలు అందులో నష్టం వచ్చిందని క్లియర్‌గా కంప్యూటరైజ్డ్ పేపర్స్ వారికి పంపించాను. ఇప్పుడు తప్పు ఎవరు చేశారు అన్నది ప్రశ్న కాదు. దానికి నష్టాలు వచ్చాయి. మీకు చిత్తశుద్ధి వుంటే, మీ హ్యాండు క్లియర్‌గా వుంటే హౌస్ కమిటీ వేయండి. ఒక నెల లోపు రిపోర్టు తెప్పించండి.

*శ్రీ కోడెల శివప్రసాదరావు:-* మీకు చిత్తశుద్ధి వుంటే జింపెక్స్ కంపెనీ గురించి చెప్పండి.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* మీరు ఎంక్వయిరీ చేయించుకోండి. నేను ఓపెన్‌గా చెవుతున్నాను. మీరు సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయండి.

*శ్రీ కోడెల శివప్రసాదరావు:-* గౌరవ సభ్యులు రాజకీయలకోసం ఏదో అంటున్నారు తప్ప, మీరు ఛాంపియన్ ఆఫ్ ది జింపెక్స్ కంపెనీ.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* అధికారం మీ దగ్గర వుంది. అందువల్ల

ఎంక్వయిరీ వేయండి.

(అంతరాయం)

3.20 మ.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* హౌస్ కమిటీ వేయండి సార్.

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి:-* తప్పులు చేసిన వారు బయటకు రావాలి. హౌస్ కమిటీ వేయండి సార్!

*శ్రీ డి. చినమల్లయ్య:-* సి.బి.ఐకి అప్పగించండి.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* అధ్యక్షా, విద్యాధరరావు గారు కన్విన్స్ అవుతారని అనుకొంటాను. వారికి ఫిగర్ తెలియదు. ఇప్పుడు చూచారు కాబట్టి కన్విన్స్ అయి వుంటారు. ఈ ట్రాన్సాక్షన్‌లో 1994లో 2 కోట్లు, 95లో 3 కోట్ల 95 లక్షలు వచ్చిందని చెప్పారు.I think he is convinced. You request the Government to order for C.B.I. enquiry, otherwise have a House Committee. హౌస్ కమిటీ వేసి నెలరోజుల్లో రిపోర్టు ఇవ్వమనండి. మీవద్ద చిత్తశుద్ధి వుంటే హౌస్ కమిటీ వేయండి.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* జింపెక్స్ అసలు 5 వేల టన్నుల నామినేషన్ గురించి తీసుకున్నారు. స్పెషల్ గ్రేడ్ గురించి రు.720 చార్జి చేశారు. అలాంటివి మార్కెట్లో హోల్‌సేల్లో రిటెయిల్‌గా లక్షల టన్నులు కాంట్రాక్టుకు ఇవ్వడం జరుగుతోంది. మిగిలినవి స్క్రాప్ 4 వేల టన్నులు వాళ్లకు ఇవ్వడం జరుగుతోంది. ఇది కంపేర్ చేసినప్పుడు లక్షల టన్నుల ప్రాఫిట్ రావాలని అనడం లేదు. లాభాలు వచ్చే పద్ధతిలో మీ కంపెనీలు వుంటే బిడ్ చేయమనండి.

We are going to have open bid. For open bid we are prepared. Let them come prepared.

***Sri K. Vidyadhara Rao:-*** The Minister has agreed for open bid.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* ఓపెన్ టెండర్ పిలవండి. దీనిమీద హౌస్ కమిటీ వేయండి.

*ఛైర్మన్:-* గవర్నమెంట్ స్టాండ్ చెప్పిన తరువాత ఇక టైం వేస్ట్.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* ఓపెన్ టెండరుకు మేము ప్రిపేర్ అయ్యాము.

*శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-* జరిగిన నష్టానికి హౌస్ కమిటీ వేయమనండి.

(అంతరాయం)

*శ్రీ వంకా సత్యనారాయణ:-* అధ్యక్షా, వారు మా హక్కును హరింపజేయడం న్యాయం కాదు. మూడు గంటల వరకు కూర్చున్నాము. మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మేము ఊరుకుంటున్నాము. మా సమయం మీరు హరించడం ధర్మం కాదు.

*ఛైర్మన్:-* గవర్నమెంట్ స్టాండ్ ఇచ్చిన తరువతా కూడా ఎందుకు? కూర్చోండి.

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి:-* ఓపెన్ టెండర్ అనేది ఒక కండిషన్.

*శ్రీ వంకా సత్యనారాయణ:-* మేము డిమాండ్ చేయగలం. ఫోర్స్ చేయలేము.

*శ్రీ కె. విద్యాధరరావు:-* అవినీతి జరిగిందని అన్నారు. దానిని నిర్మూలించడానికి ఓపెన్ టెండర్స్ అడిగారు. ఇంకా హౌస్ కమిటీ అవసరం ఏమిటి?

*శ్రీ వంకా సత్యనారాయణ:-* మీరు రూలింగ్ ఇవ్వాలి సార్. When the Government is not in a position to accept for a House Committee then you give a ruling.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* సీల్డ్ టెండర్స్ ద్వారా చేస్తే ఇష్యూ సాల్వ్ అవుతుందని అన్నారు. దానికి ఎగ్రీ అయ్యాను. ఎం.ఎం.టి.సి. ద్వారా గానీ సీల్డ్ టెండర్స్ ద్వారా గానీ ఏది ఎక్కువ వస్తే దానికి పోదాము అని చెబుతున్నాను.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రా రెడ్డి:-* ఇక్కడ మంత్రిగారికి థ్యాంక్స్ చెప్పాలి. ఓపెన్ టెండర్ కానీ, సీల్డ్ టెండర్ కానీ గ్లోబల్ టెండర్ కానీ ప్రిపేర్డ్ అన్నారు. నేనేమి అంటున్నానంటే గత సంవత్సరం 3 కోట్ల 95 లక్షలు హ్యాంకి ప్యాంకి డీల్‌వలన నష్టం వచ్చింది. దీనిని ఎంక్వయిరీ చేయడానికి హౌస్ కమిటీ అడిగాము. రాబోయేదానికి స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇచ్చారు. గతంలో జరిగిన నష్టానికి, మంత్రిగారు రూపీ డీవాల్యూయేషన్ వలన నష్టం జరగలేదని అన్నారు. డీవ్యాల్యూ అయితే 2 సంవత్సరాలకు డబ్బు పెరుగుతుంది. కార్పొరేషన్‌కు 2 కోట్ల డబ్బు వస్తుంది. అందుకు హౌస్ కమిటీ వేయండి. ఒక నెలలో హౌస్ కమిటీ నుండి రిపోర్టు వస్తుంది.

***Dr. Kodela Siva Prasada Rao:-*** I said clearly.

***Dr. D.L. Ravindra Reddy:-*** You are not aware of fact that the rupee was devalued, and in the process we lost Rs.2 crores.

గత సంవత్సరం గానీ ఈ సంవత్సరం గానీ డీవాల్యూ అయిన ఎమవుంట్ ఎ.పి.ఎం.డి.సి.కి ఇవ్వాలని వుంది. దీనివలన రెండు కోట్లు నష్టం వచ్చింది. దయచేసి ప్రెస్టేజ్‌కి వెళ్ళకుండా హౌస్ కమిటీ వేయండి.

*ఛైర్మన్:-* నర్టన్ టైం ఇవ్వడం జరిగింది. ఇంక కూర్చోండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రా రెడ్డి: రూపీ డీవాల్యూ కావడం వలన సంవత్సరానికి రెండు కోట్లు నష్టం వస్తుంది. అవిధంగా మొత్తం 4 కోట్లు వుంది. ఎగ్రిమెంట్‌లో క్లాజ్ వుంది చూడండి.

You kindly see the agreement.

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి:-* అధ్యక్షా, మేము అడిగినవి రెండు ఒకటి ఓపెన్ ఆక్షన్. లోకల్ టెండర్స్ లేకపోతే సీక్రెట్ టెండర్స్ పెడతామని అన్నారు సంతోషం. 3 కోట్ల 95 లక్షలు ఎ.పి.ఎం.డి.సికి నష్టం వచ్చినందున దీనికి బాధ్యులను కనుక్కోవడానికి హౌస్ కమిటీ వేయమని అడిగాము. పదే పదే అడిగినా మంత్రిగారు

సరైన సమాధానం ఇవ్వడం లేదు. దీనికి నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(పి.డి.ఎఫ్.కు చెందిన గౌరవ సభ్యుడు శ్రీ ఆర్. దామోదర రెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు.)

3.30  మ. *శ్రీ బద్దం బాల్‌రెడ్డి*:- మాకు అవకాశం ఇవ్వండి...

*ఛైర్మన్*:- ఇప్పటికే చాలా టైం అయింది, ఇంపార్టెంట్ ఇష్యూస్ వున్నాయి...

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి*:- ఒక్క విషయం అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు 1.2.95 నుంచి 1.4.96 వరకు 3 కోట్ల 95 లక్షలు అంటే సుమారు 4 కోట్లు నష్టం వచ్చింది. ఈ నష్టం ఎవరి వల్ల వచ్చింది? అందుకు కారకులు ఎవరు? ఈ విషయాన్ని తేల్చడానికి హౌస్ కమిటీని వేయమంటున్నాం.

*ఛైర్మన్*:- గవర్నమెంట్ స్టాండ్ చెప్పిన తరువాత మళ్లీ రిపిటేషన్ ఎందుకు?...

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి*: ఈ కార్పొరేషన్ మూతపడితే ప్రభుత్వానికి మంచిదా? మీరు సీల్డ్ టెండర్సో, ఓపెన్ టెండర్సో, గ్లోబల్ టెండర్సో - ఏవిధంగానైనా చేయండి. కార్పొరేషన్‌కు నష్టం రావడానికి కారకులు ఎవరో తేల్చడానికి హౌస్ కమిటీని వేయండి. హౌస్ కమిటీని వేస్తారో లేదో చెప్పమనండి, మేము కూర్చుంటాం...

*ఛైర్మన్*:- గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో స్పష్టంగా చెప్పింది కదా?...

*శ్రీ పి. రామస్వామి (మహరాజ్‌గంజ్)*:- నథింగ్ ఈజ్ ఫ్రం ది గవర్నమెంట్...

*ఛైర్మన్*:- క్లియర్‌గా చెప్పారు...

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు*:- అధ్యక్షా, చెప్పాను, మళ్లీ చెపుతున్నాను, 3 కోట్ల 95 లక్షల రూ.ల నష్టం అనేది లేదు. ఊహాజనితం అది. మన మినరల్ మన దగ్గరే వుంది. దానిని ఎప్పుడు డబ్బు వస్తుంది కాబట్టి ఈరకమైన ఊహాజనిత ప్రశ్నలకు సమాధానం చెప్పడం కష్టం. నేను చెప్పాను. టెండర్స్ కూడా సీల్డ్ టెండర్స్ అన్నాను, ఏది ఎక్కువ అయితే దానికి పోతాం...

*ఛైర్మన్*:- నెక్స్ 304...

*శ్రీ వంకా సత్యనారాయణ*:- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో...

(అంతరాయము)

*శ్రీ ఎం. కోదండరెడ్డి*:- అధ్యక్షా, ఒక్క నిమిషం...

*శ్రీ బి. వెంకటేశ్వరరావు*:- అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య వల్ల 3 కోట్ల 95 లక్షల రూపాయలు నష్టం వచ్చిన మాట నిజమా, కాదా అనేది ఒక్కటి క్లారిఫై చేయమనండి...

*శ్రీ జక్కా వెంకయ్య*:- దాదాపు 4 కోట్ల ఆదాయం రావలసింది పోయింది అంటే నష్టం వచ్చినట్లే కదా? దానికి ఎవరు కారకులు?...

*శ్రీ వంకా సత్యనారాయణ*:- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో...

(అంతరాయము)

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా...

*ఛైర్మన్:-* ప్రభుత్వం తన స్టాండ్ ఏమిటో స్పష్టం చేసింది, నెక్స్ట్ 304 తీసుకుంటున్నాను, కోఆపరేట్ చేయండి...

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* మాకు మైకే ఇవ్వరు, మైక్ దొరికాక మీరు మాట్లాడితే ఎలా? సర్, కామ్రేడ్ సత్యనారాయణ గారు దయచేసి మాతో సహకరించాలి. హౌస్ కమిటీ వేయమని ప్రభుత్వాన్ని అందరూ డిమాండ్ చేస్తున్నారు. రెండు విషయాలు రవీంద్రారెడ్డి గారు చాలా స్పష్టంగా చెప్పారు. 3 కోట్ల 95 లక్షల రూపాయలు గతంలో నష్టం జరిగింది.

(అంతరాయము)

విద్యాధరరావు గారికి కోడెల శివప్రసాదరావు గారికంటే చాలా బాగా తెలుసు, అందువల్లే వారు కల్పించుకుని హౌస్ కమిటీకి ఒప్పుకొనవలసి వుండింది. విద్యాధరరావు గారు ఎందుకు వెనక్కి పోతున్నారు? మేము 3 కోట్ల 95 లక్షల రూపాయల మేరకు నష్టం జరిగిందని ఎస్టాబ్లిష్ చేస్తూ దానికి సంబంధించిన కాగితాల్ని కూడా ప్రభుత్వానికి అందజేస్తే మీరు ప్రిస్టేజ్‌కు పోయి హౌస్ కమిటీకి ఒప్పుకోకుండా ఈవిధంగా తాత్సారం చేయడం మంచిది కాదు. ఇందులో ఏవుందని భయపడుతున్నారు? ఎందుకు మీరు కాపాడు తున్నారు? మా ప్రభుత్వం చాలా క్లీన్ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి గారు ప్రొద్దున ప్రకటన చేశారు, అలాంటప్పుడు హౌస్ కమిటీని వేయడానికి మీరు ఎందుకు జంకుతున్నారు? ఒకవేళ ప్రూవ్ చేయకపోతే, ఇందులో వాస్తవాలు లేకపోతే నేను రాజీనామా చేస్తాను, 3 కోట్ల 95 లక్షల రూపాయలు ప్రభుత్వానికి నష్టం జరిగిందని మేము ఎస్టాబ్లిష్ చేశాము, అవసరమైన కాగితాలు ఇచ్చాం. ఒకవేళ ప్రూవ్ చేయకపోతే నేను మా పార్టీ పక్షాన చెపుతున్నాను, నేను నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి తయారుగా వున్నాను. మీరు హౌస్ కమిటీని వేయండి, ఎందుకు వెనక్కి పోతున్నారు? దీనిలో అధికారులకు, ముఖ్యమంత్రికి సంబంధం వుందని మేము ఎస్టాబ్లిష్ చేసిన తరువాత మీరు వెనక్కి పోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:-* కార్పొరేషన్‌కు రావలసిన 3 కోట్ల 95 లక్షల ఆదాయం పోయిందన్నారు, అంటే ఇది నష్టం కాదా? నష్టం వచ్చిందని సభ్యులు ఛాలెంజ్ చేస్తున్నారు. రాజీనామా కూడా చేస్తామంటున్నారు, అలాంటప్పుడు హౌస్ కమిటీని వేస్తే నష్టం ఏమిటో అర్థం కావడం లేదు.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* అధ్యక్షా, ఈ బెరైటీస్ మినరల్ అమ్మకపోవడంవల్ల వచ్చే ఆదాయం పోయిందన్నారు. మినరల్ మన దగ్గరే వుంది కదా? ఈవేళ కాకపోతే రేపైనా అమ్ముకోవచ్చు, అలాంటప్పుడు ఆదాయం రాదనేది లేదు కదా? గౌరవ సభ్యులు స్ట్రెస్ చేస్తున్నారు కాబట్టి వి ఆర్ ఆల్సో వెరీ క్లియర్ అండ్ క్లీన్. అందువల్ల ఫ్లోర్ లీడర్స్‌తో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసాతం, ఫైల్స్ అన్నీ చూరి

ముందు పెడతాం, అధికారులను ఆ సమావేశానికి పిలుస్తాం, మీ సమక్షంలో తేలుద్దాం...

(అధికారపక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

ఛైర్మన్:- ఎస్. రెండవ 304 తీసుకుందాం...

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:

### (2) పశ్చిమ గోదారి జిల్లాలో తాడిమళ్ల పి.హెచ్.సి.కి చెందిన డా. ఎమ్.శ్రీనివాస్ నాయక్‌ను నిడదవోలు ఎస్.ఐ. తీవ్రంగాకొట్టి వివస్త్రుడిని చేసి లాకప్‌లో పెట్టిన విషయమును గూర్చి.

*శ్రీ వంకా సత్యనారాయణ:-* అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులోని పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ తడిమల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌ను విపరీతంగా కొట్టి, బట్టలు విప్పి, చాలా హింస పెట్టారు. ఇది ఆగస్టు 30న జరిగింది. ఆయన గవర్నమెంట్ డాక్టర్ అని తెలుసు. అయినా ఇద్దరు కానిస్టేబుల్స్ ఆయననూ, ఆయన తమ్ముడు హరిబాబును - ఇద్దరినీ తాగివున్నారనే వంకతో బాగా కొట్టి స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఈలోగా వారిని తీసుకుపోయే ముందు సబ్ ఇన్‌స్పెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

(ఇంటరప్షన్)

3.40 మ. ఏం చెయ్యమంటారని అడిగితే ఎస్.ఐ. అన్నారు. ముందు పోలీస్ స్టేషన్‌కు తీసుకుని రమ్మని చెప్పారు. ఆ ఇద్దరు కానిస్టేబుల్స్ వారి ఇంటికి వెళ్ళి, ఆ ఎస్.ఐ.ని ఏం చెయ్యాలంటే పోలీసులు చెయ్యవలసిన పని చెయ్యమని ఆ ఎస్.ఐ. చెప్పారు. ఈరకంగా అక్కడకు తీసుకువచ్చిన తరువాత ఆ డాక్టరు బట్టలు విప్పి, విరగ్గొట్టారు. ఆ డాక్టరు ఎస్.టి. లంబాడీ. 4 గంటలకు ఎస్.ఐ. స్టేషన్‌కు వచ్చారు. వచ్చాక పాపం ఏం జరిగిందంటే ఇట్లా కొట్టారని డాక్టర్ చెప్పారు. దాని మీద ఆ ఎస్.ఐ. అన్నారు. "నీకు అర్థం అయిందా, వెంకటేశ్వరరావు అంటే ఎవరో" అన్నారు. దీనికి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటంటే ఈ ఎస్.ఐ. వెంకటేశ్వరరావు ఒక కేసు సందర్భంలో హత్యా, ఆత్మహత్యా అనేది వస్తే ఈ డాక్టర్ పోస్ట్‌మార్టం చేశారు. ఆ కాపీని డైరెక్టుగా తమకు కావాలని ఎస్.ఐ. అంటే డిపార్ట్‌మెంట్ ద్వారా వస్తుంది, డైరెక్టుగా ఇవ్వడానికి వీలు లేదని అన్నారు.

ఛైర్మన్:- మీరు త్వరగా కంప్లీట్ చెయ్యాలి.

*శ్రీ వంకా సత్యనారాయణ:-* గంటల కొద్దీ మాట్లాడితే సమయం ఇచ్చారు. ఒక ఎస్.టి. డాక్టర్‌ని పోలీస్ స్టేషన్‌లో పెట్టి విరగగొడితే, జైలులో పెడితే, 20 రోజాల నుంచి అక్కడ సత్యాగ్రహాలు జరుగుతున్నాయి. వేలాదిమంది మహిళలు సత్యాగ్రహాలు

చేస్తున్నారు. సమయం ఇవ్వకపోతే ఎట్లా? గవర్నమెంటుకి అప్రతిష్ట. ఇద్దరు కానిస్టేబుల్స్ తీసుకుపోయి కొట్టిన తరువాత వచ్చి, ఎస్.ఐ. ఎవరో తెలిసిందా అని చెప్పి, ఆ ఎస్.ఐ. ఆ డాక్టరుతో స్టేట్‌మెంట్ రాయించుకున్నారు. ఎస్.ఐ. బాగానే చూశారని చెప్పి రాయించుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో తన్నిన తరువాత, నాలుగు గంటలు సెల్‌లో వేసిన తరువాత, స్టేట్‌మెంట్‌లో కానిస్టేబుల్స్ కొట్టిన మాట వాస్తవమే, అన్యాయం చేశారని చెప్పిన తరువాత బాగా చూశారు ఎస్.ఐ. అని ఆఖరికి వ్రాయించుకున్నారట. ఈ విషయం ఎక్కడయినా బయట పెడితే నీ సంగతి బయట పెడతా అంటూ, వెంకటేశ్వరరావు అంటే అర్థం అయిందా అని బెదిరించారు. తీరా ఆ డాక్టరు వెళ్లి గవర్నమెంట్ హాస్పటల్‌లో జాయిన్ అయినారు. ఈ విషయం గ్రామస్థులందరికీ తెలిసింది. వందల మంది వచ్చారు. డాక్టర్ వచ్చారు. ఎస్.ఐ. మళ్ళీ మోటార్ సైకిల్ మీద వెళ్లి ''ఏరా ఇంటికి వెళ్లమంటే, హాస్పటల్‌కు ఎందుకు వచ్చావు?'' అని ''నిన్ను అరెస్టు చేస్తాను, ఏం చేస్తావు'' అంటే గవర్నమెంట్ డాక్టర్ అడ్డం వచ్చారు. దెబ్బలు తగిలాయి, నేను ఇన్‌పేషంట్‌గా అడ్మిట్ చేసుకున్నారు. మీకు రైట్ లేదు, అరెస్టు చెయ్యడానికి వీలు లేదు అంటే ఆయన నోరు మూసుకున్నారు. ఇద్దరు కానిస్టేబుల్స్‌ని కాపలా పెట్టి వెళ్లారు. 15 రోజులు ఆ డాక్టర్‌కు అక్కడ ట్రీట్‌మెంట్ జరిగింది. రాజమండ్రి కూడా పంపారు. ఈ రకంగా గగ్గోలు జరిగింది. ఒక వర్గం అని కాదు, అన్ని వర్గాల ప్రజలు ఆందోళన చెందారు. ఆ డాక్టర్ ఎస్.టి. అయినప్పటికీ ప్రజల డాక్టర్. జబ్బు చేసిందంటే వాళ్ల ఇంటికి వెళ్లి వైద్యం చేస్తారు. ఆయన ఎం.డి. ఆయన తమ్ముడు కూడా ఎం.డినే. ప్రజల డాక్టర్ ఆయన. ఒక గవర్నమెంట్ డాక్టర్. ఈరకంగా ఎస్.ఐ. కానిస్టేబుల్స్ కుట్ర చేసి, తన మాట వినలేదని జైలులో వేసి కొడితే, మన గవర్నమెంట్ ఎట్లా స్పందించాలి? ఈ రోజుకీ సత్యాగ్రహాలు జరుగుతున్నాయి. రైతులు ట్రాక్టర్లు ఇచ్చి వేలాదిమంది స్త్రీలను పంపుతున్నారు. ఆ ఎస్.ఐ. గురించి చెప్పాలంటే ఇతనే తణుకులో వుండగా ఏం చేశారు? ఒక మునిసిపల్ మాజీ ఛైర్మన్‌ని అగ్రికల్చర్ లేబర్‌కు ఇళ్ల స్థలాలు ఇవ్వమని చెప్పినందుకు గాను భూస్వాములకు అనుగుణంగా ఆయనగారు పబ్లిక్ రోడ్డు మీద అతనిని చావగొట్టారు. ఆ ఎస్.ఐ. ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ మనిషి, అప్పుడు కాంగ్రెస్ వారున్నారు. కాంగ్రెస్ వారు తగవుకి వచ్చారు. ఐ.జిని పంపారు. ఐ.జి. ఆ ఎస్.ఐ. కల్‌ప్రిట్ అని రిపోర్టు ఇచ్చారు. ఇస్తే దానిని తొక్కిపెట్టారు. దానికి కారణం కాంగ్రెస్‌లో గల ముఠాలు అన్యాయంగా జరిగిన ఈ సంఘటనలో ఇంటర్‌ఫియర్ అయి, ఆ ఎస్.ఐ. మీద చర్య తీసుకోలేదు. అటువంటి కాంగ్రెస్‌కు అక్కడ ఏ గతి పట్టిందో ఆలోచించండి. ప్రజా సమస్యల పట్ల ఈవిధంగా పోలీసు వారు తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. ఆ ప్రాంతంలోనే పర్మిషన్ లేకుండా, ఆర్డర్ ఇవ్వకపోయినా ప్రసాద్ అనే ఇన్స్‌పెక్టర్ మొన్నటి రైతుల ఆందోళనలో కాల్పులు జరిపారు. దానిమీద ఎంత ఆందోళన వచ్చింది? మన ప్రభుత్వం ఏమయిపోయింది? ప్రభుత్వం కదిలిపోయింది. ముఖ్యమంత్రి గారే స్వయంగా వెళ్లవలసి వచ్చింది. ఓదార్చవలసి వచ్చింది. ఈ

నేపథ్యంలో ఈరకంగా ఒక ట్రయిమల్ డాక్టర్‌ని, గవర్నమెంట్ డాక్టర్‌ని, మీ డాక్టర్‌ని కొట్టి, జైలులో వేశారు. ప్రభుత్వం కదలలేదేమిటి? మీరు మాకు మిత్రులు. మేము మీ మిత్రులం. మీ మీద మాకు కక్ష లేదు. కానీ ప్రజానీకానికి వ్యతిరేకంగా చర్యలు చేస్తుంటే, ప్రభుత్వం యాక్ట్ చెయ్యకపోతే మనం ఏం అయిపోతాము? మీరు మునిగిపోతారు. మీతోపాటు మేము మునిగిపోతాము. మీరు మునిగిపోవాలని కోరుకోవడం లేదు. ఈనాడు ఇది రాజకీయం చేసి కొందరు అతడిని సేవ్ చేసేందుకు, ఆ ఎస్.ఐకి సంబంధం లేదని అన్నారు. స్టేట్ మెంట్ చదవండి, ఎంత అన్యాయంగా వుందో? ఒప్పుకున్నారు. ఎంక్వయిరీ వేశారు. కానిస్టేబుల్స్ కొట్టారని ఒప్పుకున్నారు. సస్పెండ్ చేశామన్నారు. కానిస్టేబుల్స్‌కి అంత ధైర్యం వుంటుందా? ఒక గవర్నమెంట్ డాక్టర్‌ని పర్మిషన్ లేకుండా, ఏమీ అధికారం లేకుండా, డైరెక్షన్ లేకుండా, కన్నుకొట్టకుండా, కొడతారా? అతను పీపుల్స్ డాక్టర్ అని అందరికీ తెలిసిందే. అటువంటప్పుడు ఏం చెయ్యాలి? ఆ ఎస్.ఐని వెంటనే సస్పెండ్ చెయ్యండి. ఎంక్వయిరీ పెట్టండి. కేసు పెట్టండి. ఎంక్వయిరీకి వెళ్లినవారు ఈ రోజుకీ డాక్టర్ నుంచి ఎవిడెన్స్ తీసుకోలేదు. ఆ ఎస్.ఐ. హాస్పటల్‌కు వచ్చి త్రెటెన్ చేశారో లేదో తెలుసుకోండి. అప్పుడు వాస్తవం బయటకు వస్తుంది. ఆ ఎస్.ఐ. పాత్ర వుందో, లేదో తెలుస్తుంది. రిపోర్టులో అతని పాత్ర లేదన్నారు. ఇది అధర్మం, అక్రమం, అన్యాయం. అందుచేత జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యండి. ముందు వెంటనే ఎస్.ఐని సస్పెండ్ చెయ్యండి. తరువాత రుజువయితే డిస్మిస్ చెయ్యండి. ఈ రకంగా చెయ్యకపోతే ఉద్యమం చాలా ప్రమాద భరితంగా తయారవుతుంది. కొవ్వూరులో ఈయన హెడ్ డి.ఎస్.పి.గా వున్నారు. ఆ మహానుభావుడు గొడవలో అటూ, ఇటూ తిరిగి, ఒక ప్రయివేటు గెస్ట్ హవుస్‌లో మద్య నిషేధం బాగా అమలు చేసి, వళ్లు మరిచి, పడివుంటే, అతని సర్వీస్ రివాల్వర్ పోయింది. ఈ రోజుకీ దొరకలేదు. ప్రభుత్వానికి రిపోర్టు వచ్చింది. ఆయన క్రింద పనిచేసే ఎస్.ఐ. అక్కడే వున్నారు. ప్రసాద్ అక్కడే వున్నారు. ఈరకంగా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేవిధంగా పోలీస్ డిపార్ట్‌మెంట్ పని చేస్తోంది. ఈరకంగా ఎలవ్ చేస్తే ఏమయిపోతుంది?

(ఇంటరప్షన్)

*శ్రీ డి. నాగేందర్:-* అధ్యక్షా, సభలో కోరం లేదు.

*శ్రీ వంకా సత్యనారాయణ:-* ఎస్.ఐ.ని వెంటనే సస్పెండ్ చెయ్యండి. ఎంక్వయిరీ వెయ్యండి. ఈవిధంగా చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది. ఛాలెంజ్ చేస్తున్నాను. ముందు ఆ గవర్నమెంట్ డాక్టర్‌ని అడగండి. ఎస్.ఐ. త్రెటెన్ చేశారో లేదో అడగండి. అదొకటే ఎవిడెన్స్. ఆయనను మినహాయించి రిపోర్టు పంపుతున్నారు. ఆ ఎస్.ఐని సస్పెండ్ చేస్తారని, న్యాయ విచారణ చేస్తారని ఆశిస్తున్నాను. అప్పుడే న్యాయ సమ్మతంగా రియాక్ట్ అయినట్లు వుంటుంది.

(ఇంటరప్షన్)

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులంతా సభలో కోరం లేని విషయాన్ని ఛైర్మన్ గారి

దృష్టికి తెచ్చారు)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, అధికార పక్షం వారి సంఖ్య ఎంత? అక్కడున్నది ముగ్గురు సభ్యులు, ముగ్గురు మంత్రులు. ఇదెట్లా? ఒక స్వాతంత్ర్య సమరయోధుడు, ఒక సభ్యుడు ఒక ట్రయిబల్ గురించి మాట్లాడుతుంటే వినేవారు లేరా?

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- సభలో కోరం లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఉదయం గం. 8,30 నుంచి ఇప్పటివరకు కూర్చున్నాము. నాలుగు గంటలవుతోంది. ప్రభుత్వానికి బాధ్యత వుందా? ముగ్గురు మంత్రులు, ముగ్గురు సభ్యులే వుంటారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మూడు రోజుల క్రితం కాంగ్రెస్‌వారు ఒక్కరు కూడా లేరు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ప్రభుత్వానికి బాధ్యత వుండాలి. బాధ్యత లేదు. బై ఎలక్షన్స్‌లో ఏమవుతుందో అనేదే వుంది. 225 మందిలో మిగతావారు ఎక్కడకు పోయారు.

ఛైర్మన్:- ప్లీజ్, ప్లీజ్ కూర్చోండి.

శ్రీ పి. రామస్వామి:- కోరం లేకుండా ఎట్లా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- చీఫ్‌విప్ గారు లేరు. మంత్రులు లేరు. శాసనసభ్యులు లేరు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ. ప్రవర్తన విషయంలో హోం మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ డాక్టరుతో "నాతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించారు" అని వ్రాయించుకున్నారు. ఆ గతిత ఎందుకు వచ్చింది అనేది అర్థం చేసుకోవాలి. ఆ ఎస్.ఐ.కి శిక్ష వేయాలి. ఆయన సలహాతో, ఆయన సహకారంతో,

3.50 ఆయన ఆదేశంతో దౌర్జన్యం చేసినట్లు స్పష్టంగా వుంది. కాబట్టి మంత్రి గారు
మ. ఆలోచించాలి. ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా మర్యాదపూర్వకంగా ప్రవర్తన చేశారని వ్రాయించుకుంటారా? దీనిని బట్టి స్పష్టంగా అర్థం అవుతున్నది. ఎస్.ఐని సస్పెండ్ చేయండి. విచారం చేయించండి. అతనిపై కేసు రిజిస్టర్ చేయండి. న్యాయం కలుగుతుంది. గవర్నమెంటు డాక్టరు మీద ఆవిధంగా దౌర్జన్యం జరిగితే మనం చూస్తూ పూరుకుంటే, చర్య సరిగా జరక్కపోతే అది గవర్నమెంటుకే అప్రతిష్ఠ.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, ఆగస్టు 29-30 మధ్యరాత్రి డాక్టర్ ఎం.శ్రీనివాస నాయక్, తాడిమళ్ల పిహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్. అతనితోబాటు డాక్టర్ హరిబాబు అతని సోదరుడు నిడదవోలులో పని చేస్తున్నారు. ఇద్దరూ అన్నదమ్ములు. గిరిజనులు. ఇద్దరూ కలిసి నిడదవోలు సెంటర్‌లో టీ త్రాగడానికి వెళ్లారు. ఆరోజు వారింట్లో శ్రీమంతం ఫంక్షన్ వుంది. పొద్దుపోయింది. పాలు లేకపోతే టీ త్రాగడానికి సెంటర్‌కు స్కూటర్‌పైన వెళ్లారు. బీటు కానిస్టేబుల్స్ మీరెవరని అడిగితే డాకర్

విషయం: (?) పశ్చిమ గోదావరి జిల్లా ...
... కు చెందిన డా. ఎం. శ్రీనివాస నాయక్‌ను
నిడదవోలు ఎస్.ఐ. తీవ్రంగా కొట్టి పోలీసు లాకప్‌లో
పెట్టిన విషయమును గూర్చి.

నాయక్‌ని కొడుతున్నారని ... న్నానని చెప్పడం జరిగింది. వారు వెంటనే రియాక్ట్ అయ్యి కులం పేరు పెట్టి ... లంజకొడుకా అని తిట్టి, ఈ రాత్రి ఇక్కడ మీకేం పని, టీ ... అని తిడుతుండగా ఇంకో అతను పక్కనే వున్న క్యాంటీన్‌కు పోయి అక్కడ నుంచి ఎస్.ఐకు ఫోన్ చేశారు. ఎస్.ఐ. ఏమి చెప్పారో ఏమిటో వెంటనే వారు వచ్చి నానా దుర్భాషలాడి లాఠీతో కొట్టుకుంటూ రిక్షాలోవడేసి కులం పేరు పెట్టి తిట్టి XXX

ఛైర్మన్:- అన్‌పార్లమెంటరీ వాడవద్దు. ఆ పదమును ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అన్ పార్లమెంటరీ అయినా కూడా జరిగింది మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

(అంతరాయం)

***Chairman:-*** It is not parliamentary.

***Sri P. Ramaswamy:-*** Sir, what language in which they speak? They use filthy language. It has become common on their part.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అక్కడ వాడిన భాష చెప్పకపోతే ఎలా? అన్ పార్లమెంటరీ అని నాకూ తెలుసు. ఏ పోలీసును విచారించినా మొదట్టమొదటగా వాడే పదం, వారు వాడే భాష అదే. ఆ పదం వచ్చిన తరువాతే ఇంకో మాట మాట్లాడతారు. అక్కడ నుంచి కొట్టుకుంటూ పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయారు. బాగా కొట్టి పోలీసు స్టేషన్‌కు వెనుకే ఎస్.ఐ. ఇల్లు వుంటుంది. ఎస్.ఐ. ఏమి విచారించారో మళ్లీ వచ్చి వారి ఒంటి మీద వున్న బట్టలు ఊడదీసి 1 గంట నుంచి 4 గంటల వరకు చితకబాదారు. వళ్లంతా వాపు వచ్చింది. లేవలేని పరిస్థితిలో, మాట్లాడలేని పరిస్థితిలో వున్నారు. అప్పుడు ఎస్.ఐ. నెమ్మదిగా వచ్చి నా తడాఖా ఏమిటో తెలిసిందా, నేను ఒక కేసులో పోస్ట్‌మార్టం ఇవ్వమంటే నన్ను లక్ష్యపెట్టకుండా వుంటారా? నర్రా వెంకటేశ్వరరావు అంటే ఏమిటో, నా సంగతి ఏమిటో తెలిసిందా అని ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడి మళ్లీ మీరు నా మీద కంప్లయింట్ చేసే అవకాశం వుంటుంది అని మీరు ఇక్కడే నేను ఏమీ అనలేదని వ్రాయమని, మర్యాదగా చూశారని వ్రాయమని వ్రాయించుకున్నాడు. దెబ్బలు తగిలి, లేవలేని స్థితిలో భయపడిపోయి వున్నారు. తెల్లవారి 4 గంటలకు ఇద్దరు డాక్టర్లు ట్రైబల్స్ అనే ఉద్దేశ్యంతో చిన్న చూపుతో వారికి కావలసిన విధంగా గతంలో ఆత్మహత్య అని అనుమానం వున్న కేసులో అతనికి అనుకూలంగా పోస్ట్‌మార్టం రిపోర్టు ఇవ్వనని చెప్పినందుకు కోర్టుకు ఇస్తానని చెప్పినందుకు అది దృష్టిలో పెట్టుకుని కావాలని కానిస్టేబుల్స్‌ను పంపించి కొట్టించి చాలా నీచాతి నీచంగా తిట్టి ఆ తరువాత వ్రాయించుకుని పంపించారు. ఆ పరిస్థితిలో హాస్పిటల్‌కు పోయి ట్రీట్‌మెంట్ తీసుకుంటుంటే మళ్లీ వీరి మీద కంప్లయింట్ ఇస్తారేమోనని దీని మీద ఏమయినా తతంగం జరుగుతుందేమోనన్న ఆలోచనతో హాస్పిటల్‌కు పోయి ఆ ఎస్.ఐ. డాక్టర్లను

---

XXX - Expunged as orderd by the chair

థ్రెట్ చేశారు. హాస్పిటల్‌లో అడ్మిట్ అయి వుంటే వారు మళ్లీ వచ్చి ఏదయినా కంప్లయింట్ ఇస్తారని అమానుషమైన ఆలోచనతో వుండి వారిమీద పగవట్టి వున్నాడు. గిరిజనులు అన్న ఆలోచనతో, చిన్నచూపుతో ఈవిధంగా చేయడం జరిగింది. ఇతని చరిత్ర మీకు తెలుసు. పెద్దలు వంకా సత్యనారాయణ గారు చెప్పినట్లు గతంలో మాజీ ఛైర్మన్ గారిని కూడా అదే మాదిరిగా అమానుషంగా కొట్టి దౌర్జన్యం చేశారు.

(బెల్)

ఇంకా వుంది చెప్పనివ్వండి. వేరే ల్యాండ్ విషయంలో కూడా బి.సి., ఎస్.సి, ఎస్.టి.లను అమానుషంగా కొట్టారు. నా యొక్క డిమాండ్ అతనిని వెంటనే సస్పెండ్ చేయాలి. అతని మీద న్యాయ్య విచారణ చేయాలి. ఈ ప్రభుత్వానికి హరిజనులు, గిరిజనుల మీద ప్రేమ వుంటే అభిమానం వుంటే తప్పనిసరిగా న్యాయ విచారణ జరిపించండి. స్వతంత్రం వచ్చి 50 సంవత్సరాలయింది. ఇప్పటికి కూడా ఇప్పటికి ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరుగుతున్నాయి. ఇద్దరూ డాక్టర్లు.

ఛైర్మన్:- ప్లీజ్ కో ఆపరేట్ చేయండి. మీకే కాదు. అందరికీ చెబుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- నన్ను కన్‌క్లూడ్ చేయనివ్వండి.

శ్రీ పి. రామస్వామి:- అందరి సభ్యులకు చెప్పండి. కో ఆపరేట్ చేయమని. మాకే ఎందుకు చెబుతారు? ట్రెజరీ బెంచెస్ వారికి కూడా చెప్పండి.

ఛైర్మన్:- అందరికీ చెబుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ట్రైబల్ కాబట్టి నేను ఈ విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఈనాడు నిజంగా తప్పు చేసో దొంగతనం చేసో, డెకాయిట్ చేసో అయితే నేను చెప్పను. ఇక్కడ కూడా అన్యాయం చేస్తే ఎలా? నన్ను చెప్పనివ్వండి. మాట్లాడే అవకాశం ఇవ్వండి. ఇద్దరూ డాక్టర్లు. మెడికల్ ఆఫీసర్. వారికి తెలుసు. అంటే మీకు కూడా మా మీద ప్రేమ లేదా? నేను కూడా ట్రైబల్‌ని కాబట్టి డిమాండ్ చేస్తున్నాను. చిన్నచూపుతో కులం పేరు పెట్టి అన్యాయంగా, అరాచకంగా దౌర్జన్యంగా కొట్టడం తిట్టడం జరిగింది. హాస్పిటల్‌కు పోయిన తరువాత కూడా దౌర్జన్యం జరిగింది. ఎస్.ఐ. ప్రాబల్యంతో కానిస్టేబుల్స్ కొట్టడం జరిగింది. లేకపోతే కానిస్టేబుల్స్‌కు డాక్టర్లను కొట్టే ధైర్యం వుంటుందా? నా డిమాండ్ ఎస్.ఐని వెంటనే సస్పెండ్ చేయాలి. న్యాయ విచారణ జరిపించాలి. అతని మీద ఎస్.సి, ఎస్.టి. యాక్ట్ పెట్టి క్రిమినల్ కేసులు పెట్టాలని కోరుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ ఈ విషయం చాలా తీవ్రమైనది. హోం మంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే దీనిని ఏమీ లేదని చెప్పడానికి ఇద్దరు కానిస్టేబుల్స్‌తో సరిపెట్టుకునేదానికి కార్యక్రమం వుంది. మొన్ననే సభలో హోం మంత్రి గారు చెప్పారు. మానవ హక్కులకు సంబంధించి పోలీసు వారికి పాఠాలు చెబుతున్నామన్నారు. ఇవేనా మీరు నేర్పుతున్న పాఠాలు. సామాన్య పౌరులు కాదు. ప్రభుత్వ ఉద్యోగులు. ఆ వూళ్లో డాక్టర్లుగా వున్న ఇద్దరిని మీరు అనుమానాస్పదంగా

తిరుగుతున్నారని పట్టుకుపోయి పోలీస్ స్టేషన్‌లో వేసి కొట్టే పద్ధతి మానవ హక్కుల పాఠాలా? పౌర హక్కులు అందరికీ వున్నాయి. డాక్టర్లకే దిక్కు లేకపోతే సామాన్య జనాభాకు ఏవిధంగా రక్షణ వుంటుంది? ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ప్రభుత్వం విషయం చాలా తేలికగా తీసుకోవచ్చు. ఒక్కటే అంశం – గవర్నమెంట్ ఇచ్చిన సమాధానం మీకు చదివి వినిపిస్తాను. ''పోలీసు స్టేషన్‌కు వెళ్లిన సబ్-ఇన్‌స్పెక్టర్ డాక్టర్లను గుర్తించి, వారిని సమాధానపరిచి, సావధానంగా వారిని కూర్చీలో కూర్చోవలసిందిగా కోరారు. పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ డాక్టర్ పట్ల ఎంతో సభ్యతగా, సంస్కారవంతంగా ప్రవర్తించారు. కానిస్టేబుళ్ళ తరపున తాను క్షమాపణ తెలియజేస్తూ, వారికి టీ కూడా ఇచ్చారు. ఇదీ హోంమంత్రి గారి స్టేట్‌మెంట్. పోలీసు కానిస్టేబుల్స్ మాత్రం కొట్టారట డాక్టరును. ఎస్.ఐ. మాత్రం మహా గౌరవంగా మర్యాద చేసి ఏమీ అనలేదని వ్రాయించుకున్నారు. ఈ తమాషా వినండి. శాసనసభకే కాదు సభ్య సమాజానికే అవమానకరంగా వుంది. మొత్తంగా అవమానపడే పద్ధతిలో వుంది. ఇద్దరూ చదువుకున్నారు. డాక్టరు. ప్రభుత్వ ఉద్యోగులు. వారికే దిక్కులేకుండా పోతోంది. గిరిజనులైనా, హరిజనులైనా ఎవరయినా కాని కనీసం వారికి పౌర హక్కులున్నాయా? లేవా అని ప్రశ్న. కనీస మర్యాద పోయే. ఎవరు మీరు అంటే డాక్టర్లు అని చెప్పిన తరువాత కూడా పోలీసు స్టేషన్‌కు పట్టుకుపోయి బట్టలూడదీసి కొట్టారు. ఆ పద్ధతి ఏమిటి? మంత్రి గారిని చెప్పమని కోరుతున్నారు. ఈ స్టేట్‌మెంట్ ఇట్లా వ్రాయడం అలాగే చదవడం. ఈ పాఠాలేనా మీరు నేర్పించింది.
4.00 సా. ఒక దిక్కు-మరింత సర్కారు రిపోర్టు ఇస్తున్నది. ఆ చక్కదనం చూసి మనం సిగ్గుపడాలి. ఈ రిపోర్టును మనమే వ్రాసుకుని, మనమే చదువుకునే విధానం ఇది. ఈ విషయంలో తీవ్రంగా తీసుకుని విచారణ జరిపించవలసిన అవసరం వుంది. జ్యుడిషిల్ ఎంక్వయిరీ వేయండి. ఎస్.ఐని వెంటనే సస్పెండ్ చేయండి. అతడు నేరస్థుడు కాడు అని తేలిన తరువాత కావాలంటే కనకపు సింహాసనం మీద కూర్చోపెట్టండి. మాకు అభ్యంతరం లేదు. మెచ్చి మొలత్రాడు కట్టండి కానీ జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. వాస్తవమో, అవాస్తవమో తేల్చండని కోరుతున్నాను.

*శ్రీ పి. సింగన్నదొర (పోలవరం)*:- అధ్యక్షా...

(ఇంటరప్షన్)

*శ్రీ పి. రామస్వామి*:- అధ్యక్షా, ఆ డాక్టరును కొట్టిన విషయం హెల్త్ మినిస్టర్ గారి దృష్టికి రాలేదా? ఆయన హౌస్‌లోనే వున్నారు, చెప్పమనండి.

*శ్రీ పి. సింగన్నదొర*:- అధ్యక్షా,

*శ్రీ పి. రామస్వామి*:- అధ్యక్షా, డాక్టరును ఎస్.ఐ. కొడితే, హెల్త్ మినిస్టర్ గారికి సమాచారం వుందా?

(ఇంటరప్షన్)

ఛైర్మన్:- నేను హౌస్‌ను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి మరునాడు ఉదయం అనగా 28.9.96 ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను సాయంత్రం 4.02 గంటలకు వాయిదా పడింది.)

(ప్రతిపక్షాల సభ్యులందరూ మూకుమ్మడిగా పోడియం దగ్గర గుమిగూడి అర్ధాంతరంగా సభ వాయిదా వేయడం పట్ల తీవ్ర నిరసన తెలుపుసాగారు. అధికార పార్టీకి చెందిన మంత్రులు వారిని సమాధాన పర్చసాగారు).

(మొత్తం గౌరవ ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ మేరకు సభ తిరిగి సా.4.05 ని.లకు సమావేశమైనది)

(శ్రీ జి.అప్పల సూర్యనారాయణ అధ్యక్ష స్థానంలో వున్నారు)

(అప్పటికే వెల్‌లో వున్న సభ్యులందరూ 'ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి', 'సభ్యుల హక్కులను కాపాడాలని' నినాదాలు చేస్తూ ఎట్లా సభను వాయిదా వేసి పోయారని అడిగిరి)

4.05 సా.

ఛైర్మన్:- సభ్యులంతా తమ తమ స్థానాలకు వెళ్ళి కూర్చోవాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఇది చాలా అన్యాయం...

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, ఇది చాలా అన్యాయం...

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- యీ సంప్రదాయం ఎప్పుడు అయినా వుందా?

(ఈ సందర్భంలో ఇది అన్యాయం అంటూ శ్రీ ఆర్. దామోదరరెడ్డి అధ్యక్షస్థానం దగ్గరికి వెళ్లి ఛైర్మన్ గారితో వాగ్వివాదం చేసిరి)

శ్రీ ఆర్. దామోదరరెడ్డి:- మీరు అయినా గౌరవించాలి. మీకు కోపరేట్ చేస్తాము.

ఛైర్మన్:- అందరూ కూర్చోండి - రూలింగ్ ఇస్తాను, హౌసులో ఒకప్రక్క కోరం లేదంటున్నారు. కోరం లేకుండా వుండడం బాగా లేదని ఎడ్జరన్ చేశాము,

శ్రీ పి. రామస్వామి:- ఇలా అర్ధంతంరగా ఎడ్జరన్ చేయవచ్చా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- హౌను అపహాస్యం అయింది.

4.10 సా.

శ్రీ డి. నాగేందర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. మధ్యలో హౌసును ఎట్లా ఎడ్జరన్ చేశారు?

(ఇంటరప్షన్)

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, హౌస్‌లో కోరం లేనప్పుడే ఎడ్జర్న్ చేసి వుంటే బాగుండేది. మధ్యలో ఎలా ఎడ్జర్న్ చేస్తారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిముషం. ఇప్పుడు సాయంత్రం 4.15 గంటలు అవుతూ వుంది. అందరం తిండి కూడా తినకుండా కూర్చుని వున్నాము. తమ యిన్‌స్ట్రక్షన్స్ ప్రకారం 304 అయ్యేదాకా వున్నాము. తమ ద్వారా మనవి చేసేది ఏమంటే కోరం లేనప్పుడే సభను వాయిదా వేస్తే బాగుండేది. తమ ద్వారా మనవి చేసేది ఏమంటే ప్రభుత్వంలోని గౌరవ సభ్యులకు గాని, లెజిస్లేచర్ మంత్రి గారికి గానీ,

విప్‌కు, ఛీవ్ విప్‌కు గానీ, ఈ శాసనసభ పట్ల గౌరవం లేదు. ప్రజా సమస్యల పట్ల ఆసక్తి లేదు.

(ఇంటరప్షన్)

మేము ప్రతిపక్షాల వారందరం కూర్చుని వున్నాము. మేము చర్చలో పాల్గొంటూ వున్నాము. ఎంతో ప్రాముఖ్యత గల విషయాలు వున్నాయి. గ్రానైట్ విషయం, బైరైటీస్ విషయం, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ యొక్క అకృత్యాలు కానివ్వండి, యిలాంటి ముఖ్యమైన విషయాలను చర్చిస్తున్నాము. డిమాండ్స్ మీద చర్చించాలంటే రాత్రి 10, 11 గంటల దాకా కూర్చుని చర్చిస్తున్నాము. మాకంటే వారికి ఎక్కువ బాధ్యత వుండాలి. కానీ అధికార పార్టీవారు బాధ్యత మరచిపోయి వెళ్లిపోతూ వున్నారు. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ వారు 23 మంది వుంటే అందులో పదిమందే వస్తారని, యిక్కడొక చెయ్యి, అక్కడొక చెయ్యి ఎత్తుతారని అన్నారు. మరి ఆ పార్టీలోని 220 మంది ఎక్కడికి పోయారు? వారికి ఏమాత్రం శ్రద్ధ లేదు సర్.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, తమ ద్వారా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, 304ను తాము అర్ధాంతరంగా ముగించి వెళ్లిపోయారు. మరలా వచ్చారు. అక్కడున్న అధికార పార్టీ సభ్యులకు, మంత్రులకు, ముఖ్యమంత్రి గారికి తాము యిన్‌స్ట్రక్షన్స్ యివ్వండి. పూర్తిగా మంత్రి ద్వారా సమాధానం రాకుండా అర్ధాంతరంగా వాయిదా వేయడం సమంజసం కాదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, తాము ఆ స్థానంలో వున్నప్పుడు, అర్ధాంతరంగా వాయిదా వేసి వెళ్లిపోయారు. మీరు ఆ స్థానంలో వున్నప్పుడు ఒక విషయం మీద చర్చ జరుగుతూ వుంది. గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నట్లు మేము చూస్తూ వున్నాము. ఆ సందర్భంలో శాసనసభ్యులు చాలా తక్కువ సంఖ్యలో సభలో వున్న విషయం తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. అంతలో కొందరు సభ్యులు లోపలికి వచ్చారు. శాసనసభ జరుగుతూ వుంది. కోరం సరిపోయింది. డిస్కషన్ జరుగుతోంది. అధ్యక్షా, మాకు ఒక విషయం అర్ధం కాలేదు. తమరే క్లారిఫై చేయాలి. ఒకవైపు మేము మాట్లాడుతున్నాము, మీరు అర్ధాంతరంగా వాయిదా వేసి వెళ్లిపోయారు. తరువాత మరలా బెల్ కొట్టడం సభ సమావేశం కావడం జరిగింది. తమరు సభను అర్ధాంతరంగా వాయిదా వేసి కొన్ని నిమిషాల సేపు లోపలికి వెళ్లారు. ఆ విషయం ఎందుకలా చేశారనేది తమరు చెబితే అనుమాన నివృత్తి అవుతుంది. ఇది ప్రధానసమస్య కనుక, పూర్తిగా ప్రభుత్వం నుండి సమాధానం రావాలి. మిగతా విషయాలు ఆ తరువాత చర్చిద్దాము.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, మేము గాయం తగిలిన వారము. నా జీవితంలో నేను 1962లో ఒకసారి, 1972లో ఒకసారి, యిది మూడవసారి ఎందుకొచ్చానో గానీ ఎంఎల్‌ఏగా వచ్చాను. నేను స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సామాన్యుడిని. చట్టసభలో గౌరవప్రదంగా వుండాలని, ప్రజాస్వామ్యం చక్కగా అమలు

జరగాలని, పేద ప్రజలకు న్యాయం జరగాలని హృదయపూర్వకంగా కోరుకుని జీవితం అంతా నడిచిన వ్యక్తిని నేను. ఈరోజు జరిగిన ఘటన చూస్తే హృదయవిదారకంగా వుంది. అందువల్ల ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని అన్నాను - to save the democracy in India. That is my specific demand, to save the democracy at least in Andhra Pradesh, if not in India. అన్యాయం జరిగినందుకు నేను యిక్కడ అల్లరి చేశారు. మిమ్మల్ని వెళ్లమని ఒకరు చెబితే మీరు వెళ్లిపోయారు. కావాలంటే ప్రివిలేజ్ మోషన్ పెట్టగలను. కానీ ఈ సమస్య విషయంలో చర్చ జరగాలని కోరిన వాడిని నేను. మన ప్రభుత్వానికి అప్రతిష్ట రావాలని కోరుకునే వాడిని కాను. ప్రిస్టేజ్ రావాలని కోరేవాడిని. కొన్ని సమస్యలను తమ ముందు పెడుతున్నప్పుడు అర్ధాంతరంగా ఎవరో సంజ్ఞ చేస్తే మీరు పోవడం ఏమిటి? చరిత్రలో రక్తాక్షరాలతో వ్రాస్తారు, డెమోక్రసీలో యింత అక్రమం, అన్యాయం జరిగిందని. ఎన్నో కోట్ల ప్రజల ప్రతినిధులము మనము. ప్రమాణం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని చెప్పిన మనం, కాపాడవలసిన అవసరం వుంది. ఇటువంటి దుర్ఘటన జరిగినందుకు నేను విచారిస్తున్నాను. ఏదిఏమైనప్పటికీ ఒక ట్రైబల్ డాక్టర్‌కు జరిగిన అన్యాయం విషయంలో ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

*శ్రీ పి. అశోక గజపతిరాజు:-* అధ్యక్షా, అధ్యక్షా.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* అధ్యక్షా, మా పార్టీ అభిప్రాయం తెలుసుకున్న తరువాత మంత్రి గారిని చెప్పమనండి. ఇదెక్కడి అన్యాయం?

*శ్రీ పి. అశోక గజపతిరాజు:-* నేను యిస్యూలోకి పోవడం లేదు.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* చేసేది మీరే, తీర్పు మీదే అన్నట్లు వుంది. అధ్యక్షా, మీ ఎడల మాకు ఎనలేని గౌరవం వుంది. మీరు ఈరోజు చేసిన పని ఆ పీఠానికి తగిన పని కాదని చెప్పదలచుకున్నాను. మంత్రి గారు ఏరకంగా సమర్థించుకుంటారో మాకు తెలియదు. కోరం లేనప్పుడే వాయిదావేసి వుండవలసింది. ఇవన్నీ తరువాత తీసుకుందామని చెప్పి వాయిదా వేసే హక్కు మీకు వుంది. ఈ అంశం చర్చకు తీసుకుని, యిద్దరు మాట్లాడిన తరువాత, మూడవ వ్యక్తి మాట్లాడుతూ వుంటే, మంత్రిగారు సమాధానం చెప్పకుండానే, అర్ధాంతరంగా లేచిపోవడం చాలా బాధాకరం అయిన విషయం. చెట్టు క్రింద పరిష్కారం చేసేవారు కూడా కొన్ని ప్రమాణాలు పాటిస్తారు. ఇది ఉన్నత సభ. సభా గౌరవం సభకు వుండే తీరాలి. ఇంత అపహాస్యం చేస్తే యిక్కడ కూర్చోడానికి తగము అని చెప్పదలచుకున్నాము. ఎందుకంటే ప్రజాస్వామ్య సంప్రదాయాల ప్రకారం యిక్కడ కూర్చున్నాము. ఇక్కడ కూర్చునే హక్కును పోగొట్టుకునే పని చేయవద్దు. గౌరవం పెంచడానికి కావలసిన పని తప్ప, దీని గౌరవం తగ్గించే పని చేయవద్దు. ఆంధ్రప్రదేశ్ ప్రజల దృష్టిలో ఈరోజు చులకన అయివావని చెప్పదలచు కున్నాను. మంత్రిగారు ఏమి చెబుతారో, ఎలా సమర్థించుకుంటారో, శాసనసభా వ్యవహారాల మంత్రిని చెప్పవలసిందిగా

కోరుతున్నాను. ఈ అంశం పట్ల మేము తీవ్ర నిరసన తెలియ జేస్తున్నాము.

4.20 సా. *శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-* అధ్యక్షా, ఇది చాలా బాధాకరమైన విషయం. ఇంతకు క్రితం కోరం లేనప్పుడు కూడా సభ్యులందరు తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. అప్పుడే అడ్జర్న్ చేసి వుంటే చాలా బాగుండేది. మేము మొదటే చెప్పాము. శుక్రవారం నాడు అనధికార తీర్మానం పెట్టేప్పుడు సభ్యుల హక్కులకు ఎలాంటి భంగం జరగకుండా ఆయిదు 304 నోటీసులకు సంబంధించి గం.2 లు కానీ, మూడు గంటలు కానీ లేదా నాలుగు గంటలు అయినా కానీ చర్చిస్తామనే విషయం మేము మొదటే తమరితో తెలుసుకోవడం జరిగింది. అయితే నాలుగు గంటలు అవుతున్న సందర్భంలో, సభ్యులు మాట్లాడుతూ వుండగానే తమరు అర్ధాంతరంగా, ఏమీ చెప్పకుండా మీ అంతట మీరే ఒక అధ్యక్ష స్థానంలో వుండి కూడా సభను రేపటికి వాయిదా వేస్తున్నాను అని చెప్పి వెళ్లడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఇది జరగవలసిన విషయమా అని మాకు అనుమానం కలుగుతున్నది. తమరు అలా వెళ్లిపోవడమే మాకు చాలా బాధాకరంగా వున్నది. ఇది మన సభ హుందాతనానికి భంగకరం. దీనిని ప్రజలు ఏరకంగా భావిస్తారో ఒక్కసారి ఆలోచించాలి. ఇది మంచిపద్ధతి కాదు. ఇలాంటిది మరల ఒకసారి జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిపైన వున్నది. కాబట్టి శాసనసభా వ్యవహారాల మంత్రిగారు ఏ సమాధానం ఇస్తారో తమ ద్వారా తెలుసుకోదలచుకున్నాము. అదేరకంగా ఈ సభ కొనసాగడానికి ఇకముందు జరిగే ఎజెండా తమరు చెప్పి వెళ్లిపోవడం మంచిదని నేను భావిస్తున్నాను. తమరు ఏమి చెప్పకుండా వెళ్లడం అనేది అందరికీ బాధాకరమే. దీనివలన మన ప్రజాస్వామ్యాన్ని మనం ఖునీ చేసిన వాళ్లం అవుతాము. ప్రజలు కూడా మనలను క్షమించరు. ప్రజలు ఏ ఉద్దేశ్యంతో మనలను ఇక్కడకు పంపుతున్నారో ఆ సభ మర్యాదలు పాటించలేకపోతే ఇది ఎంతవరకు మనకు, సభకు గౌరవంగా వుంటుంది? దయచేసి ఇకముందు జరగకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపైన వున్నది.

*శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:-* అధ్యక్షా, తమరన్నా, ఆ స్థానం అన్నా మాకు చాలా గౌరవం వున్నది. పొద్దుటి నుంచి తమతో కో ఆపరేట్ చేస్తున్నాం. ప్రొద్దున 304 తీసుకునే ముందు స్పీకర్ గారు టీ బ్రేక్ ఇస్తూ సభను అడ్జర్న్ చేశారు. అప్పుడు ఒక రూలింగ్ ఇచ్చారు. ఈరోజు గం.1.30 ల వరకు 304 తీసుకుంటున్నామన్నారు. తరువాత ఆఫ్టర్ లంచ్ డిమాండ్స్ తీసుకుంటామని చెప్పారు. తమరు ఆ స్థానంలోకి వచ్చారు. వచ్చిన తరువాత కొంతమంది గౌరవ సభ్యులు అయితే ఏమి, ఎక్కడో ట్రెజరీ బెంచెస్ వారి సలహా తీసుకుని, తరువాత అదేవిధంగా ప్రతిపక్ష సభ్యులకు శుక్రవారం రోజు నాన్ అఫీషియల్ డే కాబట్టి ఎవ్వరు అడగరు. తమరు కొంత హెజిటేట్ చేసినా కూడా ఈరోజు నా ప్రశ్నలు 304వి రెండు వున్నాయి. కాలింగ్ అటెన్షన్ నోటీసు ఒకటి వున్నది. అయితే ప్రతిపక్ష నాయకులు, ఫ్లోర్ లీడర్స్, అదేవిధంగా ట్రెజరీ బెంచెస్ వారందరు చెప్పిన తరువాత మేము అడిగిన దానిని విత్‌డ్రా చేసుకుని మా సీట్లలో

కూర్చుని కో ఆపరేట్ చేస్తూ వచ్చాము. నాన్ అఫీషియల్ రెజల్యూషన్ తరువాత 304 తీసుకున్నారు. రెండవ 304 చర్చ జరుగుతున్న సందర్భాన ఒక గౌరవ సభ్యుడు లేచి కోరం లేదని తమ దృష్టికి తీసుకువచ్చారు. అయినా కూడా తమరితో సహకరిస్తూ వచ్చాము. ప్రొద్దున గం.8.30 నుంచి ఇప్పటివరకు మేము బయటకు కూడా వెళ్లలేదు. భోజనాలు కూడా చేయలేదు. ట్రెజరీ బెంచెస్‌లో సభ్యులు లేకున్నా కూడా మేము తమతో సహకరిస్తూ వచ్చాము. తమరు ఎందుకో ఒక సభ్యుడు చెప్పినంత మాత్రాన అర్థాంతరంగా వెళ్లిపోయారు. మంత్రిగారు జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నారు. మంత్రిగారు కూడా ఆశ్చర్యపోయారు. ఏది ఏమయినప్పటికీ తమరు అడ్జర్న చేసి మరల సభను సమావేశ పరిచినందుకు చాలా సంతోషమైన విషయం. మా అభ్యర్థన మేరకు ఇప్పుడు మంత్రి గారితో సమాధానం చెప్పించండి. ఇంతటితో ఈ విషయం మీద చర్చ ముగించండి. 304 నోటీసులు, కాలింగ్ అటెన్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- నేను తమరి దృష్టికి, గౌరవ సభ్యుల దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాదలచుకున్నాను. తమరు అవకాశం యిచ్చారు. సంతోషం. నేను ఏదీ సమర్థించడం లేదు, వ్యతిరేకించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం మనందరి కర్తవ్యం. Speaker Sir, you are the symbol of the House. My questioning your authority would amount to questioning ourselves only. మొదటి విషయం ఏమిటంటే సభను గౌరవంగా నడపడానికి మనమే రూల్స్‌ను ఆమోదించి వున్నాము. ఆ రూల్స్ ప్రకారంగానే కొంచెం డీవియేట్ అయిన విషయం మనకు ఎజెండాలోనే తెలుస్తున్నదనే గౌరవ సభ్యులు నోటీస్ చేసి వుంటారు. రెండు 304 నోటీసులకన్నా ఎక్కువ తీసుకోవడానికి ఆస్కారం లేనప్పుడు, రూల్స్‌లో స్పష్టంగా వున్నప్పుడు కూడా గౌరవ సభ్యులు అడిగారు కనుక తమరు 304 నోటీసులు అయిదు పోస్ట్ చేశారు. తమరి నిర్ణయాన్ని నేను క్వశ్చన్ చేయడం లేదు. నాన్ అఫీషియల్ డే రోజు దానికే ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ ప్రాధాన్యతకు ప్రయత్నిస్తున్నప్పుడు హౌస్‌ను ఒకసారి ప్యాండమోనియమ్‌లోకి తీసుకువెళ్ళడం జరిగిన విషయం అందరం చూస్తూ వున్నాం. అంతేకాదు రూల్స్‌లో లేని జీరో అవర్‌ను కన్వెన్షన్‌గా డెవలప్ చేసుకున్నాం. జీరో అవర్‌లో కూడా ఇప్పటికిప్పుడే జవాబు రావాలని పట్టుపట్టడంతో చాలా టైం వేస్ట్ చేయడంలో కూడా కొంతభాగం మా తప్పు అయితే, కొంత భాగం ప్రతిపక్ష సభ్యుల తప్పు వున్న విషయం అందరికీ తెలుసు. అయితే అందరికీ ప్రజాస్వామ్యాన్ని గొంతు నొక్కాలనే భావన లేదు. అంతకన్నా మీ భావన వుంటుంది అని మా లాంటి మనుషులు సాహసించడం కూడా ధర్మం కాదు.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అబ్రప్ట్‌గా అడ్జర్న్ చేసి మరల ఏదో మాట్లాడుతున్నారు.

శ్రీ పి. రామస్వామి:- ఏదో ఉపన్యాసం ఇస్తున్నారు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ఇది ఒక అలవాటు అయిపోయింది. ప్రజాస్వామ్యం అంటే నా మాటే జరగాలి. రామస్వామి గారి మాటే జరగాలి. మిత్రుల మాటే జరగాలి కానీ, ఇంకో సభ్యుడికి అసలు మాట్లాడడానికి అస్కారం లేదు. ఒకవేళ మాట్లాడితే గట్టిగా త్రొక్కి, త్రొక్కి భూమిలో పాతాలనుకోవడం దయచేసి ఇది ప్రజాస్వామ్యం కాదని చాలా బాధతో సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.
4.30 సా. ఇది పద్ధతి కాదు. మనం ఎజెండాలో టైమింగ్స్ కూడా పెట్టుకున్నాం. ఈరోజా టైమింగ్స్ కూడా పెట్టుకున్నాం. పోనీలే ఆ టైమింగ్స్ అయినా పాటించామా? అది కూడా లేదు. కోరమ్ లేదని చెప్పేది వారే. మేము హౌస్‌లో ఏమి చేయాలో చెప్పేది వారే. కోరమ్ లేదని చెప్పి, మీరు అడ్జర్న్ చేసి వెళ్లిపోతే, మీది తప్పు, తప్పు తప్పు అని అనడం బాధ కలిగిస్తున్న విషయమని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మన ముందర కొన్ని విషయాలున్నాయి. ఎజెండా ప్రకారం, ప్రజల సమస్యలకు ఇక్కడ స్పందించి, చర్చించుకోవాలి. Here those problems get aired. It comes to government notice and government also finds solution to those prolems. ఇట్లాగా పాజిటివ్‌గా తీసుకుని వెళదామా లేకపోతే మనమందరం కలిసికట్టుగా ఈ సభని నవ్వులాటగా చేసి ముందుకు తీసుకుపోదామా మీరే చెప్పండి. ఏమైనప్పటికీ ఇది మంచి పద్ధతి కాదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి:- దిస్ ఈజ్ వెరీ బ్యాడ్. అశోక్ గజపతిరాజు గారు అప్పుడు హౌస్‌లో లేరు. ఆయన హౌస్‌లో లేనప్పుడు, హౌస్‌లో జరిగిన దాని గురించి ఎట్లా చెపుతారు? ఆయనకే రూల్స్ తెలుసా? మాకు ఆయనకంటే ఎక్కువ రూల్స్ తెలుసు. ఆయన కంటే ఎక్కువ డెమక్రసీ గురించి తెలుసు. ఆయన కంటే ముందు నుండే రాజకీయాల్లో వున్నాం.

ఛైర్మన్:- ప్లీజ్... కూర్చోండి...

***Sri P. Ashok Gajapathi Raju:-*** Whether I have been in the House or outside the House, I think, I have right to answer.

***Sri P. Rama Swamy:-*** What happened he does not know. He was not in the House.

(అంతరాయం)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా తమరు అడ్జర్న్ చేశారు. కోరమ్ లేదని చెప్పినప్పుడే ఎందుకు అడ్జర్న్ చేయలేదని అంటే...

ఛైర్మన్:- ఐ విల్ క్లారిఫై... కూర్చోండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు: లెట్ మి అలౌ టు మేక్ సబ్మిషన్. మీరు అడ్జర్న్ చేశారు.

Adjourning the House is the prerogative of the Chair. I do not

think that any Member has right to question it. In Parliamentary practices this is the first time that somebody is questioning the decision of the Chair with regard to the adjournment. మేము కూడా జీవితంలో కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటున్నాం. ఇది ఒక విచిత్రమైన విషయం.

శ్రీ పి. రామస్వామి:- ఇందాక మంత్రి గారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నప్పుడు అడ్జర్న్ చేసి వెళ్లిపోయారు. దాని గురించి చెప్పడం లేదు.

***Sri P. Ashok Gajapathi Raju:-*** They are so particular about the democratic principles but they are not allowing others to express their point of view. Is that what he wants to deminstrate?

***Sri P. Rama Swamy:-*** What happened you do not know. You were not present in the House.

***Sri P. Ashok Gajapathi Raju:-*** I submit that nobody need agree with me in toto nor disagree with me in toto. We may agree or disagree. The whole democratic practices are there.

***Sri K.R. Suresh Reddy:-*** Then what is the solution?

***Sri P. Ashok Gajapathi Raju:-*** The solution is very simple. If we want to run the House in right earnest let us run it in right earnest. The Government is willing to answer every thing. I would request through you this august House, let us cooperate, run this House and let us make parliamentary democracy vibrant and more meaningful.

చైర్మన్:- నేను చెపుతాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీరు చెప్పండి. వద్దనడం లేదు.

శ్రీ డి. నాగేందర్:- స్పీకర్ సార్... ఓన్లీ ఒన్ సబ్మిషన్. నేను ఎక్కువ సమయం తీసుకోను. నిడదవోలు సంఘటన మీద 304 వచ్చినపుడు కోరమ్ లేదని నేను స్పష్టంగా చెప్పాను. మీరు వెంటనే డెసిషన్ తీసుకోలేదు. ఆ తరువాత ఇంకొక సభ్యుడికి ఇచ్చారు మాట్లాడడానికి. అయితే అతను కంప్లీట్ చేయకముందే మీరు అడ్జర్న్ చేసి వెళ్లిపోతారు. నేను ఏమంటున్నాను అంటే హోమ్ మినిస్టర్ అన్సర్ చేయడానికి చాలా ఉత్సాహం చూపించారు. ఆయన కూడా అడ్జర్న్ చేసి వెళ్లిపోవడం పట్ల సర్‌ప్రైజ్ అయ్యారు. ఇల్లా ఎందుకు అయిందో కూడా ఆయన మాతో అన్నాడు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, మిమ్మల్ని మేము గౌరవిస్తాం. మీరు ఎల్లా ఆదేశిస్తారో, దానికి కట్టుబడి వుంటాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, పెద్దలు రాఘవరెడ్డి గారు, వంకా సత్యనారాయణ గారు చాలా బాధతో, ఆవేదనతో మాట్లాడారు. దానికి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దగ్గర నుండి సమాధానం రావలసి వున్నది. తమరి ఆదేశాన్ని శిరసావహిస్తాం.

(ఈ దశలో శ్రీ బి. సత్యనారాయణమూర్తి తీవ్ర అంతరాయం కల్గించారు)

అధ్యక్షా, తమరి స్థానం అంటే మాకు అపారమైన గౌరవం వుంది. వారు ఏమైనా మాట్లాడాలి అనుకున్నప్పుడు మా వైపు డైరెక్టు చేసి మాట్లాడడం మంచిది కాదు. మీరు (తెలుగుదేశం పార్టీ సభ్యుల్ని ఉద్దేశించి) ఏదైనా మాట్లాడాలి అనుకుంటే స్పీకర్ ద్వారా మాట్లాడండి.

(అంతరాయం)

రెండవది ఏమిటంటే అధ్యక్షా, శాసనసభ వ్యవహారాల మంత్రి చాలాసేపు హౌస్‌లో లేరు. మేము ఏమి తప్పు పట్టడం లేదు, వారు టి.వి.లో చూస్తూ వుండి వుండవచ్చు. కాని వారు ఇక్కడకు వచ్చిన తరువాత వారు ఇచ్చిన సమాధానం బాగాలేదు. శాసనసభ వ్యవహారాల మంత్రి కంటే సీనియర్స్ పెద్దలు రాఘవరెడ్డి గారు, వంకా సత్యనారాయణ గారు చాలా బాధతో, ఆవేదనతో చెప్పారు. అధ్యక్ష స్థానాన్ని కించపరిచే విధంగా మాట్లాడలేదు. వారు అనుభవంతో కొన్ని విషయాలు చెప్పారు. తమకు శాసనసభ వ్యవహారాల మంత్రి సమాధానం చెప్పాలన్నారు. అంతేకాకుండా ఏవిధంగా నేరాన్ని ప్రతిపక్షం వైపు మోపాలో అని చెప్పి, దానిని సమర్థించుకోవడానికి మంత్రి ప్రయత్నం చేస్తున్నారు. నేను మనవి చేస్తున్నాను – ఈ శాసనసభలో విద్యాధరరావు గారు, హోమ్ మినిస్టర్ గారు ఏదో చెప్పబోతున్నారు. కాని అయిన దానికి, కాని దానికి మేము ఏదో పెండమోనియం సృష్టిస్తున్నామని నెపం వేయడం మంచిది కాదు. మీకు సంఖ్యా బలం వుందని చెప్పి ప్రతిపక్షాల మీద నేరం మోపడం మంచిది కాదు. ఈ శాసనసభను అర్ధాంతరంగా ఎందుకు వాయిదా వేయవలసి వచ్చిందో చెప్పండి. మీరు చెప్పండి. మీ ఆదేశాలు మాకు శిరోధార్యం. మేము అడిగిన దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఒకవేళ మీరు సమాధానం ఇవ్వకపోయినా అక్కడ పాత్రికేయులు వున్నారు. శాసనసభను ఎందుకు అర్ధాంతరంగా వాయిదా వేశారో వారికి కూడా అనుమానాలు కలుగుతా వున్నాయి. మళ్ళీ సభను ఎందుకు పిలవడం జరిగిందో కూడా స్పష్టంగా చెప్పాలి.

4.40 సా. *శ్రీ పి. అశోక్ గజపతిరాజు:–* అధ్యక్షా, మళ్లీ శాసనసభ వ్యవహారాల మంత్రిపైన గౌరవ కోదండరెడ్డి గారు నింద మోపారు. నేను బిగినింగు నుంచి అన్నాను. రాఘవరెడ్డి గారు, వంకా సత్యనారాయణ గారు మాట్లాడినప్పటి నుంచి నేను చెప్పాను. ఏదీ సమర్థించడం లేదు, ఏదీ వ్యతిరేకించడం మా కనవసరం. సమర్థించడం అంతకన్నా అనవసరం. స్పీకరుపై వత్తిడి పెట్టడం మరింత అనవసరం. నా పార్లమెంటు కెరీర్‌లో ఏ స్పీకరూ హౌస్‌కు వచ్చి ఎందుకు ఎడ్జర్న్ చేశారో

చెప్పలేదు. తమరు చెబితే తమరు మొదటి పెద్దలు అని నేను చెబుతున్నాను. తమ ద్వారా గౌరవ హౌసుకు మనవి చేస్తున్నాను.

To my mind, it will be a sad day. Good or bad, I am not going into the emerits. We are all human-beings. You are also a muman-being. The institution of the Speaker is the repesentative of the House. The whole collective wisdom of this House is with you. A Member who believes in democratic practices did not demand from the Speaker as to why he has adjourned the House. If we have anything, we will come to you privately. We will ask much less if the Speaker explain any thing. It is left to his discretion.

. ఛైర్మన్:- నేను మూడుసార్లు శాసనసభ్యుడిని అయ్యాను. మాజీమంత్రిని కూడా. నాకు ప్రొసీజర్స్ తెలుసు. సాధారణంగా సభ వాయిదా అనేది స్పీకరు తాలూకు డిస్క్రిషన్. సభ్యులు కోరం లేదని చెప్పారు. నేను రిపీటెడ్‌గా చూశాను. ఆటోమేటిక్‌గా 29, 28, 27 మంది సభ్యులు అలా రావడంతో, ఒక పక్క కోరం లేకుండా నేను కంటిన్యూ చేయడం తప్పవుతుందేమోననే భావన ఒక పక్క వుంది. అంతకుముందు నేను ఒక ప్రామిస్ చేశాను. అది ఎట్లా వచ్చిందంటే నాన్ అఫిషియల్ రిజల్యూషన్ తీసుకున్నప్పుడు 4 గంటలు అయినప్పటికీ నేను అన్ని 304లూ కంప్లీట్ చేస్తానని తెలియజెప్పడం జరిగింది. 4 గంటల వరకూ నేను చూశాను. మీకు తెలుసు. కేవలం ఆ యొక్క 304లు వుండిపోవడంతో నేను ప్రామిస్ చేశాను... నేను కూడా 4 గంటల వరకూ భోజనం కూడా తీసుకోకుండా అలా కూర్చుని వున్నాక, నేను అన్న ప్రామిస్ ప్రకారం నేను చేయడం జరిగింది. ఏమి ఏమయినప్పటికీ మళ్లీ మీ మూడ్ చూశాక మిమ్మల్ని గౌరవిద్దామనే ఉద్దేశంతో లోపలికి రావడం జరిగింది. దీనితో మీరు హర్షిస్తామని అంటే నేను సంతోషిస్తాను.

శ్రీ పి. సింగన్నదొర:- అధ్యక్షా, గోపాలపురం నియోజకవర్గంలో...

(అంతరాయం)

డాక్టర్ శ్రీనివాస నాయక్ గోపాలపురం నియోజకవర్గంలో తాడిమళ్ల డాక్టర్. ఈయన కొవ్వూరు నియోజకవర్గం నిడదవోలులో నివాసం వుంటున్నారు. నిడదవోలుతో ముళ్లపూడి సత్యనారాయణ గారి యింట్లో కొంతకాలం వున్నారు. వారి యింటి నెంబరు 3-1-13. జూన్ నెలలో మళ్లీ ఆళ్ళ వెంకటరావు గారి యింటికి మారారు. ఆ ఇంటి నెంబరు 2-24-5. అయితే వారు నిడదవోలులో కాపురం వుంటూ మాధవీ కంటి ఆసుపత్రిలో ప్రైవేటు వైద్యం చేసుకుంటున్నారు. అయితే 29-8-96వ తేదీన సుమారు ఒంటిగంట సమీపంలో గణపతి సెంటరులో కీసీడలో స్కూటరు పార్కింగ్ చేసి సిగరెట్ తాగుతూ యిద్దరు అన్నదమ్ములూ వున్నారు. అదే సమయంలో అటుగా వెడుతున్న డ్యూటీ కానిస్టేబుల్సు పుల్లయ్య, భాస్కరరావులు చీకట్లో వున్న డాక్టరును 'ఎవరు చీకట్లో వున్నారు' అని ప్రశ్నించారు. దానికి వారు

సరిగా సమాధానం చెప్పకపోగా వారు సిగరెట్ పొగను బీట్ కానిస్టేబుల్సు మీద ఊదడం జరిగింది. దీనతో డాక్టరుకు బీటు కానిస్టేబుల్సుకూ మధ్య కొంత వాగ్యుద్ధం జరిగింది. డాక్టర్ బ్రదర్ అయిన హరిబాబు కానిస్టేబుల్ కాలరు పట్టుకోవడం జరిగింది. తర్వాత వారిద్దరూ డాక్టర్సును సుమారు 3 గంటల ప్రాంతంలో పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆ టైములో ఎస్.ఐ. స్టేషనులో లేరు. నేరం జరిగిన స్థలంలో ఎస్.ఐ. గారు లేరు. వీరిని రిక్షాలో తీసుకుని పోలీసు స్టేషన్‌కు తీసుకురావడం జరిగింది. తర్వాత 3.45 గంటలకు ఎస్.ఐ. వచ్చేక డాక్టరు గారిని ప్రశ్నిచడం జరిగింది. బీట్ కానిస్టేబుల్సు నాపై అసభ్యంగా ప్రవర్తించారని చెప్పేక డాక్టరు రిపోర్టు యిచ్చేక ఆ రిపోర్టు ఎస్.ఐ. నమోదు చేశాక, 5 గంటలకు డాక్టరు గారిని యింటికి పంపించడం జరిగింది. ఇంటికి వెళ్లాక ఒక స్వార్ధ రాజకీయ ప్రయోజనాలు నడుపుతున్న ఒక రాజకీయవేత్తతో మాట్లాడిన తరువాత 7 గంటలకు ఆసుపత్రిలో జాయిన్ కావడం జరిగింది. ఇది జరిగిన తర్వాతి రోజున ఏలూరు నుంచి కొందరు డాక్టర్లు రావడం జరిగింది. ఆ టైముకు పుల్లయ్య, భాస్కరరావు అనే యిద్దరు కానిస్టేబుల్సునూ సూపరింటెండెంట్ సస్పెండ్ చేయడం జరిగింది. తర్వాత పత్రికా విలేకరులు ఆసుపత్రికి వెళ్లేరు. వెళ్ళేక గవర్నమెంటు డాక్టరు ప్రసాదరావును అడిగేరు. ఆసుపత్రికి వెళ్లింది హెడ్ కానిస్టేబుల్. అతడు డాక్టరు రిపోర్టును నమోదు చేసుకోవడం జరిగింది. అప్పుడు డాక్టరు గారు కాన్షస్‌లో వున్నారు. ఇవి చాలా సింపుల్ ఇంజూరీస్ అని చెప్పడం జరిగింది. తర్వాత కొంతమంది రాజకీయ నాయకులు దళితులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం కోసం 4 రోజుల తర్వాత రాజమండ్రి పంపించడం జరిగింది. ఈ డాక్టరు గారు శ్రీనివాస నాయక్ తాడిమళ్లలో ఎప్పుడూ నివాసం లేరు. ఎప్పుడూ గోపాలపురం నియోజకవర్గం తాడిమళ్లలో లేరు. నిడదవోలులో వున్నారు. రాజకీయ స్వార్ధనాయకులతో చేతులు కలిపి రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారు. నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

4.50 సా.

*శ్రీ ఎం. వి. కృష్ణారావు (తణుకు)*:- అధ్యక్షా, 29వ తేదీ రాత్రి ఒంటి గంట టైములో ఘర్షణ పడడం జరిగింది. ఈ నిడదవోలు నా నియోజకవర్గంలో వున్నది. డాక్టరు, వారి బ్రదర్ స్కూటర్‌పై కూర్చుని టీ త్రాగుతూ వుంటే పోలీసు వారు మీరు ఎవరని ప్రశ్నిస్తే వారు సరిగా సమాధానం చెప్పకుండా కానిస్టేబుల్ చొక్కా పట్టుకుని లాగారు. దాని మీద ఈ పోలీసు వాళ్లు కొట్టి తీసుకుని వెళ్లడం జరిగింది. ఇది మాకు ఎవరికి తెలియదు. ఈ ఇద్దరి మీద ఎంక్వయిరీ చేయించి యాక్షన్ తీసుకుంటే బాగుంటుందని నా ఉద్దేశ్యం.

*హోంశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి)*:- 29/30.8.1996 తేదీ అర్ధరాత్రి సుమారు ఒంటి గంట 20 నిమిషాల సమయంలో, నిడదవోలు పోలీసు స్టేషన్‌కు చెందిన పోలీసు కానిస్టేబుళ్లు 1732, 1886 రాత్రి బీటు డ్యూటీ చేస్తూ వుండగా, అనుమానాస్పద పరిస్థితిలో స్కూటర్‌పై కూర్చుని వున్న ఇద్దరు వ్యక్తులు కనిపించారు.

పోలీసు కానిస్టేబుళ్లు, వారిని ప్రశ్నించగా వారు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు. అటు పిమ్మట, వారిని తమ వెంట పోలీసు స్టేషన్‌కు రావలసిదిగా కోరగా, వారు దురుసుగా ప్రవర్తించి, తమ స్కూటరుపై పారిపోవడానికి ప్రయత్నించారు. అప్పుడు పోలీసు కానిస్టేబుళ్ళు, వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఆ ఇద్దరు వ్యక్తులు తాడిమళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. శ్రీనివాస నాయక్, ఎం.డి., నిడదవోలుకు చెందిన ఆయన సోదరుడు డా. శ్రీ హరిబాబు, ఎం.బి.బి.ఎస్. అని పోలీసులు తెలుసుకున్నారు. ఈ విషయమై సమాచారం అందిన పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు సుమారు 2 గంటల 45 నిమిషాల సమయంలో పోలీసు స్టేషన్‌కు వచ్చి, విషయాన్ని తెలుసుకుని, పోలీసు బీటు కానిస్టేబుళ్లు ఇచ్చిన ఫిర్యాదుపై డా. ఎం. శ్రీనివాస నాయక్, ఆయన సోదరునిపై ఐ.పి.సి. 353 సెక్షను క్రింద, నేరం నెం. 127/96గా ఒక కేసును, పోలీసు కానిస్టేబుళ్లపై డా. నాయక్ ఇచ్చిన ఫిర్యాదుపై ఐ.పి.సి. 323, 341 సెక్షన్ల క్రింద, నేరం నెం.128/96గా మరో కేసును నిడదవోలు పోలీసు స్టేషన్‌లో రిజిష్టరు చేసుకున్నారు. ఈ రెండు కేసుల దర్యాప్తు జరుగుతున్నది.

నిడదవోలు పోలీసు కానిస్టేబుళ్లు దురుసుగా ప్రవర్తించారు అనే కారణంపై 31.8.96 తేదీన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య అధికారుల సంఘం, పశ్చిమ గోదావరి జిల్లా బ్రాంచి సంఘం సభ్యులు ఒక ఊరేగింపును నిర్వహించి, ఏలూరులోని పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు ఒక విన్నపాన్ని సమర్పించారు. అటు పిమ్మట విచారణ పెండింగ్‌లో వుండగా, ఆ ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ళను సస్పెండ్ చేయడమయింది. నిడదవోలులోని 'దళిత పోరాట సమితి' వారు 4.9.96 తేదీన బంద్ నిర్వహించి, ఆందోళనకరమైన విధానాలు చేపట్టారు. డా. నాయక్‌పై చేయి చేసుకున్నారని ఆరోపించబడుతున్న నిడదవోలు పోలీసు స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టరును సస్పెండ్ చేయవలసిందిగాను, డా. నాయక్‌పై రిజిష్టరు అయిన కేసును ఉపసంహరించుకోవలసిందిగాను కోరుతూ వారు ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలను నిర్వహించారు. అవి అప్పటి నుంచి ఇంకా కొనసాగుతూనే వున్నాయి. ఈ విషయమై ఏలూరులోని పశ్చిమ గోదావరి జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంటు దర్యాప్తు చేశారు. తాను వైద్యాధికారినని ఆ డాక్టరు చెప్పినప్పటికీ, ఇద్దరు బీటు కానిస్టేబుళ్లు ఆయనపై చేయి చేసుకున్నారనే ఆరోపణ వాస్తవమని విచారణలో వెల్లడయింది.

పోలీసు స్టేషన్‌లో డాక్టరు, ఆయన సోదరుని బట్టలు విప్పించారని చెప్పడం వాస్తవం కాదు. పోలీసు స్టేషన్‌కు వెళ్లిన సబ్-ఇన్‌స్పెక్టర్ డాక్టర్లను గుర్తించి, వారిని సమాధానపరిచి, సావధానంగా వారిని కుర్చీలో కూర్చోవలసిందిగా కోరారు. పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు, డాక్టర్ల పట్ల ఎంతో సభ్యతగా, సంస్కారవంతంగా ప్రవర్తించారు. ఆయన డాక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించలేదు. కానిస్టేబుళ్ళ చేతిలో వారు అనుభవించిన అవమానాన్ని అర్థం చేసుకుని, కానిస్టేబుళ్ళ తరఫున తాను క్షమాపణ తెలియజేస్తూ, వారికి టీ కూడా ఇచ్చారు. సబ్-ఇన్‌స్పెక్టరు, ఆ ఇద్దరు కానిస్టేబుళ్లపై

డాక్టర్ల నుండి ఒకరి రిపోర్టును తీసుకుని, ఐ.పి.సి. 341, 323 సెక్షన్ల క్రింద నిడదవోలు పోలీసు స్టేషన్‌లో నేరం నెం.128/96గా ఒక కేసును రిజిస్టరు చేసుకున్నారు. నిడదవోలు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్‌పై చర్య తీసుకోవాలని ఇక్కడే ఆందోళన ప్రారంభమయిందని విచారణాధికారి అభిప్రాయపడ్డారు, ఈ ఆందోళనను ప్రారంభించడానికి బాధ్యులైన పెద్దలు, పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ ప్రవర్తన పట్ల అసంతృప్తిని వ్యక్తపరిచారు. అయితే, ప్రత్యేకంగా ఈ సంఘటనలో పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ పాత్ర, విచారణలో వెల్లడయినట్టుగా, చాలా స్వచ్ఛంగా వుంది. పిటీషనరు దాఖలు చేసిన ఎఫ్.ఐ.ఆర్.ను బట్టి, పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు ఎంతో సభ్యతగా వ్యవహరించారని స్పష్టమవుతున్నది.

అందుచేత, డాక్టర్లపై చేయి చేసుకోవడానికి బాధ్యులైన 1732, 1886 ఇద్దరు కానిస్టేబుళ్ళను సస్పెన్షన్‌లో వుంచి, విచారణకు ఆదేశించడమయింది. పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరుపై చర్య తీసుకోవాలనే డిమాండ్‌కు, నిడదవోలు పట్టణంలో జరుగుతున్న ఆందోళనకు ఎట్టి సంబంధం లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ గారు మిగతా పెద్దలు చాలా విషయాలు చెప్పారు. ఎఫ్ఐఆర్ చూసినా, ఎస్.ఐ. ఇచ్చిన పిటిషన్ చూసినా ఎస్.ఐ. మీద ఏమీ లేదనే విషయం వున్నది. ఆల్‌రెడీ అడిషనల్ ఎస్.పి. ఎంక్వయిరీ కూడా చేశారు. అయినప్పటికీ ఎస్.ఐ. కొంత పొరపాటు చేశారని చెబుతున్నారు. అవసరం అయితే ఇంకో అధికారితో విచారణ జరిపించి తప్పకుండా ఎవరిది తప్పు అయినా కూడా వారి మీద యాక్షన్ తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

*శ్రీ వంకా సత్యనారాయణ:-* అధ్యక్షా, ఎస్ఐఆర్‌లో ఎస్.ఐ. గారు మమ్ములను సక్రమంగా చూశారని వ్రాసి వుంది. ఎస్.ఐ. గారు సక్రమంగా చూశారని వ్రాయించుకో వలసిన అవసరం ఏమి వచ్చింది? పోలీసు వారు మమ్ములను కూడా తన్నారు, మాకు కూడా అనుభవం వుంది. అయితే మేము లొంగలేదు, వాళ్ళు వ్రాసిమ్మన్నట్టు వ్రాసి ఇవ్వలేదు. కాని తన్నిన తరువాత ఎలా రాయమంటే అలా రాసి ఇచ్చాడు ఆ పెద్దమనిషి, గౌరవంగా చూశారని అందులో ఎవిడెన్సు స్పష్టంగా వున్నది. గౌరవంగా చూశారని వ్రాయించుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? ఆయన వ్రాయవలసిన అవసరం ఏమి వచ్చింది? గవర్నమెంటు డాక్టరు దగ్గర ట్రైటన్ చేశారు. ఇంటికి పొమ్మంటే ఎందుకు పోలేదు, ఇక్కడ ఎందుకు కూర్చున్నావు అన్నప్పుడు డాక్టరు అడ్డుపడ్డట్టు – తన తప్పులు కూడా వున్నాయి. Why he has written like that? వీళ్లు డాక్టర్లును ఎంక్వయిరీ చేయవలసిన అవసరం లేదా? Why they have not enquired?

ఇంత దారుణంగా జరిగిన తరువాత ఎస్.ఐ.ని మీరు సేవ్ చేయాలంటే సేవ్ చేసుకోండి, నష్టం మనకే వస్తుంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, గ్రామస్థులు స్వచ్ఛందంగా ఉద్యమం నడుపుతున్నారు. సస్పెండు చేయండి. Suspension is not a punishment. విచారణలో ఎస్.ఐ. చాలా కరకు అని రిపోర్టు వస్తే – అయ్యా,

మీరు ఏ శిక్ష వేసినా నేను అనుభవిస్తాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఎవరితో ఎంక్వయిరీ చేయించమన్నా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏ ఆఫీసరును షీల్డు చేయాలని ప్రభుత్వానికి లేదు. గౌరవ సభ్యులు ఏ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినా అందులో పొరపాటు వున్నట్లయితే తప్పకుండా చర్యలు తీసుకున్న సంఘటనలు ఎన్నో వున్నాయి. ఎస్.పి., డి.ఐ.జి, ఐ.జి. ఎవరితో ఎంక్వయిరీ చేయించమంటే వారితో చేయించి తరువాత యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసి జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, జుడిష్యియల్ ఎంక్వయిరీస్ ఎన్ని వేస్తామండీ. సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయించి రిపోర్టు వచ్చిన తరువాత తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, అడిషనల్ ఎస్.పి. పోయిన తరువాత డాక్టర్ స్టేట్‌మెంట్ తీసుకున్నారా? లేదా? మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో తీసుకున్న విషయాలు చెప్పాలి కదా? మీరు ఎస్.ఐ.ని కాపాడదలచుకుంటే అక్కడ నుంచి బదిలీ చేసి డి.ఐ.జి. గారిని పంపించి విచారణ చేయించండి. వారిపైన చర్య తీసుకోండి. కనీసం ఈ కార్యక్రమానికి వూనుకుంటారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

5.00 సా. శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వారి స్టేట్‌మెంట్‌లో ఏమన్నారంటే, ఎస్.ఐ. గారు వచ్చిన తరువాత కుర్చీలో కూర్చోబెట్టి, అతిథి మర్యాదలు చేశారని అంటున్నారు. బీట్ కానిస్టేబుల్‌తో అతనికి క్షమాపణ చెప్పించామని అంటున్నారు. అటువంటప్పుడు డాక్టర్ మీద కేసులు ఎందుకు పెట్టారు? ఏ దురుద్దేశ్యం లేనప్పుడు, పొరపాటని క్షమాపణ చెప్పించినప్పుడు డాక్టర్ మీద కేసు ఎందుకు పెట్టారు, ఎఫ్.ఐ.ఆర్. ఎందుకు వ్రాశారు? దీనినిబట్టి మనకర్థమయ్యేది వారు చెప్పేది అంతా శుద్ధ అబద్ధం. హాస్పిటల్‌కు వెళ్లి ట్రీట్ చేసి నువ్వు మళ్ళీ ఎందుకు హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యావని అడగడం జరిగింది. అతనికి ఒక ఇన్‌టెన్షన్ వుంది. లోగడ అతడు కోరిన విధంగా ఒక హత్య కేసులోనో, ఆత్మహత్య కేసులోనో అతనికి అనుకూలంగా పోస్ట్‌మార్టం రిపోర్టు ఇవ్వమంటే డాక్టర్ ఇవ్వనని చెప్పారు. అందుకని ఎస్.ఐ. గారు దీనికి పూర్తిగా బాధ్యులు. ఎస్.ఐ. గారి ప్రోద్భలంతోనే కానిస్టేబుల్ కొట్టారు, అవమానపరిచారు. అందుకనే అతనిని సస్పెండ్ చేసి న్యాయ విచారణ జరిపించాలని అన్నాను.

కాని పోలీసు ఆఫీసర్‌ను విచారణకు పంపిస్తే, ఆయన వారి ఆఫీసర్స్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తాడు. హోం మినిస్టర్ గారు వారి సబార్డినేట్ కాబట్టి కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తారు. ఇది ఏమాత్రం న్యాయం కాదు. మీకు హరిజనులు, గిరిజనుల మీద ప్రేమ వుంటే, ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని

వుంటే అతనిని వెంటనే సస్పెండ్ చేయండి. సస్పెండ్ చేసినంత మాత్రాన నష్టమేమీ లేదు. పొరపాటని తేలితే, మళ్లీ అతనిని రీ-ఇన్‌స్టేట్ చేయవచ్చు. అదేవిధంగా అక్కడకు వెళ్లిన ఎంక్వైరీ ఆఫీసర్స్ ఎవరూ కూడా డాక్టర్‌ను ఏమి జరిగింది, ఎలా వున్నావని అడగలేదు. ఇది ఎటువంటి విచారణ? అందుకని మీరు వెంటనే సస్పెండ్ చేయించవచ్చు. మీ మీద అక్కడ స్థానికులు ఒత్తిడి తీసుకువస్తున్నారు, సస్పెండ్ చేయవద్దని. అందుకని నేను వారికి మనవి చేసేది ఆ ఎస్.ఐ.ని తక్షణమే సస్పెండ్ చేయాలని.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అయ్యా, నా మీద ఎవరూ ఒత్తిడి తీసుకురాలేదు. తీసుకువచ్చినా నేను వినేవాడిని కాదు. నేను ఒకటే చెబుతున్నాను. మీరు గత కొద్దిరోజులుగా చూస్తున్నారు. పొరపాటు చేసిన వారిని ఎవరిని రక్షించవలసిన అవసరం లేదు. నేను గౌరవ సభ్యులకు వెంటనే చెప్పాను. మీరు డి.ఐ.జి.తో ఎంక్వైరీ చేయించమంటే నేను చేయిస్తాను. ఎంక్వైరీ రిపోర్టు వచ్చిన తరవాత షిఫ్ట్ చేయమంటారో, సస్పెండ్ చేయమంటారో, అందులో ఏవిధంగా వుంటే, నేను ఆవిధంగా చేస్తాను. నేను క్లియర్‌గా చెబుతున్నాను. డి.ఐ.జి. ఎంక్వైరీలో డాక్టర్ దగ్గర, అందరి దగ్గర స్టేట్‌మెంట్ తీసుకుని, వెంటనే మేము యాక్షన్ తీసుకుంటాము.

(అంతరాయం)

(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

నాయక్ గారూ, ప్లీజ్ మీరు కూర్చోండి. మీరు కూర్చుంటే నేను సమాధానం చెబుతాను.

(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ తమ స్థానం వద్దకు వెళ్లి కూర్చున్నారు)

నేను పదేపదే చెప్పాను, జరిగిన సంఘటన గురించి వివరంగా స్టేట్‌మెంట్ ఇచ్చాను. సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వైరీ చేయిస్తానని అన్నాను. అయినా విఠల్‌రెడ్డి గారూ, వంకా సత్యనారాయణ గారూ ట్రాన్స్‌ఫర్ చేయించమని అడిగారు. అందుచేత అక్కడ నుంచి షిఫ్ట్ చేయించి, డి.ఐ.జి.తో ఎంక్వైరీ చేయించి యాక్షన్ తీసుకుంటాను.

**Chairman:-** The House is now adjourned to meet again at 8.30 AM tomorrow.

(The House then adjourned at 5.05 p.m. to meet again at 8.30 a.m. on 28th September, 1996).

# అనుబంధము-1

# నక్షత్రపుగుర్తులేని ప్రశ్నలు- వ్రాతపూర్వక సమాధానములు

## AVAILABILITY OF MINOR MINERALS IN THE STATE

**141-**

1869-Q-Sri D.S.Redyanaik:- Will the Chief Minister be pleasd to state:

(a) the details of Minor Minerals available in the State; and

(b) the revene derived from the Minor minerals during 1993-94?

A:-

(a) A statement is placed on the Table of the House.(Printed as Annexure-I)

(b) A sum of Rs.22.85 crores was derived from Minerls during 1993-94.

## PROMOTION POLICY IN ALLWYN WATCH DIVISION

**142-**

2431-Q-Sri K. Sada Siva Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the outgoing Executive Director, Allwyn Watch Division, Patancheruvu has made accelerated promotions, over-looking the seniority of the employees and workers causing unrest among the employees; and

(b) if so, the details of such promotions and the corrective measures taken to set right the same?

A:-

(a) & (b) Yes,Sir. Sri K.R.N. Reddy, Area Sales Officer, Hyderabad, is the only Officer who was considered under accelerated promotion policy on 20.1.95 for his excllent performance in Sales and Marketing activities. This decision is Subsequently kept in abeyance. Sri. K.R.N.Reddy has since resigned and left the services of Allwyn Watches Limited, on 20.5.96 for better prospects.

## ILLEGAL TRANSPORTATION OF SAND FROM PATANCHERUVU

**143-**

2679-Q-Sri Ch. Vidyasagar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is fact that the sand is being artificially created in the agricultural lands of Patancheruvu Industrial area of Medak District;

(b) whether it is also a fact that in Pocharam Village of Patancheruvu Mandal certain manchines have been erected to produce sand artificially in the green fields; and

(c) if so, the steps taken to stop the same?

A:-

(a) Yes, Sir.

(b) Some of the Pattadars have erected machinery to obtain ordinary sand by washing and screening the silty sands.

(c) Efforts are being taken to prevent illegal transportation of sand from Patancheruvu Mandal by intercepting lorries and penalising them under Rules.

## CLOSURE OF A.P.S.T.C.

**144-**

3453-Q-Sarvasri Ch. Vittal Reddy, S. Venkateswara Rao, G. Vijaya Rama Rao and K. Sada Siva Reddy :- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to close down the Andhra Pradesh State Textile Corporation; and

(b) if so, the number of people likely to lose their employment?

A:-

(a) & (b) The functioning of the Corporation and its future status are under review of Government.

## EVE TEASING

**145-**

313-Q-Sarvasri- D.S.Redyanaik, K. Subba Raju, Ch. Vittal Reddy and Vanka Satyanarayana:- will the Minister for Home be pleased to state:

(a) whether there is any proposal to appoint women Constables in plain cloths to chek eve-teasing; and

(b) if so, the details thereof?

A:-

(a) No, Sir.

(b) Does not arise. However services of Women Police Constables in plain cloths are being utilised wherever required to check eve-teasing.

## AUCTION OF GIRIJAN WOMAN IN CHINNA MANDEM VILLAGE

**146-**

2684-Q-Sri Ch. Vidyasager Rao:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that one Girijan of Chinna Mandem Village of Cudapah District, has sold away his wife in a open auction in the month of

January 1996; and

(b) whether any enquiry was ordered into the matter and if so, the result thereof ?

A:-

(a) No, Sir.

(b) Enquiry by S.D.P.O., Pulivendla was orderd into the matter. Enquiry disclosed that no such incident took place at Chinna Mandem. But one Dasari Kotaiah, S/o Nagaih, 30years, a divorcee has married Busamma, 25 years, D/o Eswaraih, another divorcee , near Chinna Mandem of Cuddaph District about one month prior to Sankranthi festival in January, 1996 by paying Rs. 1,000/- to his father-in-law Eswaraiah towards "VOLI" as per the custom prevailing in their community of Gampa Erukalas. The couple are living happily.

## MURDER OF SAI PRAGATHI IN HYDERABAD

**147-**

27 -Q-Sri Ch Vidyasagar Rao:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the Athelete Sai Pragathi was murdered in Hyderabad on 13th December about 10 P.M. in the year 1995; and

(b) if so, the steps taken by the Government to nab the culprits?

A:-

(a) Yes, Sir.

(b) The following persons were arrested and remanded to the Judicial Custody:-

1.Omkar Murthy Muttu

2.P.Srinivas

3.U.Sudhakar

(Resident of kachiguda Railway quarters.)

4. K. Raju -- Resident of Uppuguda.

The case is under investigation for want of F.S L., report.

## IMPLEMENTATION OF HIGH COURT DIRECTIONS ON TRAFFIC REGULATIONS

**148-**

2955-Q-Sarvasri Ch. Vidyasager Rao, Baddam Bal Reddy and P. Rama Swamy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the A.P.High Court has directed the police of Hyderabad City to implement number of traffic regulations; and

(b) if so, the details of the directions given by the Court and steps taken to implement them?

A:-

(a) Yes, Sir.

(b) The A.P. High court issued the following directions:-

1. Security arrangements for the High Court, its personnel and properties;

2. Security staff at the residence of Chief Justice and other judges of the High Court;

3. To follow " No Horn Zone" in and around High court premises;

4. Recuritment and deployment of Home Guards for traffic purpose;

5. Removal of stray cattle;

6. Recycling of challan amounts collected for undertaking traffic related works for improvement of traffic conditions in the Twin Cities of Hyderabad, Secunderabad.

7.To respond to the comprehensive proposals submitted by the Commissioner of Police, Hyderabad for enhancement of traffic police strength;

8. To book cases agains the traffic violators for violating the traffic rules such as lane discipline, no parking etc;

9. To book cases against auto-rickshaws, cycle-rickshaws, bullock carts for violation of traffic rules;

10. To book cases U/S 66 to 69 of Hyderabad City Police Act against the beggars and persons for obstructing the flow of traffic.

The steps taken to implement the above directions are as follows:-

1. Security arrangements for the High Court, its personnel and properties were completed on 24.3.96.

2. 34 HCs and 204 PCs of SPF has been deployed at the residences of all the judges of Honourable H.C. of A.P. @ 1-6 at each residence from 31.3.96.

3. Instructions were issued to follow "No Horn Zone" in and around High Court Premises.Necessary boards have been provided on the roads leading to High Court.

4. 700 Home Guards were recruited out of which around 500 turned up for initial training.

5. All the Stray Cattle are being shifted to the Cattle pounds with the assistance of M.C.H. authorities.

6. Instructions have been issued to all traffic Officers to ensure lane discipline on various roads of the twin cities and to educate public on the traffic rules in addition to booking of cases under M.V.Act.

7. Instructions were issued to all traffic Officers to ensure that vehicles are parked only in parking zones and the violators should be challaned.

8. Instructions have been issued to all Officers to assist the MCH authorities to curb this menace.

9.A press note regarding traffic wardens scheme is issued calling upon the interested persons to assist the traffic police in traffic enforcement and regulations works.

10. Detailed instructions to all Police Officers in Hyderabad City were issued regarding strict enforcement of Sections 66 to 69 of the Hyderabad City Police Act. Similarly in respect of beggers detailed instructions were issued.

## ARREST OF SESHAGIRI RAO IN THEFT CASE

149-

2998-Q-Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, Kanna Laxminarayana, D.L. Ravindra Reddy, K.R. Suresh Reddy, N.Venkata Rama Raju, J.C. Diwakar Reddy, D. Nagender, E.Pratapa Reddy, M. Narayana Reddy, Y.S. Vivekananda Reddy and S.Sambaiah:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Crime No. 47/95 registred in Ramgopal P.S., Secunderabad has been transferred to Central Crime Station;

(b) whether the Cental Crime station Staff have arrested Sri Seshagiri Rao alias Giribabu involved in the theft case; and

(c) if so, whether the theft property is recovered from him?

A:-

(a) Yes, Sir.

(b) yes, Sir. The Central Crime Station Staff has arrested Sri. Naraharasetty Seshagiri Rao alias Giribabu, S/o Sri Krishna Murthy. There is no separate person by name Giribabu.

(c) One Radio, Watch is recovered from his possession and remaining stolen property recovered from the possession of receivers.

## KIDNAP CASES DURING 1995

150-

3058-Q-Sarvasri M.A. Gafoor, N.Narasimha Reddy, B.Venkateswara Rao, P. Ramaiah, J. Venkaiah and N. Raghava Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) the number of persons kidnapped during 1995 in the state; and

(b) the number of persons traced out of them so far and the stage of the remaining cases?

A:-

(a) 747.

(b) The number of persons traced-out of them so far is 610. The stage

of the remaining cases is as follows:-

Undetected -39

under investigation -98

## OUTRAGING THE MODESTY OF MUSLIM WOMEN IN TIRUPATHI

**151-**

3182-Q-Sarvasri Baddam Bal Reddy, Ch. Vidyasagar Rao and P.Rama Swamy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Armed Reserve Police Constables tried to 'outrage the modesty of a Muslim woman on 23.6.96 who is on Piligrimage to Tirupathi; and

(b) if so, the steps taken by the Government thereon?

A:-

(a) Yes, Sir.

(b) Sri Chand Basha of Armed Reserved PC 377/CT, Tirupathi, Chittor District tried to outrage the modesty of Shahin Shaik, D/o Mastan Valli, aged 23years. He was placed under suspension with effect from 25.6.96 (FN) and departmental enquiry is being conducted.

## UNDER GROUND DRAINGE FACILITY IN VIJAYAWADA

**152-**

1560-Q-Sarvasri K. Subba Raju, Vanka Satyanarayana and Ch. Vittal Reddy:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the Municipal Corporation of Vijayawada formulated a Scheme long ago to provide Under Ground Drainage facility in the Old City of Vijayawada;

(b) if so, the reasons for the delay in implementing the same,and the stage at which it stands at present; and

(c) whether it is a fact that the Vijayawada Municipal Corporation has taken steps to provide Under Ground Drainage facility in the areas of Patamata, Gunadala and other areas of Vijayawada; if so, the details thereof?

A:-

(a) No, Sir.

(b) Does not aries.

(c) In the year 1993 a scheme for providing Under Ground Drainage in Patamata, Patamata lanka and Krishna lanka areas was prepared for Rs.25.00 crores and sanctioned by Government in G.O.Ms.No. 510 M.A., dated: 1.12.95. They were submitted to HUDCO in 3 phases. The HUDCO has sanctioned a loan of Rs.998.00 lakhs for the Ist phase of the Scheme and the Government has stood guarantee for the same.

## SOCAL WELFARE GIRLS HOSTEL, WYRA, KHAMMAM DISTRICT

**153-**

2356-Q-Sarvasri S. Venkateswara Rao, K. Nookaraju and A.J.V.B. Maheswara Rao:- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether the construction of the Dining Hall of the Social Welfare Girls Hostel at Wyra in Khammam District commenced two years back at a cost of Rs.11 lakhs has yet to be completed;

(b) whether the 400 inmates of the said hostel are taking meals in a temporary shed which is located by the side of Cess Pool which is the habitate for Pigs; and

(c) if so, the steps taken to complete the said works and the exact time by which it will be completed?

A:-

(a) No, Sir. The dining hall of the Social Welfare Girls Hostel at Wyra in Khammam District was completed and handedover to the school in the month of February, 1996.

(b) Does not arise.

(c) Does not arise.

## SOCIAL WELFARE HOSTELS IN NALGONDA DISTRICT

**154-**

2611-Q-Sarvasri N. Narasimha Reddy, N. Raghava Reddy, J. Ranga Reddy, S. Venkataveeraiah and K. Ramulu:- Will the Minister for Social Welfare be pleased to state:

(a) the number of hostels functioning under the Department of Social Welfare in Nalgonda District and the number of boarders therein at present; and

(b) whether there is any proposal to construct permanent buildings for these hostels?

A:-

(a) There are 116 hostels in Nalgonda District which are presently functioning. 100 Hostels are for boys and 16 Hostels for Girls, 12,850 boarders were accommodated during the year 1995-96.

(b) Government is actively considering undertaking construction of hostel buildings in Nalgonda District.

## CENT PERCENT COLLECTION IN PRIMARY AGRICULTURAL CO-OPERATIVE SOCIETIES

**155-**

2135-Q-Sri G. Vijaya Rama Rao:- Will the Minister for Cooperation be pleased to state:

(a) the district-wise number of Primary Agricultural Cooperative Societies with cent percent collection in the state; and

(b) the incentives proposed for such Primary Agricultural Cooperative Societies?

155-

A:-

2135- (a) and (b) : A statement indicating the List of District-wise number of Primary Agricultural Cooperative Societies with cent percent collection in the State together with the details of incentives proposed for each Primary Agricultural Cooperative Society is placed on the table of the House. (Printed as Annexure-II).

## PAPIKONDA SANCTUARY, RAMPACHODAVARAM

**156-**

3012 (P) Q-Sarvasri S. Venkateswara Rao, K. Chitti Naidu and J. Venkata Appa Rao:- Will the Minister for Forests and Environment be pleased to state:

(a) the amount spent towards the protection of wildlife in Papikonda Sanctuary in Rampachodavaram Division during the year 1994-95 and 1995-96;

(b) whether buildings constructed in Rampachodavaram(V) remained useless; and

(c) if so, the reasons therefor?

A:-

(a) An amount of Rs.2,39,139/- (i.e.,Rs.2,20,046 as Central Share and Rs.19,293/as State share) was spent during 1994-95. During 1995-96 an amount of Rs.3,91,960/- was spent(i.e.,Rs.3,65,831/- as Central Share and Rs. 26,129/- as State Share).

(b) No, Sir. The following buildings were constructed at Rampachodavaram:

1. Forest Range Officers Quarters.
2. Foresters Quarters.
3. Forest Guards Quarters.
4. Low paid employees quarters-I
5. Low paid employees quarters-II.

6. Environmental Education Centre.

(c) Out of the six buildings S.No.2 to 5 were allotted to the staff. Item No. (1) is vacant since October 1994 as the post of Range Officer has been vacant and item No. (6) is used for exhibition of Environmental Education displays, video films and 16 mm films to educate the public about wildlife and its conservation.

## BOGUS MILK SUPPLY CARDS

157-

3475-Q-Sarvasri G Rama Mohan, L.B.Dukku, G.Vijaya Rama Rao and A.Sudarshan:- Will the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries be pleased to state:

(a) whether the Government received any complaints that the A.P.D.D.C. Officials sold bogus milk supply cards to the Public from Azampura Zonal Office in July, 1996;

(b) whether the gullible card holders were denied milk supply; and

(c) the action taken against the delinquint staff and the reasons the poor gullible customers are made to suffer, eventhough they paid for milk cards?

A:-

(a) Yes, Sir. Some missing cards were sold to the public from Azampura Zonal Office.

(b) The cardholders who purchased the missing cards were reimburesed the amount. Hence the question of supplying milk does not arise.

(c) The concerned staff have been chargesheeted and disciplinary action initiated.

## SANCTION OF OIL ENGINES TO GIRIJAN RYOTS BY GCC

158-

554(H)-Q-Sarvasri S. Venkateswara Rao and P. Singanna Dora:- Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) the number of oil Engines sanctioned to the Ryots along with their cost by the Girijan Cooperative Corporation, Rampachodavaram in Yellavaram Constituency during the last five years; and

(b) whether it is a fact that the said Oil Engines are not useful to the Ryots and the Company from which they have been purchased?

A:-

(a) Girijan Primary Cooperative Marketing Societies, Rampachodavaram, Maredumilli, Addateegala and Rajavommangi are functioning in the area of operation of Yellavaram Assembly Constituency. A total number of 127 Oil Engines were sanctioned to 127 Tribal Formers

in the area during the last five years (1990-94). A detailed statement showing society-wise, year-wise Oil Engines, sanctioned, along with unit cost, Number of Units sanctioned, subsidy and Girijan Cooperative Corporation loan portion. (Printed as Annexure-III at page).

(b) Oil Engines were purchased by the Divisional Manager, Girijan Co-operative Corporation Limited, Rampachodavaram as per the choice of the beneficiaries about the Company and make. Further, no reports have been received so far about the nonusefulness of the Oil Engines supplied by Girijan Cooperative Corporation in the above areas.

## MISAPPROPRIATION OF PROVIDENT FUND AMOUNT IN GIRIJAN COFFEE DEVELOPMENT CORPORATION

**159-**

3012(R)-Q-Sarvasri K. Chitti Naidu, S. Venkateswara Rao,G. Demudu and P. Singanna Dora:- Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether it is a fact that funds to the tune of lakhs of rupees pertaining to the Government Employees Provident Fund have been misappropriated in the Girijan Coffee Development Corporation; and

(b) if so, the action taken against the same and also to recover the amounts to the concerned employees?

A:-

3012- (a) Yes, Sir. Sri G.V.V.Satyanarayana, formely Senior Assistant of the Corporation deputed from Revenue Department has misappropriated an amount of Rs. 8,20,497.75 ps pertaining to the employees Provident Fund and other remittances of the Girijan Cooperative Plantation Development Corporation.

(b) As the person involved in misappropriation i.e., Sri G.V.V. Satyanarayana belongs to Revenue Department the matter has been reported to District Collector, Visakhapatnam. The District Collector has dismissed the delinguent from service and it was also ordered to recover the pecuniary loss. A criminal case has also been filed by Police which is pending trial in the Sub-Divisional Magistrate, Paderu. Beside this an arbitration case has also been filed and by an attachment order, certain immovable and movable properties of the delinquent have been sold and an amount of Rs.19,460/- recovered and deposited in Corporation's funds. Matter is being persued for recovery of the remaining amount and for criminal case also.

## PROTECTED WATER SUPPLY SCHEME IN Y.RAMAVARAM, EAST GODAVARI DISTRICT

**160-**

3012(T)-Q-Sarvasri S. Venkateswara Rao and P. Singanna Dora: Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether it is a fact that the foundation stone was laid for the protected water supply scheme in Y. Ramavaram Village of Y. Ramavaram Mandal, East Godavari District; and

(b) if so, the stage at which the construction works stand at present?

A:-

(a) Yes, Sir.

(b) A successful source could not be established eventhough 3 borewells were drilled and one open well was attempted. Hence a M.P.W.S.Scheme is proposed now by taking one of the existing borewell as source (presently fitted with Hand Pump).The work is taken up by the village Tribal Development Committee headed by the concerned Gram Sarpanch of the Y. Ramavaram village and the scheme is being executed by the Committee. It has been reported that the work will be started after the rainy season is over.

# ANNEXURE-I

The following Minerals are available in the State:

| | MINERAL | | DISTRICT |
|---|---|---|---|
| 1. | Sand | : | All Districts |
| 2. | Graval, Murram | : | -do- |
| 3. | Road Metal | : | -do- |
| 4. | Building stone | : | -do- |
| 5. | Rough Stone | : | -do- |
| 6. | Bricks Earth | : | -do- |
| 7. | Lime stone | : | For Lime burning (local kilns) Guntur, Adilabad, Karimnagar, Kurnool, Ananthapur, Nalgonda, Cuddapha, Krishna, R.R. Dist., Mahaboobnagar, East & West Godavari Districts. |
| 8. | Coloured Granites | : | Prakasam, Ananthapur, Karimnagar, Warangal, Nalgonda, Vijayanagaram, Vizag, Srikakulam, Guntur, Kurnool, Chittor, R.R.Dist.,& Mahaboobnagar. |
| 9. | Black Granites | : | Warangal, Nalgonda, Prakasam, Chittor, Anantapur, Kurnool and Khammam. |
| 10. | Limeshell | : | Nellore and Prakasam |
| 11. | Rehmatti | : | Cuddapah. |
| 12. | Fuller's Earth | : | Ranga Reddy District. |
| 13. | Chalcedony Pebbles | : | Nalgonda, Mahaboobnagar, Adilabad, Guntur, Kurnool and East Godavari District. |
| 14. | Limestone slabs Napa Slabs. | : | Guntur, Nalgonda, Mahaboobnagar, Rangareddy, Cuddapah and Kurnool. |
| 15. | Shale & Slate | : | Prakasam and Guntur. |
| 16. | Marble | : | Khammam, Cuddapah and Guntur. |
| 17. | Ordinary clay and silt | : | All Districts. |

# ANNEXURE- II

(Vide answer to clauses(a) and (b) of L.A.Q.No. 2135 printed at Sl No 155)

| Sl No. | Name of the District | District-wise No.of PACS. with cent percentage collection in the State | Incentives proposed for such Primary Agricultural Cooperative Societies. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | Srikakulam | Nil | Does not arise |
| 2 | Vizianagaram | 11 | No incentives are proposed |
| 3. | Visakhapatnam | 49 S.T Loans | No incentives have been proposed for provided by the Bank. |
| 4. | East Godavari | 120 | No incentives proposed. |
| 5. | Wast Godavari | 186 | No incentives have been proposed for the Primary Agricultural Cooperative Societies. |
| 6. | Krishna | 163 | No incentives have been proposed. |
| 7. | Guntur | 9 | There is a proposal to sanction an amount of Rs. 5,000/- for each Society by A.P. State Coop. Bank Ltd. |
| 8. | Ongole | 1 | No incentives have been proposed. |
| 9. | Nellore | 18 | No incentives have been proposed. |
| 10. | Cuddapah | Nil | Does not arise. |
| 11. | Kurnool | 10 | No incentive proposed. |
| 12. | Chittoor | 2 (S.T. Loans only) | Miritorious Certificates have been given to the Societies through District Collector/Person-in-charge of the Bank. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 13. | Ananthapur | Nil | Does not arise. |
| 14. | Adilabad | 11 | All the '11' Societies have been awarded with a cash prize of Rs.10,000/- each and one Steel Almirah. |
| 15. | Warangal | Nil | Does not arise. |
| 16. | Karimnagar | 23 | No incentives have been proposed. |
| 17. | Khammam | 11 | No incentives have been proposed by Dist. Coop. Central Bank. |
| 18. | Rangareddy | Nil | Does not arise. |
| 19. | Mahaboobnagar | Nil | Does not arise. |
| 20. | Medak | 6 | The General Manager, Medak Dist. Cooperative Central Bank, Sangareddy has awarded appreciation letter to these Primary Agricultural Cooperative. Societies as incentives. |
| 21. | Nalgonda | Nil | Does not arise. |
| 22. | Nizamabad | 18 | Proposals for sanction of incentives to the Societies have not been agreed to by the Registrar of Cooperative Societies and communication to this effect has been sent vide Rc.No.58354/95-K1, dated 26.2.1996 as the Dist, Cooperative Central Bank, Nizamabad is running on huge lossess. |

# ANNEXURE - III

(Vide answer to clause (a) of L.A.Q. No.554-(H)
Printed at Sl.No.158)

## STATEMENT SHOWING SOCIETY-WISE, YEAR-WISE OIL ENGINES SANCTIONED IN YELLAVARAM CONSTITUENCY DURING 1990-94.

| Sl. No. | Name of the GPCMS | Year | No.of units sanc-tioned Oil Engines | Unit cost Rs. | Total cost Rs. | Subsidy sanctioned Rs. | Margin money Rs. | G.C.C. loan portion Rs. | Total cost Rs. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | Rampachodavam | 1992 | 11 | 11,500 | 1,26,500 | 63,250 | -- | 63,250 | 1,26,500 |
| | | 1993 | 56 | 11,500 | 6,44,000 | 3,22,000 | -- | 3,22,000 | 6,44,000 |
| 2. | Addateegala | 1992 | 21 | 11,500 | 2,43,180 | 1,21,590 | -- | 1,21,590 | 2,43,180 |
| | | 1993 | 8 | 12,200 | 97,600 | 46,000 | -- | 51,600 | 97,600 |
| 3. | Maredumilli | 1994 | 19 | 11,500 | 2,18,500 | 1,09,250 | -- | 1,09,250 | 2,85,000 |
| 4. | Y.Rajavommangi | 1994 | 7 | 14,000 | 98,000 | 48,600 | -- | 49,400 | 98,000 |
| | | 1994 | 5 | 11,283 | 56,415 | 28,200 | -- | 28,215 | 56,415 |
| | | Total : | 127 | | 14,84,195 | 7,38,890 | -- | 7,45,305 | 14,84,195 |

PRINTED BY THE COMMISSIONER OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH AT GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.

7. సభా కార్యక్రమము 154

8. అనధికార తీర్మానం: 159

''ఇప్పుడున్న భూగరిష్ట పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి, ఫలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారులగుటకు వీలు కల్పిస్తూ శాసనాన్ని ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేస్తున్నది.''

9. రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: 170

(1) కడప జిల్లా మంగంపేట వద్దగల ప్రపంచ ప్రఖ్యాతమైన ముగ్గురాయి ఎగుమతికై టెండర్లను పిలవని విషయాన్ని గూర్చి.

(2) పశ్చిమ గోదావరి జిల్లాలో తాడిమళ్ళ పి.హెచ్.సి.కి చెందిన డా. ఎం. శ్రీనివాస్ నాయక్‌ను నిడదవోలు ఎస్.ఐ. తీవ్రంగా కొట్టి వివస్త్రుడిని చేసి లాకప్‌లో పెట్టిన విషయమును గూర్చి.

10. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-I) 216